వైఎస్సార్ రైతు దినోత్సవం

నేడు అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గంలో,
రాష్ట్ర స్థాయి రైతు దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని
పంట నష్టపోయిన రైతన్నలకు బీమా పరిహారం పంపిణీ,
నూతనంగా నిర్మించిన అగ్రి ల్యాబ్స్ ప్రారంభించనున్న
గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



వైఎస్సార్ రైతు దినోత్సవం

నేడు అందిస్తున్న రూ.1,117.21 కోట్లతో
కలిపి ఈ నాలుగేళ్లలో మన జగనన్న
ప్రభుత్వం 54.48 లక్షల మంది రైతన్నలకు
"డా. వైఎస్సార్ ఉచిత పంటల బీమా"
క్రింద అందించిన
మొత్తం పరిహారం అక్షరాలా
రూ.7,802.05 కోట్లు..



epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 158, పేజీలు : 10+6 వెల : 6.50


మహానేత, రైతు బాంధవుడు, దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి జయంతి ని పురస్కరించుకొని ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న..



# వైఎస్సార్ రైతు దినోత్సవం

రాష్ట్ర, జిల్లా, మండల మరియు రైతు భరోసా కేంద్రాల స్థాయిలో వేడుకగా ఉత్సవాలు..!
**పంట నష్టపోయిన రైతన్నలకు బీమా పరిహారం పంపిణీ,**
**నూతనంగా నిర్మించిన అగ్రి ల్యాబ్స్ ప్రారంభం..**

నేడు అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గంలో, రాష్ట్ర స్థాయి రైతు దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని 2022 ఖరీఫ్ లో పంటలు నష్టపోయిన 10.20 లక్షల మంది రైతన్నలకు చెప్పిన మాట ప్రకారం క్రమం తప్పకుండా ఈ ఖరీఫ్ ప్రారంభంలోనే రూ.1,117.21 కోట్ల బీమా పరిహారాన్ని బటన్ నొక్కి రైతన్నల ఖాతాల్లో నేరుగా జమ చేయడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకాల నాణ్యత నిర్ధారణ కోసం రూ.63.96 కోట్ల వ్యయంతో నిర్మించిన 52 డా.వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లను కూడా నేడు ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి...

AIC | SBI general | HDFC ERGO | IFFCO-TOKIO | RELIANCE

## వరుసగా నాలుగో ఏడాది.. డా.వైఎస్సార్ ఉచిత పంటల బీమా..

నేడు అందిస్తున్న రూ.1,117.21 కోట్లతో కలిపి ఈ నాలుగేళ్లలో మన జగనన్న ప్రభుత్వం 54.48 లక్షల మంది రైతన్నలకు "డా. వైఎస్సార్ ఉచిత పంటల బీమా" క్రింద అందించిన మొత్తం పరిహారం అక్షరాలా రూ.7,802.05 కోట్లు..

దేశంలో ఎక్కడా లేని విధంగా రైతన్నలపై ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేకుండా, రైతుల తరపున పూర్తి ప్రీమియం బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుని.. సాగు చేసిన ప్రతి ఎకరాన్ని ఈ-క్రాప్ లో మన గ్రామంలో మన ఆర్బీకేల ద్వారా నమోదు చేయించి, నోటిఫైడ్ పంటలకు "డా.వైఎస్సార్ ఉచిత పంటల బీమా" ద్వారా బీమా రక్షణ కల్పిస్తూ.. ఒక సీజన్ లో జరిగిన పంట నష్టానికి మరుసటి ఏడాది అదే సీజన్ ప్రారంభంలోనే క్రమం తప్పకుండా పరిహారం చెల్లిస్తున్న మన జగనన్న ప్రభుత్వం..

## పంటల బీమా చెల్లింపు వివరాలు

| గత ప్రభుత్వం (5 ఏళ్లలో) | | | జగనన్న ప్రభుత్వం (ఈ 4 ఏళ్లలోనే) | | |
|---|---|---|---|---|---|
| సంవత్సరం | లబ్ధిదారులు లక్షల్లో | పరిహారం రూ. కోట్లలో | సంవత్సరం | లబ్ధిదారులు లక్షల్లో | పరిహారం రూ. కోట్లలో |
| 2014-15 | 1.03 | 132.24 | మనం చెల్లించిన గత ప్రభుత్వ బకాయిలు | 6.19 | 715.84 |
| 2015-16 | 4.35 | 339.70 | 2019-20 | 9.48 | 1,252.18 |
| 2016-17 | 8.70 | 954.75 | 2020-21 | 13.00 | 1,739.00 |
| 2017-18 | 6.77 | 720.60 | 2021-22 | 15.61 | 2,977.82 |
| 2018-19 (పూర్తిగా చెల్లించలేదు) | 10.00 | 1,263.91 | 2022(ఖరీఫ్) | 10.20 | 1,117.21 |
| మొత్తం | 30.85 | 3,411.20 | మొత్తం | 54.48 | 7,802.05 |



## డా.వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్..

విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తదితర వ్యవసాయ ఉత్పాదకాల నాణ్యత నిర్ధారణ కోసం రూ. 213.27 కోట్ల వ్యయంతో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో 147, జిల్లా స్థాయిలో 10 పరీక్ష ల్యాబరేటరీలు, 4 రీజనల్ కోడింగ్ సెంటర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం..

ఇప్పటికే మొదటి దశలో 75 ల్యాబ్ ల ప్రారంభం.. నేడు ప్రారంభిస్తున్న 52 ల్యాబ్ లతో కలిపి ఇప్పటి వరకు 127 ల్యాబ్ లను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చిన జగనన్న ప్రభుత్వం..



వ్యవసాయ సంబంధిత సలహాలు, సూచనలు, ఫిర్యాదులకై టోల్ ఫ్రీ నంబర్ **155251** ను సంప్రదించండి

రైతన్నల కోసం రాజన్న ఒక అడుగు వేస్తే.. జగనన్న మరో రెండడుగులు ముందుకు...

మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో రాష్ట్రస్థాయి "వైఎస్సార్ రైతు దినోత్సవం" కార్యక్రమంలో 8 జులై, 2023 నాడు ఉదయం 9.30 గంటలకు పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

08-07Pg2exHMNWJQEBPR:Layout 1 7/8/23 12:33 AM Page 1



# వ్యవసాయాన్ని పండుగ చేస్తూ.. రైతన్నకు అండగా జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక కార్యక్రమాలు..



## వైఎస్సార్ రైతు భరోసా-PM KISAN

దేశంలో ఎక్కడా లేని విధంగా సొంత భూమి సాగు చేసుకుంటున్న రైతులతో పాటు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలు రైతులు, RoFR(అటవీ), దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న రైతన్నలకు కూడా పంట పెట్టుబడి ఖర్చు భారాన్ని తగ్గించేలా "వైఎస్సార్ రైతు భరోసా" క్రింద ఏటా 3 విడతల్లో (మే, అక్టోబర్, జనవరి నెలల్లో) మొత్తం రూ.13,500 రైతు భరోసా సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..



## రైతు భరోసా కేంద్రాలు

విత్తనం నుండి పంట విక్రయం వరకు రైతన్నకు అన్ని సేవలు గ్రామంలోనే అందించే వన్ స్టాప్ సెంటర్లుగా రాష్ట్రవ్యాప్తంగా 10,778 రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకే) ఏర్పాటు.. నకిలీలకు అడ్డు కట్ట వేస్తూ ఆర్బీకేల ద్వారా ప్రభుత్వంచే ధృవీకరించబడిన కల్తీలేని నాణ్యమైన విత్తనాలు, నాణ్యమైన ఎరువులు, నాణ్యమైన పురుగు మందులు, ఈ-క్రాప్, పంటల బీమా, సున్నా వడ్డీ పంట రుణాలు, పంట కొనుగోలు కేంద్రాల సేవలు.. సూచనలు, సలహాలు ఇస్తూ, చేయి పట్టుకు నడిపిస్తూ..



## వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలు

చక్రవడ్డీల పద్మవ్యూహంలో చిక్కుకుని అన్నదాతలు అప్పుల ఊబిలో పడిపోకుండా వారికి అండగా నిలుస్తూ.. ఈ-క్రాప్ డేటా ఆధారంగా లక్ష రూపాయల లోపు పంట రుణాలు తీసుకునేందుకు సహకరిస్తూ ఏడాది లోపు ఆ రుణాలు తిరిగి చెల్లించిన రైతన్నలకు "వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల పథకం" క్రింద వడ్డీ రాయితీని నేరుగా రైతన్నల ఖాతాల్లో జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం..



## రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ

ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టపోయిన రైతన్నలకు సత్వర ఉపశమనం కల్పిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ సీజన్ లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగానే క్రమం తప్పకుండా "ఇన్‌పుట్ సబ్సిడీ" అందిస్తున్న జగనన్న ప్రభుత్వం.. ఈ-క్రాప్ డేటా ఆధారంగా శాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ సచివాలయాల్లో జాబితాలు ప్రదర్శించి మరీ వాస్తవ సాగుదార్లకు పంట నష్ట పరిహారం..





## ధాన్యం సేకరణ..

రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా, గతంలో ఎన్నడూ జరగని విధంగా రైతన్నకు కనీస గిట్టుబాటు ధర ఖచ్చితంగా వచ్చేలా చేస్తూ, దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఆర్బీకేలతో అనుసంధానించి నేరుగా కల్లం వద్దే ధాన్యం కొనుగోలు.. GLT (గోనె సంచులు, ధాన్యం లోడింగ్ కు హమాలీ ఖర్చులు, ధాన్యాన్ని కల్లం నుండి కేటాయించిన మిల్లుకు చేర్చే వరకు రవాణా) ఛార్జీలు రూపేణా క్వింటాల్ కు MSPకి అదనంగా మరో రూ. 300 కూడా ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. లంచాలకు తావులేకుండా 21 రోజుల్లోనే నేరుగా రైతన్నల ఖాతాలకు ధాన్యం డబ్బులు జమ..



## వైఎస్సార్ యంత్ర సేవా పథకం

ప్రతి ఆర్బీకేలో ఉండేలా, మీ గ్రామంలోనే తక్కువ అద్దెకే సాగు యంత్రాలు, పనిముట్లు అందుబాటులో ఉంచి, వారికి మంచి జరిగేలా రూ. 2,016 కోట్ల వ్యయంతో ఆర్బీకే స్థాయిలో ఒక్కొక్కటి రూ. 15 లక్షల విలువ గల 10,750 వైఎస్సార్ యంత్ర సేవా కేంద్రాలు, వరి ఎక్కువగా పండించే 20 జిల్లాల్లో ఒక్కొక్కటి రూ. 25 లక్షల విలువ గల కంబైన్ హార్వెస్టర్లతో కూడిన 1,615 క్లస్టర్ స్థాయి యంత్ర సేవా కేంద్రాల ఏర్పాటు.. రైతులే గ్రూపులుగా ఏర్పడి ఏ కంపెనీనుండైనా కొనుగోలు చేసుకునే స్వేచ్ఛనిస్తూ..



## వైఎస్సార్ ఉచిత వ్యవసాయ విద్యుత్తు పథకం..

వ్యవసాయానికి పగటిపూట 9 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్.. సరఫరాలో నాణ్యత పెంచేందుకు మరో రూ.1,700 కోట్లతో ఫీడర్లు, సబ్ స్టేషన్లను ఆధునీకరించి మరీ ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. రానున్న 30 ఏళ్ల పాటు రైతన్నలకు ఉచిత వ్యవసాయ విద్యుత్తుకు ఢోకా లేకుండా SECI తో ఒప్పందం చేసుకుని మరీ 10 వేల మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు.. ఆక్వా రైతులకు లబ్ధి కలిగేలా యూనిట్ కరెంట్ కేవలం రూ.1.50కే సరఫరా..



## జగనన్న పాల వెల్లువ ..

మూతబడిన సహకార డెయిరీలను సైతం తెరిపిస్తూ, పాడి రైతులకు మంచి చేసేందుకు దేశంలోనే అతి పెద్ద పాడి సహకార సంస్థ అమూల్ తో ఒప్పందం.. మధ్య దళారులు, కమీషన్ ఏజెంట్లకు స్వస్తి పలుకుతూ మహిళా డెయిరీ సహకార సంఘాల ద్వారా పాల సేకరణ.. పాలకు ప్రతి 10 రోజులకు ఒకసారి అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు జమ.. "జగనన్న పాల వెల్లువ" ద్వారా పాడి రైతులకు లీటర్ గేదె పాలకు రూ. 22 వరకు, ఆవు పాలకు రూ. 11 వరకు అదనపు ఆదాయం.. గత రెండేళ్లలో అమూల్ 8 సార్లు ధరలు పెంచడంతో పెరిగిన రేట్లు..

## ఇది కేవలం రైతన్నల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం ఈ 4 ఏళ్లలో చేసిన వ్యయం..

## ఇదీ గత ప్రభుత్వ 5 ఏళ్లలో వ్యవసాయ రంగ దుస్థితి..

| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య లక్షల్లో | అందించిన మొత్తం రూ. కోట్లలో | పథకం వివరాలు |
|---|---|---|---|
| వైఎస్సార్ రైతు భరోసా - PM KISAN | 52.38 | 30,985.30 | లేదు.. రైతన్నకు సకాలంలో సాయం అందించాలన్న ఆలోచనే లేదు.. రూ. 87 వేల కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని 2014లో మాటిచ్చి దిగిపోయే నాటికి రూ.15 వేల కోట్లు మాత్రమే విదిలించిన వైనం.. |
| డా॥ వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 54.48 | 7,802.05 | బీమా క్లెయిమ్‌లు ఎప్పుడొస్తాయో, ఎంతొస్తాయో తెలియని పరిస్థితి..! ప్రీమియం సైతం రైతులే చెల్లించాల్సిన దుస్థితి.. |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 22.74 | 1,965.43 | ఈ- క్రాప్ లేదు.. అశాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. రైతన్నలు ఆఫీసులు, మధ్య దళారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా పరిహారం అందుతుందో లేదో తెలియని దుస్థితి.. |
| కల్లం వద్దే ధాన్యం కొనుగోలు..<br>రైతులకు ఉచితంగా ఇస్తున్న గన్నీ బ్యాగులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ (GLT) వ్యయం.. | 32.78 | 58,773.29<br>81.65 | ఏ రోజూ MSP దక్కలేదు.. ఏడాదికి సగటున కొనుగోలు చేసింది కేవలం రూ.8,000 కోట్ల ధాన్యమే.. కొనుగోలు చేసిన వాటికి చెల్లింపులు ఎప్పుడొస్తాయో, ఎంతొస్తాయో తెలియని అయోమయ పరిస్థితి.. లేబర్, ట్రాన్స్‌పోర్ట్ సంగతి దేవుడెరుగు.. గన్నీ బ్యాగులకు కూడా దిక్కులేని దుస్థితి.. మిల్లర్ల, దళారుల చేతులు తడపాల్సిన వైనం.. |
| ఇతర పంటల కొనుగోలు (నేటి వరకు) | 61.63 | 7,742.19 | |
| మనం చెల్లించిన గత ప్రభుత్వ ధాన్యం సేకరణ బకాయిలు.. | | 960.00 | |
| ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ | | 41,266.00 | వేళాపాళా లేకుండా రైతులకు విద్యుత్ సరఫరా.. నాణ్యత లోపం కారణంగా మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయిన దయనీయ స్థితి.. ఉచిత విద్యుత్‌ను నీరుగారుస్తూ రూ. 8,845 కోట్లు బకాయి పెట్టిన పరిస్థితి.. |
| ఫీడర్లు, సబ్ స్టేషన్ల ఆధునీకరణ.. | | 1,700.00 | |
| గత ప్రభుత్వ కరెంటు బకాయిలు (మనం మన మీద వేసుకున్నది) | | 8,845.00 | |
| ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ | | 3,093.00 | ఎన్నికలకు 2 నెలల ముందు వరకు సబ్సిడీయే లేదు.. ఆ తర్వాత కూడా రూ. 2 లకే యూనిట్ విద్యుత్ ఇస్తామని చెప్పి రూ. 451.77 కోట్లు ఎగ్గొట్టిన దుస్థితి.. |
| శనగ రైతులకు బోనస్ | | 300.00 | లేదు |
| సూక్ష్మ సేద్యం, పండ్ల తోటల అభివృద్ధి | 5.66 | 2,639.15 | తమవారికి, తమ వర్గానికే మేలు కలిగేలా చర్యలు.. |
| ఆయిల్ పామ్ రైతులకు సబ్సిడీ | 0.37 | 171.87 | ఇచ్చింది అరకొర.. |
| వైఎస్సార్ యంత్రసేవా పథకం | | 1,052.42 | గతంలో అరకొర ట్రాక్టర్లు పంపిణీ.. ప్రజాప్రతినిధులు ట్రాక్టర్ల డీలర్లతో కుమ్మక్కై స్కీమ్ ల పేరుతో స్కామ్‌లు.. |
| విత్తన సబ్సిడీ | 67.38 | 1,173.33 | సమయానికి విత్తనాలు అందించింది ఏనాడూ లేదు.. నాసిరకం విత్తనాలు.. చేంతాడంత క్యూలలో మండల కేంద్రాల వద్ద రోజుల తరబడి ఎదురు చూపులు.. |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు | 73.88 | 1,834.55 | రైతులకు రూ.1,180 కోట్ల వడ్డీ బకాయిలు పెట్టి సున్నా వడ్డీ పథకాన్ని నిర్వీర్యం చేసిన దుస్థితి.. |
| గత ప్రభుత్వం చెల్లించాల్సిన విత్తన బకాయిలు (మనం చెల్లించింది) | | 384.00 | బకాయిలు పెట్టిన వైనం.. నాసిరకం విత్తనాలు, కల్తీ పురుగు మందులు, ఫెర్టిలైజర్లు.. తమకు అనుకూలంగా ఉన్న కంపెనీలకే లబ్ధి కలిగేలా చర్యలు.. |
| మొత్తం | | రూ. 1,70,769.23 కోట్లు | |

శ్రీ.కాకాణి గోవర్ధన్ రెడ్డి,
వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ & ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సాహితీ గత వారం... పుస్తకాల పై సమీక్ష
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

8-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 158, పేజీలు : 10+6 వెల : 6.50

**రివాల్వర్‌తో కాల్చుకొని డిఐజి ఆత్మహత్య**

**పరువు నష్టం కేసులో రాహుల్‌కు చుక్కెదురు**

14లో



శుక్రవారం ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ బోగీలు దగ్ధమవుతున్న దృశ్యం

# భగ్గుమన్న ఫలక్‌నుమా

- పూర్తిగా దగ్ధమైన 3 బోగీలు
- ఏడు బోగీలకు వ్యాపించిన మంటలు
- పొగలు చూసి చైన్ లాగడంతో తప్పిన పెను ప్రమాదం
- ప్రాణ నష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు
- లగేజి వదలి, రైలునుండి దూకి పరుగులెత్తిన ప్రయాణికులు

**భువనగిరి, జులై 7, ప్రభాతవార్త :** హౌరా నుండి సికింద్రాబాద్ వెళ్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. మూడు భోగీలు పూర్తిగా దగ్ధం కాగా మరో నాలుగు భోగీలకు మంటలు అంటుకుని పాక్షికంగా దగ్ధమయ్యాయి. రైల్లో వస్తున్న పొగలను చూసిన ఒక ప్రయాణికుడు చైన్ లాగడంతో వెంటనే డ్రైవర్ రైలును నిలిపివేశాడు. ఈ నేపథ్యంలో మిగతా ప్రయాణికులంతా తీవ్ర భయాందోళనలతో అప్రమత్తమై వెంట ఉన్న బ్యాగులను విలువైన వస్తువులను వదిలిపెట్టి పిల్లా పాపలతో బ్రతుకు జీవుడా అంటూ రైలు డబ్బాల నుండి బయటకు దూకి ప్రాణాలను కాపాడు కున్నారు. ఈ ఘటన శుక్రవారం బీబీనగర్ ≫4



మంటలను ఆర్పుతున్న సహాయక సిబ్బంది

## ప్రమాదమా.. విద్రోహమా?

ఫలకనుమా ఎక్స్‌ప్రెస్‌లో రైల్లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందా లేక విద్రోహ కుట్ర కారణమా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఎస్‌ఫోర్ బోగీలో మంటలు చెలరేగడానికి సిగరేట్ కాల్చడం లేక సెల్‌ఫోన్ చార్జింగ్‌తో షార్ట్‌సర్క్యూట్ అయ్యిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చార్జింగ్ పాయింట్ వద్ద సిగరేట్ కాల్చిన వ్యక్తిని తోటి ప్రయాణికులు వారించినా వినిపించుకోలేదని చెబుతున్నారు. మరికొంత మంది ప్రయాణికులు ఎస్4 భోగిలో ఒక బ్యాగ్‌లో నుండి పొగలు వస్తున్నాయని ప్రయాణికులు చెప్పారని తెలిపారు. ఎవ ≫4

# నదుల అనుసంధానానికి సత్వర చర్యలు

## పోలవరం నిర్మాణం పనులు వేగిరం

### గోదావరి- కృష్ణా-పెన్నా లింక్‌కు ప్రభుత్వం ప్రణాళిక

### కరవు ప్రాంతాల్లో కాలువల అనుసంధానానికి చర్యలు: ముఖ్యమంత్రి జగన్



**విజయవాడ,జులై7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతిపాదిత నదుల అనుసంధానికి ఏపీ ప్రభుత్వం క్రియాశీలకంగా చర్యలు చేపట్టనున్నది. ఇప్పటికే ఈ క్రమంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణపనులు వేగవంతం చేసేందుకు ఏపీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలను తీసుకుంటుంది. అడ్డంకులను సైతం అధిగమించి ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగిస్తుంది. ఈ ప్రాజెక్టు తొలిదశ నిర్మాణం పూర్తికి కేంద్రం ద్వారా సుమారు 17,500 కోట్లు నిధుల మంజూరుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారు. అందుకు కేంద్రం అంగీకరించి, ఈ నెలాఖరులో ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలపై చర్యలు తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఇటీవల సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీని కలిసి పోలవం ప్రాజెక్టుకు రూ.12,911కోట్లు నిధులు తక్షణంవిడుదల చేయమని అభ్యర్థించారు. ప్రాజెక్టు ధయాఫ్రం పనులు జరుగుతున్నారు. ఈప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను కృష్ణానదితో అనుసంధానం చేస్తోంది. ఈ క్రమంలోనే గోదావరి- కృష్ణా-పెన్నా నదులను అనుసంధానం ప్రతిపాదనపై ఏపీ ప్రభుత్వం పరిశీలనలో ఉంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం కార్యాచరణ దిశలో ఉంది. సీఎం జగన్ ఆదేశాల మేరకు చేపట్టే దిశ చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు పనులు ముమ్మరం చేసే దిశలో ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర సాగు, మంచినీటి అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది. ఇందులో భాగంగా నదుల అనుసంధానంపై వచ్చిన ప్రతిపాదనలను ప్రణాళికాయుతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈ విషయంలో పనులు అత్యంత వేగవంతంగా జరగాలన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా అధికారయంత్రాంగం కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తుంది. ఆదిశలో పనులు ≫4

# పనితీరు మెరుగు పరచుకోండి

## లేకుంటే నియోజకవర్గ ఇన్‌చార్జిలను మార్చేస్తాం: సిఎం

**విజయవాడ,జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాభిప్రాయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాప్రతినిధులు నడుచుకోవాలని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ఆయా నియోజకవర్గంలోపార్టీ పరిధిలో నాయకులంతా సమన్వయంతో ముందడుగు వేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామన్నారు. ప్రజలు మనది పనిచేసే ప్రభుత్వం అన్న నమ్మకంతో ఉన్నారు. వారికిచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేస్తున్నందుకు మళ్ళీ మనలను అధికారంలో చూడాలనుకుంటున్నారన్నారు. ఏపీలో తాజా రాజకీయ పరిస్థితులపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలక సమావేశం నిర్వహించారు. ఈ రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, తాజా పరిస్థితులపై సలహాలను అధికారపార్టీకి, ప్రభుత్వానికి అందిస్తున్న ఐప్యాక్ టీమ్ ఇన్‌చార్జి రిషిరాజ్, ఆ సంస్థకు చెందిన పలువురు కీలక సభ్యులు, వైకాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితు ≫4

## ఎపి ఇసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్

### 14 నుంచి రిజిస్ట్రేషన్

**విజయవాడ,జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులు ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో నేరుగా ప్రవేశించేందుకు నిర్దేశించిన ఏపీఈసెట్2023కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను ఆ సెట్ కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి శుక్రవారం విడుదల చేసారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ జూలై10వ తేదదీన విడుదలవు తుంది. ఈసెట్ 2023 అర్హత సాధించిన విద్యార్థులకు ఏపీ ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ రుసుము చెల్లింపు కోసం జూలై 14 నుండి 17వ తేది వరకు నాలుగు రోజుల పాటు అవకాశం ఉంటుంది. ధృవీకరణ పత్రాల వెరిఫికేషన్స్ కోసం జూలై 17 నుండి 20వ తేదీ వరకు నిర్దేశించారు. విద్యార్థులు ఆప్షన్ల ఎంపిక కోసం 19వ తేదీ నుంచి 21 వరకు మూడు రోజులు కేటాయించారు. ఆప్షన్ల మార్పు కోసం 22వ తేదీ అవకాశం కల్పించారు. జూలై25వ తేదీన సీట్లును కేటాయిస్తారు. ఆగస్టు1 నుంచి తరగతులు ప్రారంభిస్తారు. సీట్లువచ్చిన వారు ఈ నెల 30వ తేదీ వరకు తమకు కేటాయించిన ≫4

## నేటి నుంచి సిఎం జగన్ అనంతపురం, కడప పర్యటన

### మూడురోజులపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

**విజయవాడ,జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మూడు రోజుల పాటు అనంతపురం, వైఎస్సార్ కడపజిల్లాల్లో పర్యటించనున్నారు. సీఎం జగన్ ఈనెల 8 నుంచి జూలై10 వరకు సీఎం జగన్ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. జూలై8వ తేదీన ఉదయం 8 గంటల ప్రాంతంలోని సీఎం వైఎస్ జగన్ తాడేపల్లిలోని తన నివాస గృహం నుంచి బయలుదేరి అనంతపురం జిల్లాకు బయలుదేరతారు. కల్యాణదుర్గం చేరుకుని ఏపీ మోడల్ స్కూల్‌లో సమీపంలో సభావేదిక వద్దకు చేరకుని డాక్టర్ వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తారు. దివంగత డాక్టర్ వైఎస్సాఆర్ జయంతి సందర్భంగా రైతు దినోత్సవంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. తరువాత ఖరీఫ్-2022లో పంట నష్టపోయిన రైతులకు బీమా పరిహారాన్ని బటన్ నొక్కి వారిఖాతాల్లో సీఎం జగన్ జమచేయనున్నారు. ఆ కార్యక్రమం ముగిసిన తరువాత ఆయన మధ్యాహ్నం 2.05గంటలకు వైఎస్సాఆర్ జిల్లా ఇడుపులపాయ వైఎస్సార్ ఘాట్ వద్ద జగన్ నివాళులర్పించనున్నారు. అనంతరం ఇడుపులపాయలోని తన నివాసానికి సీఎం జగన్ చేరుకుంటారు. ఈ నెల 9న కడప జిల్లా పర్యటన రెండవ రోజులో భాగంగా గండికోటకు జగన్‌కు చేరుకుంటారు. గండికోట వద్ద ఒబెరాయ్ హోటల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఆపై వ్యూపాయింట్‌ను పరిశీలించనున్నరు. ఆ తరువాత పులివెందుల చేరుకుంటారు. నూతనంగా నిర్మించిన పురపాలక సంఘం భవనాన్ని సీఎం జగన్ ప్రారంభిస్తారు. పులివెందుల రాణితోపు చేరకుని నగరవ నాన్ని ప్రారంభిస్తారు. అక్కడ నుంచి గరండాల రివర్ ఫ్రెంట్ చేరుకుంటారు. గరండాల ≫4

## వస్త్ర వ్యాపారులపై దాడి కేసులో నిందితుల అరెస్ట్

**విజయవాడ క్రైం,జులై 7,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కల్గించిన సత్యసాయి జిల్లా ధర్మవరంకు చెందిన వస్త్ర వ్యాపారులపై దాడి కేసులో నిందితులను పటమట పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన ఫిర్యాది ధర్మవరంలో వస్త్ర వ్యాపారం నిర్వహించేవాడు. తన వ్యాపారంలో భాగంగా రాష్ట్రం నలుమూలల్లో ఉన్న వ్యాపారస్థులకు వస్త్రాలను పంపుతున్నట్లు, గత సంవత్సరం డిసెంబర్ నెలలో విజయవాడ పటమటలోని ఆలయ సిల్క్స్ ఓనర్ అవినాష్ గుప్తా అనే వ్యక్తికి రెండు దఫాలుగా సుమారు రూ.2లక్షల34వేల వస్త్రాలను పంపగా, ఆ డబ్బులకుగాను చెక్‌లను రాసి ఇచ్చినట్లు వాటిని బ్యాంకులో వేయగా ఆ అకౌంట్‌లు క్లోజ్ చేసారని తెలిసి, అవినాష్ గుప్తాకు ఫోన్ చేసి అడుగగా అతను వాయిదా వేస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో గతనెల 2న ఫిర్యాది మరో వస్త్రవ్యాపారితనమిత్రుడు కోటం ఆనంద్ ≫4



కేంద్రమంత్రి కిరణ్‌రిజిజుకు జ్ఞాపికను అందిస్తున్న సిఎం జగన్

4లో

## కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సిఎం జగన్‌తో భేటీ

### విద్యాసంస్కరణలను ప్రశంసించిన కేంద్రమంత్రి



శుక్రవారం ఆందోళన చేస్తున్న వీర మహిళలు

## డిజిపి కార్యాలయం వద్ద జనసేన మహిళల ఆందోళన

### సోషల్ మీడియాలో అశ్లీల అంశాలు నిరోధించాలని డిమాండ్

**విజయవాడ,జులై7,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ డీజీపీ కార్యాలయం సమీపంలో శుక్రవారం జనసేన పార్టీ వీర మహిళలు ఆందోళన చేసారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అశ్లీలంశాలపై పోలీసు స్పందిం చాలని వారు డిమాండ్ చేసారు. తమ పార్టీ నేత, ఆయన భార్యపట్ల అవమానకర రీతిలో సామాజిక మాధ్యమాల్లో పోస్టి ంగ్‌లు పెడుతున్నారని, వారిలో అధికార పార్టీ కార్యకర్తలు కీలకంగా వ్యవహరి స్తున్నారన్నారు. పక్షపాతం లేకుండా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి సమీపంలోనే ఉన్న డీజీపీ కార్యాలయానికి వీర మహిళలు ప్రదర్శనగా బయ లు దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పార్టీ నేతపై సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారన్నారు. కుటుంబ సభ్యులపై అనుచితంగా పోస్టింగ్‌లు పెడుతున్నారన్నారు. వారిపై చర్యలు తీసు కోవాలన్నారు. ఈ విషయంలో మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ న్యాయ సమ్మతంగా వ్యవ హరిం చాలన్నారు. అధికార పార్టీ విషయంలో ఒక రకంగా, తమ పార్టీ పట్ల ఒక రకంగా వ్యవహరిస్తే సహిం చమంటూ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో వీర మహిళలు, జనసేన కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దాంతో వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసేందుకు వెళ్ళకుండా పోలీసులు అడ్డుకోవడం దారుణమని వారు వ్యాఖ్యానించారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. అక్కడే కొద్ది సేపు ఆందోళన చేసి వీరమహిళలు వెళ్లిపోయారు.

## రాష్ట్రంలో మత్స్యరంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు


### సముద్ర సమాచార, సలహాసేవలపై అవగాహన కార్యక్రమం ప్రారంభించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

### త్వరలో మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తి: మంత్రి జోగి రమేశ్



శుక్రవారం మచిలీపట్నంలో జరిగిన సముద్రసమాచారం, సేవలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిరన్ రిజిజు, రాష్ట్రమంత్రి జోగి రమేష్, ఎంపి వల్లభనేని బాలశౌరి

**మచిలీపట్నం, జులై7, ప్రభాతవార్త:** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సముద్ర సమాచార వ్యవస్థల భారత జాతీయ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రెవిన్యూ కళ్యాణ మండపం నందు సముద్ర సమాచారం మరియు సలహా సేవలపై భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, తదితరుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలన గావించి, అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ సముద్ర సమాచార వ్యవస్థల భారత జాతీయ కేంద్రం, హైదరాబాద్ వారు మత్స్యకారులకు, చేపల వేట యజమానులకు నిరంతరం సముద్రం యొక్క స్థితిగతులను అందచేస్తున్నారని, సునామీ వంటి ప్రకృతి విపత్తుల విషయంలో ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తున్నారని తెలియచేశారు. సముద్రంలో చేపలు సమృద్ధిగా దొరుకు ప్రాంతాల గురించి మరియు ప్రమాదకరమైన ప్రాంతాలను ≫4



## ఉత్తరాఖండ్‌లో టమోటా రూ.250

### రాజస్థాన్‌లో రూ. రూ.31 మాత్రమే

**న్యూఢిల్లీ,జులై 7:** దేశవ్యాప్తంగా టమోటా ధరలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరుకున్నాయి. అన్నిరాష్ట్రాల్లోనూ ధరలు చుక్కలనంటుతున్నాయి. ఉత్తరాది మార్కెట్లలో మరింతప్రియంగా ఉన్నాయి. ఉత్తరాఖండ్‌లో టమోటా కిలో రూ.250కి చేరింది. ఉత్తరకాశీ జిల్లా గంగోత్రిధామ్‌లో కిలో రూ. 250కి అమ్ముతున్నారు. అదే జిల్లాలోని మరి కొన్ని చోట్ల కిలో 180 నుంచి 200వరకూ ఉంది. ఈ ప్రాంతంలో టమోటాధర ఒక్కసారిగా పెరిగిపోయిందని కూరగాయల వ్యాపారులు చెపుతున్నారు. గంగోత్రి, యమునోత్రిలో టమాటా కిలో 200నుంచి 250వరకూ పలుకుతున్నట్లు వ్యాపారులే చెపుతున్నారు. టమాటా పండించే రాష్ట్రాల్లో అధిక ఉష్ణోగ్రతలు, వర్షాల కారణంగా ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. టమాటాలు సాధారణంగా తక్కువ ≫4



శుక్రవారం గోరఖ్‌పూర్ సందర్భించిన ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న కేంద్ర మంత్రి గడ్కరీ

# సత్వర చర్యలు

≫ సత్వరం జరగాలని సీఎం జగన్ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు. గోదావరి నది మిగులు జలాలు వృథా సముద్రంలో కలిసి పోకుండా సద్వినియోగం చేసుకునే క్రమంలో కృష్ణా,పెన్నా నదులతో గోదారమ్మను అనుసంధానం చేయాలనే ప్రతిపాదన సుదీర్ఘకాలం నుంచి ఉంది.ఈ ప్రతిపాదన ద్వారా గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని సాగు,మంచినీటి కరవు ఏరుగని ప్రాంతంగా చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ కార్యరంగ నిర్దేశం చేశారు. ప్రభుత్వ చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాల్లో ఏటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్రంలోని వివిధ శాఖల ఉన్నతాధికారులకు ఆదేశించారు.కరవు ప్రాంతాల్లో కాల్వల ద్వారా చెరువులను అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. న్యూడెవలప్‌మెంట్ బ్యాంకు(ఎన్డీబీ), ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు(ఏఐఐబీ), జపాన్ ఇంటర్నేషనల్ కోపరేషన్ ఏజెన్సీ(జైకా), ప్రపంచబ్యాంకు, కెఎఫ్‌బీ బ్యాంకుల ద్వారా రాష్ట్రానికి భారీ రుణసహాయానికి ఒప్పందం లభించిందన్నారు,ఈ బ్యాంకుల రుణ సహకారంతో 10 ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఇందు కోసం రూ.25,497.28కోట్లు వ్యయం అవుతుందన్నారు. రాయల సీమ, ఉత్తరాంధ్ర,ప్రకాశం కరువు పరిస్థితులను అధిగమించాలన్నారు.ఇందుకోసం కార్యాచరణ వేగవంతంగా జరగాలన్నారు.నిర్దేశిత ఎక్స్‌ట్రాలొజెడెడ్ ప్రాజెక్ట్‌ల విషయంలో నిరాశ్రయత్నం కంగారు,ఒక కార్యాచరణ ప్రణాళికతో వ్యవహరించాలన్నారు.అధికారులు ఈ ప్రాజెక్టుల విషయంలో అత్యంత శ్రద్ధ చూపించాలన్నారు. నిర్దేశిత గడువులోగా వివిధ ప్రాజెక్టులన్నీ పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ నియోజకవర్గాన్ని ఏ ఆయకట్టుగా తీసుకుని ఉండాల్సిన చోట్ల ఉన్నది లేనిది, ఉండే చెరువుల పరిస్థితి ఏంటి? అన్న అంశంపై సమగ్ర అధ్యయనం చేయాలన్నారు సీఎం జగన్ ఆదేశం. ఒక వేళ అవసరమైన చోట చెరువులు లేక పోతే,కొత్త వాటిని నిర్మించాలన్నారు.ఇది అత్యవసరంగా తీసుకోవాలన్నారు. ఈ చెరువులన్నింటిని కుడా గ్రావిటీ ద్వారా నీరు ప్రవహించే విధంగా కాల్వలతో అనుసంధానం చేయాలన్నారు. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో అత్యంత ముఖ్యమైందన్నారు.రాష్ట్రానికి అధిక ఆదాయాన్ని ఇచ్చే ఈ వ్యవస్థ పరిపుష్టి కావాలంటే సాగునీటి ప్రాజెక్టులు అందుబాటులో ఉండాలన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం అలసత్వం,నిర్లక్ష్యం వలన అనేక పనులు పూర్తి కాకుండా నిలిచిపోయాయన్నారు. వెలిగొండ, వంశధార, అవుకు సహా పలు ప్రాధాన్యత ప్రాజెక్టుల్లో పరిస్థితులను సంబంధించి సీఎం జగన్ ఒక స్పష్టత ఉన్నారు.ఈ ప్రాజెక్టు పనుల ప్రగతిపై దృష్టి పెట్టారు..అవుకు ద్వారా 20వేల కూసెక్కులు సముద్రంలో కలిసే కృష్ణా వరద జలాలను రాయలసీమ దుర్భిక్ష ప్రాంతానికి తరలించేందుకు మార్గం సుగమైంది,వరదల సమయంలో సముద్రంలో కలవకుండా నీటిని కరువు పీడిత ప్రాంతాలకు తరలించే అవకాశం ఉన్నందున వెలిగొండ ప్రాజెక్టు పనులపై పూర్తి భిన్నదిని సాధించాలని అధికారులను సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.ఇప్పటికే మొదటిటన్నెల్ పూర్తయింది రెండోటన్నెల్ హెడ్ రెగ్యులేటర్ పనులు 92.14శాతం పూర్తయ్యాయి. ఆగస్టు నాటి హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తి అవుతుంది.. టన్నెల్ తవ్వకం పనులు 18.787 మీటర్లుగాను, 17,461 మీటర్లు పూర్తి చేసామని అధికారులు ఇచ్చిన నివేదికలు అనుగుణంగా పనులు జరగాలని సీఎం జగన్ ఆదేశించారు. నీటిని తరలించడానికి వీలైనంత త్వరగా మిగిలిన పనులు పూర్తి చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. నెల్లూరు ప్రాజెక్టులో భాగంగా గొట్టిపాడు డ్యాం, కాకర్ల డ్యాం, తీగలేరు,అప్రోచ్ ఛానల్, తీగలేరు,హెడ్ రెగ్యులేటర్, ఈస్టర్న్ మెయిన్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్ పనులు దాదాపుగా పూర్తి కావొస్తున్నదని అధికారులు తెలిపారు. ఈ ఏడాది వంశధార స్టేజ్-2, ఫేజ్-2 కింద డిస్ట్రిబ్యూటరి నెట్‌వర్క్‌ను కూడా పూర్తి చేస్తున్నారు. గొట్టా బ్యారేజ్ నుంచి కూడా ఎత్తిపోతల ద్వారా హిరా మండలం రిజర్వాయర్‌ను నింపే కార్యక్రమం వీలైనంత త్వరగా కార్యరూపం దాల్చాలని సీఎం జగన్ ఆదేశించారు.తోటపల్లి బ్యారేజీ కింద మిగిలిపోయిన పనులు, తారక రామ తీర్థసాగర్, మహేంద్ర తనయ రిజర్వాయర్లపై సీఎం జగన్ ఆరోగిన మేరకు పనులన్నీ వేగవంతంగా జరుగుతున్నాయి. వీటి తరువాత ప్రాధాన్యతగా నిర్ణయించుకున్న ప్రాజెక్టులు కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు దాదాపు పూర్తి కావొచ్చాని సీఎం జగన్‌కు అధికారికంగా నివేదికున్నాయి.

# విస్తృత అవకాశాలు

≫ సైతం గుర్తించి వారికి తెలియచేయడం జరుగుతుందని, ఇండి యన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్‌మేషన్ సిస్టమ్ వారు ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని సమగ్రంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సముద్ర సంబంధిత సమాచారాన్ని మత్స్యకారులకు అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వం భారతదేశ తూర్పు, పశ్చిమ తీరాలలో 5 వర్క్‌షాపుల చేపట్టాలని తలపెట్టగా.. అందులో భాగంగానే తొలుత ఆంధ్రప్రదేశ్‌లోని మచి లీపట్నం నందు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని వివరించారు. భారతదేశానికి అపార సముద్ర తీరం ఉండటం మత్స్యరంగ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, భార తదేశ జి.డి.పిలో మత్స్య రంగానిదే అగ్రస్థానమని, సముద్ర తీరం అధికంగా గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్స్యరంగ అభివృద్ధికి అపార అవకాశాలున్నాయని, 2047నాటికి భారతదేశ అభివృద్ధికి భారత ప్రధాని నరేంద్రమోడీ దిశా నిర్దేశం చేశారని తెలిపారు.

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లినప్పుడు వారు తిరిగి వచ్చే దాకా వారి కుటుంబసభ్యులు ఆందోళనకు గురయ్యేవారని, అటువంటి సమస్య లేకుండా సముద్ర సమాచార వ్యవస్థ వారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మత్స్యకారులకు అవసరమైన సమాచారాన్ని అందచేస్తున్నారని పేర్కొన్నారు. చేపల వేట నిషేద సమయంలో మత్స్యకారులకు గతంలో రూ.4 వేలు ఇచ్చేవారని, ప్రస్తుత ప్రభుత్వం రూ.10 వేలు అందచేస్తున్నారని, చేపల వేట మీద ఆధారపడి బతికే మత్స్యకారుల జీవితాలను బలోపేతం చేసేందుకు అవసరమైన ఆధునిక సౌకర్యాలు కల్పిస్తూ.. త్వరలోనే మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ నిర్మా ణం గావించ బడుతుందని, అదే విధంగా పోర్టు నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని తెలియచేశారు.

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రసంగిస్తూ చేపల వేట ఎంతో వ్యయ ప్రయాసలతో కూడినదని, ఆధునిక పరిజ్ఞానంతో సముద్రంలో మత్స్య సంపద ఉన్న ప్రదేశాలను గుర్తించి, దానిని మత్స్యకారులకు తెలియచేయడం ద్వారా వారికి సమయం, ఇంధనం కూడా ఆదా అవుతుందని స్పష్టం చేశారు. బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ గురించి మత్స్యకారులకు తెలియచేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందని, పార్లమెంట్ సభ్యుని నిధులు మరియు సి.ఎస్.ఆర్ ఫండ్స్‌తో ఆధునిక సాంకేతిక వ్యవస్థ కలిగిన సరికొత్త బోటును ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు, అందుకు మత్స్యకార యువతను గుర్తించాలని, మత్స్యకారులకు అవసరమైన డ్రై ఫిష్ ప్లాట్‌ఫామ్‌ల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మెస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. జి.ఎన్.హరిహరన్, ఇమ్‌కాయిస్ డైరెక్టర్ డా. టి.శ్రీనివాసరావు, భూ విజ్ఞాన శాస్త్రం మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్ సెంథిల్ పాండియన్‌లు మత్స్యకారులకు అందించే సేవల గురించి వివరించారు. కొచ్చిన్ షిప్‌యార్డ్ వారు డీప్ సీ ఫిషింగ్ గురించి ప్రజంటేషన్ ఇవ్వగా.. అనంతరం కేంద్రమంత్రి మత్స్యకారులకు జెమిని డివైస్‌లు అందచేశారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను జడ్‌పిటిసి రత్నకుమారి, మత్స్య సహకార సంఘాల ప్రతినిధులు చింత గోవిందరాజులు,జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, పెద్ద సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సమక్షంలో ఎన్‌సిసి, ఎస్‌బిఐ ఒప్పందం కుదుర్చుకొంటున్న దృశ్యం

## కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సీఎం జగన్‌తో భేటీ

విజయవాడ,జులై7,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల అమలు తీరు ప్రశంసనీయంగా ఉందని కేంద్ర భూవిజ్ఞానశాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో చేపడుతున్న సంస్కరణలు బాగున్నాయన్నారు.సీఎం జగన్ వ్యక్తిగత కార్యాలయంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పరిస్థితులను గమనిస్తే మంచి ప్రగతి ఆలోచనలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందనే విషయం స్పష్టమవుతుందన్నారు.రాష్ట్రాభివృద్ధికి,భూవిజ్ఞానరంగంలోను తమ మంత్రిత్వశాఖ పరిధిలో సహకరిస్తామన్నారు.సీఎం జగన్ రాష్ట్రంలో భూవిజ్ఞాన రంగంలో ప్రభుత్వ సాధించిన ప్రగతిని వివరించారు.తమ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు,రంగాలను సమానతరంగా అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్రమంత్రికి వివరించారు.కేంద్రమంత్రి కిరణ్ రిజిజును ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సముచిత రీతిన సత్కరించి, జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాల శౌరి పాల్గొన్నారు.

## ఎపిఇసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్

≫ కళాశాలల్లో రిపోర్టు చేయాలన్నారు.ధృవీకరణ పత్రాల నిర్ధారణ, కౌన్సెలింగ్ ప్రక్రియ తదితర అంశాల కోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 14 సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసామని తెలిపారు. ధృవీకరణ పత్రాల నిర్ధారణ కోసం విద్యార్థులు ఏపీ ఈసెట్ ర్యాంకు కార్డు, హాల్ టిక్కెట్టు, పదవ తరగతి ఉత్తీర్ణత పత్రం, డిప్లొమా మార్కుల జాబితా, ప్రొవిజనల్ సర్టిఫికెట్,ఏడవ తరగతి నుంచి డిప్లొమా స్టడీ సర్టిఫికెట్,టీసీ,ట్యూషన్ ఫీజు రీఎంబర్స్‌మెంట్ కోరుకునే అభ్యర్థులు 2020 జనవరి 1 తరువాత జారీ చేసిన ఆదాయ ధృవీకరణ పత్రం, వివిధ రిజర్వేషన్లు అవసరమైన ధృవీకరణ పత్రాలు, లోకల్ స్టేటస్,ఈడబ్ల్యూఎస్ ధృవీకరణ తదితర పత్రాలు సిద్ధం చేసుకోవాలన్నారు.

## నేటి నుంచి సీఎం జగన్, కడప పర్యటన

≫ కెనాల్ డెవలప్ మెంట్ ఫేజ్-1 పనులను ప్రారంభించనున్నారు.పులివెందులలోని న్యూటెక్ బయో సైన్సెస్‌ను ప్రారంభిస్తారు.తరువాత పులివెందులలోని ఏపీ కార్ల్‌లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఐఎస్‌టీపి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ముఖ్యమంత్రి జగన్ ప్రారంభిస్తారు.ఆ తరువాత పులివెందులలోని ఏపీ కార్ల్‌లో ఏర్పాటు చేసిన న్యూటెక్ బయో సైన్సెస్‌ను ప్రారంభించనున్నారు.తరువాత మధ్యాహ్నం 2.30గంటలకు పులివెందులలో వైఎస్సార్ స్పోర్ట్స్ అకాడమీని సీఎం జగన్ ప్రారం భోత్సవం చేయనున్నారు.అక్కడ కార్యక్రమం పూర్తయిన తరువాత తిరిగి ఇడుపులపాయ చేరుకుం టారు.మూడో రోజు అంటే ఈ నెల ఉదయం 9గంటలకు ఇడుపులపాయ నుంచి సీఎం జగన్ బయలుదేరి కడప చేరు కుంటారు.నగరంలో ఆయన రాజీవ్ మార్గ్,రాజీవ్ పార్కులను ప్రారంభిస్తారు.తరువాత అక్కడ నుంచి కొప్పర్తి పారిశ్రామికవాడకు చేరుకుంటారు.అక్కడి ఆల్ డిక్సన్ యూనిట్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.ఆ తరువాత కొప్పర్తి నుంచి కడప చేరుకుని అక్కడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు బయలుదేరి తిరిగి తాడేపల్లి చేరుకుంటారు.

## టమోటా రూ.250

≫ రోజులు నిల్వ ఉంటాయి. ఇదికూడా వాతిధరలపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. గురుగ్రాం ఉత్తరప్రదేశ్‌లోని ఘాజియాపూర్‌లో కిలో టమాటా 162రూపాయలుపలికింది. దేశవ్యాప్తంగా సగటుధర 95.58గా ఉంది. కోల్‌కత్తాలో 152, ఢిల్లీలో 120, చెన్నైలో 117, ముంబయిలో 108 చొప్పున ధరలు నడుస్తున్నాయి. రాజస్థాన్‌లోని చురులో అత్యల్పంగా కిలో టమాటా 31రూపాయలు పలికింది. ధరలు ఒక్కసారిగా పెరగడంతో టమాటాలు కొనాలంటే జనం జంకుతున్నారు. ఈ నేపథ్యంలో పలు రాష్ట్రప్రభుత్వాలు స్వయంగా రాయితీతో టమాటాలను తక్కువధరకు అందచేస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం కిలో రూ.50 చొప్పున ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి విక్రయిస్తోంది. అటు తమిళనాడులో స్థానిక సర్కారు కూడా రూ.60కి టమాటాలను అందచేస్తోంది. కర్నాటక రాజధాని బెంగళూరులో కిలో 101నుంచి 121 వరకూ టమోటా ధర ఉంది.

## పనితీరు మెరుగు పరచుకోండి

≫లు, తాజా పరిణామాలపై చర్చించారు.అన్ని నియోజకవర్గాల్లోని పార్టీ తాజా పరిస్థితిపై సీఎం జగన్ విశ్లేషించారు.ఆయా నియోజకవర్గాల రాజకీయ,సామాజిక అంశాలపై ఐప్యాక్ ప్రతినిధులు అందించిన పలు అంశాలపై సీఎం జగన్ సమగ్రంగా సమీక్షించారు. గడప,గడపకు మన ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతున్న తీరుపై సీఎం జగన్ సమీక్షించారు.ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల భాగస్వామ్యం, పనితీరుపై సీఎం జగన్ చర్చించారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఐప్యాక్ టీం ఇచ్చిన నివేదికలు సీఎం జగన్ నిశి తంగా చర్చించారు. ఆయా నివేదికలను పరిశీలించి కచ్చితంగా పనితీరు సరిగ్గాలేని ఇన్‌చా ర్జీలను మార్చివేస్తామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి ఇప్పటి వరకు జరిగిన సర్వేలో 61.94లక్షల గృహాలు పూర్తికావడం విశేషమన్నారు. సచివాలయాల క్యాంపుల ద్వారా 14.9లక్షల మంది ప్రజలు ప్రయోజనం పొందుతున్నారు. రాష్ట్ర వ్యాప్త_ంగా 15,000 శిబిరాలను నిర్వహించే లక్ష్యంలో భాగంగా వారం వ్యవధిలో 4,170 క్యాంపులను విజయవంతంగా నిర్వహించడంతో ప్రభుత్వం గణనీయ ప్రగతిని సాధించిందన్నారు.పథకాలు,/ ధృవీకరణ పత్రాలకు సంబంధించి 1902 హెల్ప్‌లైన్ ఫోన్ చేసి, పరిష్కరించుకుంటున్నారని సంఖ్య అధికంగానే ఉందన్నారు.సత్వర సేవలను అందించి ప్రజల సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో ముందుకు అడుగులు వేద్దామన్నారు.మన లక్ష్యం 175కి 175కి అనుకూల ఫలితాలు సమిష్టి కృషితో ప్రజా భిమానంతో కచ్చితంగా సాధిస్తామనే అభిప్రాయాన్ని సీఎం జగన్ వ్యక్తం చేసారు.

## వస్త్ర వ్యాపారులపై దాడి కేసులో నిందితుల అరెస్ట్

≫తో కలిసి విజయవాడ వచ్చి పటమట లోని ఆలయ సిల్క్స్ షాపుకు వెళ్ళి ఓనర్ అవినాష్ గుప్తాను కలిసి డబ్బుల గురించి అడిగారు, ఆ సమయంలో ఓనర్ అవినాష్ గుప్తా తన సిబ్బందితో కలిసి ఫిర్యాదిని, ఫిర్యాది మిత్రులని చేతులతో,ప్లాస్టిక్ పైపుతో కొట్టి వారి బట్టలు తీయించి వారి వద్ద ఉన్న ఫోన్‌లను,బంగారపు వస్తువులను లాక్కున్నారని,సుమారు నాలుగు గంటల పాటు షాపులో బంధించి వీడియో తీసి, ఈ విషయం ఎవరికైనా చెబితే వారిని చంపి ఈ వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని బెదిరించారు. దాంతో వారు ఎవరికి ఎక్కడా ఫిర్యాదు చేయకుండా వెళ్ళిపోయారు. సదరు సంఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేసాయి. దాంతో ఫిర్యాది తమపై దాడి చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఈ నెల 7న పటమట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పటమట సిఐ కాశీ విశ్వనాథ్ వారి సిబ్బంది ఇద్దరు నింది తులైన విజయవాడ పటమట ఆలయ సిల్క్స్ ఓనర్ గుడవర్తి అవినాష్ గుప్తా,సూపర్ వైజర్ బీసెట్టి నాగేశ్వరరావులను అరెస్ట్ చేశారు. నింది తులకు ఎటువంటి రాజకీయ పార్టీతో సంబంధం లేదని ఈ సందర్భంగా సిపి క్రాంతి రాణా టాటా స్పష్టం చేశారు.

## భగ్గుమన్న ఫలక్‌నుమా

≫నడికుడి రైలు మార్గంలో యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మాయిపల్లి పగిడిపల్లి రైల్వేస్టేషన్ల మధ్య కెబిఆర్ ఇండస్ట్రీ కాలేజీ సమీపంలో ఉదయం 11 గంటలకు జరిగింది. ముందుగా ఎస్ 4 భోగీలో మంటలు చెలరేగి ఎస్2,3,4,5,6,7 భోగీలకు మంటలు వ్యాపించాయి. ఈ విషయం తెలిసిన రైల్వే అధికారులు స్థానిక పోలీసులు ఫైర్ ఇంజన్లకు అప్రమత్తం చేయడంతో 8 ఫైర్ ఇంజన్లు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చి మిగతా భోగీలకు నష్టం జరగకుండా రెండున్నర గంటల్లోనే మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే మూడు బోగీలు పూర్తిగా దగ్ధం కాగా నాలుగు బోగిలు పాక్షికంగా దగ్ధమయ్యాయి. రైలు ప్రయాణికులందరిని కెబిఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు తరలించి భోజన వసతులు కల్పించారు. కొంతమంది రైలు కట్ట మార్గాన హైదరాబాద్ మెయిన్ రోడ్డుకు చేరుకొని బస్సులలో సికింద్రాబాద్‌కు వెళ్లారు.

**విచారణకు ఆదేశం..దక్షిణ మధ్య రైల్వే జీఎం** :రైలు ప్రమాదంపై దక్షిణ మధ్య రైల్వే జీఎం ఏకే జైన్ విచారణకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రయాణికులను సికింద్రాబాద్ స్టేషన్ తరలిస్తున్నామని ట్రాక్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం సహాయక చర్యల్లో పాల్గొన్నారని తెలిపారు.

**త్రిపుభయాందోళనకు గురైన ప్రయాణికులు**

ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడిన ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తమ సామాగ్రి అంతా కాలి బూడిద అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం కోసం హైదరాబాద్‌కు వెళ్తున్నాను తన సర్టిఫికెట్లన్నీ రైల్లోనే ఉన్నాయని అవి నా కళ్ళముందే కాలిపోయాయని ఓ యువతి కన్నీరుమున్నీరు అయ్యింది. **ఈ ప్రమాదానికి ఐటీటుల వల్లనే లేకుల సంబంధం లేదు :** ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో జరిగిన మంటల ఘటనపై సిపిఆర్ఓ రాకేష్ స్పందిస్తూ పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరమే ప్రమాదానికి గల కారణాలు వెల్లడిస్తామన్నారు. ఈ ప్రమాదానికి ఐటీల వల్లనే బెదిరింపు లేఖకు సంబంధం లేదన్నారు. విషయం తెలిపిందే.

## విద్రోహమా

≫ రైనా ఆ బ్యాగులో బాంబులు లేదా సిగరెట్టు కాల్చివేశారా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ బ్యాగుకు సంబంధించిన ప్రయాణికులు ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ స్టార్ట్ అయిన నుండి భోగిలో ఉన్నట్లు ప్రమాదాన్ని పసిగట్టి చైన్ లాగిన విజయవాడ ప్రయాణికులు చెప్పున్నారు. ఈ ప్రమాదంపై రైల్వే క్లూస్ టీం రంగంలోకి దిగింది. మంటల్లో దగ్ధమైన భోగీల ప్రయాణికుల స్టేట్మెంట్ రికార్డు చేశారు.

### వారం - వర్జ్యం

8-7-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, రాత్రి పుబర్వసు

షష్ఠి 3.03-14; పూర్వాభాద్ర ఉ.02-19

వర్జ్యం ఉ.09-50 ల 11-19

రా.కా.ఉ.9-00-10.30 ల

యమగండం మ.1-30 ల 3-00 ల

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 ల

### వారఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వృత్తి ఉద్యోగాల్లో వ్యవహారిక లాభం.

**మిథునం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కర్కాటకం:** సోదరుల సహాలే పాల్గొంటారు. ఆకస్మిక ధన లాభం.

**సింహం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ప్రశాంతత కరువవుతుంది.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారాలు విడిపోతారు. రుణాలు చేయాల్సి వస్తుంది.

**తుల:** శుభ యోగం. క్రయ-విక్రయాలు యథాతథం. మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** స్త్రీలకు సమస్యలుంటాయి. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**ధనుస్సు:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు.శుభ వార్తలు వింటారు.

**మకరం:** స్త్రీలకు సమస్యలు. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**కుంభం:** విలువైన వస్తువుల సమకూర్చుకుంటారు. సమస్యలు తీరుతాయి.

**మీనం:** ఉద్యోగులకు ధన లాభం. పేరు ప్రతిష్టలు పెరుగుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:07/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 564124
2nd Prize Rs.7000/- 33304
3rd Prize Rs.3500/-
10216 13059 22172 25923 67576
68803 79979 85485 89484 96940
4th Prize Rs.200/-
0327 1504 3194 5841 6261 6521 7342 7612 9343 9660
5th Prize Rs.100/-
0832 1283 1449 2143 2326 3443 5584 7783 8977 9651
6th Prize Rs.50/-
0097 1181 2637 4787 6303 7539 8924 0119 1328 2692 5125 6308 7656 8986 0206 1363 2784 5250 6402 7758 9083 0250 1585 2978 5541 6494 7827 9236 0455 1627 3107 5553 6565 7857 9332 0461 1640 3360 5698 6789 7934 9333 0470 1703 3714 5960 6906 8022 9373 0653 1854 3728 5975 7008 8371 9416 0655 2247 3888 5976 7048 8427 9510 0746 2290 4145 6064 7075 8445 9978 0852 2427 4252 6142 7131 8487 0913 2454 4294 6159 7171 8533 0991 2507 4341 6195 7353 8756 1017 2571 4536 6218 7504 8818 1109 2585 4546 6246 7524 8840

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 236986
2nd Prize Rs.7000/- 39215
3rd Prize Rs.3500/-
04990 13103 59224 65068 69523
70994 75612 86878 93894 95218
4th Prize Rs.200/-
3523 3832 4748 6737 6884 8962 9613 9922 9983 9991
5th Prize Rs.100/-
0171 3457 3963 6314 6813 6859 6932 7303 8785 9769
6th Prize Rs.50/-
0180 1924 3405 4491 5751 7476 8861 0219 1977 3451 4492 5847 7796 8908 0726 1990 3632 4727 5862 7851 8930 0790 2296 3649 4812 5940 7860 9163 0794 2504 3686 4820 6153 8095 9252 0843 2509 3726 4909 6337 8243 9525 0941 2528 3736 4959 6359 8443 9567 1350 2540 3774 4979 6368 8457 9667 1369 2618 4060 5170 6586 8485 9702 1434 2735 4091 5192 6605 8493 9990 1490 2836 4132 5332 6750 8497 1528 2845 4163 5513 6752 8500 1618 3158 4281 5540 6821 8667 1631 3205 4354 5592 7411 8745 1803 3377 4415 5749 7412 8854

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:07/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 399871
2nd Prize Rs.7000/- 68751
3rd Prize Rs.3500/-
19563 24762 28598 56621 80310
82675 84762 90063 93956 95503
4th Prize Rs.200/-
0079 0474 0489 1495 2391 4106 4791 6008 6773 6877
5th Prize Rs.100/-
0210 1726 2930 3509 4393 5524 5706 5772 9491 9955
6th Prize Rs.50/-
0124 1198 3053 4983 6414 7606 9093 0128 1224 3072 5020 6434 7732 9203 0314 1272 3102 5053 6583 7800 9251 0339 1371 3138 5363 6800 7898 9357 0407 1851 3140 5374 6926 7945 9370 0416 1923 3194 5483 6951 8064 9530 0578 2221 3205 5540 6999 8205 9705 0602 2227 3552 5734 7012 8456 9761 0821 2265 3841 5790 7084 8461 9904 0880 2352 4038 5949 7236 8643 9990 0897 2782 4073 5986 7261 8711 0989 2837 4427 6081 7392 8757 1004 2885 4583 6163 7494 8761 1040 2993 4587 6290 7578 8832 1077 3008 4652 6298 7604 9061

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 592759
2nd Prize Rs.7000/- 08564
3rd Prize Rs.3500/-
01128 13210 19826 25885 32092
40836 52835 56270 56463 68208
4th Prize Rs.200/-
0741 0967 1412 1621 2968 4716 4924 4973 5734 8572
5th Prize Rs.100/-
4292 4670 4705 5034 5584 5806 5991 8005 8661 9265
6th Prize Rs.50/-
0160 1155 2467 3793 5337 7253 9022 0245 1169 2604 4044 5496 7415 9187 0268 1258 2655 4090 5606 7427 9347 0410 1535 2754 4321 5853 7472 9431 0441 1572 2761 4377 5866 7539 9460 0519 1703 2907 4403 5903 7638 9546 0546 1733 3048 4441 6156 8195 9664 0582 1788 3126 4643 6262 8231 9699 0608 1827 3227 4695 6276 8423 9907 0697 1974 3249 4738 6382 8827 9945 0728 2101 3288 4939 6405 8852 0916 2118 3332 4947 6499 8910 0954 2123 3530 4994 6528 8963 1078 2358 3697 5060 6532 8978 1106 2460 3771 5243 7222 9010

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:07/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 425435
2nd Prize Rs.7000/- 32861
3rd Prize Rs.3500/-
32831 35053 42300 43116 50117
58420 75513 77115 91433 98837
4th Prize Rs.200/-
0088 0176 0696 0725 3907 3974 7851 8957 9821 9893
5th Prize Rs.100/-
0209 0735 1606 3460 3601 6663 7891 8401 9032 9974
6th Prize Rs.50/-
0143 1654 3653 4619 6499 8017 9045 0174 1718 3837 4771 6602 8241 9169 0210 1877 3875 4774 6659 8321 9170 0285 1993 4092 4822 6677 8380 9508 0340 2026 4109 4931 6874 8388 9583 0542 2058 4232 4959 6971 8510 9640 0657 2310 4284 4964 6976 8536 9801 0705 2352 4287 5047 7057 8654 9864 0990 2465 4301 5078 7275 8673 9947 1131 2529 4339 5472 7286 8699 9967 1183 2562 4342 5579 7532 8828 1474 2628 4443 5775 7603 8874 1569 2883 4533 6140 7683 8901 1603 2895 4557 6140 7863 8998 1604 3456 4598 6461 8013 9041

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 118147
2nd Prize Rs.7000/- 48457
3rd Prize Rs.3500/-
09176 22599 29884 36658 66544
82627 93184 95953 96404 97392
4th Prize Rs.200/-
0054 0075 0278 1623 2691 2983 3860 4267 6589 7924
5th Prize Rs.100/-
1035 2062 2695 2892 4877 5308 5518 8358 9158 9557
6th Prize Rs.50/-
0248 2065 2875 3974 5857 8099 9303 0361 2078 2921 4060 5979 8162 9363 0477 2110 2967 4299 6003 8464 9375 0503 2169 3028 4526 6005 8598 9401 0595 2197 3063 4553 6116 8706 9428 0702 2257 3072 4566 6370 8741 9465 0744 2269 3162 4659 6568 8781 9499 0897 2321 3225 4819 6612 8833 9710 1072 2346 3302 4983 6882 8845 9730 1360 2347 3431 5149 7017 8859 9776 1440 2598 3749 5330 7031 8933 1746 2612 3775 5632 7430 9110 1773 2660 3798 5658 7450 9177 1837 2703 3852 5687 7804 9295

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:07/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 947612
2nd Prize Rs.7000/- 26531
3rd Prize Rs.3500/-
02752 38471 42700 44620 51966
53243 64631 69874 75678 92061
4th Prize Rs.200/-
0996 1236 2329 2424 2878 5279 5288 6174 9136 9671
5th Prize Rs.100/-
0460 1738 4162 4351 6052 6888 7519 7688 7871 8817
6th Prize Rs.50/-
0090 1589 2685 4504 5950 7116 8991 0148 1637 2692 4651 6019 7261 9090 0208 1806 2931 4677 6104 7263 9360 0273 1881 3161 4883 6307 7744 9621 0417 1946 3204 4905 6442 7756 9638 0474 1995 3388 4990 6467 7805 9877 0802 2178 3712 5026 6476 7820 9896 0831 2322 3764 5100 6491 7897 9932 0887 2440 3905 5159 6523 8131 9957 0910 2441 4065 5599 6768 8313 0962 2493 4072 5619 6813 8456 1220 2529 4275 5623 6843 8653 1231 2606 4286 5816 6934 8796 1531 2653 4292 5937 7088 8958

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 454670
2nd Prize Rs.7000/- 45707
3rd Prize Rs.3500/-
03784 26536 28822 72800 78429
81476 82799 90555 94658 95112
4th Prize Rs.200/-
0519 1103 1763 1782 3357 7352 7387 7708 8016 8783
5th Prize Rs.100/-
0689 0783 1303 2109 4157 5452 7062 7626 7991 9894
6th Prize Rs.50/-
0015 1394 3169 4755 6527 7452 9124 0050 1450 3201 5076 6550 7527 9250 0291 1480 3254 5079 6566 7662 9264 0763 1669 3275 5214 6573 7882 9419 0889 1707 3318 5277 6580 8072 9427 0916 1885 3330 5366 6585 8158 9530 0994 2270 3518 5416 6613 8187 9613 1109 2307 3801 5605 6650 8192 9616 1166 2518 3883 5669 6832 8389 9827 1200 2702 3901 5713 6945 8458 9842 1203 2840 4283 5805 6993 8509 1309 2921 4339 6115 7054 8646 1315 2973 4359 6221 7117 8746 1332 3012 4372 6244 7232 8939 1366 3023 4483 6355 7412 9098

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:07/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 328967
2nd Prize Rs.7000/- 57259
3rd Prize Rs.3500/-
01608 04052 19307 28158 28725
61165 72058 81516 87794 98583
4th Prize Rs.200/-
1706 2179 2273 2527 3027 3372 8209 8305 8743 8922
5th Prize Rs.100/-
0311 1162 1220 4597 5460 7053 7262 8040 9702 9997
6th Prize Rs.50/-
0193 1399 3078 4304 5903 7669 8986 0208 1738 3161 4531 5911 7786 9216 0225 1787 3282 4545 6006 8015 9225 0240 2158 3317 4587 6432 8090 9228 0391 2265 3327 4924 6510 8130 9323 0449 2284 3333 5029 6625 8266 9325 0452 2371 3352 5204 6741 8281 9358 0474 2400 3356 5264 6796 8297 9649 0579 2415 3358 5343 6870 8377 9757 0794 2473 3483 5369 6934 8469 9969 0799 2520 3614 5414 6961 8513 1033 2832 3733 5463 7242 8756 1217 2848 3791 5606 7245 8833 1259 2863 3842 5774 7272 8897 1325 2955 4144 5792 7429 8954

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 536353
2nd Prize Rs.7000/- 62378
3rd Prize Rs.3500/-
01640 09937 25169 46735 62041
68027 71020 81814 83607 93095
4th Prize Rs.200/-
0025 0281 0343 2363 3920 4427 5693 8603 8682 9312
5th Prize Rs.100/-
0020 1017 1862 2196 4123 4944 5827 7118 8187 9517
6th Prize Rs.50/-
0103 2194 3671 4633 5559 7915 9159 0130 2234 3714 4654 5690 7935 9194 0188 2355 3748 4710 5949 8069 9235 0275 2373 3810 4723 6078 8090 9272 0987 2616 3934 4813 6303 8191 9325 1331 2862 4081 4879 6687 8372 9343 1390 2916 4112 4911 6704 8480 9365 1456 2929 4127 4932 6927 8525 9383 1509 3058 4143 4969 7157 8675 9433 1541 3142 4153 5259 7258 8746 9962 1687 3219 4183 5283 7332 8870 1925 3379 4186 5316 7429 8925 1998 3397 4235 5342 7448 8952 2002 3527 4241 5413 7505 8972 2130 3582 4282 5504 7704 9149

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:07/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 929522
2nd Prize Rs.7000/- 42947
3rd Prize Rs.3500/-
18284 18731 29851 31698 53148
64375 75596 86320 97209 97632
4th Prize Rs.200/-
0313 0419 0846 2732 3564 3807 4557 4701 5342 6651
5th Prize Rs.100/-
0880 2582 3391 4499 5682 5986 7366 7699 8407 9234
6th Prize Rs.50/-
0000 1570 2749 4125 5932 7588 9227 0013 1675 2817 4262 6117 7753 9249 0122 1786 2915 4462 6148 7827 9264 0559 1926 3127 4467 6153 8188 9273 0674 2030 3236 4541 6199 8526 9462 0685 2041 3355 4572 6204 8640 9470 0732 2108 3398 4661 6271 8708 9488 0770 2215 3589 4823 6325 8710 9581 0821 2307 3598 4833 6389 8820 9615 0975 2449 3659 4851 6699 8848 9707 1006 2464 3664 4886 6820 8867 1075 2551 3696 5528 7210 8921 1239 2643 3763 5730 7260 9044 1307 2664 3838 5821 7293 9068 1403 2659 3971 5835 7333 9136


DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 139257
2nd Prize Rs.7000/- 52934
3rd Prize Rs.3500/-
17266 17713 28550 39648 41476
52385 63348 74653 85331 96854
4th Prize Rs.200/-
1919 2279 2611 2972 4465 6959 6965 7843 8008 8897
5th Prize Rs.100/-
0109 0217 0548 1861 3305 3416 5397 5862 6513 7152
6th Prize Rs.50/-
0000 1566 2948 4345 6709 8075 9269 0065 1605 2975 4582 6874 8385 9288 0278 1608 3018 4595 6914 8399 9321 0420 1782 3041 4877 7019 8406 9475 0456 1853 3052 5046 7096 8425 9494 0539 1978 3116 5100 7142 8465 9596 0792 2106 3412 5114 7200 8519 9662 0881 2154 3560 5249 7235 8525 9810 0889 2476 3778 5265 7326 8555 9812 1064 2627 3935 5394 7364 8679 9992 1111 2660 3988 5702 7375 8734 1137 2756 4039 5853 7460 8764 1144 2796 4106 5878 7494 8801 1276 2804 4176 5967 7603 8832 1455 2877 4192 6098 7754 9267

08-07Pg6exHMNWJQE:Layout 1 7/8/23 12:44 AM Page 1



# జాబిల్లిపై పరిశోధనలే చంద్రయాన్-3 లక్ష్యం

**శ్రీహరికోట (తడ),జులై 7 ప్రభాతవార్త:**అంతరిక్ష రంగంలో భారత్ మరోసారి జేజేలందుకోవడానికి చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తోంది. ఇస్రో శాస్త్రవేత్తలు పట్టువదలని విక్రమార్కుల్లా రెండు పరాజయాల అనంతరం మూడోసారి చంద్రయాన్-3ని జాబిల్లిపై పరిశోధనలకు పంపిస్తోంది. ఇందుకు సంబంధించి తిరుపతి జిల్లా శ్రీహరికోటలో చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఈ నెల 14న మధ్యాహ్నం సరిగ్గా 2.35 గంటలకు షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్‌నుంచి భారత భారీ రాకెట్ ఎల్‌విఎం3-ఎం4 చంద్రయాన్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. భూమికి దగ్గర దూరం 170 కిలోమీటర్లు, ఎక్కువ దూరం 36వేల 500 కిలోమీటర్ల ఎలిప్టిక్ పార్కింగ్ కక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని ఉంచుతుంది. ఉపగ్రహంలోని కీలకపరికరాలు ల్యాండర్, రోవర్‌ను ప్రొపల్షన్ మాడ్యూల్‌లో 100 కిలోమీటర్ల వృత్తాకార ధ్రువ చంద్ర కక్ష్యలోకి తీసుకొచ్చి వేరు చేయాల్సి ఉంది. ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతంలో 69.37 సౌత్ పోల్ 32.35, ఈస్ట్ పోల్ సమీపంలో చంద్రుని ఉపరితలంపై రోవర్‌తో ఎలాంటి కుదుపులు లేకుండా దిగాల్సి ఉంది. చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితేనే మన పరికరాలు పనిచేస్తాయి. గతంలో కేవలం సాఫ్ట్ ల్యాండింగ్ జరగకపోవడం వల్ల ఇస్రోకి కొన్ని కోట్ల రూపాయల నష్టం శాస్త్రవేత్తలకు కొన్ని వేల పనిగంటలు నిరుపయోగమయ్యాయి. ఈ సారి చంద్రయాన్-3 చంద్రుని కక్ష్యలో సాఫ్ట్ ల్యాండింగ్ జరిగే సమయాన టచ్ డౌన్ వేగం కేవలం సెకనుకు రెండు మీటర్లుగా ఉండాల్సి ఉంది. ఇది నిలువుగా దిగేటప్పుడు వేగం మాత్రమే, క్షితిజ సమాంతరంగా దిగేటప్పుడు సెకనుకు కేవలం 0.5 మీటర్ల వేగం మాత్రమే ఉండి అతి మెల్లగా సాఫ్ట్ ల్యాండింగ్ కావాల్సి ఉంది. అప్పుడు మాత్రమే ఈ ప్రయోగం విజయ వంతమైనట్లు లెక్క. రోవర్ ఆప్రాంతంలో సంచరించే సమయాన చంద్రుని ఉపరితలంపై రసాయన విశ్లేషణ నిర్వహిస్తుంది. భూమితో కమ్యూకేషన్లు ప్రారంభించడానికి ప్రొపల్షన్ మాడ్యూల్ కమ్యూనికేషన్ రిలే కొరకు చంద్ర కక్ష్యలోనే ఉంటుంది.






14న ప్రయోగించే చంద్రయాన్-3 ఉపగ్రహం, షార్ సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి చంద్రయాన్-3తో పాటు నింగికి ఎగరనున్న ఎల్‌విఎం3-ఎం4 రాకెట్

## ప్రపంచ శాస్త్రవేత్తల దృష్టి శ్రీహరికోటపైనే, ముహూర్తం ప్రకటించడంతో హుషార్‌గా పనులు, ప్రయోగం చూసేందుకు వీక్షకులకు అనుమతి

**చంద్రయాన్-3లో సాంకేతిక ఉపకరణాలు:** ఈ సారి చంద్రయాన్-3లో ఆర్బిటర్ లేకుండా కేవలం ల్యాండర్, రోవర్‌లు మాత్రమే వినియోగిస్తున్నారు. చంద్రయాన్-2లో ఈ ల్యాండర్‌కు విక్రమ్ ల్యాండర్ అని, రోవర్‌కు ప్రజ్ఞాన్ రోవర్ అని పేరు పెట్టారు. అయితే విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ కాకపోవడంతో ఆ ప్రయోగం విజయవంతం కాలేదు. రోవర్ కూడా పనిచేయలేకపోయింది. అయితే చంద్రయాన్-2లోని ఆర్బిటర్ మాత్రం చంద్రుని చుట్టూ తిరిగి కొన్ని కీలక పరిశోధనలను అంతరిక్ష శాస్త్రజ్ఞులకు అందజేసింది. ఈ సారి ల్యాండర్‌లో అమర్చే ఉపకరణాలలో చంద్రఉపరితల ధర్మోఫిజికల్ ప్రయోగం చేపడుతున్నారు. ల్యాండింగ్ సైట్ చుట్టూ భూకంపాన్ని కొలవడానికి చంద్ర భూకంప చర్య కోసం పరికరం మరియు ప్లాస్మా సాంద్రత దాని వైవిధ్యాలను అంచనా వేయడానికి లాంగ్ ముయర్ ప్రోబ్, చంద్ర లేజర్ శ్రేణి అధ్యయనాల కోసం అమెరికా స్పేస్ ఏజన్సీ నాసా అమ ర్చిన పాసివ్ లేజర్ రెట్రో రిఫ్లెక్టర్ అరె అనే ఉపకరణాన్ని కూడా చంద్రయాన్-3లో అమర్చి ఉన్నారు. ఇక రోవర్‌లో ల్యాండింగ్ సైట్ సమీపంలోని మూలక కూర్పును పొం దడం కోసం ఆర్ఫా పార్టికల్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్ మరియు లేజర్ ప్రేరిత బ్రేక్‌డౌన్ స్పెక్ట్రో స్కోపిని అమర్చి ఉన్నారు. ఒక విధంగా ఈ పరికరాలు గతంలో అమెరికా చైనా రష్యాలు చంద్రునిపై పరిశోధనల కోసం ప్రయోగించిన వాటి కన్నా భిన్నమైనవి. చంద్రునిమీద సరికొత్త ప్రాంతంలో గతంలో చేయని పరిశోధనలను కూడా ఈ పరికరాలు చేయనున్నాయి. అందుకనే చందమామ రమ్మంటే ఊరికే పోకుండా ఈ పరికరాలన్నీ సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకొని చంద్రుని అంచుచూసేందుకు వెళుతున్నాయి. ఈ ప్రయోగం విజయవంతంకావాలని దేశంతోపాటు ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలావుంటే శుక్రవారం శ్రీహరికోటలో చంద్రయాన్-3 ప్రయోగానికి సంబంధించి వెహికల్ ఎలక్ట్రికల్ టెస్టులన్నీ కంప్లీట్ చేశారు.వీక్షకుల గ్యాలరీనుంచి అనుమతినిస్తూ షార్ అధికారులు వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

# సీమలో ప్రయోగాత్మక స్టాంపింగులు కొనసాగింపు

**గుంతకల్లు రైల్వే, జులై 7 ప్రభాతవార్త:** రాయలసీమ ప్రాంతం నుంచి వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రోజువారి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ప్రజల సౌకర్యార్థం కల్పించిన హాల్టింగ్/స్టాంపింగ్‌లను ఈ నెల 10 నుంచి కొనసాగిస్తు దక్షిణ మధ్య రైల్వే ప్రయోగాత్మక స్టాంపింగులకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది. గుంతకల్లు రైల్వేడివిజన్ మీదుగా తిరుపతి-కొల్హాపూర్-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 17415/16 హరిప్రియ ఎక్స్‌ప్రెస్‌కు నందలూరు, ఓబుళవారి పల్లి రైల్వే స్టేషన్లలోను, విశాఖపట్నం-కడప-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 17488/87 తిరుమల ఎక్స్‌ప్రెస్‌కు నందలూరులోను, తిరుపతి-నిజామాబాద్-తిరుపతిల మధ్య తిరిగేనెంబర్ 12793/34 రాయలసీమ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఓబుళవారిపల్లి రైల్వే స్టేషన్లలో ప్రయోగాత్మక హాల్టింగ్/స్టాంపింగ్‌లను కొనసాగిస్తున్నట్లు పేర్కొంది.



# 10వతేదీ నుండి 12వరకు త్రైమాసిక మెట్లోత్సవం

## మూడురోజులు సామూహిక భజనలు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 10వతేదీ సోమవారం నుండి 12వతేదీ బుధవారం వరకు మూడురోజులు త్రైమాసిక మెట్లోత్సవం జరుగుతుంది. తిరుపతిలోని రైల్వేస్టేషన్ వెనుక ఉన్న గోవిందరాజస్వామి సత్రాల్లో త్రైమాసిక మెట్లోత్సవం జరగనుంది. మూడురోజులపాటు ఉదయం సుప్రభాతం, సామూహిక భజన కార్యక్రమాలు చేపడతారు. సాయంత్రం సంగీత విభావరి, ప్రవచన కార్యక్రమాలు ఉంటాయి. జులై 10వతేదీ సాయంత్రం 4గంటలకు గోవిందరాజస్వామి ఆలయం నుండి మూడోసత్రం ప్రాంగణం వరకు శోభాయాత్ర నిర్వహిస్తారు. జులై 12వతేదీ ఉదయం 4గంటలకు అలిపిరి పాదాలమండపం వద్ద మెట్లపూజ నిర్వహిస్తారు. అనంతరం వేలసంఖ్యలో వచ్చే భజన మండళ్ళ సభ్యులతో సాంప్రదాయ భజనలు చేస్తూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. గతంలో ఎందరో మహనీయులు భక్తిప్రపత్తులతో వేంకటాద్రిపర్వతాన్ని కాలినడకన అధిరోహించి స్వామివారి అనుగ్రహం పొందారు. అలాంటివారి అడుగుజాడల్లో నడిచి ఆ దేవదేవుని కృపకు పాత్రులు కావాలనితలంపుతో దాససాహిత్య ప్రాజెక్టు మెట్లోత్సవం కార్యక్రమం నిర్వహిస్తోంది.



# ప్యాకేజీ ఇవ్వడంతోనే వారాహి తొలివిడత యాత్ర పూర్తి!

## మరో ప్యాకేజీ ఇస్తే మలివిడత యాత్ర చేస్తాడు

## జనసేనాని పవన్‌పై వెల్లంపల్లి విమర్శలు



**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్యాకేజీ స్టార్ అని, ప్యాకేజీ అందడం వల్లే వారాహి తొలివిడత యాత్ర పూర్తిచేశాడని మాజీ మంత్రి, వైసిపి ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసులు విమర్శించారు. మరో ప్యాకేజీ ఇస్తే రెండవ విడత యాత్రను ప్రారంభిస్తారని ఎద్దేవాచేశారు. ప్యాకేజీ స్టార్‌గురించి మాట్లాడటం అనవసరమని అన్నారు. ఎవరెన్ని యాత్రలు చేసినా జగన్ మరోసారి సిఎం కావడాన్ని ఆవలేరని అన్నారు. వైసిపి రెండవసారి ఘనవిజయం సాధిస్తుందని వెల్లంపల్లి ధీమా వ్యక్తం చేశారు. రెండవ ప్యాకేజీ ఎప్పుడు అందితే అప్పుడు మరో విడత యాత్ర పవన్ చేస్తాడని అన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన వెల్లంపల్లి శ్రీనివాస్ ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. అనంతరం టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సమాజంలో మంచిని పెంపొందించేలా ఎస్వీబిసి ఉద్యోగులు పనిచేయాలి

## విశ్వవ్యాప్త గుర్తింపుపట్ల టిటిడి హర్షం



**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** భక్తితో బాటు సమాజంలో మంచిని పెంపొందించడానికి జరుగుతున్న కృషిని భవిష్యత్తులో మరింతగా ముందుకు తీసుకుపోవడానికి ఎస్వీబిసి ఉద్యోగులు పనిచేయాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమిష్టి కృషితో ఛానల్ ఈ స్థాయికి చేరుకుందని చెప్పారు. ఛానల్ ప్రారంభమై 15సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్ళ తమ ధర్మకర్తలమండలి హయాంలో ఎస్వీబిసికి ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎస్వీబిసి ద్వారా మరింత విస్తృతంగా చక్కటి ధర్మప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని చెప్పారు. కరోనా సమయంలో ప్రజలు ఇళ్ళనుండి బయటకు రావడానికి కూడా భయపడిన సమయంలో ఇఒ ధర్మారెడ్డి ఆధ్వర్యంలో భక్తులను ఆకటుకునేలా చక్కటి కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేశారని చెప్పారు. సుందరకాండ,భగవద్గీత వంటి పారాయణాలు,ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకర్షించాయన్నారు. తద్వారా ఛానెల్‌కు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది వీక్షకులు పెరిగారని, ఎస్వీబిసి యూట్యూబ్, ఆన్‌లైన్ రేడియో భక్తుల ఆదరణ పొందుతున్నాయన్నారు. ఛానెల్ ఉద్యోగుల సంక్షేమానికి కూడా మరిన్ని చర్యలు తీసుకుంటా మన్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ టిటిడి విద్యాసంస్థలతో బాటు సంస్కృత విశ్వవిద్యాలయంలోని పండితులు, ప్రవచనకర్తలు, మేధావులను అనుసంధానంచేసి చక్కటి కార్యక్రమాలకు రూపకల్పన చేశామన్నారు. జులై 3వతేదీ నుండి ప్రారంభమైన శ్రీమద్భాగవతం ప్రవచనానికి విశేషమైన స్పందనవస్తోందన్నారు. భక్తితోపాటు సమాజంలో మంచిని పెంపొందించేలా కార్యక్రమాలు ఉండాలన్నారు. వార్షికోత్సవం సందర్భంగా ఉద్యోగులకు నిర్వ హించిన క్రీడాపోటీల్లో విజేతలకు ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒఏవి ధర్మారెడ్డి, ఎస్వీబిసి ఛైర్మన్ సాయికృష్ణయాచేంద్ర పాల్గొని బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డుసభ్యుడు నందకుమార్, టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశి వమూర్తి, ఎస్వీబిసి బోర్డు సభ్యురాలు వసంతకవిత, సలహాదారుడు నాగదుర్గారావు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యకల్యాణానికి విశేష స్పందన



**శ్రీకాళహస్తి,జులై 7 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా ధార్మిక కేంద్రంగా విరాల జిల్లుతోంది. తిరుమలలో వెలసిన కలియుగ దైవం వచ్చే భక్తులకు సిరి సం పదలు నొసంగుతుండగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయు లింగేశ్వరుడు శాంతి సౌఖ్యాలను అందిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఒక్క బుధవా రం మినహాయించి మిగిలిన రోజుల్లో కనీసం పాతికవేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ఇందులో 25శాతం మంది రాహు కేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్నారు. అంతేకాక ఆలయానికి సంబందించిన రాహుకేతుదోష నివారణ పూజలు, అభిషేకాలే కాకుండా నిత్యసేవలకు కూడా విశేష స్పందన లభిస్తుంది.ఈ నేపథ్యంలో ఆకాశ వినాయకుని ఆలయానికి పక్కనే స్వామి అమ్మవార్లకునిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు.ఈ సేవలతో పాటు మృత్యుంజయ అభిషేకాలు, శనీశ్వరాభిషేకాలు, దక్షిణామూర్తికి అభిషేకాలు, అభయవెంకటేశ్వరస్వామి అభిషేకాలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుం టుంది. ప్రస్తుతం ధర్మకర్తల మండలి బంగారు నాగపడగలతో హోమాలు ఏర్పాటు చేసి రాహుకేతుదోష నివారణ పూజలు జరపాలనే ప్రతిపాదన చేసింది.

**నిత్యకళ్యాణం-పచ్చతోరణం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో రూ.2500ల రాహుకేతుదోష నివారణ పూజలు జరిపే మండపం పక్కనే స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం నిర్వహిస్తుంటారు. ఒక్కసారి రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకునే భక్తులు నిత్యకళ్యాణాన్ని చూసిన తరువాత రెండవ సారి వచ్చినపుడు తప్పకుండా పూజలు జరుపుకుంటున్నారు. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర అలంకరిస్తున్నారు. వజ్రవైఢూర్యాలు పొది గిన కిరీటాన్ని చక్కగా అలంకరిస్తున్నారు.ఈ నేపథ్యంలో కళ్యాణోత్సవం నిర్వహిస్తు న్నారు. కళ్యాణ మండపాన్ని చక్కగా మామి డితోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేసారు. స్వామి అమ్మవార్లను వధూవరు లుగా ముస్తాబు చేసారు. ఉభయదారు లేకు న్నా దేవస్థానమే స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మన సం ప్రదాయం మేరకు స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను ముస్తాబు చేసి హోమాలు ఏర్పాటు చేసి కళ్యాణ తంతును నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం అమ్మవారికి చక్కగా అలంకరించారు.అభిషేకాలు నిర్వహించి నైవేద్యం సమ ర్పించారు.తరువాత నిత్యకళ్యాణోత్సవం శాస్త్రోక్తంగా సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.కళ్యాణ వేదిక ముందు హోమాలు, పరిసరాలు అరటి చెట్ల తోనూ,మామిడి తోరణాలతో ముస్తాబు చేసారు.వేదపండితులు వేద మంత్రా లను పఠిస్తుండగా కళ్యాణ తంతును చక్కగా నిర్వహించారు.

**కొత్తగా అర్జిత సేవలు:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒగా వికె సాగర్‌బాబు బాధ్యతలు చేపట్టిన ఏడాదిలో పలు సేవలను అర్జిత సేవలుగా తీర్చి దిద్దారు.ఈ నేపథ్యంలో నిత్యం ఏదో ఒక నిత్య సేవల్లో భక్తుల సందడి చోటు చేసుకుంటుంది.భక్తుల తాకిడిని బట్టి ఉత్సవాల్లో భక్తులు పాల్గొంటున్నారు.కొత్త ఆర్జిత సేవలకు ప్రచారంనిర్వహించటంతో భక్తులు ఇతోధికంగా సేవలు ఉపయోగించుకుంటున్నారు.

# ఏడుకొండలస్వామికి జీవితాంతం రుణపడి ఉంటాం!

## చిరుతదాడినుంచి కోలుకున్న బాలుడి తల్లిదండ్రులు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దయతోనే తమ బిడ్డ ప్రాణాలతో దక్కాడని, స్వామివారికి తాము జీవితాంతం రుణపడి ఉంటామని చిరుతపులి దాడినుంచి బయటపడి పూర్తి ఆరోగ్యంగా కోలుకున్న మూడేళ్ళ కౌశిక్ తల్లిదండ్రులు బి.పులికొండ,బి.శిరీష తెలిపారు. చిరుతదాడి జరిగిన గతనెల 22వతేదీ రాత్రి ఘటనతో 15నిమిషాల్లో టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డితో బాటు అటవీ శాఖ, పోలీసుఅధికారులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని తమ బిడ్డను చిన్నపిల్లల ఆస్పత్రికి తరలించారని అన్నారు. పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రిలో వైద్యులు కూడా ఎంతో ఓపికగా మెరుగైన వైద్యంఅందించి పూర్తి ఆరోగ్యంతో తమ బిడ్డను తిరిగి అప్పగించారని సంతోషం వ్యక్తం చేశారు. అలిపిరి నడకమార్గంలో గతనెల 22న చిరుతపులి దాడిఘటనలో తీవ్రంగా గాయపడి వైద్యచికిత్సల అనంతరం పూర్తి ఆరోగ్యంగా కోలుకున్న కౌశిక్‌ను 14రోజుల తరువాత శుక్రవారం ఉదయం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేశారు. బాలుడ్ని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి స్వయంగా దగ్గరుండి వైద్యం అందించడమేగాక డిశ్చార్జి జరిగిన సమయంలో కౌశిక్‌ను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ప్రస్తుతం బాలుడు పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. చిన్నపిల్లల హృదయాలయంలో ఉచితంగా తమబాబుకు వైద్యం అందించి ఆరోగ్యంగా అప్పగించడంపట్ల బాబు తల్లిదండ్రులు కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాధరెడ్డి, ఆర్ఎంఒ డాక్టర్ భరత్ పాల్గొన్నారు.



# వెంకన్న సేవలో సినీనటుడు శ్రీకాంత్ దంపతులు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు శ్రీకాంత్,ఊహ దంపతులు కుమారుడుతో కలసి శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయంవద్దకు చేరుకున్న శ్రీకాంత్ దంపతులకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన వీరిని చూసేందుకు భక్తులు సుముఖత చూపారు.



# తిరుమలేశుని సేవలో రష్యన్‌భక్తులు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** రష్యాకు చెందిన పలువురు భక్తులు వేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. హిందూ సాంప్రదాయం ప్రకారం సంప్రదాయ దుస్తులు ధరించి ఆలయంలోనికి చేరుకున్నారు. వీరంతా హిందూ ధర్మంపై, దేవునిపై భక్తివిశ్వాసంతో తిరుమలేశుని దర్శించుకున్నట్లు తెలిపారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల్లో ప్రభుత్వ తీరు మారాలి

## అన్యాయం చేస్తే ప్రతిఘటిస్తాం: కాంగ్రెస్‌పార్టీ ఎస్సీవిభాగం కో ఛైర్మన్ చిట్టిబాబు



**తిరుపతి,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల రిజర్వే షన్ విషయంలో ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలని,అందుకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్‌సిసెల్ కోఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు హెచ్చరించారు. చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా ఉద్యోగులతో కలసి ఉద్యమ బాట చేపతామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత కనీవినీ ఎరుగని రీతిలో దళితులపై దాడులు, అత్యాచారాలు ,వారి భూముల ఆక్రమణలు ,హత్యలు, అక్రమకేసులు పెరిగిపోయాయని ఆరోపించారు. తీవ్ర ఆవేదన కలిగించే ఈ ఘటనలు మరువకముందే ఏకంగా దళితులకు కల్పించిన రిజర్వేషన్లను కూడా తుంగలో తొక్కేలా వ్యవహరించడం దారుణమన్నారు. ఎస్సీఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులపై రాజ్యాంగం, కోర్టుతీర్పులు,ఐఎఎస్ అధికారుల కమిటీ నిర్ణయం ఒకలా ఉంటే రాష్ట్రప్రభుత్వం న్యాయశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ ఇందుకు భిన్నమైన నివేదిక ఇవ్వడం రాజ్యాంగం విరుద్ధమని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులను రాష్ట్రప్రభుత్వం అధికారులు సక్రమంగా అర్థంచేసుకోలేకపోవడమే సమస్యలకు కారణమన్నారు. ఎస్సీఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల్లో ప్రభుత్వం తీరు మారాలని, తీవ్ర అన్యాయం చేస్తే ప్రతిఘటిస్తామని గౌడపేరు చిట్టిబాబు తెలిపారు.

# జగనన్న సురక్ష పథకంతో మరింత అభివృద్ధి : మంత్రి రోజా

**నగరి, జులై 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఒక వైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ మరోవైపు అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, ప్రస్తుతం అమలు చేస్తున్న జగనన్న సురక్ష పథకంతో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి రోజా తెలిపారు. నగరి మున్సిపాలిటీ పరిధిలోని కీళపట్టులో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యేగా జగనన్న క్యాబినెట్లో మనసులో ఉన్నందుకు గర్వంగా కూడా ఉందన్నారు. మహానేత స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి మూడు అడుగులు ముందుకు వేస్తే జగనన్న నాలుగు అడుగులు ముందుకు వేసి ఈ రోజు ప్రతి ఒక్క సంక్షేమ పథకం చేస్తున్నారని తెలిపారు. మహిళల మీద ఎంత గౌరవం ఎంత నమ్మకం, ఎంత అభిమానం అనేది మీరు అందరూ కూడా గమనించాలని, ఒక మహిళ బాగుంటే ఆ కుటుంబం బాగుంటుంది ఇచ్చే ప్రతి పైసా కూడా ఆ కుటుంబంలో ఉన్న పిల్లలకి, భర్తకు, అత్త మామలకు ఉపయోగిస్తారని, దాని అనవసరంగా ఖర్చు పెట్టారని, ఆడపడుచులకు ఇచ్చి మీరు గౌరవంగా కుటుంబంలో సమస్థాయిలో ఉంటే ఈ రోజు మీ కుటుంబానికి అభివృద్ధిలో తీసుకొస్తున్నారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రం విడిపోయింది నష్టాల్లో ఉంది ఏం చేయలేక పోతున్నామని చెప్పడమే అని చంద్రబాబు దిగిపోయే రోజుకి వంద కోట్లు కూడా లేదు అలాంటి సమయంలో కూడా కుంటిసాకులు చెప్పకుండా సమర్థవంతంగా పరిపాలిస్తూ ఒక వైపు సంక్షేమం ఇంకొక వైపు డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ చేస్తూ కేంద్రం నుంచి మనకు రావాల్సినవి తీసుకొస్తున్న మన రాష్ట్రానికి పరిశ్రమలు కూడా తీసుకొస్తూ టూరిజం స్పోర్ట్స్‌ని ఎలా డెవలప్‌మెంట్ చేసుకుంటూ అన్ని రంగాల్లో మనం ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ వాళ్లు ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచించరని, రైతుల గురించి ఆలోచించరని మ సమస్యలకు పరిష్కారం చేయాలన్న ఆలోచన ఎప్పుడూ చేయలేదని మన ముఖ్యమంత్రి పెద్ద మనసుతో మీకు సంక్షేమ పథకాలు అంది స్తూ ప్రభు త్వం ద్వారా ఎమ్మెల్యేలు మీ ఇంటి ముందు పంపించి మీ గ్రామంలో ఏం కావాలి రోడ్డు కావాలని 20 లక్షల రూపాయలు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నగరి మున్సిపల్ ఛైర్మన్, మున్సిపల్ కన్వీనర్, వైస్ ఛైర్మన్‌లు, కౌన్సిలర్లు, రాష్ట్ర డైరెక్టర్లు, కమిటీ ఛైర్మన్‌లు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ధ్రువపత్రాలు అందజేసిన మంత్రి రోజా



# టిడిపి నుంచి వైఎస్సార్సీలో చేరిన మహిళలు

**శ్రీకాళహస్తి,జులై 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో ఆయా పార్టీల్లో ఆయారాం గయారాంల కాలం నడుస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాజీవ్‌నగర్ కాలనీలో 50మంది మహిళలు టిడిపి నుంచి వైఎస్సార్సీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు వైకాపా నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పవిత్రారెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి అభివృద్ధికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి విశేష కృషి చేస్తున్నారన్నారు. కాగా శ్రీకాళహస్తిలోనిమైనారిటి ముస్లింలు చిరువ్యాపారాలు చేసుకోవటానికి తోపుడుబ ండ్లు తన సొంత నిధులతో అందించారన్నారు. ప్రతి ఏడాది నిరుపేదలపై ముస్లింలకు అండగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అంతేకాక నిరుపేద మైనారిటి ముస్లింల వివాహాలకు వధువు తరపున మేనమామ సాంగ్యంగా వస్తువులు అందిస్తూ సన్నిహితమయ్యారన్నారు. పుణ్యక్షేత్రంలోని మైనారిటి ముస్లింలకు అండగా ఉన్నారని అలాంటి నాయకునికి మద్దతుగా మనమందరం నడవాలని పవిత్రారెడ్డి పిలుపు నిచ్చారు.రాజీవ్‌నగర్ అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ఈ ప్రాంతాల అభివృద్ధికి సమీపంలో జగనన్న కాలనీని ఏర్పాటు చేసారన్నారు.

రాజీవ్‌నగర్‌లో మస్‌జిద్ ముతవల్లి అబూబకర్ సిద్ధిఖ్ సారథ్యంలో సుమారు 50 మంది మహిళలు చేరినట్లు పార్టీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.ఈ కార్యక్రమాల్లో తిరుపతి వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ షేక్ సిరాజ్‌బాషా,పలువురు ముస్లిం సొదరులు పాల్గొన్నారు.



## మర్రిపాలెంలో డ్రైడే - ఫ్రైడే

మాధవధార, జూలై 7, ప్రభాతవార్త

మర్రిపాలెంలో జెసీ–5 ఆర్‌జివి కృష్ణ ఆధ్వర్యంలో డ్రైడే – ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఎల్‌ఓ యాక్టివిటీస్, డోర్ టు డోర్ కలెక్షన్, యూజర్ ఛార్జెస్, క్లాప్ వెహికల్ చెకింగ్, డెంగ్యూపై అవగాహన తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా బయోలజిస్ట్ చక్రవర్తి, సునీల్ కుమార్ ఎఎంఒహెచ్–5, ఎస్.జనార్ధన్, ఎస్.ఎస్.మలేరియా ఎస్ఐ 52వ వార్డు సచివాలయ సెక్రటరీలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ

### అసోసియేషన్ అధ్యక్షులుగా సనపల ప్రసన్న కుమార్

మాధవధార, జూలై 7, ప్రభాతవార్త



మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా సనపల ప్రసన్నకుమార్ నియమితుల య్యారు. ఈ సందర్భంగా మాధవదారలో గల మాధవస్వామి దేవాలయం ప్రాంగణంలో లోగోను మాధవధార జర్నలిస్టులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు. సిపాన ప్రసాద్, గుండు అచ్యుతరావు, సనపల చినబాబు, కిల్లి ప్రకాష్‌రావు, సనపల మాధవరావు, సనపల హరిబాబు, ప్రగడ ప్రసాదరావు, నర్సింగరావు, బాలకృష్ణ. శేఖర్, ఉమారాణి, పద్మజ యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

## జంతువులతో జరభద్రం : డా.కుప్పిలి సురేష్ బాబు

పీఎం పాలెం, జూలై 7, ప్రభాతవార్త



ఈ భూమి మీద మానవుని మనుగడ ప్రారంభించినప్పటి నుండి నేటి వరకూ మనిషి జంతువుల మీద పక్షుల మీద అనేక అవసరాల నిమిత్తం ఆధారపడ్డాడు. అనగా గుడ్లు పాలు, ఇలా వాటి మాంసం, వాటి చర్మం ఇలా అనేక ఉపయోగాలు మానవుడికి ఉన్నాయి. మూగ జీవాల పెంపకంలో అవగాహనతో పాటు అప్రమత్తత కూడా అవసరము. అదే సమయంలో అనేక వ్యాధులు కూడా జంతువుల నుండి పక్షుల నుండి మనుషులకు సంక్రమిస్తాయి. అందులో అవి ఏవి అనగా టీబీ, ఆంత్రాక్స్, ప్లేగు, బర్డ్ ఫ్లూ, స్వైన్ ఫ్లూ, వ్యాధి పిల్లోస్ బ్రూసెల్లోసిస్ వంటి వ్యాధులు వలన ప్రపంచంలో ఐదు మిలియన్ల జనం జూనోసిస్ వ్యాధుల వల్ల చనిపోతున్నారు. జంతువుల నుండి మనుషులకు వచ్చే వ్యాధులను జూనోసిస్ వ్యాధులని ప్రతి సంవత్సరం జూలై 6న పశు వైద్య నిపుణులు ఈ జూనోసిస్ వ్యాధులను గురించి అవగాహన సదస్సు పెట్టి అనేక మందికి జంతువులను ఎలా పెంచాలి వాటి వలన వచ్చే వ్యాధులు నివారణ చర్యలు జాగ్రత్తలు గురించి తెలియజేస్తారు. ఎక్కువగా పెంపుడు జంతువులతో మానవుడు పూర్తిగా కలిసి ఉండడం వల్ల అనేక వ్యాధులు వస్తాయి. జంతువుల నుండి మనుషులకు వచ్చే వివిధ వ్యాధులు వివిధ రకాలు బాక్టీరియా, వైరస్ లేదా పరాన్నజీవులు ఫంగస్ అలాగే మిక్సిడ్ ఇన్ఫెక్షన్స్ మొదలగునవి లూయీ పాశ్చర్ 1885 సం.లో రాబిస్ వ్యాక్సిన్ కనుగొన్నాడు. దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఈ జూనోసిస్ డే జూలై 6న జరుపుతారు. మనిషి అవగాహన లేకుండా పెంపుడు జంతువులను పెంచకూడదు ఈ జూనోటిక్ వ్యాధులు రాబిస్ అత్యంత ప్రమాదకరమైన ప్రాణాంతకమైన వ్యాధి కుక్కల వలన గజ్జి ప్రామిస్, రాబిస్ వ్యాధి వచ్చును అలాగే పిల్లులు వలన వాటి వెంట్రుకల వలన ఎక్కువ ఎలర్జీ అనగా రొంప, దగ్గు, ఆయాసం వచ్చును గొర్రెలు మేకలు వంటి గడ్డి తినే జంతు వుల నుండి ఆంత్రాక్స్ వచ్చును, మూగ జీవాల పెంపకంలో అత్యంత జాగ్రత్త అవసరం పశుపక్ష్యాదు లతో మెలిగే పశువైద్యులు, రైతులు, పెంపుడు జంతువులతో సన్నిహితంగా ఉండే వారికి ఎక్కువగా ఈ వ్యాధులు వస్తాయి. ఆధునిక సమాజంలో ప్రతి ఇంటిలోను ఈ పెంపుడు జంతువులు ఆరోగ్యం విషయంలో జాగ్రత్త తీసుకోకపోతే మన ప్రాణాలకు ముప్పు తప్పదు.ముఖ్యమైన జాగ్రత్తలు ఏమనగా ఈ పెంపుడు జంతువులకు రెండు మూడు రోజులకు ఒకసారి స్నానం చేయించాలి. పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ వేయించాలి, ఎప్పుడు జంతువులతో పడుకోవడం గానీ ముద్దులు పెట్టడం గానీ చేయకూడదు, పెంపుడు జంతువులను తాకిన తర్వాత మన చేతులను శుభ్రపరుచుకోవాలి. పై విధంగా సమాజ సేవలో భాగంగా డిపిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ సామాజిక ప్రజావైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు పెంపుడు జంతువుల పెంచడంపై పూర్తి అవగాహన ఏర్పరిచారు.

## ఆనందపురం తదితర ప్రాంతాల్లో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, జూలై 7, ప్రభాతవార్త

33/11కెవి ఆనందపురం లైన్ మెయింటెనెన్స్ కొరకు 9న ఆదివారం ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఈ కారణంగా బోని రోడ్ ఆనందపురం ఎల్.వి.పాలెం తదితర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయము కలుగు పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్ –3, విశాఖపట్నం తెలిపారు.

## 8న ఉమ్మడి జిల్లా విశాఖలో జరిగే కార్యక్రమానికి హాజరుకండి

### ఎపిసిఎస్ఇఎ అధ్యక్షుడు మాసాడ ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడు వెంకట రమణ

చింతపల్లి, జూలై 7, ప్రభాతవార్త



పాత పెన్షన్ సాధనకై ఈనెల 8న ఉమ్మడి విశాఖపట్నం కలెక్టరేటు వద్ద జరిగే ప్రతి ఘటన దర్నాలో ప్రతి సిపిఎస్ ఉద్యోగి హాజరుకావాలని ఎపిసిపిఎస్ఇ ఎ.అధ్యక్షుడు మాసాడ ఈశ్వరావు తెలిపారు. శుక్రవారం ఆయన ఉపాధ్యక్షుడు కుడుమల వెంకట రమణతో కలసి కొత్తగా నియమితులైన మండల విద్యాశాఖ అధికారులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓపిఎస్ తప్ప ప్రత్యామ్నాయానికి ఎటువంటి తావు లేదని పాత పింఛన్ వచ్చేవరకు పోరాటానికి సిద్ధమై ఉండాలన్నారు. ఒకరి కోసం పోరాటం లేదని మన అందరి కోసం ఈ పోరాటం చేయవలసి వస్తుందని కనుక ప్రతి ఒక్క సిపిఎస్ ఉద్యోగి తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలో విద్యాశాఖ అధికారులుగా నియమితులైన ఎంఈవో విభాగ ప్రసాద్, బోడం నాయుడులను దుశ్శాలువతో ఘనంగా సన్మానించి ఏపీసీ ఎస్ఇఎ డైరీని బహుకరించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల అధ్యక్షుడు సాగిన వెంకటరావు పలువురు సిపిఎస్ ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ప్రోగ్రాం అందరూ సద్వినియోగం చేసుకోవాలి : జడ్పీటీసీ సిద్ధాబత్తుల ఉమాదేవి

కొయ్యూరు, జూలై 7, ప్రభాతవార్త



జగనన్న సురక్ష ప్రోగ్రాం అందరూ సద్వినియోగం చేసుకోవాలని కొయ్యూరు జెడ్పీటీసీ సిద్ధాబత్తుల ఉమాదేవి పిలుపునిచ్చారు. శుక్రవారం కొయ్యూరు మండలం కైలాసపట్నం గ్రామ సచివాలయం లో అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి కుల, ఆదాయ, నివాస, కొత్త రేషన్ కార్డు కొరకు, రేషన్ కార్డులో మార్పులు, మ్యుటేషన్ తదితర ధ్రువపత్రాలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమాదేవి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు కావలసిన అవసరమగు ధ్రువపత్రాలను ఉచితంగా ఈ కార్యక్రమం ద్వారా సకాలంలో అందించడం జరుగు తుందని అవసరమైన వారు ధ్రువపత్రాల కొరకు వారి పరిధిలో వాలంటీర్లను సంప్రదించి ధ్రువపత్రాల కొరకు దరఖాస్తు చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివిఎస్ఎస్ రాజు, సర్పంచ్ పెన్నాడ సూరి రత్నం, ఉప సర్పంచ్ సిద్ధాబత్తుల నాగేశ్వరరావు, వైసీపీ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, డిప్యూటీ తహశీల్దార్ సోమశేఖర్, సచివాలయ సిబ్బంది లబ్దిదారులు పాల్గొన్నారు.

## హుకుంపేట గ్రామపంచాయితీ సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం

హుకుంపేట, జూలై 7, ప్రభాతవార్త



హుకుంపేట గ్రామపంచాయితీ పలు సమస్యలపై కలెక్టర్ సుమిత్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించామని సర్పంచ్ వెంకట పూర్ణిమ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎప్పటినుంచో ప్రధానంగా నెలకొన్న మంచినీటి సమస్యను తీర్చాలని అలాగే ఎలక్షన్ లేకపోవడంతో కరెంట్ స్తంభాలకు వీధిదీపాలు వేయించుకొ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పూర్తిస్థాయి ఎలక్ట్రీషియన్నను నియమించాలని కోరామన్నారు. అదే కాక మురుగునీటి కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయి మూడు చక్రాల వాహనంతో ప్రతిరోజు కార్మికులను పెట్టి తొలగించడం జరుగుతుందని అయితే ఆర్థిక భారం ఎక్కువ అవుతుంది కాబట్టి సుమారు 300 పాపులు ఉన్నటువంటి హుకుంపేట గ్రామానికి ప్రత్యేక ట్రాక్టర్లు కేటాయించాలని కోరామని తెలిపారు. అలాగే ఇ చింతలవీధి గ్రామంలో గల స్కూల్ భవనాన్ని నాడు నేడు కార్యక్రమం ద్వారా రిపేర్ చేయాలని కోరామని అయితే మీరు చెప్పిన సమస్యలను పరిగణలో పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## బ్యాంకు లింకేజీ సద్వినియోగం చేసుకోండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై 7, ప్రభాతవార్త



మహిళా సంఘాలు బ్యాంకు లింకేజీని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో అనంతగిరి మండలానికి చెందిన 25 స్వయం సహాయ సంఘాలకు రూ. 1కోటి 47 లక్షల 50 వేల చెక్కును పంపిణీ చేశారు. మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడుతూ బ్యాంకు లింకేజీతో ఏం చేస్తారని అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు లింకేజీని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ, వి.అభిషేక్, డిఆర్ఓ, పి.అంబేద్కర్, ఎస్‌డిసి, వి.వి.ఎస్.శర్మ, డిఆర్‌డిఏ పి.డి.వి.మురళి, ఎల్.డి. ఎం.రవి తేజ, ఎపిఎంలు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం, వాలంటరీ వ్యవస్థతో ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరవేత



చింతపల్లి, జూలై 7, ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వం ఏర్పడి గ్రామ సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రతి 50 కుటుంబాలకు గ్రామ వాలంటీర్లు నియమించుకొని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైకాపా ప్రభుత్వనికే దక్కుతుందని పాడేరు నియోజకవర్గ పరిశీలికుడు చొక్కాకుల వెంకటరావు తెలిపారు. శుక్రవారం ఎమ్ఎల్ఏ భాగ్యలక్ష్మి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపీపీ కోరాబు అనూష దేవిలతో కలిసి చింతపల్లి మార్కెట్ యార్డ్ ఆవరణంలో చౌడుపల్లి సచివాలయం సంబంధించి జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హాయంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని, నేడు వైకాపా ప్రభుత్వం ఏర్పడి గ్రామ వాలంటీర్లు వ్యవస్థ తీసుకువచ్చి ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సచివాలయాల పరిధిలో 11 రకాల ధృవీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాల హయంలో ఈ 11 రకాల ధ్రువీకరణ పత్రాలు మంజూరుకై మండల పరిషత్, తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా ప్రదక్షణాలు చేసిన రెండు, మూడు నెలల వరకు ధ్రువీకరణ పత్రాలు మంజూరు కాక లబ్ధిదారులు తీవ్ర మనోవేదనకు గురై ఆ పథకలకు దూరంగా ఆ కుటుంబాలు జీవించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రజలు ఎప్పుడు ప్రభుత్వ కార్యాలయాలను చుట్టూ ప్రదక్షణాలు చేయవలసిన అవసరం లేకుండా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారుడి చెంతకు వెళ్లి అందించే విధంగా వైకాపా ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం తీసుకువచ్చిందన్నారు. అనంతరం ఎమ్ఎల్ఏ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజలందరకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రజా ప్రతినిధులు అయిన మేము ముఖ్య మంత్రి ఆదేశాలు మేరకు గ్రామ వాలంటీర్లు, గృహ సారధులు, కన్వీనర్లతో కలిసి ప్రతి ఇంటిని సందర్శించి లబ్ధిదారుడి సమస్యలు పరిష్కరించి శాశ్వతంగా ఆ సమస్యలకు స్వస్తి పలికే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మొట్ట మొదటి సారిగా దేశంలో ఎవరు ఎక్కడా ఇటువంటి కార్యక్రమం పెట్ట లేదని కాబట్టి అందరూ జగనన్న సురక్ష కార్యక్రమంను ఉపయోగించుకోవాలన్నారు. ఇప్పటివరకు ధృవపత్రాలు లేనివారు నిరాశ చెందకుండా ఈ కార్యక్రమం ఈనెల 30 వరకు ఉంటుందని, ఈనెల 30 లోగా ఎప్పుడైనా సచివాలయాలలో దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఈకార్యక్రమానికి ముందు లోతుగడ్డ గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోడు వ్యవసాయం చేసుకునే 20 మంది గిరి రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మెరి రవి, సర్పంచ్ లలిత, ఎంపిటిసి మీనా కుమారి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత, మండల కన్వీనర్ పాంగి గుణబాబు, ఎంపీడీవో ఆశాజ్యోతి, తహశీల్దార్ లచ్చాపాత్రుడు, డిప్యూటీ తహశీల్దార్ గిడ్డి రాజ్‌కుమార్, ఈవోపీఆర్డి కొరుప్రోలు శ్రీనివాస్, చౌడుపల్లి పంచాయితీ ఇన్‌చార్జ్ కార్యదర్శి కుమ్మరి పూర్ణచంద్రరావు, లోతుగడ్డ సచివాలయ కన్వీనర్ సాగిన శ్రీరాములు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, పాల్గొన్నారు.


## జగనన్న లబ్ధిదారులకు పురపాలక సంఘం నందు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

యలమంచిలి, జూలై 7, ప్రభాతవార్త

యలమంచిలి పురపాలక సంఘ పరిధిలో పిఎం వివై అర్బన్ జగనన్న నగర్ గృహ సముదాయం నందు రెండు బ్లాకులు నిర్మాణం కానందున సదురు బ్లాగుల కొరకు లబ్ధిదారుని వాటా క్రింద పురపాలక సంఘ కార్యాలయం నందు నగదు చెల్లించి ఇల్లు మంజూరు కాబడని లబ్ధిదారులకు శాసనసభ్యులు యువి రమణ రాజు చైర్‌పర్సన్ రమాకుమారి ఆదేశాలు ప్రకారం ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్ అండ్ ఇన్ఫార్ స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మార్గ నిర్ధేశాలను ప్రకారం 37 2023 లబ్ధిదారులకు వారు కట్టిన సొమ్ము తిరిగి ఇచ్చి నిమిత్తం పురపాలక సంఘ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయబడినదని అందుకుగాను ఇల్లు మంజూరు కాపాదని లబ్ధిదారులు వారి కట్టిన డిడి జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంకు బుక్ జిరాక్స్ సమర్పించవలసిందిగా కమిషనర్ తెలియజేశారు.

## నేడే అగ్రి ల్యాబ్ ప్రారంభోత్సవం

యలమంచిలి, జూలై 7,ప్రభాతవార్త



యలమంచిలి మండలంలోని రైతులందరూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అగ్రి ల్యాబ్ ప్రారంభోత్సవమునకు సిద్ధమైంది. శనివారం ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అగ్రి ల్యాబ్‌ను ప్రారంభోత్సవం చేస్తారని వ్యవసాయ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు మండలంలోని రైతులందరూ హాజరుకావాలని కోరారు.

## రైస్ మిల్ కళాశీల కూలి రేట్లు 20 శాతం పెంపు

యలమంచిలి, జూలై 7, ప్రభాతవార్త

జిల్లా రైస్ మిల్ అండ్ ముఠాకళాసిల కూలి రేట్లు 20 శాతం పెంపు జరిగిందని ఉమ్మడి విశాఖ జిల్లా రైస్ మిల్ అండ్ మోటా కార్మికుల సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి తెలిపారు. శుక్రవారం యలమంచిలిలో రైస్ మిల్ యజమానులు మధ్య జరిగిన చర్చల్లో ఉన్న రేట్లు పై 20 శాతం పెంచుతూ 8వ అగ్రిమెంట్ జరిగిందని ఇది రెండు సంవత్సరములు అమల్లో ఉంటుందని తెలిపారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏఐటీయూసీ గనిశెట్టి ఏసుదాసు యాజమాన్యాల తరఫున పప్పు త్రినాధ్ ఎస్‌వి రమణ మూర్తి, పి నాగేశ్వరరావు కార్మికులు వీసం రమణ నయం శెట్టి రమణ సన్యాసిరావు శ్రీను పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కారానికే స్పందన : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, జూలై 7, ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం స్పందన సమస్యల పరిష్కారానికి అధి కారులు ప్రత్యేక శ్రద్ద పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కు మార్ ఆదేశించారు. స్పందన ఫిర్యాదులకు సక్రమంగా ఎం డార్స్‌మెంటు వేయని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందనలో 135 ఫిర్యాదులు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వరరావు, డిఆర్ఓ పి.అంబేద్కర్ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ స్పందన ఫిర్యాదులపై ప్రధాన కార్యదర్శి ప్రతీవారం సమీక్షిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు ప్రతీ నెలా రంపచోడవరం, చింతూరు డివిజన్లలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలన్నారు. గ్రామ సచివాలయం సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి నియోజక వర్గాల వారీగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్షిస్తారని జిల్లా అధికారులు సన్నద్ధం కావాలన్నారు.

### స్పందనకు 135 అర్జీలు...

స్పందనలో 135 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. తాగునీటి సమస్యలు, విద్యుత్తు సదుపాయాలు, వ్యక్తిగత సమస్యలు, ఉపాధి అవకాశాలు, భూ సమస్యలు, కళాశాలలు, పాఠశాలలు ప్రవేశాలకు అర్జీలు సమర్పించారు. హుకుంపేట మండలం కంగారు పుట్టు గ్రామానికి సిసి రోడ్లు, డ్రైనేజీలు మంజూరు చేయాలని కొర్రా అప్పారావు అర్జీని సమర్పించారు. పాడేరు మండలం చింతల వీధి గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని కొమ్ము సురేష్ బాబు వినతిపత్రం అందజేశారు. చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయితీ వెదురు పల్లి గ్రామం నుండి తామరాపల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మించాలని ఉబల గరువు గ్రామస్తుడు వంతాల లక్ష్మణ రావు కోరారు. దుంబ్రిగుడ మండలం సర్రాయి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రమాదకరంగా ఉందని కొత్త భవనం మంజూరు చేయాలని గ్రామస్తులు పి.భగవతి, ఎం.ముద్దుల క్రిష్ణ తదితరులు ఫిర్యాదు చేశారు. జి.కె.వీధి మండలం దేవరాపల్లి పంచాయితీ వేలుగురాతిబంద గ్రామస్తులు లకేబాబూరావు, లకే ప్రసాదు తీములబంద జంక్షన్ నుండి వేలుగురాతి బంద గ్రామం వరకు రోడ్డు నిర్మించాలని కోరారు. జి.మాడుగుల మండలం బొయితిలి పంచాయితీ మద్దిగరువు గ్రామస్తులు పి.హెచ్.చంటి, కె.లత తదితరులు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. పెదబయలు మండలం జామిగుడ పంచాయితీ పిట్టల బొర గ్రామం నుండి చింతలవీధి గ్రామం వరకు మట్టిరోడ్డు నిర్మించాలని గిన్నెల కోటి ఎంపిటిసి గడుతూరు నిర్మల కోరారు. గిరిజన సంక్షేమ శాఖ డిడి ఐ.కొండలరావు, ఇఇ, డి.వి.ఆర్. రాజు, పంచాయితీ రాజ్ ఇ.ఇ, టీ.కొండయ్య పడాల్, రహదారులు భవనాల శాఖ ఇ.ఇ బాల సుందర బాబు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ.ఇ. లీలా క్రిష్ణ డిపి ఓ.కొండలరావు, డివిజినల్ పంచాయితీ అధికారి పి.ఎస్.కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్‌రావు, పాడేరు తహశీల్దార్ తినాధరావు నాయుడు, హుకుంపేట తహశీల్దార్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## జీవీఎంసీ ఎకో వైజాగ్ ఆర్ట్ కాంటెస్ట్ చిత్రలేఖనం పోటీలు



భీమునిపట్నం, జూలై 7, ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, రేంజర్ ఫోర్స్ ఎన్జీవో, మనం వనం ఎన్జీవో వారి ఆధ్వర్యంలో జీవీఎంసీ ఎకో వైజాగ్ ఆర్ట్ కాంటెస్ట్ చిత్రలేఖనం పోటీలు ఒకటవ వార్డు సచివాలయ ఎడ్యుకేషన్ సెక్రెటరీ మైలపల్లి అమ్మోజీరావు, సచివాలయ వార్డ్ వెల్ఫేర్ సతీష్, ఒకటవ వార్డు, బంగ్లామెట్ట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులకు జూనియర్ స్థాయిలో నిర్వహించారు. పరిసరాల – పరిశుభ్రత, ప్లాస్టిక్ లేని జీవనం, పచ్చదనం, కాలుష్యం లేని వాతావరణం తదితర అంశాలలో చిత్రలేఖనం పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మోజీరావు మాట్లాడుతూ జీవీఎంసీ ఆధ్వర్యంలో ఈ పోటీలు సీనియర్ స్థాయిలో (7 నుండి 10వ తరగతులు) ప్రథమ ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా రూ.25వేలు, రూ.15వేలు రూ.10వేలు, జూనియర్ స్థాయిలో(3 నుండి 6 తరగతులు) ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ విజేతలకు వరుసగా రూ.15వేలు రూ.10వేలు, రూ.7వేలు ఇస్తున్నట్లు తెలియజేశారు. ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా ప్రభుత్వ అర్బన్ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించడం చెప్పుకోదగ్గ విషయమని వార్డ్ వెల్ఫేర్ సతీష్ అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దాగిఉన్న సుజనాత్మకత బయటకు వెలికి తీయవచ్చు అని ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఊడికిల ఎర్నిమానస దేవి ఉపాధ్యాయులు నరహరశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి, ఛాత్రోపాధ్యాయులు కీర్తి, సింధు, శ్రావణి, సోనియా తదితరులు పాల్గొన్నారు.

## ధృవపత్రాలు మంజూరు.. 4,235 ధృవపత్రాలు పంపిణీ

### పెండింగులో ఉన్న ధృవపత్రాలు రెండు రోజుల్లో పంపిణి చేయండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై7,ప్రభాతవార్త

శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 4,235 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా శుక్రవారం 13 మండలాల పరిధిలోని 18 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. 19,529 గృహలనుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 17,064 వినతులు రాగా, 15,941 టోకెన్లు నమోదు చేయడం జరిగింది. 11,721 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 7,418 సర్టిఫికెట్లు ఆమోదించటం జరిగిందని, అందులో 68 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా 4,235 ధృవపత్రాలు అదే రోజు పంపిణీ చేయటం జరిగిందని, మిగిలిన 7,418 ధృవపత్రాలు సంబంధిత వాలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు ఇంటివద్దే నేరుగా పంపిణీ చేయటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అదే విధంగా జగనన్న సురక్ష శిబిరాలలో మూడు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అక్కడికక్కడే దరఖాస్తులు తీసుకొని ఆన్లైన్ చేసి ధృవపత్రాలు జారీ చేసి పంపిణీకి ఆదేశించటం జరిగిందన్నారు. నెట్ సౌకర్యం ఉన్న శిబిరాలలో రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్, పంపిణీ అనే మూడు కౌంటర్లు ఏర్పాటు చేయటం జరిగిందని, ఆదార్ లింకింగ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేసినందున ఆధార్ సేవలు కూడా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆన్లైన్‌లో నమోదై ఆమోదించబడిన ధృవపత్రాలను రానున్న రెండు రోజుల్లో పంపిణి చేయటం జరుగుతుందన్నారు.

## సిహెచ్‌సిలో గర్భిణులకు స్కానింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి

### స్పందనలో కలెక్టర్‌కు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి వినతి

పాడేరు,జూలై 7,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ స్పందనలో ముంచంగిపుట్టు సిహెచ్‌సిలో గర్భిణులకు స్కానింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి కలెక్టర్‌కు స్పందనలో వినతిపత్రం అందజేశారు. దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండల కేంద్రంలో రెండు పిహెచ్‌లు 9 సబ్ సెంటర్లు ఒక సిహెచ్‌సి ఉన్నప్పటికీ మండల వ్యాప్తంగా గర్భిణులు సుమారుగా 170మంది ఉన్నారని గత నెల రోజులుగా గర్భిణులకు స్కానింగ్ లేక మైదాన ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని గర్భిణులకు స్కానింగ్ తీయడంలో సంబం ధిత డాక్టర్లు నిర్లక్ష్యం కారణంగా అమాయక గిరిజన గర్భిణులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గర్భిణులకు ఆరు నెలలకు తీసే టిఫా స్కాన్, అలాగే ఆల్ట్రా సౌండ్ స్కాన్ తీసే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని స్కానింగ్ లేక పాడేరు జిల్లా ఆసుపత్రిలో గర్భిణులు వెళ్లి ఎక్కువ మంది ఉండటంతో వెను తిరిగే పరిస్థితి ఏర్పడుతుందని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. కలెక్టర్ సుమిత్ కుమార్ స్పందించి డాక్టర్‌తో ఫోన్‌లో వెంటనే గర్భిణులకు స్కానింగ్ చేయాలనీ కోరామన్నారు.



## రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ

రంపచోడవరం, జూలై 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం సచివాలయం 1 పరిధిలోగల రైతులకు 90% రాయితీపై విత్తనాలు రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య, వ్యవసాయ అధికారి లక్ష్మణరావు ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ బొజ్జయ్య మాట్లాడుతూ రైతుల కోసం ఆలోచించే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని గిరిజన రైతులకు 90% రాయితీపై విత్తనాలు ఇస్తున్నారని అన్నారు. అలాగే పంట వేసిన ప్రతి రైతు ఈక్రాప్ నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు అగ్రికల్చర్ అసిస్టెంట్ సిహెచ్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై గిరిజన రైతులకు వరి విత్తనాలు పంపిణీ

వి.ఆర్.పురం, జూలై 7, ప్రభాతవార్త



మండల కేంద్రం రేఖపల్లిలోని రైతు భరోసా కేంద్రంలో శుకృవారం వ్యవసాయ శాఖ గిరిజన రైతులకు 90% సబ్సిడీ పై వరి విత్తనాలు ఎంపిపి కారం లక్ష్మి, సర్పంచ్ పూనెం సరోజిని, ఎంపిటిసి బంధం విజయలక్ష్మిల చేతుల మీదుగా అందించారు. 30 కేజీల విత్తనాల సంచి ధర రూ.1,138 కాగా, 90% సబ్సిడీతో రూ.120కు గిరిజన రైతులకు అందిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి రఘుకుమార్ తెలిపారు. అర్హులైన గిరిజన రైతులు సకాలంలో విత్తనాలు తీసుకొని, నార్లు పోసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు ముత్యాల శ్రీనివాస్ రావు, ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ కమీషన్ సభ్యులు చిక్కాల బాలు, వైసిపి నాయకులు బొడ్డు సత్యనారాయణ, సిపిఎం నాయకులు పూనెం సత్యనారాయణ, సోయం చిన్నబాబు, నాళ్ళరాపు ప్రకాశరావు, రైతులు తదితరుల పాల్గొన్నారు.

## ఏజెన్సీలో మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు

రంపచోడవరం, జూలై 7, ప్రభాతవార్త



ఏజెన్సీలోని మలేరియా డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ప్రతి గ్రామంలో మలేరియా, డెంగ్యు దోమలు నివారణ కొరకు పొగ చేయించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. శుక్రవారం సాయంకాలం రంపచోడవరం డివిజన్ చింతూరు డివిజన్ పరిధిలో గల 11 మండలాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులతో, ఎంపీడీవోలతో, మలేరియా సబ్ యూనిట్ అధికా రులతో మలేరియా అధికారులతో కొంతమంది అధికారులతో డెంగు, మలేరియా ప్రబలకుండా కొంత మంది అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ మరి కొంతమంది అధికారులతో సమావేశం ప్రాజెక్ట్ అధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడు తూ రెండు డివిజన్లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మలేరియా డెంగు నివారణ కొరకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గత నెల ఈనెల ఎన్ని రక్త పరీక్షలు చేసింది ఎంతమందికి మలేరియా డెంగు ఉన్నది పీహెచ్‌ఈల వారిగా ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. మలేరియా డెంగు నివారణ కొరకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షలకు సంబంధించిన స్లైడ్స్ ఎన్ని ఉన్నవి ఆయన ఆరా తీశారు. ప్రతి గ్రామంలో జ్వరములు ఉన్నవని తెలిసిన వెంటనే సంబంధిత రోగికి రక్త పరీక్షలు చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ప్రాజెక్టు అధికారి ఆదేశించారు. ఏజెన్సీలోని ప్రతి గిరిజన ఆశ్రమం పాఠశాలలో మలేరియా స్ప్రేయింగ్ దోమలు నివారణకు సంబంధించిన పొగ చేయించాలని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో దోమలు నివారణకు సంబంధించిన పొగ చేయించాలని ఎంపీడీవోలను, వైద్యాధికారులను, మలేరియా అధికారులను ఆయన ఆదేశించారు. గత నెలలో మలేరియా స్ప్రేయింగ్ చేయించడం జరిగిందని ఆయన అన్నారు. ఒక్కొక్క మండలంలో దోమలు నివారణకు సంబంధించిన పొగ మిషన్లు ఎన్ని ఉన్నవి ఆయన ఆరా తీశారు. ఈ వర్షాకాలంలో డెంగు మలేరియా నివారణ కొరకు ఎక్కువమందికి రక్త పరీక్షలు చేయాలని ఆయన అన్నారు. అవసరం ఉన్న ప్రతి ప్రభుత్వ ఆసుపత్రికి రక్త పరీక్షకు సంబంధించిన కిట్లు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ప్రతిరోజు డెంగ్యూ మలేరియాకు సంబంధించిన రిపోర్టులు సమర్పించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఎంఎల్ హెచ్ఓ డా.పుల్లయ్య, ఎంపీడీవోలు హరికృష్ణ, ఎం.బాబన్న దొర, రత్నకుమారి, వైద్యాధికారులు నరేష్, డాక్టర్ రాధిక, మలేరియా ఏఎంవో నక్క వెంకటేశ్వరరావు, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరం ఏజెన్సీలో సిపిఐ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### జిల్లా సిపిఐ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ

రంపచోడవరం, జూలై 7, ప్రభాతవార్త



రంపచోడవరం డివిజన్లోని ఏడు మండలాల్లో సిపిఐ పార్టీని బలో పేతం చేయడానికి ప్రతి సిపిఐ కార్యకర్త సైనికుడిలా పని చేయా లని అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు రంపచోడవరంలోని ఓ ప్రైవేటు గృహంలో ఏడు మండ లాల్లోని కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ పిలుపుమేరకు ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ అభివృద్ధికి పాటుపడుతూ పార్టీ పిలుపుమేరకు పార్టీ సూచించిన అభ్యర్థి గెలు పుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వం కట్టి పార్టీ ఆర్థిక అభివృద్ధికి పాటుపడాలని కోరారు. పార్టీ వ్యతిరేక చర్యలకు పూనుకుంటే ఎవరిని సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి ఒక్క కార్యకర్త పార్టీకి లోబడి పని చేయాలని అలాగే పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. రంప చోడవరం డివిజన్ కార్యవర్గాన్ని ప్రకటించారు. రంపచోడవరం డివిజన్ కన్వీనర్‌గా పల్లాల భీమిరెడ్డి, కో కన్వీనర్‌గా కర్రి వెంకటరావు, సభ్యులుగా తమడాల కృష్ణారెడ్డి, మిర్తి వాడ చిన్నారెడ్డి, అన్నిక రాము, కుంజం లక్ష్మి, పల్లా చిన్నారెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ తెలిపారు.

## వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌ని ప్రారంభం



భీమునిపట్నం, జూలై 7, ప్రభాతవార్త

భీమునిపట్నం మండలం మజ్జివలస గ్రామంలో వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌ని ప్రారంభించి అనంతరం మజ్జివలస గ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో తిరుగుతూ స్థానికులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్థానిక జడ్పిటిసి జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ గాడు వెంకటప్పడు, పెద్ద బాబు, ఎంపీపీ వాసు రాజు, వైస్ ఎంపీపీ బోను బంగారు నాయుడు, గాడు తాతి నాయుడు, స్థానిక సర్పంచ్ తుపాకుల అప్పలరాజు, నీలాపు సూర్యనారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్‌లో విశాఖ మేయర్ గొలగాని హెరిటేజ్ వాక్

జాతీయ, అంతర్జాతీయ మేయర్లతో కలిసి చారిత్రాత్మక కట్టడాల పరిశీలన - జీ 20 సదస్సు రెండో రోజు పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మేయర్


11లో



# పెరుగుతున్న కార్ల అమ్మకాలు ఆర్థికాభివృద్ధికి సంకేతం

**2022లో మూడో అతిపెద్ద కార్ల మార్కెట్‌గా ఇండియా**


**: ఎంపీ విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త

పెరుగుతున్న కార్ల అమ్మకాలు దేశ ఆర్థికాభివృద్ధికి సంకేతమని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ఈ అంశంపై సోషల్ మీడియాలో రాసిన వ్యాసంలో పలు విషయాలు వివరించారు. దేశంలోకి కొత్త కార్ల కంపెనీలు నూతన మోడళ్లతో ఏటా వస్తున్నాయని కార్ల అమ్మకాలు అదే రీతిలో పెరుగుతున్నాయని అన్నారు. పెరుగుతున్న సంపదతోపాటే మోటారు కార్లూ రోడ్లపై భారీ సంఖ్యలో కనిపిస్తున్నాయని అన్నారు. ఇండియాలో చిన్న కార్ల విప్లవం 1980లో మారుతి 800 తొలి మోడల్‌తో మొదలైంది మొదటి మారుతి 800ఎసెస్ 80కారును దాని యజమాని హర్పాల్ సింగ్‌కు నాటి ప్రధాని ఇందిరా గాంధీ అందజేశారని గుర్తుచేశారు. అప్పుడు మారుతీ ఉద్యోగ లిమిటెడ పేరుతో ఉన్న ఈ కార్ల కంపెనీలో భారత ప్రభుత్వం మెజారిటీ భాగస్వామి అంతకు ముందు దేశంలో ప్రధానంగా అంబాసడర ప్రీమియర్ స్టాండర్ వంటి స్వదేశీ కార్లు మరి కొన్ని విదేశీ కార్లు తిరగేవని అన్నారు. జపాన్ ఆటో దిగ్గజం సుజుకీ భాగస్వామ్యం టెక్నాలజీతో తయారైన మారుతీ మిగతా 11లో

# వంద శాతం సమస్యల పరిష్కార దిశగా జగనన్న సురక్ష కార్యక్రమం అంటున్న అవంతి


11లో

# ఖర్చు లేకుండా ఇంటి వద్దకే ధ్రువీకరణ పత్రాలు

**ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు**


10లో

# అశ్రునయనాలతో లాలంకు కన్నీటి వీడ్కోలు


11లో

- భాస్కరరావు పార్థివదేహం పాడే మోసి కొమ్ముకాసిన టిడిపి నేతలు
- కడసారి చూపు చూసేందుకు తరలివచ్చిన ప్రజలు - భాస్కరరావు బంధువులు, టిడిపి శ్రేణులు పరిసర గ్రామాల ప్రజలతో కన్నీటిమయమైన లాలం కోడూరు గ్రామం
- అందరి నోట లాలంచేసిన సేవలపైన చర్చ



# దేశానికే స్ఫూర్తి ఆంధ్రప్రదేశ్

**ఎంపీ విజయిసాయిరెడ్డి**



విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే స్ఫూర్తిగా నిలిచిందని ఏపీ చర్యలను స్ఫూర్తిగా తీసుకొని అన్ని రాష్ట్రాలూ పదేళ్ల విద్యుత్ వినియోగానికి ముందుగానే ప్రణాళికలు రచించుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచించుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచించిందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదకగా శుక్రవారం పలు అంశాలపై కేంద్ర మార్గదర్శకాలు విడుదల చేసిందని అన్నారు నిరంతర విద్యుత్ సరఫరాకు ముందుస్తు ప్రణాళిక వేసుకోవాలని తొమ్మిదేళ్ల ముందే కొనుగోలు ఒప్పందాలు చేసుకోవాలని, 2030 నాటికి 50 శాతం పునరుత్పాదక విద్యుత్ వాడాలని కేంద్రం సూచించిందని అన్నారు. అయితే ఆ పనిని జగన్ ప్రభుత్వం ముందే చేసి చూపించి దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు.

**దృఢ సంకల్పంతో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి**

ఎన్ని అడ్డంకులు ఎదురైనా అదిగమించి ఇళ్ల నిర్మాణ వేగానిన ఇదే రీతిలో కొనసాగించాలని దృఢ సంక్పలంతో నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మిగతా 11లో

# వైశ్యరాజు జ్యూయలర్స్ 5వ వార్షికోత్సవ సంబరాలు



విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త

ఆశీలమెట్ట సంపత్ వినాయక ఆలయం సమీపంలోని వైశ్యరాజు జ్యూయలర్స్ షోరూమ్ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో వైశ్యరాజా జ్యుయలర్స్ అధినేత వైశ్యరాజు ఫల్గునరాజు ముందుగా కేక్ కటింగ్ చేశారు. అనంతరం డైరెక్టర్ వైశ్యరాజుభద్రగిరి రాజు కష్టమర్లందరికి, శ్రేయోభిలాషులకు ఈ 5 వసంతాల విజయోత్సవానికి ప్రత్యేక మిగతా 11లో

# విశాఖలో కన్నింగ్ పోలీస్ గ్యాంగ్

- కిలేడి మహిళా సిఐ స్వర్ణలత అరెస్ట్
- నోట్ల మార్పిడి దందాకు నాయకత్వం
- ఇద్దరు మాజీ నేవల్ ఉద్యోగులను బెదిరించి రూ.12 లక్షలు దోపిడీ
- దందాకు సహకరించిన కానిస్టేబుల్, హోంగార్డులు కూడా జైలుకే





(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

ఈజీ మనీకోసం అడ్డదారులు తొక్కుతున్నారు. అమాయకులు, అత్యాశపరులనే టార్గెట్ చేస్తున్నారు. ఎక్కువ డబ్బు ఆశ చూపించి అడ్డంగా దోచేస్తున్నారు. మోసపోయామని బాధితులు తెలుసుకునేలోపే డబ్బుతో పరారౌతున్నారు. ప్రస్తుతం ఈ లిస్ట్‌లో పోలీసులు కూడా చేరడం విస్మయం కల్గిస్తుంది. మోసాలను నిర్మూలించాల్సిన పోలీసులే అవినీతికి పాల్పడుతున్నారు. అందినకాడికి దోచుకుంటున్నారు. ఇటీవల ప్రభుత్వం 2 వేల నోట్లను చెలామణినుంచి తొలగించడంతో డెడ్‌లైన్ ముగిసేలోగా వాటిని మార్చుకోవడానికి అందరూ హడావిడి పడుతున్నారు. కొంతమంది బడాబాబులు రూ.2 వేల నోట్లు మార్చుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని, వారికి రూ500 నోట్లు ఇస్తే లక్షల్లో లాభం సంపాదించొచ్చని మాయమాటలు చెబుతూ ఓ ముఠా రంగంలోకి దిగింది. ఈ వ్యవహారంలో మాజీ సెయిల్ ఉద్యోగులు రూ.12 లక్షలు మోసగించబడ్డారు. ఇంతకీ ఈ ముఠాకి నాయకురాలు సాక్షాత్తూ ఓ మహిళా పోలీస్ అధికారి కావడం మిగతా 11లో

# పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహించరాదు

**జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ**



జగదాంబ, జూలై 7, ప్రభాతవార్త

పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహించరాదని జివిఎంసి కమిషనర్ సిఎం సాయిశ్రీకాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మూడు, నాలుగు జోనల్ పరిధిలోని జగదాంబ జంక్షన్,పూర్ణామార్కెట్, ప్రధానరోడ్లు, పాతపోస్టాఫీస్, పోర్టురోడ్డు, మిగతా 11లో

# విశాఖపై మత్తుపడగ

- ఉత్తర ప్రదేశ్ నుంచి కొరియర్ ద్వారా నగరానికి మత్తు ఇంజెక్షన్లు
- బర్మాక్యాంపులో మెడికల్ దుకాణంలో విక్రయాలు - సిపి త్రివిక్రమవర్మ ఆదేశాలతో రంగంలోకి టాస్క్‌ఫోర్స్ - డ్రగ్స్ విక్రయాలపై నిఘా, దాడులు - ఐదుగురు అరెస్ట్ - 850 పెంటజోసిన్ లాక్టేట్ ఇంజక్షన్లు, 6 సెల్‌ఫోన్లు స్వాధీనం

ప్రశాంతతకు మారుపేరైన విశాఖ నగరం మత్తుకు కేరాఫ్ అవుతుంది. మత్తుమాఫియా చేతుల్లోకి వెళ్లిపోతుంది. నార్కోటిక్స్ డ్రగ్స్ మత్తు ఇంజక్షన్లు, టాబ్లెట్ల వినియోగం ఎక్కువయ్యింది. విద్యార్థులే టార్గెట్‌గా మత్తుముఠాలు తెగబడుతున్నాయి. ఉత్తరప్రదేశ్ నుంచి కొరియర్ ద్వారా నగరానికి మత్తు ఇంజెక్షన్లు తీసుకొచ్చి యువతను చిత్తుచేస్తున్నారు. దీంతో పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.త్రివిక్రమవర్మ ఆదేశాల మేరకు డ్రగ్స్ విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మాదకద్రవ్యాలపై పంజా విసిరారు.



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

భవిష్యత్‌కు పునాది వేసుకోవాల్సిన యువత అసాంఘిక కార్యకలాపాల వైపు మొగ్గుచూపుతూ జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారు. మత్తుకు బానిసవుతూ చెడుమార్గం వైపు వెళ్తున్నారు. ఆ తరహా యువత అవసరాన్ని ఆసరా చేసుకుని కొందరు మాత్రలు, ఇంజక్షన్ల రూపాల్లో డ్రగ్స్ విక్రయాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా విశాఖలో భారీగా మత్తు ఇంజెక్షన్లు ముఠా గుట్టురట్టయ్యింది. ఇతర రాష్ట్రాల్లో తక్కువ ధరకు కొనుగోలుచేసిన డ్రగ్స్‌ను విశాఖకు తీసుకొచ్చి పెద్ద మొత్తంలో విక్రయిస్తు సొమ్ముచేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మాదకద్రవ్యాలపై టాస్క్‌ఫోర్స్ పంజా విసిరింది. శుక్రవారం విశాఖ సిటీ పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సిపి త్రివిక్రమవర్మ వివరాలు వెల్లడించారు. కంచరపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో బర్మాక్యాంపులో మెడికల్ షాప్ నిర్వహిస్తున్న కళ్యాణ్‌కుమార్ మిగతా 11లో

GITAM (DEEMED TO BE UNIVERSITY)
NAAC accredited with A++ Grade
VISAKHAPATNAM | HYDERABAD | BENGALURU
visit: www.gitam.edu
ADMISSIONS COUNSELLING AT GITAM (DEEMED TO BE) UNIVERSITY
on Sunday, 9th July, 2023, 9 am onwards.
Sciences
B.Sc. Food Science and Technology
B.Sc. Biotechnology
B.Sc. Statistics
BCA
B.Sc. Computer Science with Cognitive Systems in Association with TCS
M.Sc. Data Science
M.Sc. Biotechnology
M.Sc. Food Science and Technology
M.Sc. Microbiology
M.Sc. Chemistry
BBA
Bachelor of Business Administration
BPT
Bachelor of Physiotherapy
BA
Economics | English
History | Political Science
Psychology | Sociology
MA
Applied Psychology
Economics | English
Paramedical
B.Sc. Optometry
B.Sc. Renal Dialysis Technology
B.Sc. Emergency Medical Technology
B.Sc. Medical Lab Technology
B.Pharm.
M.Pharm.
Pharmaceutical Analysis
Pharmaceutical Chemistry
Pharmaceutical Quality Assurance
B. Arch.
M. Arch. (Sustainable Architecture)
BA LLB | BBA LLB | LLM
Take the first step towards a successful career with GITAM (DEEMED TO BE) UNIVERSITY!
For more information, contact:
Hari Krishna, Asst Director - 9246283529
Dr. K.Srinivas, Asst Director - 6301986893
Sivaji Auditorium, GITAM (Deemed to be) University, Visakhapatnam Campus
Scan here to register

# పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో గిరిజన బాలికకు అరుదైన శస్త్ర చికిత్స

- గైనిక్ విభాగం వైద్య నిపుణులు అత్యాధునిక వైద్యం
- జిల్లా ఆస్పత్రిలో పేదలకు కార్పొరేట్ వైద్యం


8లో

# బాధితుల పట్ల అమానవీయంగా ప్రవర్తించిన ముంచంగిపుట్టు వైద్యాధికారి

ప్రశ్నించిన విలేకరులను దుర్భాషలాడిన వైద్యాధికారి - ఐటిడిఎ పీవో, కలెక్టర్, ఎవరికి చెప్పుకున్నా నాకు భయం లేదు - పది నెలల చిన్నారికి వైద్యం అందించని వైద్యాధికారి - కేవలం మూడు నెలల చిన్నారులకు మాత్రమే వైద్యం చేస్తామంటూ వైద్యాన్ని నిరాకరించిన వైద్యాధికారి


11లో

## సచివాలయంలో 4లో 250 ధృవపత్రాలు పంపిణీ



పాయకరావుపేట, జూలై 7 ప్రభాతవార్త

పాయకరావుపేట సచివాలయం 4లో శుక్రవారం జగనన్న సురక్షకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 250 మందికి కుల ఆదాయ తదితర ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జయప్రకాష్ మాట్లాడుతూ జగనన్న సురక్షకార్యక్రమంలో ప్రభుత్వ సేవలు మరింత దగ్గర అయ్యాయని అన్నారు. ప్రతిఒక్క పేదకుటుంబం ఈ సేవలు వినియోగించుకుని లబ్ధి పొందాలన్నారు. వాలంటీర్లు జగనన్న సురక్ష సభలకు హాజరుకావడం లేదని వారికి నోటీసులు ఇవ్వాలని వైసిపి ప్రతినిధి ధనిశెట్టి బుజ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఇవో చంద్రశేఖర్, వార్డుసభ్యులు ధనిశెట్టి బాబీ తదితరులు పాల్గొన్నారు.

## పొల్తేరులో నారుమళ్ళ ప్రక్రియ ప్రారంభం



పాయకరావుపేట రూరల్, జూలై 7 ప్రభాతవార్త

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మండలంలోని రైతులు నారుమళ్ళ ప్రక్రియకు సంబంధించి విత్తనాలు వేసే కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. పొల్తేరుగ్రామరైతు దేవవరపు కృష్ణార్జునరావు దుక్కిదున్ని సుమారు 5 ఎకరాల తనపొలంలో విత్తనాలు చల్లేకార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణార్జునరావు మాట్లాడుతూ ఇక్కడ ప్రాంతరైతాంగం నడిచెరువుమీద ఆధారపడి పంటలు సాగుచేసుకుంటున్నారని సాగుపంటలకు వర్షాధారమే శరణ్యమన్నారు. విత్తనాలు నాటిన అనంతరం ఉడ్డులు వేసేంతవరకూ సకాలంలో వర్షాలు ఏపుగా పెరిగి పంట పక్వానికి వచ్చేంతవరకూ వరుణుడు కరుణించి వాతావరణ పరిస్థితులు అనుకూలించాలని ఆభగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు రైతు దేవవరపు కృష్ణార్జునరావు తెలియజేశారు.

## అడ్డురోడ్డులో... మెగా జాబ్‌మేళా

### ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



నక్కపల్లి, జూలై 7 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం అడ్డురోడ్డులో ఈనెల 14వ తేదీన ఈనెల 12కంపెనీలతో మెగా జాబ్‌మేళా జరగనున్నట్లు ఎమ్మెల్యే గొల్లబాబూరావు తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎవిఎస్ డిగ్రీ కళాశాల అడ్డురోడ్డునందు నిర్వహించనున్న ఈజాబ్‌మేళాకు సంబంధించిన గోడపత్రికను ఎమ్మెల్యే గొల్ల బాబూరావు శుక్రవారం ఆవిష్కరించారు. జరగనున్న ఇంటర్వ్యూలకు 10వ తరగతి నుండి పిజి వరకూ చదువుకుని 18 నుంచి 35 సంవత్సరాలలోపు యువతీయువకులు పాల్గొనవలసిందిగా కోరారు. సందేహనివృత్తికోసం 8247505171, 8309561123 ఈ నెంబర్లకు సంప్రదించాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడిజిల్లా వ్యవసాయ సలహామండలి కమిటీ చైర్మన్ చిక్కాల రామారావు, వైసిపినాయకులు ధనిశెట్టిబాబూరావు, జగతాశ్రీను, జనరపు తాతారావు, వడలాసోమన్నదొర, రాజేష్‌కన్నా, ధనిశెట్టిబాబీ, జక్రీనివాసరావు, కెసుందరీలత తదితరులు పాల్గొన్నారు.

## రీజనల్ లేబర్ కమిషనర్‌కు ఘన సత్కారం



గాజువాక, జులై 7, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు శ్రామిక సంఘం టీఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ బొడ్డు పైడిరాజు ఆర్ఎల్‌సీ ఎం.జగన్నాథ్ మోహంతి దృష్టికి ఉక్కు కర్మాగారం కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ప్రధానంగా సీఎండ్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న పనులు నిలుపుదల చేసి గేటు పాస్‌లు ఆపివేసిన నిర్వాహకులు పొట్టకొట్టి ఎనిమిది నెలల నుంచి విధుల్లోకి తీసుకోకుండా అన్యాయం చేస్తూ ఉన్న ప్రైవేటు యాజమాన్యాలతో స్థానిక యాజమాన్యం కుమ్మక్కు అయ్యారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను అర్థం చేసుకుని కార్మికులకు న్యాయం జరిగేలా చేసిన ఆయనను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పంచదార్ల పెంటారావు, హెచ్.సతీష్, బి.శివరాజేష్, కెరాజు, జి.వేణురెడ్డి పాల్గొన్నారు.

## గంగవరం పోర్టు కార్మికులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు



గాజువాక, జులై7, ప్రభాతవార్త

విశాఖ గంగవరం పోర్టు కార్మికులు తమ హక్కుల పరిష్కారం కోసం చేస్తున్న పోరాటానికి విశాఖ నగర కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షల్లో పాల్గొని వారు చేపట్టిన ర్యాలీలో మానవహారంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం కార్మికులనుద్దేశించి విశాఖ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గొంప గోవిందరాజు మాట్లాడుతూ కార్మికులకు 36వేల రూపాయల జీతం అమలుచేయాలని, సస్పెండ్ అయిన 29మంది కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో కోవిరి దేముడు, కోవిరి కోదండరావు, గవర వెంకటరమణ, చినబాబు, మాచిపాడు స్వర్ణ, ఉరుకూటి బాబూరావు, దొమ్మేటి రమణరావు, దానబోయిన అప్పలనాయుడు, బుద్దరాజు వేణురావు, పల్లి సింహాచలం, అర్జిల్లి సూరరాజు, శంకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గంగవరం పోర్టు కార్మికులకు మద్దతుగా గాజువాక కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త జెర్రిపోతుల ముత్యాలు నిరసనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో యర్రబాల భూలోక్, కట్ట అప్పారావు, శనివాడ హరిబాబు, చక్రధరరావు, ఆనందబాబు, కోవిరి దేముడు, కోవిరి కోదండరాం, ఎం.వర్మ, కొత్తపల్లి పెంటయ్య, ఆనంద్, ప్రసాద్ షరీఫ్, రాజు పాల్గొన్నారు. (గాజువాక, ప్రభాతవార్త)

## 67వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం



గాజువాక, జులై7, ప్రభాతవార్త

జీవీఎంసీ 67వ వార్డు గాజువాక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉన్న సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. 5సచివాలయాలలో ఉన్న ప్రజలకు అన్ని రకముల సర్టిఫికేట్లను గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా ఆదాయ, నివాస, ఫ్యామిలీ సర్టిఫికేట్లను రేషన్ కార్డుకి ఆధార్ లింక్ 11రకాల సర్టిఫికేట్లు ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు మరింత లబ్ది చేకూరాలని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అన్ని సర్టిఫికెట్లు అందించే కార్యక్రమం చేపట్టారని చెప్పారు. డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ సింహాచలం, కన్వీనర్ ఎస్ఎండీ గౌస్, రాజాన వెంకటరావు, నాయకులు పల్లా పెంటారావు, సూర్యనారాయణ, మీరా, అన్నపూర్ణ, లక్ష్మీ, కాములునాయుడు పాల్గొన్నారు.

## సీబీఎన్ మిత్రమండలి పేరిట సేవా కార్యక్రమాలకు శ్రీకారం



గాజువాక, జులై7, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గంలో టీడీపీలో అనంతపురికి గుర్తింపు నాయకులంతా కలిసి సీబీఎన్ మిత్రమండలి పేరిట ఇక పై పలు సేవా కార్యక్రమాలు చేయడానికి శ్రీకారం చుట్టారు. ఇందుకు సంబంధించిన తొలి సమావేశం జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు హర్షవర్ధన్ ప్రసాద్ హాజరయి మాట్లాడారు. సీబీఎన్ మిత్ర మండలి ప్రజా సేవ కోసమే పుట్టిందని అందుకు సభ్యుల సహకారం ఎల్లప్పుడూ ఉండాలన్నారు. నియోజకవర్గంలో టీడీపీకి చెడ్డ పేరు తీసుకొస్తున్న నాయకులను చూసి తాము ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. పసుపులేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు జయరాజ్, బండి అప్పలరాజు, పల్లి శ్రీను, అండిబోయిన గురుమూర్తి, ఈటి శ్రీను, బొద్దెడ రమణయ్య, సీతారామ్, పెద్ద ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లోకోష్ డేటా ఎంట్రీపై వివోఏలకు శిక్షణ



రాజవొమ్మంగి, జూలై 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కొసరం వరలక్ష్మి అధ్యక్షతన లోకోష్ డేటాఎంట్రీపై వివోఏలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఏపిఎం ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతీ ద్వాక్రా మహిళ సంఘ వివరాలను లోకోష్ అనే యాప్‌లో ఆన్‌లైన్ ప్రతీ నెలా అప్‌లోడ్ చేయాలని అన్నారు. సభ్యురాలు పాలో, పొదుపు, అప్పు, బ్యాంక్ ఖాతా వివరాలతో అన్నీ ఆన్‌లైన్ చేయాలన్నారు. మండలంలో వెలుగు పరిధిలో గల 1,137 సంఘాలల్లో 12వేల37 మంది సభ్యులు ఉన్నారన్నారు. సంఘాల అభివృద్ధికి ప్రతీ వివోఏ సహకరించాలని ఏపిఎం అన్నారు. ఈకార్యక్రమంలో మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కొసరం వరలక్ష్మి, ఏపిఎం ఆదినారాయణ, సిసిలు సూర్యనారాయణ, సింహాచలం, గౌరమ్మ, నిర్మల, పూర్ణిమ, నానిబాబు, సిబ్బంది రాజశేఖర్, అనూష, వివోఏలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ప్రారంభమయిన జగనన్న సురక్ష కార్యక్రమం





గాజువాక, జులై7, ప్రభాతవార్త.

ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలకు సంభందించిన సమస్యలను సర్టిఫికేట్ల జారీని వేగవంతం చేసేందకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం జులై 1వ తేదీ నుండి నాలుగు వారాల పాటూ సచివాలయాల ఆధ్వర్యంలో నిర వ్యహిస్తోంది. ఎవరికైనా సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు, ఎవైనా సర్టిఫి కేట్లు సమస్యలుంటే ఈ కార్యక్రమం ద్వారా ఉచితంగా పరిష్కరిస్తారు. ఇందులో 11రకాల సర్వీసులు అందుబాటులో ఉంచారు. కార్యక్రమంలో భాగంగా 68వ వార్డు మింది, అక్కిరెడ్డిపాలెం సచివాలయాలలో అర్హులైన వారికి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా సర్టిఫికేట్లు అందజేశారు. అర్హులైన వారంతా ఈ అవకాసాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్, వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్, జెడ్సీ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## సారా కేసులో రెండో ముద్దాయికి రిమాండ్ : ఎస్ఐ కె.షరీఫ్

రాజవొమ్మంగి, జూలై 7, ప్రభాతవార్త

సారా కేసులో రెండో ముద్ధాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు అల్లూరి జిల్లా జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయతీ కొండలింగంపర్తి గ్రామంలో గత నెల 11 తేదీన 25 లీటర్లు నాటుసారాతో ఓవ్యక్తిని పట్టుకుని అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విదించడం జరిగిందని జెడ్డంగి ఎస్ఐ షరీఫ్ తెలిపారు. సారాతో పట్టుబడిన వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు గొంటువానిపాలెం గ్రామానికి చెందిన రెండో ముద్ధాయిని చెరుకుంపాలెం సెంటర్ వద్ద అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరిగిందన్నారు.

## ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభలు వివరాలు ఇవే : ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, జూలై 7, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గత ఏడాది ఏప్రిల్ నుండి ఈఏడాది మార్చి నెలాఖరు వరకూ జరిగిన ఉపాధిహామీ పనులపై గ్రామాలు వారీగా తనిఖీలను చేసి సచివాలయ కేంద్రాల్లో గ్రామసభలను ఆడిట్ బృందాలు నిర్వహిస్తాయని యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. గ్రామసభలు వివరాలు ఇలా ఉన్నాయి. 9న వాతంగి, లాగరాయి, 10న గడుఓకుర్తి, దూసరపాము, కిర్రాబు పంచాయతీలు, 11న లబ్బర్తి, 12న మారేడుబాక, 13న రాజవొమ్మంగి, లోదొడ్డి, తంటికొండ, జడ్డంగి, కింద్ర పంచాయతీలు, 15 తేదీన బడదనాంపల్లి, చెరుకుంపాలెం, కొండపల్లి, శరభవరం, 16న చికిలింత, వంచంగి, అమీనాబాద్‌తో గ్రామసభలు ముగుస్తాయని అన్నారు. 17 తేదీన మండలకేంద్రంలో మండలస్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదిక జరుగుతుందని తెలిపారు. ఐదుగురు డిఆర్పీలు సామాజిక తనిఖీలు చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో ఏపిఓ సురేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయికి స్వస్తి చెప్పకపోతే పిడి యాక్టు సిద్ధం : సిఐ షేక్ బాజీలాల్

రాజవొమ్మంగి, జూలై 7, ప్రభాతవార్త



గంజాయిసాగు, రవాణా వంటి అసాంఘిక కార్యక్రమాలకు స్వస్తి చెప్పకపోతే సంబందిత వ్యక్తులపై పిడి యాక్టు నమోదు చేయడం జరుగుతుందని రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్ హెచ్చరిస్తున్నారు. శుక్రవారం రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో జరిగిన పాత్రికేయులు సమావేశంలో సిఐ బాజీలాల్ మాట్లాడుతూ గంజాయి రవాణా చేస్తూ పట్టుబడితే చట్టపరంగా తీసుకునే చర్యలు వల్ల ఆవ్యక్తి కుటుంబం చిన్నాబిన్నం అవుతుందన్నారు. గంజాయి సాగు, రవాణా, గంజాయిని తీసుకోవడం వలన ఆరోగ్యానికి కలిగే అనర్థాలు వంటి వాటిపై చట్టపరంగా తీసుకునే చర్యలపై అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలను పాటించాలని, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలన్నారు. ఆన్‌లైన్ అప్పు వలన జరిగే నష్టాలపై అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందన్నారు. గంజాయి సమాచారం ఉంటే నేరుగా తనకుకాని, ఎస్ఐలకు కాని తెలియజేయవచ్చునని అన్నారు. సమాచారం చెప్పే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి ఎస్ఐ.తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ పాల్గొన్నారు.

## ఎపిఎస్ఆర్టీసి బస్సు బోల్తా

### తప్పిన పెను ప్రమాదం ప్రయాణికులు సురక్షం - ముగ్గురికి స్వల్ప గాయాలు



కశింకోట, జూలై 7, ప్రభాతవార్త

లారీని ఆర్‌టీసి బస్సు ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలైన ఘటన శుక్రవారం తెల్లవారుజామున కశింకోట జాతీయ రహదారిపై ఆర్ఇసిఎస్ వద్ద జరిగింది. జంగారెడ్డిగూడెం నుంచి విశాఖపట్నంకు వస్తున్న ఆర్‌టీసి బస్సు లారీని ఢీకొట్టింది. దీంతో బస్సులో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ బస్సులో 30 మంది ప్రయాణికులున్నారు. గాయపడ్డవారు మన్యం జిల్లా అంటిపేట గ్రామానికి చెందిన బొక్కు గౌరీశ్వరి, విజయనగరం జిల్లా పెద్దసామలాపల్లి గ్రామానికి చెందిన జరజాపు సావిత్రి, జంగారెడ్డిగూడెం చర్చి వీధికి చెందిన కెతిరెడ్డి సత్యనారాయణగా గుర్తించారు. వీరిని 108లో చికిత్స కోసం అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు. మిగిలినవారు స్వల్పంగా గాయపడ్డారు. సంఘటన స్థలానికి ఎస్ఐ ఆదినారాయణ రెడ్డి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అచ్చర్ల జగనన్న సురక్ష పథక కార్యక్రమం

కశింకోట జూలై 7 ప్రభాతవార్త



మండలంలోని అచ్చర్ల గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష పథకం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగ లక్ష్మి గున్నయ్యనాయుడు స్థానిక సర్పంచ్ నిమ్మదాల సోమేశ్వరరావు తహశీల్దారు జి.సత్యనారాయణ పాల్గొని గ్రామస్తులతో జగనన్న సురక్ష పథకం ప్రాధాన్యతను ప్రజలకు తెలిపారు. ఈ పథకం ద్వార గ్రామ సచివాలయం నుంచి జనన మరణ కుల ధ్రువీకరణ ఆదాయ ధ్రువీకరణ రెవెన్యూ సంబంధించిన 11 రకాల ధ్రువపత్రాలను పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలసాల కిషోర్ మిస్కా రమణా ఎన్.ఆర్.జి.ఎస్ పీ.డి రోజమ్మ, నిమ్మదాల సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రలో వీల్ చైర్లు పంపిణీ



కశింకోట జూలై 7 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోట నెంబర్ 2 పాఠశాలలో గల కేంద్రంలో భవిత విద్యార్థులకు వీల్ చైర్లు ఎంఆర్ కిట్లు వార్డు రోబో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కోఆర్డినేటర్ శకుంతల చేతుల మీదుగా పంపిణీ చేశారు. వీటిని హెచ్ ఎస్ సూర్య కుమారి విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆచంట రవి ఐఆర్టి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వీధి సుబ్రమణ్యం సంస్మరణ సభను విజయవంతం చేయండి

చింతూరు జూలై 7 ప్రభాతవార్త

నేడు కూనవరంలో జరిగే వీధి సుబ్రమణ్యం సంస్మరణ సభను విజయవంతం చేయాలని ,చింతూరు మండల ప్రజలు అధికంగా తరలిరావాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ కార్యలయం వద్ద అఖిలపక్షం నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బిజేపి నాయకులు డివియస్ రమణారెడ్డి,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఇళ్ల చిన్నారెడ్డి,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యం.వెంకటేశ్వరరావు శీలం తమ్మయ్య,కరణం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడిలకు సుప్రింకోర్టు తీర్పుప్రకారం వేతనాలు ఇవ్వాలి

### ఈనెల 10,11 తేదీలో ధర్నాలను జయప్రదం చేయండి

చింతూరు జూలై 7 ప్రభాతవార్త

అంగన్‌వాడిలకు సుప్రింకోర్టు తీర్పుప్రకారం వేతనాలు ఇవ్వాలని,అంగన్‌వాడిలకు బడ్జెట్ పెంచాలని,తెలంగాణ కన్న అదనంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 10,11 తేదిలో జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు.అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ రాష్ట్ర కమిటి పిలుపుమేరకు చింతూరు ఐటిడిఏ ముందు 36 గంటలపాటు నిరాహార దీక్ష జరుగుతుందని,ఐసిడియస్ భద్రత కోసం, అంగన్‌వాడిల ఉద్యోగ భద్రత కోసం, కనీస వేతనం, పెన్షన్, పియఫ్, ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పేర్కొన్నారు.ఈ సామావేశంలో మండల కార్యదర్శి పొడియం లక్ష్మణ్,గిరిజన సంఘం నాయకులు సీసం సురేష్,జయ,కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకంతో ప్రజలకు అందుబాటులో సేవలు

మాకవరపాలెం జూలై 8 ప్రభాతవార్త



కుల, ఆదాయ వంటి ధృవపత్రాలు ఎటువంటి రుసుం లేకుండా త్వరిత గతిన అందజేయడమే జగనన్న సురక్ష ముఖ్యఉద్దేశమని ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని లచ్చన్నపాలెం బూరుగుపాలెం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా లచ ్చన్నపాలెం జరిగిన సభలో ఎంపిపి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతీ సంక్షమం ప్రజలకు నేరుగా తమ ఇంటికే అందేలే చేయాలన్న దృక్పథంతో వాలంటరీ వ్యవస్థ పెట్టిందన్నారు. దీంతో ప్రభుత్వం నుంచి ఎటువంటి అర్జీపెట్టుకోవాలన్నా నేరుగా వాలంటీరు ఇంటివద్దకే వచ్చి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. పింఛను ఇతర సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి మరీ అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు అవసరాలు గుర్తించి వెంటనే మంఊరు చేయించే ఇటువంటి ముఖ్యమంత్రి రావడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని మరోసారి అదరించి మనకు చేవచేసే అవకాసం ఇవ్వాలని ఎంపిపి కోరారు. కార్యక్రమంలో వైస్.ఎంపిపి తుల్లి రాజారావు రుత్తల లక్ష్మి ప్రభుత్వ పాలనపై మాట్లాడారు. కార్యక్రమంలో లచ ్చన్నపాలెం వైసిపి నాయకులు పోతల వెంకునాయుడు బొడ్డు నాయుడు సర్వేశ్వరరావు పాల్గోన్నగా ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ డిప్యూటీ తహశీల్ధార్ కె.శంకర్‌రావు పంచాయితీ కార్యదర్శి గుణ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గోన్నారు. బూరుగుపాలెం సభలో తహశీల్ధార్ ఎంవివి ప్రసాద్‌రావు పంచాయితీ విస్తరణాధికారి సీతామహలక్ష్మి మండల వైఎస్సార్‌సిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు పెట్లబద్రాచలం చిటికిల వెంకటరమణ తదితరులు పాల్గోన్నారు.

## మర్రివాడ,ఆడాకులలో 'జగనన్న సురక్ష' - 202 వివిధ ధృవపత్రాల పంపిణీ

కొయ్యూరు, జూలై7, ప్రభాతవార్త



శుక్రవారం మండలంలోని మర్రివాడ, ఆడాకుల గ్రామసచివాలయాలలో జగనన్నసురక్ష కార్యక్రమాలను అట్టహాసంగా నిర్వహించారు. మర్రివాడలో తహశీల్దార్ తిరుమలరావు టీం అధికారులు, ఆడాకులలో ఎంపిడిఒ లాలంసీతయ్య టీం అధికారులు పాల్గొన్నారు. కాగా మర్రివాడలో 200మంది ప్రజలుపాల్గొనగా, 1460 సర్వీసులు రిజిస్టర్‌చేసారు. 100మందికి సర్టిఫికెట్లు అందించారు. ఆడాకులలో 518మంది ప్రజలు పాల్గొన్నారు. 448 వినతులు స్వీకరించారు. 102మందికి వివిధ ధృవపత్రాలను పంపిణీచేసారు. కాగా మర్రివాడలో సర్పంచ్ మాదలసత్యవతి, మాజీసర్పంచ్ మాదలచిన్నారావు, వైసిపినేత పొత్తూరుతాతారావు, ఇఓపిఆర్డీ ఆర్‌పినాయుడు, కార్యదర్శి ఆగూరుఅశోక్‌కుమార్, సచివాలయసిబ్బంది, గ్రామవాలంటీర్లు తదితరులు పాల్గొనగా, ఆడాకులలో జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, మండలవైసిపి అధ్యక్షులు జల్లిబాబులు, రాష్ట్రబిసిడైరెక్టర్ గాడినాగమణి, మండలకన్వీనర్ బండిసుధాకర్, డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు, సర్పంచ్‌ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, ఎస్టీసెల్ మండలాధ్యక్షుడు రీమెలగంగాధర్, వైసిపినేత పొట్టికపోతురాజు, గ్రామసచివాలయసిబ్బంది, గ్రామవాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో గ్రామస్థుల మధ్య విగ్రహ 'వార్'

### ఇరువర్గాలు సంయమనం పాటించాలన్న పోలీసులు



కొయ్యూరు, జూలై7, ప్రభాతవార్త

మండలంలోని నల్లగొండలో శుక్రవారం విగ్రహాల'వార్' చోటుచేసుకుంది. గ్రామంనడిబొడ్డున దివంతగతనేత వైఎస్ఆర్‌విగ్రహంను 2011సం.లో అభిమానులు ఏర్పాటుచేసుకున్నారు. అదేచోట, కొంతదూరంలో ఆంజనేయుని విగ్రహాన్ని ఇటీవల గ్రామస్థులంతా ఏర్పాటుచేసుకున్నట్టు తెలియవచ్చింది. అయితే ఆంజనేయుని విగ్రహం ఉన్నచోటనుండి వాస్తురీత్యా కొద్దిగా ప్రక్కగా జరిపేందుకు వైఎస్ఆర్‌విగ్రహం ప్రక్కన పునాదిని కొంతమందిగ్రామస్థులు తవ్వుతుండటంతో, వైఎస్ఆర్ అభిమానులు, చింతపల్లి ఎఎంసిచైర్మన్ కొప్పురాజులమ్మ తదితరులు అభ్యంతరం వ్యక్తంచేయడంతో వివాదం మొదలైంది. కొంతసేపు ఇరువర్గాలమధ్య వాదోపవాదనలు జరిగినట్టు తెలుస్తోంది. ఈ సమాచారం అందుకున్న కొయ్యూరు ఎస్ఐ రాజారావు తమ సిబ్బందితో కలిసి సంఘటనాస్థలానికి వెళ్లి, వాస్తవాస్తవాలను పరిశీలించారు. ఇరువర్గాల వాదనలు ఆలకించారు. ఇరువర్గాలు సంయమనం పాటించాలని సూచించారు. ఇరువర్గాల పేర్లను నమోదుచేసుకున్నట్టు తెలుస్తోంది. కాగా సాయంత్రం ఇరువర్గాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. ఇదిలా ఉండగా విగ్రహవార్ ప్రస్తుతం మండలంలో చర్చనీయాంశమైంది.

## పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో గిరిజన బాలికకు అరుదైన శస్త్ర చికిత్స

### గైనిక్ విభాగం వైద్య నిపుణులు అత్యాధునిక వైద్యం - జిల్లా ఆస్పత్రిలో పేదలకు కార్పొరేట్ వైద్యం

పాడేరు, జూలై 7,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సలు చేస్తూ కార్పోరేట్ వైద్యులకు సవాల్ విసురుతున్నారు. కార్పొరేట్ ఆస్పత్రిలో లక్షలాది రూపాయలు ఖర్చుతో కూడిన శస్త్ర చికిత ్సలను పాడేరు జిల్లా ఆస్పత్రిలో నిర్వహిస్తూ పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకువస్తూ పేద ప్రజలకు మేమున్నామంటూ మనోధైర్యాన్ని ఇస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అరుదైన శస్త్ర చికిత్సలు చేస్తూ పునర్జన్మనిస్తున్నారు. పాడేరు జిల్లా ఆస్పత్రి పేదలకు అండగా వారి ప్రాణాలు కాపాడటమే లక్ష్యంతో జిల్లా ఆస్పత్రికి చెందిన వైద్య నిపులు బృందం కృషి చేయడంతో డాక్టర్లు దేవుడుతో సమానం అంటూ చెప్పటంతో సందేహం లేదంటూ పాడేరు జిల్లా ఆస్పత్రిలో నిర్వహిస్తున్న మేజర్ ఆపరేషన్లే నిదర్శనం అంటూ బాదితులు చేతులెత్తి నమస్కరిస్తూ మా ప్రాణాలు కాపాడిన దేవుళ్ల అంటూ అందరితో శభాష్ అనిపించుకుంటున్న పాడేరు జిల్లా ఆస్పత్రి గైనిక్ వైద్య నిపుణుల బృందం. పాడేరు జిల్లా ఆస్పత్రిలో చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎముకలకు సంబందించిన మేజర్ ఆపరేషన్లు సైతం ఈ వైద్య నిపుణులు బృందం నిర్వహిస్తూ ఉన్నారు. అల్లూరి సీతరామరాజు జిల్లా చరిత్రల్లో ఇటువంటి ఆపరేషన్లు ఎక్కడా జరగలేదు. పాడేరు జిల్లా ఆస్పత్రిలో ఎముకలకు సంబందించిన మేజర్ ఆపరేష్లు నిర్వహించడానికి కావలసిన ప్రత్యేక విభాగాన్ని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అప్పటి ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలకృష్ణ, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ గైనిక్ నిపుణులు డా.తమర్భ నరసింగరావు కృషితో గత ఏడాది ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మేజర్ ఆపరేషన్లు నిర్వహించడానికి ప్రత్యేక ఆపరేషన్ గదిని ఏర్పాటు చేయడమే కాకుండా ఈ శస్త్ర చికిత్సలు నిర్వహించడానికి ప్రత్యేక వైద్య నిపుణులను నియమించారు. దీంతో ఈ శస్త్ర చికిత్సలు జిల్లా ఆస్పత్రిలో ప్రారంభం కావడంతో ఇప్పటి వరకూ మహిళల గర్భంలో కణితి ఏర్పడి పెరుగుతూ వస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళలు ఆస్పత్రికి రావడంతో వారికి గైనిక్ వైద్య నిపుణుల బృంధ ం శస్త్ర చికిత్సలు చేసి కణితిని బయటకు తీసి మహిళలను ప్రాణాపాయ స్థితి నుంచి రక్షించడం చేస్తున్నారు. ప్రమాదాల్లో చేయి, కాళ్లు శరీరంలో ఉన్న ఇతర ఎముకలు విరిగిపోయినా వాటిని ఆపరేషన్ చేసి సరిచేయడంతో పాటు భవిష్యత్‌లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా వైద్య నిపుణులు శస్త్ర చికిత్సలు చేస్తూ ఉన్నారు. గతంలో అయితే పాడేరు ఆస్పత్రిలో ప్రమాదాల్లో చేయి, కాళ్లు, వెన్నుపూస విరిగితే వాటి ఆపరేషన్లు కోసం మైదాన ప్రాంతాలకు బాధితులు వెళ్లి లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తూ ఆపరేషన్లు చేయించుకునే వారు. అయితే ఈ శస్త్ర చికిత్సల విభాగాన్ని పాడేరులో అందుబాటులోకి తీసుకురావడంతో ఇటువంటి కేసులకు ఇక్కడే ఆపరేషన్లు చేస్తూ పేద ప్రజలకు అత్యాధునిక వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చారు. అంతేకాకుండా మనిషి శరీరంలో నడవడానికి ముఖ్యభాగంగా కాళ్లు ఆ కాళ్లకు సంబందించిన ముడుకులో బాల్ అరిగిపోయి నడవలేని స్థితిలో నానా ఇబ్బందులు పడుతున్న మహిళలు జిల్లా ఆస్పత్రిలో ఆశ్రయిస్తే ఆ మహిళలకు ముడుకుల్లో అరిగిపోయి ఉన్న బాల్‌ను పైకి తీసి కొత్త బాల్ వేసి శస్త్ర చికిత్సలు చేస్తూ వారికి నడిచే అవకాశాన్ని కల్పిస్తూ వైద్య నిపుణులు ఉత్తమ సేవలు అందిస్తున్నారు. దీంతో కార్పొరేట్ వైద్య పేద గిరిజన ప్రజలకు అందుబాటులో పాడేరు జిల్లా ఆస్పత్రిలోకి తీసుకువచ్చారు. అంతేకాకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు కూడా చేస్తూ ప్రారంభించారు.

**జిల్లా ఆస్పత్రిలో మరో అరుదైన శస్త్ర చికిత్స:**

ప్రాణాపాయ స్థితిలో ఉన్న గైనిక్ వైద్య నిపుణులు గిరిజన బాలికకు అరుదైన శస్త్ర చికిత్సఅల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీకి చెందిన 16 సంవత్సరాలు వయస్సు నిండిన గిరిజన బాలిక రుతుశ్రావం మొదలు అవ్వకపోవడం వలన నడవలేకపోవడం, ఒక సంవత్సరంగా కడుపు నొప్పితో బాధపడుతూ ఉన్న బాలికను పాడేరు జిల్లా ఆస్పత్రికి తల్లిదండ్రులు ఈనెల 3వ తేదీన తీసుకువచ్చారు. దీంతో గైనిక్ విభాగం వైద్య నిపుణులు బాలికలను స్కెన్ తీసి పరీక్షలు నిర్వహించారు. ఈ స్కెన్‌లో బహిస్ట అయ్యే తెరుచుకోకపోవడం వలన రుతుశ్రావం అవ్వలేదని వైద్యులు గుర్తించారు. దీంతో అల్లూరి సీతారామరాజు జిల్లా ఆస్పత్రి గైనిక్ విభాగం గైనిక్ వైద్య నిపుణులు డాక్టర్ తమర్భ నరసింగరావు, గైనిక్ డాక్టర్ శ్రీలత,మత్తువైద్య నిపుణులు డాక్టర్ డాక్టర్ సాయి కుమార్ వైద్య నిపుణులు బృందం గిరిజన బాలికకు హైమెనెక్టమి శస్త్ర చికిత్స చేసి సంవత ్సరం నుండి పొట్టలో నిల్వ ఉన్న ఒక్క లీటర్ రుతుశ్రావం రక్తాన్ని వైద్య నిపుణులు బయటకు తీసారు.ఇది చాలా అరుదైన శస్త్ర చికిత్స అంటూ ఇటువంటి కేసులు పాడేరు జిల్లా ఆస్పత్రిలో రావడం ఇదే మొదటి సారి అని వైద్య నిపుణులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా రుతుశ్రావం కాకుండా ఇంకొన్నాళ్లు ఉంటే పాడైపోయి పొట్టలో ఉన్న రక్తం విషంగా మారి గిరిజన బాలికల ప్రాణాలకే ముప్పువాటిల్లి ఉండేదని వైద్యులు అభిప్రాయం వ్యక్తం చేసారు. రుతుశ్రావం జరగకుండా ఉండటంతో ఏడాది పాటు గిరిజన బాలిక కడుపు నొప్పితో నడవడానికి ఇబ్బందిపడుతూ నానా కష్టాలు పడిందని ఈ శస్త్ర చికిత్సతో బాలిక సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటుందని గైనిక్ వైద్య నిపుణులు గైనిక్ విభాగం ఇన్‌చార్జి డాక్టర్ తమర్భ నరసింగరావు, మత్తువైద్యనిపుణులు డాక్టర్ సాయి కుమార్, గైనిక్ శ్రీలత 'ప్రభాతవార్త' తెలియజేసారు. ఇది అల్లూరి జిల్లా ఏజెన్సీ చరిత్రలో అరుదైన శస్త్ర చికిత్సగా పేర్కొన్నారు. తమ కుమార్తెకు పునర్జన్మ నిచ్చిన వైద్య నిపుణులకు బాలిక తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వీధి సుబ్రమణ్యం సంస్మరణ సభను విజయవంతం చేయండి

### ఆదివాసి జేఏసి పిలుపు

చింతూరు జూలై 7 ప్రభాతవార్త

కూనవరంలో శనివారం జరిగే వీధి సుబ్రమణ్యం సంస్మరణ సభను విజయవంతం చేయాలని ఆదివాసి జేఏసి నాయకులు పిలుపునిచ్చారు. జేఏసి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ వీధిసుబ్రమణ్యం ఆత్మశాంతి సభ పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో జరుగుతుందని, ఆదివాసి ఊద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్ధులు భారీ స్ధాయిలో పాల్గోని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి డివిజన్ చైర్మెన్ జల్లి నరేష్ అధ్యక్షత వహించగా, జేఏసి వైస్ చైర్మెన్ వేటకాని మల్లయ్య, నాయకులు మడివి రాజు, మిడియం రమణమ్మ తదితరులు పాల్గోన్నారు.

## సైకోరియా క్యాంపస్ ఛాలెంజ్ స్కూల్‌కు 60వేలు విరాళం

### చెక్కు అందజేసిన ఏబీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డా.ఎంఎస్ స్వరూప్

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త



విశాఖలో ఏబి చారిటబుల్ ట్రస్ట్ అంటే ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది పేదవారు ఎవ్వరుండరే అక్కడ ట్రస్ట్ సభ్యుల సహకారం తప్పక ఉంటుంది అన్నది ప్రతి ఒక్కరి మాట పునసపాలేరులో కా క్యాంపస్ ఛాలెంజ్ స్కూలుకు ఏబి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 60వేల రూపాయలు విరాళం డాక్టర్ ఎమ్‌ఎస్ స్వరూప్ అందజేశారు. అనంతరం డాక్టర్ ఎమ్మెస్ స్వరూప్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని భావించి ఉన్నంతలో తోటివారికి సేవ చేస్తున్నామని తెలిపారు. గత ఎన్నో ఏళ్ల నుంచి సేవా చేస్తున్నాని అందరి ఆదర అభిమానలతో ఇంకా ముందుకు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో బాలరాజు, వెంకట్, సాయి పాలిని తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు మేలు

### ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుందాం

### -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్



విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం ప్రజలు ఇబ్బందులు పడకుండదు అని జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మేలు జరుగుతుంది. కార్యాలయాలు అధికారుల చుట్టూ తిరిగే దానికి స్వస్తి పలకడం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జీవీఎంసీ పరిధి 56వ వార్డులోని కంచరపాలెం లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త, ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ధ్రువ ప్రతాలు విషయంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.



ధ్రువపత్రాలు ఇతర ఏ సేవలు నిమిత్తమైనా అధికారులు మరియు కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ ప్రజలు పడే ఇబ్బందులకు ఈ కార్యక్రమం ద్వారా స్వస్తి పలుకుతున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో మాకు ఈ సమస్య ఉందని ఏ ఒక్కరు బాధపడకూడదు అనే లక్ష్యంతో ఆడారి ఆనంద్‌కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా 100 శాతం మంది అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం అని అభిప్రాయపడ్డారు పేదలకు ఇల్లు పట్టాలు ఇవ్వాలన్నా కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఒక యజ్ఞంలా చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జయ, జోనల్ కమిషనర్ శ్రీధర్, ఏఈ ఎన్ సురేష్, ఏపిడి చిరంజీవి, 56వ వార్డ్ అధ్యక్షులు ఆడారి శ్రీనివాసరావు మూడు వార్డులకు కన్వీనర్ వల్లా ఎర్రికుమార్, మజ్జి శ్యామ్యూల్ సర్వసిద్ధి సాయిలత పెంటకోట సురేష్, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

## నిరుపేదకు వైద్య ఖర్చుల కొరకు ధనసహాయం చేసిన కృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త



డాక్టర్ వి.ఎస్. కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని (ఉమెన్ అంపార్మెంట్ సెల్) కళాశాలలో టెంపరరీ ఉద్యోగిగా పనిచేస్తున్న జి.అలిబిక్కికి మేజర్ సర్జరీ జరిగింది. ఈ విషయం తెలిసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు సూచన మేరకు దయగుణంతో ఆర్థిక తరుపున కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ఆర్థిక సహకారంతో 25వేల రూపాయలు అందజేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి నాగపద్మవల్లి, ఉమెన్ అంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి శ్రీవాణి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ రవిబాబు, డాక్టర్ బాలా ఉమామహేశ్వరరావు, డాక్టర్ రూపావాణి, డాక్టర్ రేఖ, డాక్టర్ లికిత, డాక్టర్ వి సుధీర్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటి క్యాన్సరున్న పిల్లలకు సంరక్షణ అందించే దిశగా

### ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రి - ఐఓసిఎల్ భాగస్వామ్యం

ఆరిలోవ, జూలై 7, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో కంటి క్యాన్సరున్న పిల్లలకు సంరక్షణ అందించాలనే ఉద్దేశంతో ఎల్వీ ప్రసాద్ కంటి వైద్య విజ్ఞాన సంస్థ మరియు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ భాగస్వామ్యమయ్యాయని కంటి ఆసుపత్రి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు కీలక అంశాల పరిష్కారాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రోగులు మరియు సాధారణ ప్రజలలో కంటి క్యాన్సర్ గురించిన అవగాహన పెంచడం, కంటి క్యాన్సరున్న పిల్లలకు వైద్య మరియు శస్త్ర చికిత్సలు అందించడం, త్వరితంగా స్వస్థత పొందడంలో సహాయపడే పోషకాహార సప్లిమెంట్లను సరఫరా చేయడం జరుగనున్నట్లు తెలిపారు. భాగస్వామ్య ప్రక్రియ ఒప్పందంపై ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. అనిల్‌కుమార్ మరియు ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డాII ప్రశాంత్ గర్గ్ సంతకాలు చేసినట్లు తెలిపారు. కంటి క్యాన్సర్ చికిత్స సుదీర్ఘమైన, ఖరీదైనది.. ప్రాణాన్ని కలిగించే ఈ వ్యాధిపట్ల అవగాహన కల్పించడంతో పాటు పేదకుటుంబాల పిల్లలకు ఉచిత చికిత్స అందించడంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో ఈ భాగస్వామ్యం అత్యంత విలువైనదని డాII స్వాతి కలికి తెలిపారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు అందేందుకు కృషి చేస్తాం



ఆగనంపూడి, జూలై 7, ప్రభాతవార్త

విశాఖ మున్సిపల్ పరిధిలో 85వ వార్డులో కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరుపబడింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. కార్పొరేషన్ గాజువాక వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మిప్రసాద్, వార్డు ప్రెసిడెంట్ బోర స్వామి నాయుడు, సచివాలయం కన్వీనర్లు అయితి అప్పలరాజు, ఇల్లపు వాసు యలమంచిలి అప్పారావు ఐందిపల్లి రాంప్రసాద్ గొల్లపల్లి హరిరామకృష్ణ పితాని నీలకంఠం రాజు జగదీష్, ఎదురు రాజేష్‌వార్డు ముఖ్య నాయకులు, కార్యకర్తలు జీవీఎంసీ సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మాన్‌సూన్ క్యాంపెయిన్ ప్రకటించిన టీకేఎం

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త

వినియోగదారుల భద్రతకు అమిత ప్రాధాన్యత ఇవ్వడం ఇబ్బందిలేని ప్రయాణాన్ని నిర్ధారించడంలో భాగంగా విస్తృత శ్రేణి ప్రత్యేక ప్రయోజనాలను అందించడానికి 2023 కోసం మాన్‌సూన్ ప్రచారాన్ని టొయోటా కిర్లోస్కర్ మోటర్ ప్రకటించింది. వర్షాకాలంలో ఆరోగ్య తనిఖీ నుండి ఇంటి వద్దనే సేవలు అందించడం వరకు సేవలుజూలై మొత్తం దక్షిణాది రాష్ట్రాలలో అందుబాటులో ఉంటాయని సంస్థ ప్రతినిధి చెప్పారు. అద్భుతమైన ప్యాకేజీలు, ఆఫర్‌లను అందిస్తున్నాము. టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్ సర్వీస్ వైస్ ప్రెసిడెంట్ హెడ్ తకాషి టకామియా మాట్లాడుతూ దేశంలో వర్షాకాలంలో ప్రారంభం కావడంతో కస్టమర్లు రహదారి పరిస్థితులు అనుహ్య వాతావరణంలో ప్రయాణించే రోజువారీ ప్రయాణీకులు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు.

## మర్రిపాలెం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమాలు

### ముఖ్యఅతిథిగా ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త



మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా శనివారం మర్రిపాలెం వుడా లేఅవుట్ నందు మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు



నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త, సూక్ష్మచిన్న మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు. కావున వార్డు కార్పొరేటర్లు వార్డు అధ్యక్షుడు మాజీ కార్పొరేటర్లు అనుబంధ సంఘాల సచివాలయం క్లస్టర్ కన్వీనర్లు సచివాలయం కన్వీనర్లు, సచివాలయం గృహసారధులు సీనియర్ కార్యకర్తలు మహిళలు యువత పాల్గొనవలసిందిగా కోరారు.

## స్మార్ట్ నానో టెక్నాలజీ ప్రయోజనాలు అనేకం

### గీతం అంతర్జాతీయ సదస్సులో ఆసక్తి రేకెత్తించిన ప్రసంగాలు

రుషికొండ, జూలై 7, ప్రభాతవార్త



అతి సూక్ష్మ పరిమాణంలో (నానో) తయారు చేసే సాంకేతిక ఉపకరణాలను వైద్య ఆరోగ్యరంగం నుంచి శక్తి వనరుల ఉత్పాదన నిర్మాణ రంగంలో ఉపయోగించడం భవిష్యత్తులో ఆయారంగాల స్వరూప స్వభావాలను పూర్తిగా మార్చివేయనున్నదని ముఖ్యంగా స్మార్ట్ నానో టెక్నాలజీల పై జరుగుతున్న పరిశోధనలు అనేక ప్రయోజనాలను అందించనున్నాయని గీతం వేధికగా జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో వివిధ దేశాల శాస్త్రవేత్తలు వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం మరియు ఖాతార్‌లోని ఖతార్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న స్మార్ట్ నానోటెక్నాలజీస్ అంతర్జాతీయ సదస్సులో శుక్రవారం ఆసక్తికర చర్చలు జరిగాయి. దక్షిణ కొరియా ఇన్హా విశ్వవిద్యాలయం క్రియేటివ్ రీసెర్చి సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ జోవాన్ కిమ్ మాట్లాడుతూ చెట్ల నుంచి లభించే నానోసెల్యులోజ్‌తో తయారయ్యే వివిధ రకాల ఉత్పత్తుల ప్రయోజనాలను వివరించారు. మొక్కల నుంచి తీసే సెల్యులోజ్‌ను టైటానియం డైఆక్సైడ్ నానో ట్యూబ్స్ తదితరాలతో కలిపి నూతన టెక్నాలజీని తాము అభివృద్ధి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఓమెన్ దేశానికి చెందిన సుల్తాన్ ఖబూస్ విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఖలీపా అల్‌జబరి మాట్లాడుతూ ఫెర్రోక్రోమ్ పరిశ్రమ నుంచి వెలువడే వ్యర్థాలను అమెరికా నార్వే స్వీడన్ చైనా దేశాలలో రహదారుల నిర్మాణానికి ఇతర కట్టడాలలో ఉపయోగించడం జరుగుతోందని ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు ఫెర్రోక్రోమ్ వ్యర్థాలను కాంక్రీట్‌తో కలిపి నానో ఉత్పత్తులుగా వాడతున్నారని తెలిపారు. ఖతార దేశానికి చెందిన ఖతార్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ జాన్ ఖబీబాన్ మాట్లాడుతూ త్రిడి ప్రింటింగ్ పరిజ్ఞానం ఉపయోగించి కృత్రిమంగా చర్మం ఏ విధంగా తయారు చేయవచ్చో వివరించారు. సెన్సార్‌లను అమర్చి కృత్రిమ చర్మం స్పందనలు సహితం గ్రహించేలా చూడవచ్చనన్నారు. దీనికి అవసరమైన నానో పదార్థాలను ఆయన వివరించారు. ఎక్స్‌క్వింజ్ లైఫ్ సైన్సెస్ సంస్థ వ్యవస్థాపకుడు కులదీప్ రజిదా మాట్లాడుతూ అత్యవసర ఔషధాలు టీకాలను రక్తనిధిని నియమిత ఉష్ణోగ్రతల మధ్య ఉంచుతూ అవసరమైన ప్రాంతానికి రవాణా చేయడంలో స్మార్ట్ ప్యాకేజింగ్ కీలక పా త్ర పోషిస్తోందని తెలిపారు దీనికి సంబంధించిన నానో టెక్నాలజీని ఆయన తెలియజేశారు. సదస్సు కోకన్వీనర్ ప్రొఫెసర్ అనీమా దధిచి మాట్లాడుతూ సదస్సులో బయో మెటీరియల్స్ సోలార్ సెల్స్, సెమీకండక్టర్ టెక్నాలజీ, హైడ్రోజన్ ప్రొడక్షన్ స్మార్ట్‌నానో సెన్సార్స్ టిష్యూ ఇంజనీరింగ్, త్రిడి మరియు 4డి ప్రింటింగ్ హైటెక్ డివైజస్ ఇనార్గానిక్ మరియు సాఫ్ట్ మెటీరియల్స్ తదితర అంశాలపై నిపుణులు ప్రసంగాలు ఆలోచనలు రేకెత్తించేవిగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సదస్సు సంధానకర్తగా ప్రొఫెసర్ వేణుగోపాల్ తదితరులు వ్యవహరించారు అంతర్జాతీయ సదస్సు శనివారంతో ముగియనుంది.

## విద్యా దశ నుంచి వాస్తు, జ్యోతిష్యంపై సబ్జెక్టులుగా పెట్టాలని వినతి



జగదాంబ, జూలై 7, ప్రభాతవార్త

రాష్ట్రంలోని పిల్లలకు ప్రాథమిక విద్యాదశనుండి అన్ని తరగతుల సబ్జెక్ట్‌లలో వాస్తు, జ్యాతిష్యం, వేదాలు, హిందూ సంరపదాయాలపై బోధన కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తగిన సిఫారసులు చేయాలని నగరానికి చెందిన వాస్తుజ్యోతిష్య పండితుడు లక్కోజు శివరామ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు గొండుసీతారామ్‌కు శుక్రవారం మద్దిలపాలెంలోని ఆయన కార్యాలయంలో వినతపత్రంను అందచేసారు. ఈ వినతిపత్రంలో పూర్వం గురుకులాల్లో పిల్లలకు వేదాలు, పురాణాలు,జ్యోతిష్యం, ఉపనిషత్తులు వాస్తుశాస్త్రంపై ప్రత్యేక తరగతులు నిర్వహిచి వాటిపై అవగాహణకల్గించేవారని అన్నారు. ప్రస్తుతం సాంకేతికంగా అభివృద్ధిని ఎవరూ కాదనలేనప్పటికి జ్యోతిష్యం,వాస్తు, పురాణాలు కనుమరుగయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తన్నాయన్నారు. ఖగోళ శాస్త్రానికిజ్యోతిష శాస్త్రంలో పంచాంగంలో ఉన్న లెక్కలకు ఖఛ్ఛితమైన పద్ధతినివందల సంవత్స రాల పూర్వం నుండే యావత్‌భారతీయులు ఆచరిస్తున్నారని దీనిలో భాగమే కట్టుబాట్లు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారవ్యవహారాలు, పండుగలు వటివని గుర్తుచేసారు.రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు గొండుసీతారాం మాట్లాడుతూ జ్యోతిష్యం, వాస్తు,భారతీయ సంస్కృతి సంప్రదాయాలు బాల్యం నుండే పిల్లలకుపాఠశాలల్లోసబ్జెక్టులుగా ప్రవేశపెట్టాలన్న విజ్ఞాపనపై రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్పర్సన్ కె.అప్పారావు,సహచర కమిషన్ సభ్యులతో చర్చించి సముచిత నిర్ణయం తీసుకుంటామన్నారు.

## పలు అంశాలపై మాజీ సిఎం చంద్రబాబుకు వినతి

జగదాంబ, జూలై 7, ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిడిపినేతలు ఎదుర్కొంటున్న వేధింపులు, కక్ష సాధింపు చర్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న పలుసమస్యలతోపాటు పార్టీ అభివృద్ధి కోసం చేపడుతున్న పలు అంశాలపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత మంగళగిరి టిడిపి కార్యాలయంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడిని కలిసి శాలువతో సత్కరించి, పలు అంశాలపై వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం తప్పక నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి



అనకాపల్లి, జూలై 7, ప్రభాతవార్త

జిల్లాలో ప్రతి మండలం లో పౌర హక్కుల దినోత్సవం తప్పక నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి విజిలెన్స అండ్ బమానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ హక్కుల బాధితులకు నష్టపరిమారం పూర్తిగా చెల్లించినందుకు సంబంధిత అధికారులను ఆయన అభినందించారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ హక్కుల ఉల్లంఘన కేసులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు కేసుల పరిష్కారం కొత్తగా నయోదైన కేసులను గూర్చి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన సమీక్షించారు. లీగల్ ఓపీనియన్ అంశాలను తక్షణం పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో పోలీసు సూపరిండెంట్ మురళీకృష్ణ, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, డిఆర్ఓ వెంకటరమణ, అనకాపల్లి నర్సీపట్నం ఆర్డీవోలు చిన్ని కృష్ణ జయరాం, డీఎస్పీలు మహేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు కె అప్పారావు, ఎం అప్పలరాజు, ఆర్ మధుబాబు ఎం ఈశ్వరరావు, జి మరియమ్మ డిపిఓ శిరీషరాణి, హార్టికల్చర్ ఏడి ప్రభాకర్ రావు డిఐపిఆర్ఓ ఇంద్రావతి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కె వి రమణ బి అప్పారావు, జే తరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

## నేడు అంబేడ్కర్ ఆలోచనా ఫౌండేషన్ దశాబ్ది ఉత్సవాలు

జగదాంబ, జూలై 7, ప్రభాతవార్త



అంబేడ్కర్ ఆలోచనా (అ.ఆ)ఫౌండేషన్ దశాబ్ది ఉత్సవాలను ఈనెల 8వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రామాటాకీస్ సమీపంలో గల అంబేడ్కర్ భవన్‌లో నిర్వహిస్తామని అంబేడ్కర్ ఆలోచనా ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్,సీనియర్ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్ తెలిపారు. బిఎకె చాంబర్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది గంటలకు సభాకార్యక్రమాలు ప్రారంభమౌతాయన్నారు.అద్వితీయ అంబేడ్కర్‌వాది గిన్నీష్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత, ఐఎఎ మాజీ అధికారి డాక్టర్ జె.బి.రాజుకు పురస్కారం అందచేస్తామన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలన్యాయవాదులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో అ.ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు,ఎఐఎఫ్ పార్లమెంట్ కన్వీనర్ డా.తిగురుపల్లి బోసుబాబు,విశాఖ నగర అధ్యక్షులు వాగుపల్లి చిన్నారావు,మహిళా కన్వీనర్, న్యాయవాది డి.రీనాకుమారి, ఎంపిటిసి కుంచెమధు తదితరులు పాల్గొన్నారు.

## గీతం ఏసిఎమ్ విద్యార్థి విభాగం సమావేశం

రుషికొండ, జూలై 7, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు సభ్యులుగా గల అమెరికా కంప్యూటింగ్ మెషినరీ (ఏసిఎమ్) విద్యార్థి విభాగం శుక్రవారం సమావేశం అయింది. ఈ సమావేశానికి ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్ వివిఎస్ కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి విజయశేఖర్, సిఎస్ఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఆర్ శిరీష, ఏసిఎమ్ విద్యార్థి విభాగం సలహదారు డాక్టర్ జే హైమా తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## అత్యాధునిక టెక్నాలజీతో ఆంధ్రా హాస్పటల్ ప్రారంభం

### ఉత్తరాంధ్ర ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్రంలో పేరుగాంచిన హాస్పిటల్ ఆంధ్రా ఆసుపత్రి -ఆంధ్ర హాస్పిటల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా.పీవీ రమణమూర్తి

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త



20ఏళ్ళగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకి ఆరోగ్యసేవలు అందిస్తూ రాష్ట్రంలో పేరుగాంచిన ఆంధ్ర హాస్పిటల్స్ తమ సేవలను ఉత్తరాంధ్ర ప్రజలకు మరింత చేరువ చేసేందుకు విశాఖలో తమ నూతన శాఖను ప్రారంభించిందని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పీవీ రమణమూర్తి చెప్పారు. విశాఖలో కలెక్టరేట్ కెజిహెచ్ హాస్పిటల్ కి ఎదురుగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా డా. పి వి రమణమూర్తి మాట్లాడుతూ ఆంధ్ర హాస్పిటల్‌స విశాఖలో అత్యంత ఆధునికమైన వైద్యం ఎంతో నైపుణ్యం ఉన్నవైద్య నిపుణులతో అంతర్జాతీయ స్థాయిలో వైద్య సేవలను అందించనున్నారు. 40మంది కన్సల్టెంట్స్ తో అన్ని రకాల స్పెషాలిటీలు మెడిసిన్, సర్జరీ గైనకాలజి, పిల్లల, నవజాతశిశువులు ఎముకల వైద్యం, ట్రామా, ఎనస్థీషినియా, క్రిటికల్ కేర్, రేడియాలజీ సూపర్ స్పెషలిటి వైద్య సేవలు అందుబాటులో వుంటాయిని తెలిపారు. 24గంటలు అందిరికి అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ సర్జరీ సేవలు నిరంతరం అందుబాటులో ఉంటాయని స్పష్టంచేశారు. అంతే కాకా చిన్న పిల్లల్లో గుండె సంబంధిత వ్యాధులకు ఉచితంగావైద్యం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈసమావేశంలో సీనియర్ సర్జన్ డా.శాంతరావు, సీనియర్ న్యూరోసర్జన్లు, డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ సతీష్ కలిదిండి ఇతర స్పెషాలిటీ సీనియర్ కన్సల్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చిన వారికి నెలరోజుల్లో రిజిస్ట్రేషన్లు



అనకాపల్లి, జూలై 7, ప్రభాతవార్త

అనకాపల్లి మామిడిపాలెం గ్రామంలో కాలనీల కోసం భూములు ఇచ్చిన వారికి దానికి బుదులుగా ఇచ్చిన స్థలాల రిజిస్ట్రేషన్ నెలరోజుల్లో చేస్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. అనకాపల్లి మామిడిపాలెం లో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానంలో భాగంగా మామిడిపాలెం మాకవరం ప్రధాన రహదారిని నిర్మించామని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేసుంత్తున్నారని ఇందులో భాగంగానే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. మామిడి పాలెం వెయ్యి ఇళ్లు ఉండగా ఇందులో 1539మంది వివిధ ధ్రువపత్రాల కోసం దరఖాస్లు చేసుకున్నారని ఇందులో 1350మంది రేషన్‌కార్డు ఆధార్‌కార్డు ఆధార కార్డులలో మార్పులు చేర్పుల కోసం దరఖాస్తు చేసుకున్నారని అమర్నాథ్ పేర్కొన్నారు. వీటిలో 350సర్టిఫికెట్లను ఈరోజే జారీ చేస్తున్నామని ఆయన చెప్పారు. గతంలో ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలంటే సర్వీస్ ఛారి వసూలు చేసే వారిని కనీసం వారం రోజుల నుంచి నెల రోజుల పాటు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని ఆయన అన్నారు. కానీ జగన్ ప్రవేశపెట్టిన ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారులు ఇంటింటికి వచ్చివారికి కావలసిన ధృవీకరణ పత్రాలను అందజేసే అవకాశం కల్పించారని ఆయయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 15వందల సచివాలయాల పరిధిలో ఇటీవల కాలంలో 15వేల క్యాంపులు నిర్వహించి పలు ప్రజా సమస్యలను పరిస్కరించామని తమన్నా తెలియజేశారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు నాడు నేడు కింద పాఠశాలల అభివృద్ధి వెల్నెస్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాలను చిన్న చిన్న పట్టణాలుగా మార్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. ఎంపీపీ గొర్లి సూరిబాబు మాట్లాడుత్పారజా సమస్యలను గత ప్రభుత్వాలు గాలికి వదిలేస్తే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారులను ఇంటింటికి పంపి వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని వీలైనంత త్వరగా పరిష్కరిస్తున్నారని చెప్పారు.

## 30న కళాకారుల సంఘం ఎన్నికలు

### -సభ్యత్వ నమోదుకు ఈనెల 23 ఆఖరితేదీ



జగదాంబ, జూలై 7, ప్రభాతవార్త

సంగీత సంస్థలు, గాయకులతో నెలకొల్పిన విశాఖ సంగీత కళాకారుల సంక్షేమ సంఘానికి ఈనెల 30న సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరగనున్నాయని ఎన్నికల నిర్వహహనకమిటీ కన్వీనర్‌చెన్నాతిరుమలరావు ప్రకటించారు. ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో జరిగినకళాకారుల సర్వసభ్య సమావేశంలో ఎని ్నకల తేదీలను ఖరారు చేసారు. ఈ సందర భ్ంగా ఎన్నికల కమిటీ కన్వీనర్ చెన్నాతిరుమలరావు పలు కళాసంఘాలు,కళాకారులు ఎన్నో సమస్యలతో శతమతమౌతున్నారని వారి సమస్యల పరిష్కారంకోసం కొత్తపాలక వర్గం ఎన్నికలు అవసరమయ్యిందన్నారు. ఈనెల 23 లోపు సభ్యత్వనమోదు చేసుకోవాలని తెలిపారు. 25 నామినేషన్ల స్వీకరణ, 30వ తేదీన సీక్రెట్ బ్యాలెట్‌పద్ధతిలో ఎన్నికలుజరుపుతోందన్నారు.కళలు,కళాకారులను సేవచేయాలన్న దృక్పదం కలిగిన వరు పోటీల్లో నిలబడాలని చెన్నాతిరుమలరావు వివరించారు. మరిన్ని వివరాలకు సెల్: 8179605267లో సంప్రదించాలని కోరారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గోపాలపట్నం బ్రాంచ్, విశాఖపట్నం. ✆ 0891-2520739

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 21.07.2023 శుక్రవారం సా. 4.00 గంIIలకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గోపాలపట్నం బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరిత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును.ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
| --- | --- | --- |
| 523006630000898 | బెల్లపు అశోక్ కుమార్, లక్ష్మీనగర్, గోపాలపట్నం, విశాఖపట్నం | 32.200 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 21.07.2023 తేదీన ఉదయం 11.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "గోపాలపట్నం బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది:08-07-2023 సం/- బ్రాంచ్ మేనేజర్



**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

తగరపువలస, ఆనందపురం, పద్మనాభం, అచ్యుతాపురం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 08-07-2023 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ : 8500297996

## సులాభ్ కాంప్లెక్స్ నుంచి దుర్గంధం... పరిష్కరించాలని వినతి



భీమునిపట్నం, జూలై 7, ప్రభాతవార్త

జీవీఎంసీ 2వ వార్డ్ ఈ -సేవ దౌన్‌లో గల సులాభ్ కాంప్లెక్స్ నుంచి వచ్చిన దుర్గంధం గురించి ఆ ప్రాంత ప్రజలు మాజీ మంత్రి అవంతి శ్రీనివాస రావుకి తెలియజేయగా అతను వెంటనే స్పందించి జోనల్ కమిషనర్‌కి, వార్డ్ అధ్యక్షులు చిల్ల భాస్కర రెడ్డికి వెంటనే ఆ సమస్యను పరిష్కారం చేయమని చెప్పడం జరిగింది. ఆ సమస్య పరిష్కారం దిశగా శుక్రవారం ఉదయాన్నే జోనల్ కమీషనర్ రాము సందర్శించి వెంటనే తక్షణ సాయం క్రింద రూ.10వేలు గ్రాంట్ చేసి సులాభ్ కాంప్లెక్స్‌లో ఉన్న మోటర్ ను రిపేర్ చేయించి కాంప్లెక్స్ మొత్తం నీటుగా ఉంచాలని ఎ.ఇ.కి, వర్క్ ఇన్‌స్పెక్టర్‌కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు చిల్ల భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్, శ్రీ సత్యనారాయణ స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్ సరగడ నాగిరెడ్డి, యువజన విభాగం పార్టీ అవిర్భావ నాయకులు బింగి హరి కిరణ్ రెడ్డి బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కంచు బోయిన వెంకట్రావు, బీసీ సెల్ సెక్రెటరీ తెడ్డపు అప్పలరాజు, సచివాలయం సెక్రెటరీస్ కన్వీనర్, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్టీ కమిషన్ ద్వితీయ చైర్మన్‌కు సమర్థి రఘునాథ్ శుభాకాంక్షలు



అరకులోయ, జూలై 7, ప్రభాతవార్త

రాష్ట్ర ఎస్టీ కమిషన్ ద్వితీయ చైర్మన్‌గా నియామకమైన డివిజి శంకరరావుకు జాతీయ వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు మరియు వైసిపి అల్లూరి జిల్లా సీనియర్ నాయకులు సమర్థి రఘునాథ్ తమ శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమింపబడిన శంకరరావుకు గిరిజనులు అందరి తరుపున శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి గడువు పొడిగింపు

అరకులోయ, జూలై 7, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరంలో ప్రవేశానికి విద్యార్థినీలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థినీలు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందుటకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గడువును ఈ నెల 12వ తేదీ వరకు పెంచినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రకటించినట్లు ఆయన తెలియజేశారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీలో చేరే విద్యార్థినీలు ఈనెల 12వ తేదీలోపు ఆన్లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరని ఆయన చెప్పారు. అలాగే ఈనెల 15 నుండి 19వ తేదీల మధ్య వెబ్ ఆప్షన్ పెట్టుకోవాలని చెప్పారు. విద్యార్థినీలు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## గిరిజన నాయకులను అరెస్ట్ చేయడం తగదు

### టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు సివేరి దొన్ను దొర



అరకులోయ, జూలై 7, ప్రభాతవార్త

గిరిజన పథకాల రద్దుపై ఎస్టీ కమిషన్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు శుక్రవారం టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు సివేరి దొన్నుదొర ఆధ్వర్యంలో వెళ్లిన బృందాన్ని పోలీసులు అరెస్టు చేసి, గుణదల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సివేరి దొన్ను దొర మాట్లాడుతూ గిరిజనులకు గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల రద్దు పైనా, ప్రస్తుతం ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల పైనా ఎస్టీ కమిషన్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన ఎస్టీ సెల్ బృందాన్ని పోలీసులు అరెస్ట్ చేయడం తగదు అన్నారు. గత ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి అమలు చేసిన సంక్షేమ పథకాలను రద్దు చేయడానికి నిరసిస్తూ ప్రస్తుతం గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్టీ కమిషన్‌కు వినతి పత్రం అందజేయాలని వెళ్లినట్లు ఆయన చెప్పారు. అయితే అక్కడ తమ బృందాన్ని పోలీసులు కార్యాలయం లోపలికి వెళ్ళనివ్వకుండానే అడ్డగించారని, ఈ తరుణంలో కొద్దిసేపు పోలీసులకు, తెలుగుదేశం శ్రేణులకు వాగ్వాదం చోటుచేసుకుందని తెలిపారు. దీనిపై కమిషన్ భవనం ముందు రెండు గంటల పాటు తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశామన్నారు. గిరిజనుల కోసం ఏర్పాటు చేసిన గిరిజన కమిషన్ భవన వద్దకు వచ్చి తమ సమస్యలను తెలియజేసుకోవడానికి కూడా మాకు హక్కు లేదా అని తాము ఏమైనా నక్సలైట్లమా? అని ప్రభుత్వాన్ని సివేరి దొన్ను దొర ఈ సందర్భంగా ప్రశ్నించారు. సమస్యలు తెలియజేయడానికి వచ్చినా సరే ఇలా తాళ్లతో రోడ్లపై నిర్బంధిస్తారా? అని ఆయన నిలదీశారు. గిరిజనులంటే ముఖ్యమంత్రికి చిన్న చూపని ఆయన అన్నారు. సమస్యలు చెప్పు కోవడానికి వచ్చిన వారిని తాళ్లతో నిర్బంధించాల్సిన అవసరం ఏమి వచ్చిందన్నారు. గిరిజన ప్రాంతా లలో విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిపోయిందని, రహదారి సౌకర్యాలు లేక డోలిమోతల్లో ప్రసవాలకు రావాల్సి వస్తుందని చెప్పారు. ఇక గిరిజన ప్రాంతాల్లో తాగునీటి సమస్య గురించి అయితే పట్టించుకున్న నాథుడే లేడని, దాహం కేకలతో గిరిజనులు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల హయాంలో 16 గిరిజన సంక్షేమ పథకాలు అమల్లో ఉండేవని, నేడు వాటిని ఎందుకు రద్దు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా అరెస్టయిన వారిలో దొన్నుదొరతో పాటు ట్రైకార్ మాజీ చైర్మన్ ధారునాయక్, ఎస్సి, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు నరహరి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో ఉన్న మహిళా సర్పంచును పరామర్శించిన ఎమ్మెల్యే గణేష్



నర్సీపట్నం, జూలై 7, ప్రభాతవార్త

తీవ్ర అనారోగ్యం గురై విశాఖ కేజీహెచ్లో చికిత్స పొందుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళ సర్పంచ్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకోవడానికి స్వయంగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శుక్రవారం విశాఖపట్నం కెజిహెచ్ వెళ్లారు. మాకవరపాలెం మండలం తామరం సర్పంచ్ లక్కోజు మౌనిక అకస్మాత్తుగా తీవ్ర అనారోగ్యంతో విశాఖ కేజీహెచ్లో చికిత్స కోసం చేరారు. స్వయంగా ఎమ్మెల్యే అక్కడికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అలాగే జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీనివాస్ తండ్రి విశాఖలో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు తండ్రి కావడంతో ఎమ్మెల్యే స్వయంగా విశాఖ వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.

## అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్



నర్సీపట్నం, జూలై 7,ప్రభాతవార్త

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. శుక్రవారం చర్చీపట్నం మున్సిపాలిటీ 12వ వార్డులోని శ్రీరామ నగర్ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేకు వార్డు కౌన్సిలర్, మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అధికారులు, పార్టీ నాయకులతో కలిసి వార్డులోని ప్రతీ ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం జగన్ పాలనలో అర్హులకు సంక్షేమ పథకాలు. అందిస్తున్నామన్నారు. టీడీపీ హయాంలో కొందరికే సంక్షేమ పథకాలు అందేవని, జగనన్న ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, కోఆప్షన్ సభ్యులు షేక్ రోజా, పార్టీ అధ్యక్షులు ఏకా శివ, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు షేక్ ఉ స్సిపాతిమా, అర్జున, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, బేతిరెడ్డి రత్నం, ఏఎంసీ డైరెక్టర్లు సమ, లోకవరపు శారదా, సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, పార్టీ నాయకులు, మున్సిపల్ కమిషనర్ కనకారావు, తహశీల్దార్ అన్నాజీరావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకానికి తూట్లు



ఎస్.రాయవరం, జూలై 7, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం పాయకరావుపేట నియోజకవర్గంలో అమలు కావటం లేదని అనకాపల్లి జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆవేదన చెందుతున్నారు. శుక్రవారం సాయంత్రం అడ్డురోడ్డులోని గాయత్రి కాలేజి నందు సమావేశమైన వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎస్. రాయవరం, నక్కపల్లి, కోటవురట్ల, పాయకరావుపేట మండలాల్లో తూర్పు కాపు దరఖాస్తులు సచివాలయంలో తీసుకోవడం లేదని వాపోయారు. జగనన్న సురక్ష పథకం ముఖ్య ఉద్దేశం, బీ.సీ, ఎస్సీ సర్టిఫికెట్లు మంజూరులో ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులకు తక్షణమే సర్టిఫికెట్లు మంజూరు చేయడం. అటువంటిది జగనన్న సురక్ష పథకం ప్రవేశ పెట్టకు ముందు తూర్పు కాపు సర్టిఫికెట్లు మంజూరు చేసే వారని, ఇప్పుడు మాత్రం సచివాలయంలో దరఖాస్తులు తీసుకోవడం లేదని విచారం వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్ ను తక్షణమే అమలు చేసి తూర్పుకాపులకు బీ.సీ సర్టిఫికెట్లు మంజూరు చేయకపోతే, అతి త్వరలో పాయకరావుపేట నియోజకవర్గంలో నిరాహార దీక్ష చేపడతామని అనకాపల్లి జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిల్లు శ్రీను, కరణం శ్రీహరి (లాయరు), వెలగా అప్పారావు, అడపా శేషగిరి, తాటిపాకల నాని, ఆకుల వెంకటేష్, దమ్ము సురేష్, కసపర్తి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఖర్చు లేకుండా ఇంటి వద్దకే ధృవీకరణ పత్రాలు : ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు

మాడుగుల, జూలై 7,ప్రభాతవార్త

చీడికాడలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు శుక్రవారం సాయంత్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వివిధ ధృవీకరణ పత్రాల కోసం ఎలాంటి ఇబ్బందులు పడరాదనే సీఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లు వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు సహకారంతో సులభంగా అందిస్తున్నామని ప్రజల సంక్షేమానికి పెద్ద పీట జగనన్న వేస్తున్నారని తెలిపారు. చీడికాడ జడ్పిటిసి ఎంపీపీ, తహశీల్దార్, ఎంపిడిఓ, మండల కన్వీనర్ పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం నియోజకవర్గ సమస్యలపై జనసేన ధర్నా



నర్సీపట్నం, జూలై 7, ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై శుక్రవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీవో హెచ్ఐవి. జయరాంను కలిసి సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ దూరద్ర మాట్లాడుతూ జనం కోసం జనసేన కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పర్యటించినప్పుడు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చాడన్నారు. మంచినీటి సమస్య రోడ్ల సమస్య అధికంగా ఉందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నా ఎమ్మెల్యే కనీసం పట్టించుకోవడం లేదన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో అర్భాటంగా రూ.166 కోట్లతో మొదలు పెట్టిన మంచినీటి పథకం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని దీనిపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకపోవడంతో వారు పారిపోయారన్నారు. నర్సీపట్నం. మున్సిపాలిటీలో అపారిశుద్ధ రాజ్యమేలుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వైసిపి నాయకులు గుండాల్లా ప్రవర్తిస్తున్నారని సమస్యలపై దృష్టిసారించడం లేదన్నారు. ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను నాలుగేళ్లు గడుస్తున్నా. అందించలేదన్నారు. మున్సిపల్ కమిషనర్ అవినీతిగా రావ్‌గా మారిపోయారన్నారు. నాతవరం మండలం వల్చంపేట పంచాయతీ తాళ్లపాలెం అంగన్వాడీ కేంద్రం లేదన్నారు. తోటమళ్లకు మూడు కిలో మీటర్ల దూరం నడిచి వెళ్లే పరిస్థితి ఉందన్నారు. మాకవరపాలెం మండలం భూనిర్వాసిత గ్రామం జి.వెంకటాపురంలో మంచి నీటి కొర ఉందన్నారు. ఇక్కడ సుజల స్రవంతి పథకం ఉన్నా ఎందుకు పనికి రాకుండా పోయిందన్నారు. ఎన్నో గ్రామాల్లో జగనన్న కాలనీ పేరుతో పేద ప్రజలకు ఇచ్చిన స్థలాలు నివాసాలకు అనుకూలంగా లేక కట్టుకోవడం లేదన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య మాట్లాడుతూ మున్సిపాలిటీ పారిశుద్ధ్య అధికంగా ఉందన్నారు. అసలే వర్షాకాలం ప్రారంభం కావడంతో డెంగ్యూ జ్వరాలు విజృంభించే అవకాశం ఉందన్నారు. కనీసం దోమలు నివారణకు ఫాగింగ్ చేయడం లేదన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి మౌలిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు. రెండు నెలల నుంచి రైట్లు లేవన్నారు. మున్సిపాలిటీలో నెలకొన్న -సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2004 ఎన్నికల్లో వైసిపి నాయకులకు, ప్రజలు గట్టి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుపల్ల శిష, డాక్టర్ నారాయణరావు, చిరంజీవి శ్రీను, లంక పాత్రుడు అధిక సంఖ్యలో జనసైనికులు, ఆయా గ్రామస్థులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ



నర్సీపట్నం, జూలై 7, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అన్నారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ 12వ వార్డులో గలా 7వ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి. అర్హత గల వారికి ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సత్వర సేవలు అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్ రూపొందించారన్నారు. గతంలో ఏ ధృవపత్రం కావాలన్నా కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు జగనన్న సురక్షతో కేవలం ఒక్క రోజులోనే 11 రకాల సేవలకు సంబంధించిన సర్టిఫికేట్లు ప్రజలకు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కనకారావు, తహశీల్దార్ అన్నాజిరావు, సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, కౌన్సిలర్లు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## తాబేళ్లు అక్రమ రవాణాని అడ్డుకున్న అటవీశాఖ అధికారులు



మోతుగూడెం, జూలై 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలం, మోతుగూడెం ఫారెస్ట్ సర్కిల్‌లో డిఎఫ్ఓ ఆదేశాల మేరకు ఎఫ్ఆర్‌వో నానాజీ ఆధ్వర్యంలో తులసిపాక ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా ఆంధ్రప్రదేశ్ నుండి ఒరిస్సాకి ఏపీ05టీవీ1800 నెంబర్ గల ఆటోలో అక్రమంగా తాబేళ్ళు రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులని పట్టుకోవడం జరిగింది. వారి వద్ద 172 తాబేళ్ళు స్వాధీనం చేసుకున్నారు. బతికి ఉన్న 116 తాబేళ్లను శబరి నదిలో విడిచిపెట్టగా, చనిపోయిన 56 తాబేళ్లను అటవీ శాఖ కార్యాలయంలో ఖననం చేశారు. నిందితుల్లో ఒకరు ఒరిస్సా రాష్ట్రం 79 గ్రామానికి చెందిన రాకేష్ మజుందర్ కాగా మరొకరు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన నెల్లూరి విశాఖ వీరిరువురు నిందితులని రంప చోడవరం కోర్ట్ ముందు హాజరు పరచగా, 14 రోజులు జ్యూడిషల్ రిమాండ్‌కి తరలించారు. ఈ తనిఖీల లో లక్కవరం రేంజ్ ఎఫ్ఎస్ఓ విజకుమార్, ఎఫ్‌బిఓ సరిత లక్కవరం బీట్, చెక్‌పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి విశాఖ జిల్లా చైర్పర్సన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీపీ

### జీకేవీధి మండలంలో పలు సమస్యల పరిష్కారానికి జెడ్పి నిధులు మంజూరు చేయాలని కోరిన ఎంపీపీ



గూడెంకొత్తవీధి, జూలై 7 ప్రభాతవార్త

మండలంలో పలు సమస్యల పరిష్కారానికి సహకరించి జెడ్పీ నిధులను మంజూరు చేయాలని కోరుతూ ఉమ్మడి విశాఖ జిల్లా జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రను శుక్రవారం విశాఖపట్నంలో జీకేవీధి మండల ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కుందేరి రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర సానుకూలంగా స్పందించారు. వారితో మాట్లాడుతూ మండలంలో వైఎస్ఆర్సిపిలో జరుగుతున్న పరిమాణాలను పార్టీ ఎంత పటిష్టంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేయాలని మరోసారి రాష్ట్ర సంక్షేమ ప్రదాత మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని ఆరా తీసి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీల పోకడాలను తిప్పికొట్టేలా పార్టీ కార్యకర్తలను ప్రజలను సంసిద్ధం చేయాల్సిన బాధ్యత మండలా నాయకులు పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి శ్రేణులు వెంకట్, మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెదవలస గ్రామాన్ని సందర్శించిన సీఐ అశోక్ కుమార్

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి సకాలంలో ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవాలి

### -చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి : సీఐ



గూడెంకొత్తవీధి, జూలై 7 ప్రభాతవార్త

మండలంలో పెదవలస ప్రభుత్వ ఆసుపత్రినిజీకేవీది సిఐ అశోక్ కుమార్ సందర్శించారు. వైరల్ జ్వరాలతో బాధపడుతున్న వారిని సకాలంలో వైద్యం సరిగ్గా అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సకాలంలో ఆసుపత్రులకు చేరి వైద్యం చేయించుకోవాలని సూచించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలని ద్విచక్ర వాహనాలు ఆటోలు నడిపేవారు లైసెన్సులు కలిగి జాగ్రత్తతో డ్రైవింగ్ చేయాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన గంజాయి, నాటు సారా క్రయవిక్రయాలను మానుకోవాలని నాటు సారా విక్రయాల వల్ల కుటుంబాలలో తగాదాలు ఏర్పడి కుటుంబం విచ్చినం అవ్వడానికి అవకాశం ఉంటుందని అవగాహన కల్పించారు. చట్టాన్ని ధిక్కరించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## తీములబంధలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ బోయిన కుమారి

### గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరు



గూడెంకొత్తవీధి, జూలై 7, ప్రభాతవార్త

మండలంలోన తీములబంధ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంజూరైన సిసి రోడ్డు పనులను ఎంపీపీ బోయిన కుమారి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారం దిశగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆలోచన చర్యలు చేపట్టడం ఆనందదాయకమని అన్నారు. గడపగడపకు తిరుగుతూ గ్రామంలో సమస్యలు తెలుసుకోవడానికి గడపగడపకు మన ప్రభుత్వం ఎంతగానో దోహద పడిందని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మండలంలో చాలా గ్రామాలలో సిసి రోడ్డు పనులను ప్రారంభించి త్రాగునీటి సమస్యలను పరిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభద్ర సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రామకృష్ణ మండల కోఆప్షన్ సభ్యులు షేక్ దావుదు వైసీపీ సీనియర్ నాయకులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు వేంపాడులో 108గళాలతో ఆదిత్య హృదయం పారాయణం



నక్కపల్లి, జూలై 7, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని వేంపాడు గ్రామంలో ఈ నెల 9న ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ 108 గళాలతో తొలిసారిగా ఆదిత్య హృదయం పారాయణం జరుగుతుందని కార్యక్రమ నిర్వాకులు తెలిపారు. సన్ స్పిరుచ్యువల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సూర్యోపాసకులు విక్రమాదిత్య నేతృత్వంలో వేంపాడు సత్యస్థాయి కల్యాణ మండపంలో 108 మందితో ఆదిత్య హృదయం పారాయణం చేసేందుకు వేంపాడు పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. ప్రకృతి పరిరక్షణ, ప్రకృతి వైపరీత్యాల నివారణ, సమాజ రక్షణ కోసం జిల్లాలోనే తొలిసారిగా ఆదిత్య హృదయం పారాయణం జరుగుతుందని చెప్పారు. ముందుగా వినాయకుడి పూజ, అరుణ పారాయణం, తదుపరి ఆదిత్య హృదయం పారాయణం ఘనంగా జరుగుతుందని చెప్పారు. ఆసక్తిగల వారంతా ఆదివారం ఉదయం వేంపాడులో జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## రంపుల కొత్తవీధికి మంచినీటి సౌకర్యం కల్పించాలంటూ ఎంపీని కోరిన జీకేవీధి వైస్ ఎంపీపీలు



గూడెంకొత్తవీధి, జూలై 7 ప్రభాతవార్త

మండలంలో పెదవలస గ్రామపంచాయితీ పరిధిలో రంపుల కొత్తవీధి గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని ఎంపీ గోడ్డేటి మాధవిని జీకేవీది మండల వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనందరావు లోత దేముడు కోరారు. గ్రామంలో త్రాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదురవుతున్నా రని పలుమార్లు మా దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ నిధులు లేకపోవడంతో సమస్య పరిష్కరించలేదని తెలిపారు. ప్రజల త్రాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని ఎంపీ నిధులను కేటాయించి త్రాగునీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు కంకిపాటి గిరిప్రసాద్ సిరిబాల రామారావు తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులకు చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఫలించని రహదారి మోక్షం

### హామీలకే పరిమితమైన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం -ఎవరు వస్తారు.. ఏదో చేస్తారని కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూశారు.. ఎవరు కనికరించకపోవడంతో చేయి చేయి కలిపి తాత్కాలిక రహదారి నిర్మాణం చేపట్టారు



గూడెంకొత్తవీధి, జూలై 7 ప్రభాతవార్త

మండలంలో ఒకప్పటి మావోయిస్టు కంచుకోటలుగా పేరుగాంచిన ఎల్ పెదపాడు రహదారి కష్టాలు వర్ణాతీతం. కాళ్లు అరిగేలా ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగిన పదిసార్లు ప్రదక్షిణలు చేసిన రహదారికి మోక్షం ఫలించకపోవడంతో నిరాశకు గురైన గ్రామస్తులు చేయి చేయి కలిపి తాత్కాలిక రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. చినుకు పడితే చిత్తడిగా మారే చిన్న రహదారితో అత్యవసర సమయాలలో నిత్యావసర సరుకుల కోసం మండల కేంద్రానికి ప్రయాణించాలంటే సాహసం చేయాల్సిందే. ఎవరో వస్తారు ఏదో చేస్తారని కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూశారు ఏ ప్రభుత్వం దయదలిచి కనికరించలేదు. ఇటీవల కాలంలో ఆ ప్రాంతంలో సందర్శించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వం హామీ మాటలకే పరిమితమవడంతో ఆవేదన చెందారు. స్వప్రయోజనాల కోసం స్వలాభాల కోసం ఓట్లు దండుకునే రాజకీయ నాయకులకు మా బాధలు అంతుపట్టవని లబోదిబోమంటున్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఓట్ల కోసం ఏ రాజకీయ నాయకులు మా గ్రామానికి వచ్చిన తరిమికొడతామని హెచ్చరిక చేస్తున్నారు. మారుమూల గిరిజన గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు విలవిలలాడుతుంటే అన్ని వైపుల అభివృద్ధి చేస్తున్నామని రాజకీయ నాయకులు బొంకడం విడ్డూరంగా ఉందని మండిపడుతున్నారు. హామీలు ఇచ్చేముందు ఒకసారి ప్రజాప్రతినిధులు ఆలోచన చేసుకోవాలని ఆశ చూపి మోసం చేయడం పద్ధతి కాదని నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజ్ఞ కాలేజ్ నందు మెగా జాబ్ మేళ



ఎస్.రాయవరం,జూలై 7, ప్రభాతవార్త

ఈ నెల 14వ తేదీ శుక్రవారం అడ్డురోడ్డు ప్రజ్ఞ కాలేజ్ నందు మెగా జాబ్ మేళా కార్యక్రమం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ రాపర్తి రాము తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌వీఎస్ డిగ్రీ కళాశాల, ప్రజ్ఞ కాలేజీ అడ్డరోడ్డు నందు 12 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తునట్టు ఆయన తెలియజేసారు. ఈ జాబ్ మేళకు సంబంధించిన గోడ పత్రికను ఎమ్మెల్యే గొల్ల బాబూరావుచే ఆవిష్కరించటం జరిగిందన్నారు. ఈ ఇంటర్వ్యూలకు పదవ తరగతి నుండి పి.జి వరకు చదువుకొని 18 నుండి 35 సంవత్సరముల లోపు యువత పాల్గొనవచ్చునని వివరాలకు 8247505171, 8309561123 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఉపయోగించుకోండి

### అదే మన జగనన్న లక్ష్యం... ఎమ్మెల్యే గొల్ల బాబురావు



నక్కపల్లి, జూలై 7, ప్రభాతవార్త

పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సక్రమంగా ఉపయోగించు కోవాలనేదే జగనన్న ప్రధాన లక్ష్యం మనీ పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు గ్రామస్తులకు పిలుపునిచ్చారు. మండలంలోని గుడి చర్ల, అమలాపురం గ్రామ సచివాలయాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాలనే ఏకైక ధ్యేయంతో ముందడుగు వేస్తున్నారని అందులో భాగమే ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అన్నారు. భారతదేశంలో ఈ రాష్ట్రంలో కూడా ఇటువంటి సంక్షేమ పథకాలు ఉండవు ఉండబోవు ఒక్క మన ముఖ్యమంత్రికే అది సాధ్యమని అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా నవరత్నాల ద్వారా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. అర్హత ఉండి ధ్రువపత్రాల కారణంగా పథకం అందలేదు అనే మాట రాకూడదు అనే ఉద్దేశంతోనే ఉచితంగా ఈ కార్యక్రమంలో ధృపత్రాలను అందజేస్తున్నారని, ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం మండలంలోని గోడిచర్ల సచివాలయాల్లో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందజేశారు. రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అమలాపురంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదని రాజకీయాలకతీతంగా ఉచితంగా దృక్పత్రాలను అందజేస్తున్నామని అది మన ముఖ్యమంత్రి జగనన్నకే చెల్లిందని అన్నారు. ప్రతిష్టాత్మంగా జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ధృవత్రాలను పంపిణీ చేశారు. ముందుగా ఆయా గ్రామాల్లో ధ్రువపత్రాల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు వివరాలను ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్, ఉప తాసిల్దార్ నీరజ, ఈఓఆర్డి వెంకట్ నారాయణలు కలిసి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే గొల్ల బాబురావు, రామకృష్ణలు మాట్లాడుతూ సక్రమమైన ధ్రువ పత్రాలు లేక సంక్షేమ పథకాలు అందలేని ఎంతోమంది పరిస్థితులు తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హత కలిగిన వారికి సర్టిఫికెట్ ఇచ్చి పథకాలు అందేటట్లు ఒకేసారి ఒక యజ్ఞం లాగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని, ఇటువంటి కార్యక్రమం దేశంలో ఎవరు చేయలేదని అన్నారు. ప్రతి తలుపు తట్టి ఎవరికి ఏ ధ్రువ అవసరమో అది గుర్తించి ఉచితంగా సచివాలయం ద్వారా అందజేసే కార్యక్రమం చారిత్రాతకమైన కార్యక్రమాన్ని అన్నారు. ఒక సర్టిఫికెట్ పొందాలంటే కార్యాలయాలు చుట్టూ తిరిగే వారిని కానీ ఈనాడు ఇంటి వద్దకే తెచ్చి ఇస్తున్నారంటే జగనన్న ప్రభుత్వం మీ ప్రభుత్వంగా నడిపిస్తున్నారని, అటువంటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి 30సం.లు పాటు కొనసాగాలని ఆ విధంగా మీరందరూ దీవించాలని వారు పిలుపునిచ్చారు. సర్పంచులు అల్లు పార్వతి, పెదపూడి శంకర్రావు, కొలుకులూరి సురేష్ వర్మ, ఎంపీటీసీలు తంగేళ్ల కృష్ణ, ఇంద్రపు రాము, తదితరులు పర్యవేక్షణలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి పి.త్రినాధ రావు ఆధ్వర్యంలో ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు ల చేతుల మీదుగా కూడా ఎమ్మెల్యే గొల్ల బాబురావు సమక్షంలో ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు ఐనంపూడి మని రాజు, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, ఎలమంచిలి తాతబాబు, సీరం నరసింహమూర్తి, సొరకాసుల గోవిందు, అల్లు రమణ, నల్లల రామకృష్ణ, కురుందాసు నానాజీ, గంట నర్సింగరావు, రోకళ్ళ శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు, పంచాయితీ కార్యదర్శులు రెవెన్యూ కార్యదర్శులు, మండల జేవైసి కన్వీనర్ వియ్యపు శ్రీను, మండల స్థాయి అధికారులు కృష్ణ నాగభూషణం రాజు(హౌసింగ్) ఈశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఆర్ఐ శివ, సచివాలయ, కన్వీనర్లు, సచివాలయం వాలంటీర్లు, పంచాయితీ కార్యదర్శులు సాయి లక్ష్మి, మజ్జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ అంబేద్కర్, ఎంపిపి రత్నంలను సత్కరించిన ప్రజాప్రతినిధులు



నక్కపల్లి, జూలై 7, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అమలాపురం సచివాలయం పరిధిలో జరిగిన కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ అంబేద్కర్ను లతోపాటు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, ఎంపీటీసీ తంగెళ్ల కృష్ణలను ప్రజాప్రతినిధులు సత్కరించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, డిసిఎంఎస్ మాజీ ఉపాధ్యక్షులు ఐనంపూడి మనీ రాజు, పిఎసిఎస్ అధ్యక్షులు (భర్త) సురకాసుల గోవిందులా ఆధ్వర్యంలో సర్పంచులు ఎంపీటీసీ పెదపూడి శంకర్రావు, కొలుకులూరి సురేష్ వర్మ, తంగేళ్ల కృష్ణ, కురుందాసు నానాజీ, గంట నరసింగరావు, రోకళ్ళ శ్రీనివాసరావులు కలసి సత్కరించారు వారిలో ఎంపీటీసీ తంగిల కృష్ణను అభినందించారు.

## తెలుగుదేశం కార్యకర్తకు ఆర్ధిక సహాయం



మాడుగుల, జూలై7, ప్రభాతవార్త

చీడికాడ మండలం వరహాపురం గ్రామానికి చెందిన మిస్కా కళ్యాణం ఇటీవల ఉపాధి హామీ పనిలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు చేతికి బలమైన గాయం అయ్యింది. దీంతో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు శుక్రవారం పరామిర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి ధర్మిశెట్టి వరహాలనాయుడు, బూత్ ఇంచార్జి మిస్కా రామరాజు, తాటికొండ దేముడునాయుడు, మిస్కా సుందరి మిస్కా సత్యారావు, బాలబోయన గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్‌లో విశాఖ మేయర్ గొలగాని హెరిటేజ్ వాక్

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త

గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరుగుతున్న జీ 20 అర్బన్ 20 సదస్సులో విశాఖ మేయర్ గొలగాని హరివెంకుమారి రెండోరోజు పాల్గొన్నారు. అందులో భాగంగా జాతీయ అంతర్జాతీయ మేయర్లతో కలిసి ఆమె అహ్మదాబాద్‌లో శుక్రవారం ఉదయం హెరిటేజ్ వాక్‌లో పాల్గొన్నారు. నడుచుకుంటూ వెళ్లి అక్కడి ఏడు చారిత్రాత్మక కట్టడాల్ని పరిశీలించారు కాలుపుర్ నారాయణ్ టెంపుల్ కవి దాల్పత్రం చౌక్, శాంతినాధ్ నిపూల్, తాంఒల్ నిహవేలీ, అష్టపడ్జి దేహర్స్ ర్, హర్‌కుర్వార్ శేతని, మేన స్ న్ జామా మసీదు విశేషాల్ని అహ్మదాబాద్ మేయర్ సమక్షంలో అక్కడి స్థానిక గైడ్ వీరందరికీ వివరించారు. అనంతరం సదస్సులో మేయర్ పాల్గొని సదస్సు ముఖ్యోద్దేశ్యాన్ని తెలుసుకున్నారని విశాఖలోని మేయర్ కార్యాయలం వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి.

# పెరుగుతున్న కార్ల అమ్మకాలు ఆర్థికాభివృద్ధికి సంకేతం

7వ పేజీ తరువాయి

800తో దేశంలో చిన్న కార్ల అమ్మకాలు వేగం పుంజుకున్నాయి. ఆర్థిక సంస్కరణల ఆసరాతో ఊపందుకున్న ఆర్థికాభివృద్ధితో 39ఏళ్ల తర్వాత కిందటేడాది ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆటోమొబైల్ మార్కెట్‌గా ఇండియా (జపాన్ ను అధిగమించి) అవతరించిందని అన్నారు. 2022లో 42లక్షల 50వేల కార్ల అమ్మకాలతో ఇది సాధ్యమైందని అన్నారు. ఈ నేపథ ్యంలో ఇండియాకు భవిష్యత్తులతో ఇది సాధ్యమైందని అన్నారు. ఈ నేపథ్యంలో ఇండియాకు భవిష్యత్తులో నంబర్ 1 కార్ల మార్కెట్‌గా ఎదగడదానికి అన్ని అర్హతలు ఉన్నాయని ఈ ఏడాది జనవరిలో ఇండియాలో నిర్వహించిన ఆటో ఎక్స్‌పో 2023లో పాల్గొన్న సుజుకి కార్పొరేషన్ రిప్రెజెంటేటివ్ డైరెరక్ట్ర్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ చెప్పారని అన్నారు. ఆయన మాటలు ఎప్పుడు నియౌతాయో చెప్పడం కష్టమే అయినప్పటికి దేశంలో చిన్న కార్లతోపాటు, ఖరీదైన స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్స్ (ఎస్యూవి) ఇంకా విలాసవంతమైన లగ్జరీ కార్ల అమ్మకాలు అభిలషణీయమైన స్థాయిలో పెరుగుతూనే ఉన్నాయని అన్నారు. అయితే గత మూడు దశాబ్దాల్లో సంపదతో పాటు కార్ల సంఖ్య పెరుగుతున్నా 140కోట్లకు పైగా జనాభా ఉన్న ఇండియాలో ఎన్ని కుటుంబాలకు సొంత కార్లున్నాయి? అని అడిగితే వచ్చే జవాబు సంతోషపడే స్థాయిలో లేదనే చెప్పాలని అన్నారు.

### ఆరోగ్య కుటుంబ సర్వే వివరాలు వాస్తవాలను ప్రతిబింబిస్తున్నాయా?

కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎనెఫ్ హెచ్చెస్-5) 2019-21ప్రకారం దేశంలో 7.5శాతం కుటుంబాలకు సొంత కార్లు ఉన్నాయని విజయసాయిరెడ్డి అన్నారు. నగరాలు పట్టణాలు, పెద్ద గ్రామాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు చూసే అంతకన్నా ఎక్కువ శాతం కుటుంబాలకు కార్లు ఉండే అవకాశం ఉందనీ పై సర్వే అంత పకడ్బందీగా జరగలేదేమోనన్న కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారని అన్నారు. అదీగాక కుటుంబాలకు ఉన్న కార్లను నిర్ధారించడం కార్ల యజమానులు స్వచ్ఛందంగా ఈ సర్వేలో తమ కార్లు వివరాలు వెల్లడించడంలో ఉన్న లోపాల కారణంగా భారత పౌరులకు అంత తక్కువ కార్లు ఉన్నాయని తేలిందని కూడా మరి కొందరు ఆర్థిక శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారని అన్నారు దేశంలో 7.5శాతం కుటుంబాలకు సొంత కార్లు ఉన్నాయంటే ప్రతి 12కుటుంబాలకు ఒక కారు ఉంది ఈ ఎన్‌ఎఫ్‌హెచ్చ్ సర్వే ప్రకారం గోవాలో మాత్రమే ఎక్కువ ప్రజలకు సొంత కార్లున్నాయి. ఈ బుల్లి రాష్ట్రంలో 45.2శాతం కుటుంబాలకు నాలుగు చక్రాల మోటారు వాహనాలున్నాయని ఈ సర్వే చెబుతోంది అంటూ ఆటో దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్ర అధిపతి ఆనంద్ హహీంద్రా క్రిందటేడాది డిసెంబర్ 27న ట్వీట్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ ట్వీట్ తోపాటు సర్వే వివరాల జతచేశారని అన్నారు. దేశంలో ఖచ్చితంగా ఎన్ని కుటుంబాలకు సొంత కార్లున్నాయనే చర్చ అనేక అంశాల పరిశీలకు దారితీస్తుంది. ప్రజా రవాణా వ్యవస్థ సమర్ధంగా పనిచేసే ప్రాంతాల్లో సంపున్నలకు సైతం సొంత కార్ల అవసరం ఉండదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు అందుకే అలాంటి ప్రాంతాల్లోని అత్యధిక కుటుంబాలకు సొంత కార్లు ఉండవు అలాగే జనాబా ఎక్కువ ఉండి డబ్బు తగినంత కుటుంబాల చేతుల్లో లేనపు ్పడు కూడా ఆయా రాష్ట్రాల్లో సొంత కార్లు సంఖ్యతక్కువే ఉంటుందని అన్నారు ఇండియాలో నేడు సొంత కారు అనేది సంపదకు హోదాకు చిహ్నమే కాదు. అవసరం కూడా అని నమ్మే జనమూ ఉన్నారు. ఒక మనిషికి ఒక కారు అనే తీరున రహదారుల్లో ట్రాఫిక్ నడవడం వల్లే ఇబ్బందులు ఉన్నాయని అవసరానికి మించి కార్లు లేకుంటేనే వాహనాల రాకపోకలు బాగుంటాయని కొందరు అభిప్రాయపడుతున్నారని విజయసాయిరెడ్డి అన్నారు.

# దేశానికే స్ఫూర్తి ఆంధ్రప్రదేశ్

7వ పేజీ తరువాయి

అధికారులను ఆదేశించారని అన్నారు. మనిషి కనీస అవసరాల్లో ఒకటైన గూడును నిరుపేదలకు సమకూర్చడానికి మనం ఆరాట పుడుతుంటే ఈ గృహ యజ్ఞానికి ఆటంకాలు ఏర్పరుస్తూ పేదల కడుపు కొట్టడానికి ప్రతిపక్షాలన్నీ ఏకమవుతున్నాయి. అయినా గట్టి సంకల్పంతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని అన్నారు.

### జగన్ కే ప్రజాబలం

రాష్ట్రంలో విపక్షానికి డబ్బు బలం మీడియా అండ్, ప్రచార యాంత్రాంగం పుష్కలంగా ఉన్నాయని అలాగే వారికి కుయుక్తులు పన్నేందుకు సమయం కూడా ఉందని వ్యవస్థను ఏ విధంగా భ్రష్టు పట్టించాలో వారికి బాగా తెలుసునని విజయసాయిరెడ్డి అన్నారు. అయితే అన్ని బలాలు వారికి ఉన్నా ప్రజాబలం మాత్రం జగన్ ప్రభుత్వానికే ఉందని వారి కోసమే ఈ ప్రభుత్వం ఆహర్నిశలూ శ్రమిస్తోందని ఆయన అన్నారు.

# వైశ్యరాజు జ్యూయలర్స్ 5వ వార్షికోత్సవ సంబరాలు

7వ పేజీ తరువాయి

కృతజ్ఞతలు తెలిపారు. కస్టమర్లకు మరింత చేరిక అయ్యేటట్లు అద్భుతమైన ఆఫర్స్ అన్ని రకాల 22కెటి(916) బంగారు ఆభరణాలపై తరుగు లేదు మజూరీ లేదు, జీఎస్టీ కూడా కస్టమర్లు తరపున మేమే చెల్లిస్తామని తెలియజేశారు. 2కెటి ఆభరణాలకు 24కె టి బంగారు, మిలియన్ ధర చెల్లిస్తే చాలా ఈ ఆఫర్ 9 గ్రాముల పైబడి కొన్న ఆభరణాలపై పొందవచ్చును అని తెలిపారు. అలాగే ఈ ఆఫర్ సాధారణ వెండి వస్తువులపై కూడా తరుగులేదు, జీఎస్టీ కూడా మేమే చెల్లిస్తామని ఈ పరిమితమైన ఆఫర్ అందరూ వినియోగించుకోవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వైశ్యరాజు నరేష్‌రాజు, వైశ్యరాజు కిరణ్‌కుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహించరాదు

7వ పేజీ తరువాయి

పాత మున్సిపల్ ఆఫీస్, ఫిషింగ్ హార్బర్, సత్యం జంక్షన్, హెచ్‌బికాలనీ, వెంకోజీపాలెం తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రతి ప్రాంతంలో వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయన్నారు. ముఖ్యంగా ఫిషింగ్‌హార్బర్ ప్రాంతంలో డెక్కన్‌వద్ద ఉండని వాటిలోని ఇన్‌స్పెక్టర్లను ఆగ్రహం వ్యక్తం చేసారు. వెంటనే చెత్తతొలగించాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో డంపర్ బిన్‌లు ఏర్పాటుచేసి చెత్తతొలగించాలని ఆదేశించారు.అనంతరం సత్యం జంక్షన్ నుండి హెచ్‌బి కాలనీ మీదుగా వెంకోజీపాలెం 80 అడుగుల రోడ్డును అభివృద్ధి చేసేందుకు జీవీఎంసి ప్రధాన ఇంజనీరు, పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పర్యటనలో జీవీఎంసి ప్రధాన ఇంజనీరు రవికృష్ణరాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్ శివప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరావు,ఉత్తరప్రజా ఆరోగ్య అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో కన్నింగ్ పోలీస్ గ్యాంగ్

7వ పేజీ తరువాయి

మరి విశేషం. ఆ కెడీటీ పోలీస్ అధికారిని ఎవరో కాదు ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, ఎఆర్ అస్సిస్టెంట్ సివి నర్సర్సింహ..ఆమెతోపాటుగా ఈ దందాలో పాలుపంచుకున్న ఓ కానిస్టేబుల్, హోంగార్డ్‌లను అరెస్టు చేసారు.దింతో మహిళా సివి నర్సర్సింహ బెదిరింపులు, డబ్బులు దందా వ్యవహారం బయటపడింది. శుక్రవారం మధ్యాహ్నం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ త్రివిక్రమవర్మ వివరాలు తెలియజేశారు.

### అసలేం జరిగిందంటే:

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధి వంశీ విహార్, పంతులుగారి మేడ, పాతగాజువాకకు చెందిన మాజీ నేవల్ ఉద్యోగి కొల్లి శ్రీనుకి అలోఓవ ప్రాంతానికి చెందిన వి.సూరిబాబు (37) రూ.2 వేల నోట్ల మార్పిడి చేసేందుకు ఒక డీల్ ఇచ్చాడు. రూ.500 నోట్లు ఇస్తే 10 శాతం లాభంతో రూ.2000 నోట్లు ఏర్పాటు చేస్తానని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ డీల్ వ్యవహారాన్ని మాజీ నేవల్ ఉద్యోగి కొల్లిశ్రీను తన స్నేహితుడు మరో మాజీ నేవల్‌ఉద్యోగి శ్రీధర్‌కు తెలియజేశాడు. వీరిద్దరూ కలిసి ఆశ్యాతకుపోయి నోట్ల మార్పిడి చేసేందుకు కమిషన్ పొందాలని నిర్ణయించుకున్నారు. ఈనెల 6వ తేదీన ఇద్దరు మాజీ నేవల్ ఉద్యోగులు తమ కారులో రూ.12 లక్షల నగదుతో సీతమ్మధారలోని ఎన్‌ఆర్ ఆసుపత్రి వెనుకకు వెళ్లారు. అప్పుడు సూరిబాబు అక్కడకు వచ్చి డబ్బులు చూపించమని వారిని అడిగాడు. ఆ సమయంలో మహిళా సివి నర్సర్సింహ, ఎఆర్ కానిస్టేబుల్ హేమసుందర్, హోంగార్డ్ వి.శ్రీనివాసరావులు పోలీసు జీప్‌లో అక్కడికి వచ్చారు. మాజీ నేవల్ ఉద్యోగి కొల్లిశ్రీనుతో పాటుగా అతని స్నేహితుడ్ని సీతమ్మధార కొండప్రాంతం వైపుతీసుకెళ్లారు. తాము కమిషన్‌పొందడంకోసం నోట్లుమార్చుకున్నట్లు ఇద్దరు వ్యక్తులు సివి నర్సర్సింహకు చెప్పారు. వారి దగ్గర నుండి రూ.12 లక్షలు సివి నర్సర్సింహ తీసుకుని బెదిరించారు. ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని వారిని బెదిరించారు. అనంతరం బాధితులు తమ దగ్గర ఉన్న ఆధారాలతో విశాఖసిపి త్రివిక్రమవర్మకు ఫిర్యాదు చేసారు. దీంతో సిపి ఆదేశాలతో ఈ వ్యవహారంపై పోలీసు ఉన్నతాధికారులు విచారణ చేసి మహిళా సివిపై ద్వారకా పోలీస్ స్టేషన్‌లో క్రైమ్‌నంబర్ 61/2023తో నాన్ బెయిలబుల్ సక్షన్ కింద కేసు నమోదు చేసారు. అలాగే బాధితులను పంపేస్తామంటూ బెదిరించి డబ్బు గుంజుకున్నట్టు ఎక్స్‌టార్షన్ సెక్షన్ 386 ఐపిసిలోనూ 341,506 రెడ్ విత్ 34 ఐపిసి కింద కేసు నమోదు చేసారు. నిందితులను అరెస్టు చేసి నిందితుల నుండి రూ.12 లక్షల నగదును, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సివి నర్సర్సింహపై గతంలోను పలు ఆరోపణలు వచ్చాయి. పలు పోలీస్ స్టేషన్లలో సివిల్ సెటిల్మెంట్లు చేసిందని ఆరోపణలు వినిపించాయి. నర్సర్సింహ ప్రస్తుతం హోంగార్డ్స్ ఎఆర్‌డిఎస్పీగా పనిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు.

# ఒత్తిడి స్థాయిలుపై న్యూ సారిడాన్ నివేదిక

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త

భారతదేశంలో బేయర్స్ కన్స్యూమర్ హెల్త్ డివిజన్ నుండి నంబర్ వన్ తలనొప్పి నివారణ బ్రాండ్ సారిడాన్ తన జాతీయ తలనొప్పి సర్వే రెండవ ఎడిషన్‌ను విడుదల చేసింది. ఈ సమగ్ర నివేదిక కోవిడ్ మహమ్మారి అనంతర కాలంలో వ్యక్తులలో పెరుగుతున్న ఒత్తిడిని పరిశీలించింది వివిధ భౌగోళికాల జనాభాలో తలనొప్పి తో దాని సహసంబంధాన్ని అన్వేషించింది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పూర్తి సేవల మార్కెట్ పరిశోధన సంస్థ అయిన హన్స్ రీసెర్చ్ ఏజి నిర్వహించబడిన సమగ్ర నివేదికలో వ్యక్తులు ఎదుర్కొనే ఒత్తిడి స్థాయిలపై సమగ్ర అవగాహనను అందించడానికి భారతదేశంలో 22-45 సంవత్సరాల సమస్యలను పరిశోధించింది ఈ విస్తృతమైన అధ్యయనం 20 పట్టణ నగరాలు నుండి 5,310మంది స్పందన దారులను కలిగి ఉంది.

# విశాఖపై మత్తుపడగ

7వ పేజీ తరువాయి

పెంటాజోసఫ్ లాక్టేట్ ఇంజక్షన్లను ఉత్తరప్రదేశ్ నుంచి ఇండియన్ మార్ట్ ఆన్‌లైన్ షాపింగ్‌యాప్ డీలర్ హరీష్ నుంచి కొరియర్ ద్వారా విశాఖకు తీసుకొచ్చి యువతకు విక్రయిస్తున్నాడు. విచ్చల విడిడతా డ్రగ్స్ బయట దొరకుతూ ఉండటంతో యువత వీటిని కొనుగోలుచేసి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మెడికల్ షాపులపై ఈ డ్రగ్స్ బయట విరివిగా లభిస్తుండడంతో పోలీసులు దీనిపై దృష్టిసారించారు. ఎన్నిసార్లు పక్కా సమాచారంతో ఇటీవల కాలంలో టాస్క్‌ఫోర్స్ అనేక దాడులు నిర్వహించి నిందితులను పట్టుకున్న మార్పులేదు. తాజాగా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమమార్గంలో నగరానికి తీసుకొచ్చి డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టుచేశారు. ప్రధాననిందితుడు కళ్యాణ్ కుమార్‌తో పాటు కంచరపాలెంకు చెందిన చిన్నగొడవప్రసాద్ (27)పెద్దపూడి రామ్‌ప్రసాద్ (26) వాసుపల్లి బాలఅప్పలస్వామి (36), పల్లీవెల్లసంతోష్‌కుమార్ (23)ను కంచరపాలెం పోలీసులకు అప్పగించారు.

### శస్త్రచికిత్సలు చేసే సమయంలో ఉపయోగించే డ్రగ్

మత్తుపదార్థాలకు మనిసి ఒక్కసారి అలవాటు పడితే ఆ అలవాటు నుంచి దూరంకావడం అసాధ్యం. ఆ మత్తుకు బానిసకావాల్సిందే. కేవలం మత్తును ఆస్వాదించడంకోసం ఆసుపత్రుల్లో శ స్త్రచికిత్సలు చేసేసమయంలో రోగులకు నొప్పి తగ్గడానికి ఇచ్చేకొన్ని రకాల ఇంజక్షన్లను అనధికారికంగా విక్రయిస్తున్నట్టు పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ పేర్కొన్నారు. ఆ విధమైన డ్రగ్స్‌కి అలవాటు పడిన యువత అవసరాలను ఆసరాగా తీసుకునిడ్రగ్ పెడలర్స్ అనధికారికంగా ఉత్తరప్రదేశ్ నుంచి కొరియర్ ద్వారా నగరానికి మత్తు ఇంజెక్షన్లను తీసుకొచ్చి విశాఖలో యువతకు విక్రయిస్తున్నట్టు తెలిపారు. ఈ విధమైన మత్తు అలవాటు ప్రమాదకరమని అన్నారు. డోసు ఎక్కువైతే ప్రాణాలుపోయే అవకాశం ఉందని అలాగే లేనిపోని అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. కావున మత్తు ఇంజెక్షన్లకు అలవాటు పడొద్దని సూచించారు.

# మళ్ళీ రైలుకు నిప్పు ..

## పరుగులు పెడుతున్న రైల్వే అధికారులు ...దక్షిణమధ్య రైల్వేకు చెందిన ఫలక్‌నామాలో మంటలు

## ప్రయాణికులకు తప్పిన ముప్ప ...ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఫలక్‌నామా

జ్ఞానాపురం, జూలై 7, ప్రభాతవార్త

రైల్వేలో మరో సంఘటన ప్రయాణికులకు భయపెడుతోంది. ఒడిశాలో జరిగిన బారీ ప్రమాదం మరువకముందే గుంటూరు సమీపంలో మరో రైలులో బోగీలు అగ్నికి ఆహుతులయ్యాయి. అధికారులు హుటాహుటిన స్పందించడంతో ప్రయాణికుల ప్రాణాలతో భయటపడినట్టు తెలుస్తుంది. దక్షిణమధ్య రైల్వేకు చెందిన ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్ (12703) హౌరా-సికింద్రాబాద్ రైలు అగ్నిప్రమాదానికి శుక్రవారం ఉదయం 11 గంటలకు గురైంది. బొమ్మైపల్లి-పగిడిపల్లి స్టేషన్ల మధ్య షార్ట్‌సర్క్యూట్ కారణంగా రైలులో తొలిసారిగా ఎస్4 కోచ్‌లో మంటలు వ్యాపించినట్టు ప్రయాణికులు వాట్సప్ సమాచారం ద్వారా చెబుతున్నారు. దీనిని ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ రైల్వే అధికారులు కూడా సమర్థిస్తున్నారు. ఈ రైలు ఉదయం 1130 గంటలకు పగిడిపల్లికి చేరుకోవాల్సి ఉండగా సుమారు 11 గంటల సమయంలో ఎస్-4 కోచ్‌లో మంటలు వ్యాపించినట్టు తెలుస్తుంది. మంటలు వ్యాపిస్తున్న విషయాన్ని గుర్తించిన ప్రయాణికులు రైలును అప్రమత్తం చేసినట్టు తెలుస్తుంది. రైలు సిబ్బంది వెంటనే అప్రమత్తమై రైలు నిలిపినట్టు తెలుస్తుంది. ఎస్-4కోచ్‌కు వ్యాపించిన మంటలు త్వరగా ఎస్-5, ఎస్-6లకు వ్యాపించాయి. మంటలు మరిన్ని కోచ్‌లకు వ్యాపించకుండా ఎస్-6, ఎస్-7, ఎస్-8 కోచ్‌లను కూడా రైలు నుంచి విడదీశారు. రైల్వే ఉన్నతాదికారులకు సంఘటనా విషయాలు రైల్వే ఉద్యోగులు చేరవేయడంతో గుంటూరు, ఇతర డివిజన్ల నుంచి సిబ్బంది, అధికారులు హుటాహుటిన చేరారు. అలాగే గుంటూరు కంట్రోల్ కేంద్రం నుంచి కూడా రైలు నిలుపుదల కోసం ఆదేశాలు వచ్చినట్టు తెలుస్తుంది.

### రైలు ప్రమాదంతో విశాఖ నుంచి పలు రైళ్ళు దారి మళ్ళింపు

ఫలక్‌నామా రైలు ప్రమాదానికి గురికావడంతో ఈనెల 7వ తేదీన విశాఖ నుంచి సికింద్రాబాద్ వెళ్ళే విశాఖ-లింగంపల్లి రైలు తెనాలి, గుంటూరు, సత్తినపల్లి, నల్గొండ, రామన్నపేటల మీదుగా ప్రయాణించనున్నట్టు వాల్తేరు డివిజన్ అదికారులు తెలిపారు. రైలు నెంబరు 12840 చెన్నై-హౌరాల మధ్య ప్రయాణించే మైలు ఎక్స్‌ప్రెస్ రాత్రి 9.30 గంటలకు విశాఖ నుంచి బయలుదేరనుంది. ఈ రైలు షెడ్యూల్ ప్రకారం రాత్రి 0.720గంటలకు బయలుదేరాల్సి ఉంది. రైలునెంబరు 12839 హౌరా-ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ రైలు శనివారం తెల్లవారి జామున 4 గంటలకు హౌరా నుంచి బయలుదేరనుంది. ఈ రైలు వాస్తవానికి ఈ నెల 7వ తేదీ శుక్రవారం అర్థరాత్రి 11.55 గంటలకు బయలుదేరాల్సి ఉంది.

# రియల్ మీ అత్యంతాధునిక ఆవిష్కరణలు

జగదాంబ, జూలై 7, ప్రభాతవార్త

అత్యంత విశ్వసనీయమైన స్మార్ట్‌ఫోన్ సర్వీస్ ప్రొవైడర్ రియల్‌మీ, తన తాజా ఆఫర్‌లను ఆవిష్కరించింది. రియల్‌మీ ఈ రోజు తన తాజా ఆఫర్‌లను ఆవిష్కరించింది. రియల్‌మీ నార్జో సిస్ని సిరీస్ ఫైవ్‌జీ రియల్‌మీ బడ్స్ వైర్‌లెస్ 3రియల్‌మీ ఆవిష్కరణ వారసత్వానికి ఈ సరికొత్త చేర్పులు వినియోగదారులకు అందించడానికి రూపిందించబడ్డాయి. ఎదురులేని అనుభవంతో రియల్‌మీ నార్జో సిస్క్ట సిరీస్ 5జి రెండు అద్భుతమైన స్మార్ట్‌ఫోన్‌లను పరిచయం చేసింది. అంతేకాకుండా డేర్ టు లీప్ స్పిఇరిట్‌తో రియల్‌మీ తన బ్రాండ్‌ను స్థిరంగా పునర్నిర్వచించుకోవడం ద్వారా, ఆవిష్కరణ ద్వారా తదుపరిస్థాయికి చేరుకుంటుంది. వినియోగదారుల అంచనాలు, పెరుగుతున్న అవసరాలను అంచనాలను అధిగమించింది. ఇది విప్లవాత్మక సాంకేతికతను అత్యాధునిక డిజైన్‌తో విలీనం చేసి, పరిశ్రమలో సరికొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పిందని రియల్‌మీ నార్జో ఇండియా మార్కెటింగ్ స్ట్రాటజీ లీడ్ మనీస్ రానా మాట్లాడుతూ రియల్‌మీకొత్త ఎత్తులకు ఎదుగుతున్నందువల్ల మేము రియల్మీ ఈ నార్జో 60 సిరీస్, 5జి విప్లవాత్మక రియల్‌మీ బడ్స్ వైర్‌లెస్ త్రీ ఇయర్‌బడ్‌లను సగర్వంగా అందిస్తున్నామని, ఇది మాకు నిదర్శనం , డేర్ టు లీప్ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అమెజాన్ ఇండియా డైరెక్టర్ రంజిత్‌బాబు మాట్లాడుతూ అమెజాన్‌లో అధిక నాణ్యత ఉత్పత్తుల విస్తృత ఎంపికను అందించడం ఆ నిబద్ధతిలో ముఖ్యమైన భాగమన్నారు.

# బిసిల రౌండ్ టేబుల్ సమావేశం జయప్రదం చేయండి



అనకాపల్లి, జూలై 7, ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి బిసిల రౌండ్ టేబుల్‌సమావేశం ఈనెల 9వ తేదీన జరగనున్న దృష్ట్యా బిసిలంతా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి అసోసియేషన్ ఇన్‌చార్జి ఆడారి కుమారస్వామి తెలిపారు. ఈనెల 9వ తేదీ ఉదయం 10 గంటలకు విజయరెసిడెన్సీలో జరిగే బిసిలకు రాజ్యాధికారం బిసిల ఐక ్యత బిసల జనగణన, బిసల కులగణన బిసిల సాధికారిత చట్టసభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్ అనే అంశాలపై రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్ర బిసి సంఘాల ప్రముఖులు రాష్ట్రకుల సంఘాల నేతలు మేధావులు విద్యావంతులు తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా బిసి అసోసియేషన్‌జాతీయ అధ్యక్షులు పోతలప్రసాద్‌నాయుడు, బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాదం భాస్కర్‌యాదవ్ బిసి జెఎసి ప్రతినిధులు కూటికుప్పల సూర్యారావు, బిసిలలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. బిసి నేతలకు ఎవరికైనా ఆహ్వానం అందకపోతే ఇదే ఆహ్వానంగా భావించాలని మీ అందరిని గౌరవంగా ఆహ్వానిస్తున్నామని ఆడారి కుమారస్వామి విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్ర గౌరవ సభ్యులు పి.వెంకట్రావు మాట్లాడుతూ భవిష్యత్‌లో బిసి ఉద్యమాన్ని మరింత చురుకుగా ముందుకు తీసుకెళ్తామని అందర్ని చైతన్యం చేస్తామన్నారు. బిసి నేతలు పి.సోమశేఖర్ పట్నాయక్, కొమ్మోజు రమేస్, భీమరశెట్టిశ్రీనివాస్, పెంటకోట వరప్రసాద్ పాల్గొన్నారు.

# తలారివానిపాలెం రైల్వేట్రాక్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పాత్‌వే విస్తరణ చేయాలి


## వాల్తేర్ డిఆర్ఎం అనూప్‌కుమార్ సత్పతికి ఎమ్మెల్యే గణబాబు వినతి

అగనంపూడి, జూలై 7, ప్రభాతవార్త



అగనంపూడి దరి తలారువాని పాలెం రైల్వేట్రాక్ అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిపాత్‌వే విస్తరణ చేయాలని జివిఎంసి 88వ వార్డు విశాఖ పశ్చి ఎమ్మెల్యే పివిజి ఆర్ గణబాబు నాయకులతో కలిసి డిఆర్ఎం అనూప్‌సత్పతికి వినతిపత్రంను అందచేసారు. జివిఎంసి 88వ వార్డులోఉన్న జెఎన్‌ఎంయుఆర్ టిడ్కో వాంబే రాజీవ్ గృహకల్ప ఎన్టీఆర్‌మంగలిపాలెం నివాసికులు అగనంపూడి ప్రభుత్వం ఆసుపత్రికి కాలేజీ బ్యాంకుల్లో నెట్‌సర్వీసెస్ అనకాపల్లి వెళ్ళడానికి ప్రతిరోజు వేలాదిమంది సుమారు 6 కిలోమీటర్లు తిరిగి అగనంపూడి రావాల్సి ఉంటుందని, వారిసౌలభ్యంకోసం తలారివాని ఆపలెం రైల్వేట్రాక్‌అండ్ గ్రౌండ్ బ్రిడ్జి పాత్‌వే విస్తరణ చేయాలని డిఆర్ఎం అనూప్‌సత్పతికి వినతిపత్రం అందచేసారు. ఈ విషయమై వాల్తేరు డిఆర్ఎం అనూప్‌సత్పతి సానుకూలంగా స్పందించి అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి పాత్‌వే విస్తరణకు ఎస్టిమేటు వేయమని రైల్వే ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలుజారీ చేసారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



అగనంపూడి,జూలై 7, ప్రభాతవార్త

కిడ్నీ వ్యాధితో కొద్దిరోజుల క్రితం మరణించిన ఆటో డ్రైవర్ పెంటపల్లి గణేష్ కుటుంబాన్ని ఆదుకునేందుకు జివిఎంసి 85 వార్డు పరిధి అగనంపూడి నిర్వాసితకాలనీ దిబ్బపాలెం డిఎస్ఎస్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు నడుంబిగించి 2లక్షల 30 వేల రూపాయలువిరాళాలు సేకరించి ఆ మెత్తాన్ని గణేష్‌భార్య పెంటపల్లి లక్ష్మి, తల్లి సన్యాసమ్మలకు రాష్ట్ర బ్రాహ్మణకార్పొరేషన్ డైరెక్టర్, వైఎస్సార్సీపి సీనియర్ నాయకులు గున్నంటి పూర్ణానందశర్మ, వైయస్సార్‌సిపి జిల్లాప్రధానకార్యదర్శి యలమంచిలి అప్పారావుల చేతుల మీదుగా శుక్రవారం అందచేసారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ గణేష్ మరణంతో అతనికుటుంబం నడి సముద్రంలో చిక్కుకున్న నావలా మారిందని, ఇద్దరు ఆడపిల్లలు, భార్యాపరిస్థితిని చూసి చలించిపోయిన డిఎస్ఎస్ యూత్ సభ్యులు ,గ్రామ పెద్దలు ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో ముందుగా రావడం గొప్పపరిణామమన్నారు. ఈకార్యక్రమంలో దిబ్బపాలెండిఎస్ఎస్ యూత్ సబ్యులు యలమంచిలి కృష్ణప్రసాద్, చిక్కాల బుజ్జి, ఇల్లపు కొండలరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# పరిపాలన చేరువకే..జగనన్న సురక్ష

గొలుగొండ జూలై 7, ప్రభాతవార్త

పాలనను ప్రజలకు మరిత సేరువ చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం మఖ్యమంత్రి వైస్ జగన్‌మోహనరెడ్డి ప్రవేశపెట్టారని మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు అన్నారు. ఎఎల్ పురం-2, పుత్తడిగైరంపేటల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజల ముగిట పరిపాలనే ప్రభుత్వ లక్ష్యంగా చెప్పారు. కుటుంబ అవసారాలకు అనువైన పత్రాల కోసం కార్యాలయాల చుట్ట ప్రదక్షనలు చేయాల్సి వచ్చేదన్నారు. నేడు అలా కాకుండా నేరుగా ఇంటికే అధికారులు వచ్చి సర్వే నిర్వహించి అవసరమైన పత్రాలు తయారు చేసి మరలా ఇంటికే చేరవేస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల్లో బేదాలు లేకుండా అర్హత ఉంటే పథకాలు పోందేలా ప్రభుత్వం చూస్తుదన్నారు. ప్రజలు గమనించి ప్రభుత్వం అందిచే సంక్షేమం, అబివృద్ధి గుర్తించి ప్రభుత్వానికి మద్దత్తుగా నిలవాలని కోరారు. ఉచితంగా 11రకాలైన సేవలు అందిస్తున్నారని ఇటువటంటి సేవలు గత ప్రభుత్వం ఏన్నడు చేయలేదన్నారు. అనతరం గుర్తించిన అవసరాలకు అనువైన పత్రాలను లబ్ధిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జలపు మణికుమారి, పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, సర్పంచ్ లోచుల సుజాత, వైస్ ఎంపిపి సుర్ల అదినారాయణ, ఎంపిటీసి బుల్లిసాద్, ఎంపిడిఒ ఎస్ దేవిడ్‌రాజు, తాహాశీల్దార్ జి అనందరావు, ఇఒపిఆర్‌డి రఘరాం, సచివాలయ కన్వీనర్ పెదపూడి శివ, ౠదర్శి రాజేష్, హైసింగ్ ఎయి మదు, సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ప్రజలు పాల్గోన్నారు.

# అశ్రునయనాలతో లాలంకు కన్నీటి వీడ్కోలు

యలమంచిలి, జూలై 7, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత లాలం భాస్కరరావు గురువారం ఉదయం గుండెపోటుతో మరణించిన వార్త తెలిసిందే. ఆయన స్వగ్రామమైన రాంబిల్లి మండలం లాలం కోడూరులో శుక్రవారం ఉదయం అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. ముందుగా మాజీ హోంమంత్రి పోలిట్ బ్యూరో సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మాజీ మంత్రి ప్రస్తుతం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీల వెంకట గోవింద సత్యనారాయణ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సీనియర్ నేత పప్పల చలపతిరావు తెలుగుదేశం పార్టీ జెండాను భాస్కరరావు పార్థివదేహంపై వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం భారీగా తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు మధ్య అంతిమయాత్ర కొనసాగించారు. ఈ అంతిమయాత్రలో గంటా శ్రీనివాసరావు ప్రగడ నాగేశ్వరరావు, పీలా గోవింద సత్యనారాయణ భాస్కరరావు పాడే మోశారు. అనంతరం కుటుంబ సభ్యుల మధ్య అంత్యక్రియలను పూర్తి చేశారు.

# బాధితుల పట్ల అమానవీయంగా ప్రవర్తించిన ముంచంగిపుట్టు ఎస్ఎన్‌సియు వైద్యాధికారి

ముంచంగిపుట్టు, జూలై 7, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం జోలపుట్టు పంచాయితీ గ్రామానికి చెందిన ఎస్‌వివిఎన్ మూర్తి మహాలక్ష్మి దంపతులకు చెందిన పది నెలల చిన్నబాబుకు బుధవారం ఉదయం టీకా వేయించారు. అనంతరం బాలుడికి గురువారం నుండి తీవ్రమైన జ్వరం వాంతులు రావడంతో శుక్రవారం సాయంత్రం 3గం.ల సమయంలో జోలాపుట్టునుండి ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల చిన్నపిల్లల ఆసుపత్రి అయినా ఎస్ఎన్‌సియుకి తీసుకురాగా ఆ సమయంలో చిన్నపిల్లల వైద్యాధికారి లేకపోవడంతో అక్కడ ఉన్న నర్సులు కేవలం మూడు నెలల చిన్నపిల్లలకు మాత్రమే ఇక్కడ వైద్యం చేస్తామని ఇక్కడ వైద్యం చేయడం కుదరదని సిహెచ్‌సీకి తీసుకువెళ్లాలని సలహా ఇచ్చారు. చేసేదిలేక బాధితులు పక్కనే ఉన్న సిహెచ్సికి తీసుకు వెళ్ళగా అక్కడ కూడా వైద్యులు అందుబాటు లేకపోవడంతో అక్కడ ఉన్న నర్సులు చిన్నపిల్లలకి ఇక్కడ వైద్యం చేయరని పక్కనే ఉన్న చిన్న పిల్లల ఆసుపత్రికి తీసుకువెళ్లాలని మరల వారిని ఎస్ఎన్‌సిఏకి పంపించారు. ఇలా జ్వరంతో వాంతులతో బాధపడుతున్న చిన్నారిని మూడు నాలుగు సార్లు సిహెచ్ నుండి ఎస్ఎన్‌సియుకిఎస్ఎన్‌సియు నుండి సిహెచ్‌సీకి తిప్పారు. చేసేదిలేక బాధితులు స్థానిక పాత్రికే యులకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో విషయం తెలుసుకున్న పాత్రికేయులు ఎస్ఎన్‌సియుకి చేరుకుని కేవలం మూడు నెలల చిన్నారులకు మాత్రమే వైద్యం చేస్తామనడం సరికాదని ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు కాబట్టి దయచేసి వైద్యం చేయాలని కోరినా వాళ్ళు నిరాకరించారు. ఇంతలో అక్కడికి వచ్చిన ఎస్ఎన్‌సియు వైద్యాధికారి ఎం.అనీష్ ప్రశ్నించిన పాత్రికేయులపై నానా దుర్భాషలాడటమే కాకుండా మీ దిక్కున కూడా చెప్పుకోండి నన్ను ఎవరు ఏమి చేయలేరు మీ పాత్రికేయులకు దమ్ముంటే ఒక చిన్న పిల్లల వైద్యాధికారిని వేయించి అప్పుడు మాట్లాడండని మీరు కలెక్టర్‌కి పిఓకి ఎవరికీ ఫిర్యాదు చేసుకున్న నాకేం పరవాలేదని అయినా మీలాంటి వారికి సమాధానం చెప్పవలసిన అవసరం నాకు లేదని ప్రతి ఒక్క అలగా జనం వచ్చి ప్రశ్నించే వాళ్లే నని నానా దుర్భాషలాడారు. వైద్యం చేయడం కుదర దని ఖరాకండి చేసి చెప్పేయడమే కాకుండా వీళ్లకు వైద్యం చేయవద్దు మీ పని మీరు చేసుకోండి వీళ్ళకి సమాధానం చెప్పవలసిన అవసరం లేదని అక్కడున్న నర్సులను లోపలికి పంపివేశారు. చేసేదిలేక అర గంట తర్వాత స్థానిక సిహెచ్‌సీలో జ్వరం వాంతులతో బాధపడుతున్న చిన్నారికి ఎట్టకేలకు సిహెచ్ వైద్యు లు వైద్య సేవలు అందించారు. మన్యంలో గిరిజనులకు వైద్య సేవలు అందించాల్సిన దేవుడు లాంటి వైద్యాధికారులే రోగుల పట్ల చిన్నారుల పట్ల ఈ విధంగా అనుచితంగా ప్రవర్తించడం సరికాదని పలు వురు విమర్శిస్తున్నారు. అధికారులు కూడా స్పందించి ఇటువంటివి పునరావృతం కాకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని గిరిజనులకు మెరుగైన భాగ్యం అందేలా చూడాలని పలువులు కోరుతున్నారు.

# జగనన్న సురక్ష పథకానికి తూట్లు



ఎస్.రాయవరం, జూలై 7, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం పాయకరావుపేట నియోజకవర్గంలో అమలు కావటం లేదని అనకాపల్లి జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆవేదన చెందుతున్నారు. శుక్రవారం సాయంత్రం అడ్డురోడ్డులోని గాయత్రి కాలేజీ నందు సమావేశమైన వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎస్.రాయవరం, నక్కపల్లి, కోటవురట్ల, పాయకరావుపేట మండలాల్లో తూర్పు కాపు దరఖాస్తులు సచివాలయంలో తీసుకోవడం లేదని వాపో యారు. జగనన్న సురక్ష పథకం ముఖ్య ఉద్దేశం, బీ.సీ, ఎ.స్సీ సర్టిఫికెట్లు మంజూరులో ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులకు తక్షణమే సర్టిఫికెట్లు మంజూరు చేయడం. అటువంటిది జగనన్న సురక్ష పథకం ప్రవేశ పెట్టకు ముందు తూర్పు కాపు సర్టిఫికెట్లు మంజూరు చేసే వారని, ఇప్పుడు మాత్రం సచివాలయంలో దరఖాస్తులు తీసుకోవడం లేదని విచారం వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్ ను తక్షణమే అమలు చేసి తూర్పుకాపులకు బీ.సీ సర్టిఫికెట్లు మంజూరు చేయకపోతే, అతి త్వరలో పాయకరావుపేట నియోజకవర్గంలో నిరాహార దీక్ష చేపడతామని అనకాపల్లి జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు హెచ్చరించారు. మిల్లు శ్రీను, కరణం శ్రీహరి (లాయరు), వెలగా అప్పారావు, అడపా శేషగిరి, తాటిపాకల నాని, ఆకుల వెంకటేష్, దమ్ము సురేష్, కనపర్తి మురళి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు బతుకుబాట : డిప్యూటీ సీఎం బూడి

మాడుగుల, జూలై 7, ప్రభాతవార్త



ఒమ్మాలి సచివాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. సీఎం జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు సామాన్య ప్రజల బతుకులకు బాటలు చూపిస్తున్నాయని ఆయన అన్నారు. గ్రామంలో పర్యటించిన మంత్రి గ్రామస్థులను ఆప్యాయంగా పలకరించారు. సంక్షేమ పథకాల వివరించారు, తన దృష్టికి వచ్చిన సమస్యలను సంబందిత అధికారుల చేత పరిష్కారం చేయించారు. గ్రామంలో భర్త చనిపోయి ఆరు సంవత్సరాల నుండి పింఛను అందుకోలేకపోతున్న మహిళా సమస్యను గుర్తించి వెనువెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయం పరిధిలోని ప్రజలకు 20 రకాలైన సంక్షేమ పథకాల ద్వారా రూ.15,31,57,908 కోట్ల లబ్ధి చేకూర్చమని వివరించారు. అదేవిధంగా 101 మంది లబ్ధిదారులకు 1.81 కోట్ల రూపాయలతో జగనన్న ఇల్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. సుమారు 2 కోట్ల పైచిలుకు ఖర్చుతో ప్రతి ఇంటికి పైపు లైనవేసి కుళాయిల ద్వారా మంచి నీటిని అందించేందుకు సకాలం సిద్ధం చేశామని తెలిపారు. సి.సి రోడ్డు, డ్రైనేజ్ మరమత్తులు కొరకు రూ.20 లక్షల మంజూరు చేశారు. బొద్దపు కల్లల నుండి పంటపొలాలకు వెళ్ళే ఓమ్మాలి రేవు దగ్గర దారి మార్గాన్ని పరిశీలించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.17.66 లక్షలతోను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రూ.47.58 లక్షలతోను చేపట్టిన నాడు-నేడు అభివృద్ధి పనుల శిలాఫలకన్నీ ఆవిష్కరించారు. అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి చిన్నారులతో కాలక్షేపం చేశారు. గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించి వారిని ఆశీర్వదించారు. ప్రభుత్వ పరంగా ప్రతి దశలోని అండగా ఉంటామని సీఎం జగన్ వివరించమన్నారని వారితో అన్నారు. చిన్నారులు అన్నప్రాశన చేయించారు. స్థానిక నాయకులతో కలిసి భారతరత్న బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ, ఎంపిపి, వైస్ ఎంపిపి, ఎంపిడిఒ మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 100 శాతం సమస్యల పరిష్కార దిశగా జగనన్న సురక్ష కార్యక్రమం అంటున్న అవంతి

భీమునిపట్నం, జూలై 7, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం జీవిఎంసి మధురవాడ జోన్-2 ముత్తంశెట్టి శ్రీనివాసరావు సామాజిక భవనం రేవల్లపాలెం -కొమ్మాదిలో శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 6వ వార్డుకి సంబంధించిన జగనన్న సురక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి 6వ వార్డు కార్పోరేటర్ డా.ముత్తంశెట్టి ప్రియాంక మాట్లాడుతూ ఈ జగనన్న సురక్ష అనే కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకమునుపు ప్రజలకు ఏదైతే వాగ్దానాలు కేవలం రెండు పేజీల ద్వారా తెలియపరచి ఈ నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు 99% హామీలను కులాలు చూడకుండా, మతాలు చూడకుండా, రాజకీయాలు చేయకుండా ఆఖరికి పార్టీలు కూడా చూడకుండా లంచాలకు తావు లేకుండా ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే చెందిందని, మిగిలినవి సమస్యలు కూడా పరిశీలించి పరిష్కరించాలన్న ఉద్దేశంతో ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయన మహిళా పక్షపాతి నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో లిఖించిన మహిళా రిజర్వేషన్‌లను తూచ తప్పకుండా అమలు చేసి మహిళలకు అన్ని విభాగాల్లో పెద్ద పీట వేసిన ఘనత జగనన్నదే అని ఈరోజు నేను 6వ వార్డు కార్పోరేటర్‌గా జీవిఎంసి చీఫ్ విప్‌గా ప్రజలకు సేవలు అందిస్తున్నానంటే అది జగనన్న మహిళా సార్థకత కు నిదర్సనం అని నాకు తోడై ఉండి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న వార్డు నాయకులకు కార్యకర్తలకు దన్యవాదాలు తెలుపుతూ 6వ వార్డుని మరింత అభివృద్ధిలో నడిపిస్తానని మాట్లాడారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారో వాలంటీర్లు వాటిని నమోదు చేసుకుని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలకు పరిష్కార మార్గం చూపడం జరుగుతుందని, అంతేకాక రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వినూత్న పాలన ఆలోచన విధానంలో ఎటువంటి రుసుము లేకుండా పూర్తి ఉచితంగా ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు హర్షించదగ్గ విషయం కొన్ని సందర్భాలలో సర్వర్ స్లోగా ఉన్న కారణంగా ఆలస్యమైనా సరే ఎవరూ ఎలాంటి అపోహలకు గురికావాల్సిన పని లేదని వారికి కూడా త్వరితగతిన అందజేయడం జరుగుతుం దని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే సంబంధిత వాలంటీర్ల ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరింప చేసుకోవచ్చని ఇంతటి గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేసిన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నాని అవంతి శ్రీనివాసరావు మాట్లాడారు. అవంతి శ్రీనివాసరావు, బాలరాజు చేతులు మీదుగా లబ్ధిదారులకు సర్టిఫికెట్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసి కమిషనర్ వర్మ, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ప్రభుత్వ అధికారులు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు, జీవిఎంసి చీఫ్ విప్ ప్రియాంక, వార్డు నాయకులు, సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రాయితీ విత్తనాలు పంపిణీ

మాడుగుల, జూలై 7, ప్రభాతవార్త

మాడుగుల మండల కేంద్రంలో రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం రాయితీపై విత్తనాలు పంపిణీ చేశారు. మండల వ్యవసాయధికారి ఎం.వాసుదేవరావు ఆధ్వర్యంలో ఆరు రకాల వరి విత్తనాలు రాయితీపై రైతులకు పంపిణీ చేశారు. మొత్తం 109.80 క్వింటాళ్లు వరి విత్తనాలను సర్పంచ్ వై.కళావతి, ఎంపీటీసీలు పి విజయలక్ష్మి, కే మహేశ్వరి, ఆర్ బి కే చైర్పర్సన్ కే శ్రీధర్ సమక్షంలో రైతులకు అందజేశారు. వ్యవసాయ శాఖ సిబ్బంది, ఏఈఓలు డి.సత్యనారాయణ, బి.జగన్నాథ రావు, ఆర్‌బికేవీఏలు బి.జ్యోతి, టిఎం వి.రేణుక రైతులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## నిమ్మక జయకృష్ణకే పాలకొండ



వీరఘట్టం, జూలై 7, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యంజిల్లా పాలకొండ ఎస్టీ శాసన సభ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నిమ్మక జయకృష్ణను పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించినట్లు మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌బాబు శుక్రవారం విలేకర్లుకు తెలిపారు. పాలకొండ నియోజకవర్గ నాయకులతో మాట్లాడిన అనంతరం జయకృష్ణను పాలకొండ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భం గా నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో సంబరాలు అంబర్నాంటాయన్నారు. అందరూ సమిష్టిగా కలిసిపని చేసి నిమ్మక జయకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఆదేశించినట్లు అనిల్‌బాబు తెలిపారు. ఈ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎంతో శుభవార్త అని ఆయన అన్నారు. జయకృష్ణను అభ్యర్థిగా ప్రకటించడంతో టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం ప్రారంభమైందని అన్నారు.

## తొందరపడి పరిశ్రమలు మూసివేయవద్దు

### వాటికి ప్రభుత్వం అండగా ఉంటుంది : మంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగరం, జూలై 7, ప్రభాతవార్త



జిల్లాలో ఫెర్రోఅల్లాయిస్ పరిశ్రమలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయా పరిశ్రమల యాజమాన్యాలు తొందరపడి పరిశ్రమలను లాకౌట్ ప్రకటించవద్దని మంత్రి బొత్స సత్యనారాయణ పారిశ్రామిక వర్గాలను కోరారు. శుక్రవారం స్థానిక జిల్లాపరిషత్ కార్యాలయ ఆవరణలో మంత్రి మాట్లాడుతూ వ్యాపార నిర్వాహణలో ఒడుదుడుకులు వస్తుంటాయని వాటిని తట్టుకుని నిలబడాలని నష్టాలు వచ్చిన మాత్రాన వాటిని మూసివేయవద్దని ఆయన తెలిపారు. గతంలో పొందిన లాభాల నుంచి నష్టాలను కూర్చుకుని పరిశ్రమల నిర్వహణ కొనసాగించడం అన్ని విధాలుగా శ్రేయేస్సకరమన్నారు. ప్రభుత్వం వాటికి నష్టాలు ఉంటే సహాయం అందించే విషయం పరిశీలిస్తామని ఓపికతో ఉండాలన్నారు. ఆయా పరిశ్రమలో పనిచేసే కార్మికులకు అవసరమైతే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామని చెరుకు రైతుకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో ఈ పంట పండించేందుకు ముందుకు రావడం లేదని కర్మాగారం నిర్వహణకు అవసరమైన స్థాయిలో చెరుకు అందుబాటులో లేని కారణంతో బీమసింగి సహకార చక్కెర కర్మాగారం నిర్వహణ సాధ్యం కాలేదన్నారు. లక్షకు పైగా ఎకరాల్లో చెరుకు పండించాల్సి ఉండగా ప్రస్తుతం 20 వేల ఎకరాల్లో చెరుకు పండిస్తున్నారని దీంతో కర్మాగార నిర్వహణ సాధ్యం కాలేదన్నారు. ఇక్కడ కర్మాగారం మూసివేసినప్పటికీ పండించిన చెరుకు సంకిలి చక్కెర కర్మాగారానికి తరలించి ఈ ప్రాంతంలో చెరుకు పండించే రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామన్నారు. సంకలి చక్కెర కర్మాగారంలో చక్కెర ఉత్పత్తి గిట్టుబాటు కావడం లేదని దీనికి వల్ల ఈథనల్ తదితర ఉత్పత్తులకు వినియోగించే పరిస్థితి ఉందన్నారు. బీమసింగి చెరుకు కర్మాగారాన్ని ఆధునీకరించాలని ప్రభుత్వం భావించినప్పటికీ ఈ కర్మాగార పరిధిలోని రైతులు తమ చెరుకు పంట గిట్టుబాటు లేనందున పండించలేమని తెలియజేయడంతో ముందుకు వెళ్ళలేకపోతున్నామన్నారు. ఈ సమావేశంలో డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ ఉన్నారు.

## ఎలక్ట్రాకల్ డివిజన్ మార్పుకు సభ తీర్మానం



విజయనగరం, జూలై 7, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో గరుగుబిల్లి, బలిజిపేట మండల ఎక్ట్రాకల్ డివిజన్స్ పాలకొండ పరిధి నుంచి పార్వతీపురం పరిధిలో చేర్చేందుకు సభ తీర్మానం చేసింది. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి, విజయనగరం, పార్వతీపురం జిల్లా కలెక్టర్లు నిశాంత్‌కుమార్, నాగలక్ష్మి, జడ్పీఇన్‌చార్జి సీఈఓ రాజకుమార్ వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ జలవనరులు, వైద్య ఆరోగ్య, డుమా, విద్య, సమగ్ర శిక్షణ, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీల హౌసింగ్ శాఖలపై అనేక తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి బెల్లాన చంద్రశేఖర్, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి చినఅప్పలనాయుడు, బడ్డుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనర్సయ్య, కడుబండి శ్రీనివాసరావు, అలజంగి జోగారావు, శాసనమండలి సభ్యులు పెను మత్స సురేష్‌బాబు, ఇందుకూరి రఘురాజు, వివిధ కార్పొరేషన్ చైర్మన్, ఎంపిటిసిలు, జడ్పీటీసీ పాల్గొన్నారు.

## బస్సు యాత్ర సక్సెస్‌తో దేశంలో ఉత్సాహం

గరివిడి, జూలై 7, ప్రభాతవార్త



చీపురుపల్లి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం పెల్లుబికింది. పార్టీ క్యాడర్‌లో ఉత్తేజం ఉరకలేసింది. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో నిర్వహించిన ప్రజా చైతన్య బస్సు యాత్రతో నియోజక వర్గ దేశంలో ఆనందం వెల్లివిరిసింది. ఇంతకాలం స్తబ్దుగా ఉన్న దేశంలో కదలిక మొదలయింది. నియోజకవర్గంలో గల నాలుగు మండలాల్లో చేసిన అభివృద్ధి పనులు ప్రత్యక్షంగా చూసిన పార్టీ అధినేతలు, ఉత్తరాంధ్ర దేశం శ్రేణులు అభివృద్ధి తెలుగుదేశం హయాంలోనే జరిగిందని ప్రజలకు వివరించారు. ప్రజా చైతన్య యాత్రలో దేశీయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీగా తరలి రావడంతో గరివిడి పసుపు మయమయింది. బైక్ ర్యాలీ, పాదయాత్ర, బస్సు యాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజా నీకం పాల్గొనడంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వ్యక్తమయింది. ప్రధానంగా గత కొద్ది రోజులుగా పార్టీ కార్యకర్తల్లో నైరాశ్యం నెలకొంది. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న బాధ క్యాడర్‌లో నెలకొంది. అయితే పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాలతో చేపట్టిన యాత్రతో నేతలు కదిల రావడం ఆ పై ప్రజల్లో నేతలను చూసేందుకు పార్టీకి ఆదరణ చెక్కుచెదరలేదనే విధంగా జనం కదం తొక్కడంతో పార్టీలో నూతనోత్సాహం కనిపించింది. చీపురుపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురుతుందన్న ప్రగాఢ విశ్వాసంతో కార్యకర్తలు ఉన్నారు.

## విద్యుత్ భారం నుంచి ప్రభుత్వం విముక్తి కలిగించాలి

### ఫేకర్ జెఎసి ప్రతినిధులు డిమాండ్



గరివిడి, జూలై 7, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భారం నుంచి ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలను ఉపశమనం కలిగించి, పరిశ్రమలు మూత నుంచి విముక్తి కలిగించాలని ఫేకర్ జాయింట్ ఏక్షన్ కమిటీ ప్రతినిధులు కంది రామారావు,అంబళ్ల గౌరినాయుడు కోరారు. ఈ మేరకు చీపురుపల్లి ఆర్‌డిఒ అప్పారావుకు వారు వినతి పత్రాన్ని అందించారు. ఫేకర్ అల్లాయిస్ పరిశ్రమకు ఈ నెల 15 నుంచి లేఆఫ్ (నిర్వంధ పనిశలవు) శత శాతం విధించడంపై కార్మిక లోకం రోడ్డెక్కింది. విద్యుత్ చార్జీలు పెంపుదలపై శ్రమజీవులు విరుచుకుపడ్డారు. విద్యుత్ భారంతో పరిశ్రమ మూతకు దారి తీయడంతో 1500 మంది ఉద్యోగ, కార్మికుల వీధిన పడే గమనార్హం. ఫెర్రో పరిశ్రమలకు రాష్ట్రంలో యూనిట్ విద్యుత్ ధర 8,50 రూపాయలు కాగా మిగతా రాష్ట్రాల్లో 5 నుంచి 6 రూపాయలు ఉందని అన్నారు. విద్యుత్‌ఆధారిత పరిశ్రమ గా ఉన్న ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలకు విద్యుత్ చార్జీల్లో మినహాయింపు ఇవ్వని ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల పెంపు చేసి మోయించడం దారుణమనికార్మిక లోకం ఆందోళన వ్యక్తం చేసింది. ఫేకర్ పరిశ్రమకు లేఆఫ్ లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, విద్యుత్ భారం లేకుండా ప్రభుత్వం ముందుకు రావాలని కార్మికులు ముక్త కంఠంతో కోరారు. గరివిడి ఫేకర్ పరిశ్రమ ప్రాంగణం నుం చి గరివిడి పురవీధుల గుండా ప్రధాన రహదారి మీదుగా ర్యాలీగా వెళ్లిన శ్రమజీవులు చీపురుపల్లి ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేశారు.

## కాంగ్రెస్ నాయకులు నిరసనలు

శృంగవరపుకోట, జూలై 7, ప్రభాతవార్త



స్థానిక సుబ్బిరామిరెడ్డి కళ్యాణ మండపం వద్ద ఎంపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు అలాగే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.రాకేష్‌రెడ్డి పిలుపు మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడి బంగారు నాయుడు ఆధ్వర్యంలో పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఇచ్చిన తీర్పుపై చేసిన అప్పీల్ శుక్రవారం సూరత్ కోర్టులో తీర్పు వెలువడిస్తున్న తరుణంలో రాహుల్‌గాంధీ జిందాబాద్, బీజేపీ డౌన్ డౌన్ అంటూ నిరసనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చీమల అచ్చిబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమాన్ శెట్టి నానాజీ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎం.అప్పారావు, జి.గోపి తదితరులు పాల్గొన్నారు.

## అపస్మారక స్థితిలో గ్రీన్ అంబాసిడర్



రామభద్రపురం, జూలై 7, ప్రభాతవార్త

మండలంలోని ఆరికతోట గ్రామ పంచాయతీలో పని చేస్తున్న గ్రీన్ అంబాసిడర్ చిన లక్ష్మనాయుడు (55) విషం తాగి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. గత పది నెలలుగా పంచాయతీ జీతాలు ఇవ్వక, వెట్టి చాకిరీ చేయించుకుని కార్మికులపై సర్పంచ్ దుర్భాషలాడటంతో కార్మికుల వేరే గత్యంతరం లేక పరిస్థితి నెలకొందని అక్కడ వారంటున్నారు. సకాలంలో ప్రభుత్వ జీతాలు ఇస్తే ఈ గతి మాకెందుకని వాపోతున్నారు. ఇప్పటికైనా జీతాలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేని పోంలో పెద్దఎత్తున పోరుబాట పడతామని గ్రీన్‌అంబాసిడర్లు హెచ్చరిస్తున్నారు.

## గిరిజన విశ్వవిద్యాలయ భూసేకరణ ప్రక్రియ పూర్తి



విజయనగరం, జూలై 7, ప్రభాతవార్త

గిరిజన విశ్వవిద్యాలయం కోసం భూసేకరణ 561 ఎకరాలు పూర్తయింది. దీనికి సంబంధించిన పనులు కూడా అధికారులు ప్రారంభించి చకాచకా పావులు కదుపుతున్నారు. అధికారుల సమక్షంలో యూనివర్సిటీ యాజమాన్యానికి భూమి అప్పగింత భూములు ఇచ్చిన చినమేడపల్లి, మర్రివలస రైతులకు రూ.30.57 కోట్ల పరిహారం చెల్లింపు జరిగింది. కురుపాం సభలో ముఖ్యమంత్రి ప్రకటన తరువాత మరింత ఈ ప్రక్రియ జోరందుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తరువాత భూ ప్రాజెక్టుల్లో గిరిజన విశ్వవిద్యాలయం వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రజలు ఆకాంక్షలను గిరిజన ప్రజలు ఆశయాలను తీర్చుతూ కార్యరూపం దాల్చిన ఈ ప్రాజెక్టు పనుల్లో తాజాగా జోరు పెరిగింది. విశ్వవిద్యాలయం నిర్మానానికి ఇతర వసతులు కల్పనకు ప్రతిపాదించిన 561.91 ఎకరాల భూసేకరణ ప్రక్రియ పూర్తయింది. ఈ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 37.45 కోట్ల కేటాయించింది. సహజసిద్ధమైన చెరువులు నీటి గుంతలు పోగా నిర్మానానికి అనువైన 519 ఎకరాల భూమిని ఈ నెల 6వ తేదీన యూనివర్సిటీ యాజమాన్యానికి జిల్లా యంత్రాంగం అప్పగించింది. ఇటీవల కురుపాం సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి త్వరలో వచ్చి ప్రారంభిస్తామని ఆయన అన్న మాటలతో ఊపందుకుంది. ముందుగా రెల్లి గ్రామంలో ప్రతిపాదించగా, సాలూరు ప్రాంతంలోనే కేంద్రీయ గిరిజన యూనివర్సిటీకీ ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ క్రమంలో భూసేకరణ పనులను వేగవంతం చేశారు. గిరిజన యూనివర్సిటీ నిర్మాణ శంకుస్థాపనకు సీఎం రానున్నట్లు సీఎం ప్రకటించారు. విశ్వవిద్యాలయం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నో ఏళ్ల కల సాకారమవుతున్నాయని ఈ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంట్లో 80శాతం భూమి ప్రభుత్వానిదే. మెంటాడ మండలంలో చినమేడపల్లి పరిధిలో 155. 40 ఎకరాలు దత్తిరాజేరు మండలం మర్రివలస పరిధిలో 391.17 ఎకరాలు భూమి ప్రభుత్వానికి చెందిందే. రెండు గ్రామాలకు చెందిన జిరాయితీ భూమి 67.30 ఎకరాల మాత్రమే ఉంది. మొత్తం చెరువులు, గుంతలు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. మంత్రి చొరవతో డీ పట్టాదారులకు పరిహారం అందజేస్తున్నారు. చినమేడపల్లి, మర్రివలస గ్రామాలకు 99 మంది రైతులకు భూమిని అప్పగించగా, ప్రభుత్వాం 10.47 కోట్లు పరిహారం చెల్లించింది. మంత్రి సత్యనారాయణ చొరవతో డీ పట్టాదారులకు 279 మందికి ప్రభుత్వం 13.92 కోట్లు పరిహారం అందించింది. ఎలాంటి హక్కులేకుండా పట్టాలు లేకుండా రైతులకు 5.58 కోట్లు చెల్లించడం గమనార్హం. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ భూమిని సేకరించిన అధికారులకు ఈ సందర్భంగా అభినందించాలన్నారు.

## రైతులు ఆరుతడి పంటలపై ఆసక్తి కనబరచాలి

పాచిపెంట, జూలై 7, ప్రభాతవార్త



రైతులు ఆరుతడి పంటలైన చిరుధాన్యాలు, సాగుపై ఆసక్తి కనబరచాలని మండల వ్యవసాయాధికారి కొల్లి తిరుపతి రావు రైతులకు సూచించారు. మండలంలో శుక్రవారం పి.కొనవలస రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సలహామండలి సమావేశంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులందరూ చిరుధాన్యాలను, ఆరుతడి పంటలను వేసుకోవాలని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 పురస్కరించుకుని రైతులు పండించిన చిరుధాన్యాలను ప్రభుత్వమే పూర్తిగా కొనుగోలు చేస్తోందని ఒక్క సీజన్‌లో పండించే వరి పంటలకు కావాల్సిన నీటితో రెండు,మూడు సీజన్లు చిరుధాన్యాలు, అపరాలను పండించవచ్చని, దీనివల్ల నేల సంవత్సర కాలం పాటు పూర్తిగా కప్పి ఉండటం వలన భూసారం పరిరక్షణ జరగడమే కాకుండా తక్కువ ఖర్చుతో అధిక లాభం వస్తుందని తెలిపారు. ఇప్పటికే మొక్కజొన్న, పత్తి పంటలు నాటడం జరిగిందని వాటి మధ్య అంతర పంటలుగా చిరుధాన్యాలు చల్లుకోవాలని ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా చిరు సంచుల ద్వారా 16 క్వింటాళ్ల రాగులు తొమ్మిది క్వింటాళ్ల వేరుశెనగ 55 క్వింటాళ్ళ కంది వ్యవసాయశాఖ ద్వారా మండలంలో రైతులు అందించడం జరిగిందని వీటిని గట్ల మీద అంతరపంటలుగా వేసుకోవాలని సూచించారు. ఇప్పటికే మండలంలో 350 టన్నుల యూరియా 200 టన్నుల డిఎపి రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, 600 క్వింటాళ్ళ వివిధ రకాల వరివిత్తనాలు పంపిణీ చయడం జరిగిందని, అమ్మవలస, చెరుకుపల్లి గ్రామాలలో పొలంబడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకంలో భాగంగా పాంచాలి, క్రివలస గ్రామాలలో 50 శాతం రాయితీపై ఆర్.జి.ఎల్ 2537, ఎంటియు 1064 వరి రకాల పౌండేషన్ విత్తనం ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాబోయే ఖరీఫ్‌సీజన్‌కి రెండు మూడు రోజులలో పంటల నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని రైతులందరూ తప్పనిసరిగా తమ పంటలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ.నాగమణి, రైతులు పాల్గొన్నారు.

## నవజీవన్‌లో కె.శ్రీధర ఆచార్య పుట్టినరోజు వేడుకలు

సాలూరు, జూలై 7, ప్రభాతవార్త



సాలూరు పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న నవజీవన్ పూర్ చిల్డ్రన్స్ హాస్టల్ మేనేజర్ చిక్కాల చిన్నమ్మలు (శాంతి) ఐ.ఆర్.డి.ఎస్ అధ్యక్షరాలు చిక్కాల స్వాతిశ్రీ ఆధ్వర్యంలో తిరుపతి నవజీవన్ ట్రస్టు పౌండర్ కె.శ్రీధర్ ఆచార్య 75వ పుట్టనరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ప్రతి నెల శుక్రవారం పేద మహిళలకు అందిస్తున్న అన్న లక్ష్మి స్కీం ద్వారా ముఖ్య అతిథిగా హాజరైన టౌన్ సి.ఐ శ్రీనివాసరావు చేతుల మీదుగా 35 మందికి రైస్‌బ్యాగ్‌తో పాటు నిత్యావసర సరుకులు అందించారు. అనంతరం వారికి భోజనాలు చిన్నమ్మలు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ నవజీవన్ కె.శ్రీధర్ ఆచార్య పుట్టినరోజు వేడుకలు నిర్వమించడం సంతోషకంగా ఉందని వారి ఆర్థిక సహాయంతో పేద విద్యార్థులు చదివించడంతో పాటుగా వినతిని కల్పిస్తున్నామని తెలియజేశారు. భర్తడే డోనర్ సూర్యనారాయణ నవజీవన్ హాస్టల్ విద్యార్థులకు భోజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకంను సద్వినియోగం చేసుకోవాలి

గరుగుబిల్లి, జూలై 7, ప్రభాతవార్త



ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ పథకాలకు అర్హులైనప్పటికీ మంజూరీ కాని వారికి లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో చేపట్టిన జగనన్న సురక్ష పథకంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి.పైడితల్లి అన్నారు. మండల పరిధిలో తోటపల్లి గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలు అన్నింటినీ అందించాలని కోరారు. సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా అందుతున్న సేవలపై జగనన్న సురక్ష పథకం ద్వారా సేవలను ప్రతి ఒక్కరికి అందించాలని ప్రతి ఇంటికి వెళ్ళి వారి అవసరాలను తెలుసుకోవాలన్నారు. ఏ ఇంటిని కూడా విడిచి పెట్టకుండా, ప్రతి ఇల్లు, ప్రతి కుటుంబం సర్వే చేయాలన్నారు. అవసరమైన ధృవపత్రాలు లేకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలకు అర్హులైన ఎవరికైనా పథకాలు అందకపోతే వారికి ధృవపత్రాలను జారీ చేసి పథకాలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారి వెంకటనాయుడు, మండల ఉప తహశీల్దార్ పి.సత్యలక్ష్మికుమార్, ఆవాల కన్నయ్య, మండల శంకరరావు, ఆవాల రామకృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు నూరు శ్రీనివాసరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న అమ్మఒడి విద్యార్థులకు వరం : ఎమ్మెల్యే బడ్డుకొండ

నెల్లిమర్ల, జూలై 7, ప్రభాతవార్త



జగనన్న అమ్మఒడి కార్యక్రమం విద్యార్థులకు వరం అని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కొండవెలగాడ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి జగనన్న అమ్మఒడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ బడ్డుకొండ ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, షూలు అందజేస్తూ వాటికి అదనంగా ప్రతి విద్యార్థికి అమ్మఒడి పేరిట గత నాలుగేళ్ల కాలంగా 15 వేలు,14 వేలు, 13 వేల వంతున ఆర్థిక సాయం చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ సొమ్మును తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసమే వినియోగించాలని ఆయన సూచించారు. సిఎం జగన్మోహనరెడ్డి విద్యారంగ అభివృద్ధికి పెద్ద పీట వేశారని అన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధి చారిత్రాత్మకమని అన్నారు. ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో కొత్త ఒరవడి తీసుకువచ్చారని అన్నారు. సంక్షేమ పాలనలో ఎపి ముందంజలో ఉందని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రతి పేద వాడి ఆర్థిక స్థాయి పెరిగిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి వైసిపి ప్రభుత్వం వచ్చేలా ప్రజలు ఆశీస్సులు అందించలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, తుమ్మలపేట పిఎసిఎస్ అధ్యక్షుడు కోట్ల పైడినాయుడు, పార్టీ నగర పంచాయితీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు,జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, నాయకులు క్రోతు వెంకటరమణ, వాళ్లె అప్పలనాయుడు, బెల్లాన రామారావు, సంగంరెడ్డి జగన్నాధం, మక్కువ వెంకటరమణ,నగర పంచాయితీ వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు,కారుకొండ వెంకటకృష్ణారావు, ఎంఇఓ -1 ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఎంఇఓ -2 ఈపు విజయ్‌కుమార్, ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ కెవి రమణరాజు, ఇఓపిఆర్‌డి భానోజీరావు,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పిచ్చి కుక్కల దాడిలో పలువురికి గాయాలు



గరుగుబిల్లి, జూలై 7, ప్రభాతవార్త

మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో పిచ్చికుక్క దాడి చేసిన సంఘటనలో 11 మందికి గాయాల య్యాయి. గ్రామంలో ఒక్కసారి ఆయా వీధుల్లో స్వైరవిహారం చేసి దాదాపు 11 మంది వరకు పిచ్చికుక్క కరవడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ఆయా వీధుల్లో పిచ్చికుక్క స్వైరవిహారం చేసే పలువురిని గాయ పరచడంతో వీధుల్లోకి రావడానికి ప్రజలు భయపడుతున్నారు. ఈ మేరకు పిచ్చి కుక్కదాడిలో గాయలు పాలైన వారు గరుగుబిల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు అందజేశారు. గ్రామానికి చెందిన జి.పార్వతమ్మ, జి.లక్ష్మి, ఎస్.జగదీశ్వర్, డి.రమేష్, ఇ. సింహాచలం తదితరులకు గాయాలయ్యాయని వీరిని వెంటనే గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు చికిత్సలు నిమిత్తం తరలించడం జరిగిందని గ్రామ పంచాయతీ సర్పంచ్ బి.మహేశ్వరరావు తెలిపారు.

## జగనన్న కంటి వెలుగు పరీక్షలు

మెంటాడ, జూలై 7, ప్రభాతవార్త



మండలంలో జయతి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఉన్న సచివాలయంలో ఆప్తాలమిస్ట్ ఎల్.ఎస్.మూర్తి కంటి రోగులను పరీక్షించారు. ఈ మేరకు గ్రామంలో ఉన్న 40 మంది వరకు రోగులు స్వయంగా వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన రోగులకు ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలను అందిస్తుందని ఆప్తాలమిస్ట్ తెలిపారు. అలాగే అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి.దుర్గా శ్రీవలి, ఎఎన్ఎం జగదీశ్వరి, ఆశాకార్యకర్తలు, పతివాడ రాజేశ్వరి, దుల్ల సంతు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఐఓ



పార్వతీపురం, జూలై 7, ప్రభాతవార్త

డోకిశీల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు శుక్రవారం సందర్శించారు. ఓపి నిర్వాహణ, ల్యాబ్, వ్యాక్సిన్ నిల్వలు, వార్డు, ప్రసూతి గది తనిఖీ చేశారు. ఓపి రికార్డులో నమోదు చేసిన రోగుల వివరాలు, అనారోగ్య సమస్యలు పరిశీలించారు. జ్వర లక్షణాలతో వచ్చిన వారిలో ఎంత మందికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వాటి ఫలితాల వివరాలపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. పిహెచ్‌సికి వచ్చిన రోగులతో మాట్లాడి అనారోగ్య సమస్యలు తెలుసుకున్నారు. తగు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు వస్తున్న నేపథ్యంలో రోగ నిర్ధారణ ఖచ్చితంగా జరిపి, అవసరమైన మందులు అందజేయడంతో పాటుగా, క్షేత్ర స్థాయిలో నివారణ చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రసూతి గదిని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. నెలవారీ అవుతున్న ప్రసవాల వివరాలు పరిశీలించారు. ఐఎల్ఆర్, కోల్డ్‌చైన్ సిస్టమ్ నిర్వహణ, వ్యాక్సిన నిల్వలు తనిఖీ చేశారు. అన్ని ఆరోగ్య కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలు జరిపి ప్రగతి నివేదికలు పురోగతి సాధించాలన్నారు. అనంతరం సిబ్బంది నిర్వహించిన డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. దోమల అవాసాలపై దృష్టిసారించి సంబంధిత శాఖ సమన్వయంతో నివారణ చర్యలు ఎప్పటికప్పుడు చేపడుతూ ఉండాలని డిఐఒ జగన్మోహనరావు సూచించారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై సిక్‌రూమ్ నిర్వహణపై ప్రిన్సిపాల్, సిబ్బందితో సమీక్షించారు. ఈ కార్య క్రమంలో వైద్యాధికారి డాక్టర్ బి.ఐశ్వర్య, హెచ్.ఎం గోవిందరావు, డెమో యోగీశ్వరరావు, సూపర్‌వైజర్ జయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చేతివాటంపై విచారణ చేపట్టిన అంబుడ్స్‌మాన్ అన్నపూర్ణ

లక్కవరపుకోట, జూలై 7, ప్రభాతవార్త



మండలంలోని గొల్జాం పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్.కోటరావు కుటుంబీకులు ఉపాధి పనులకు వెళ్లకుండా మస్తర్లు వేసిన సంగతి పాఠకులకు విదితమే. ఈ విషయంపై ఫీల్డ్ అసిస్టెంట్ చేతివాటం అనే శీర్షికతో గత నెల 29 లాగే జూలై 5న వివిధ పత్రికలలో వచ్చిన కథనాన్ని అధికారులు స్పందించారు. రాష్ట్ర అంబుడ్స పర్సన్ ఎన్.అన్నపూర్ణ శుక్రవారం గొల్జాం గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. ఆమె విచారణలో కోటారావు కుటుంఈకులు తీర్థయాత్రలు పేరిట కాశీకి వెళ్లిన తేదీలలో మస్తర్లు వేసి ఉపాధి నిధులను స్వాహ చేసినట్లు తేటతెల్లమైంది. సంబంధిత మేట్లు పొరపాటున వేశామని అంగీకరించారు. ఈ వార్తకు సంబంధించిన వివరాలు ఎవరు చెప్పారంటూ సభాముఖంగా విలేకర్లకు ప్రశ్నించడం శోచనీయం. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్‌పై కొందరు కూలీలు సమగ్ర విచారణ చేసి ఫీల్డ్ అసిస్టెంట్ కోటారావును సస్పెండ్ చేయడమే కాకుండా ఇంతవరకు స్వాహ చేసిన ఉపాధి నిధులను త్వరితగతిన రికవరీ చేయాలని అంబుడ్స మాన్‌కి ఫిర్యాదు చేశారు. విచారణ ఫిర్యాదులను ఉన్నత అధికారులకు తెలియజేయనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎపివో విజయలక్ష్మి, సచివాలయ కార్యదర్శి ప్రసాదరావు, ఉప సర్పంచ్ తూర్పాటి శివాజీ, అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఇళ్ల కాలనీ నిర్మాణాలను వేగవంతం చేయాలి



నెల్లిమర్ల, జూలై 7, ప్రభాతవార్త

జగనన్న ఇళ్ల కాలనీ నిర్మాణాలను లబ్దిదారులు త్వరిత గతిన పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ డిఇ మురళీమోహన్ సూచించారు. మండలంలోని సతివాడలో శుక్రవారం హౌసింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మానాలను పరిశీలించారు. లబ్దిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అన్నారు. బిల్లులు చెల్లింపు జాప్యం లేకుండా చర్యలు చేపడతామని అన్నారు. సతివాడ లబ్దిదారులకు గతంలో ఎంబేరయ్య గుళ్ల ప్రాంతంలో అటవీ శాఖ భూమిలో స్థలాలు కేటాయించిన వారికి ప్రత్యామ్నాయంగా దమరసింగి రోడ్డులో కొత్త లేఅవుట్‌ను గుర్తించి లబ్దిదారులకు చూపించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ ఎఇ ఆర్.పవన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వీరేష్ చంద్రదేవ్

కురుపాం, జూలై 7, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో అధికారికంగా పార్టీలో కురుపాం యువరాజు, మాజీ ఎంపి వైరచర్ల ప్రదీప్‌దేవ్ తనయుడు వైరిచర్ల వీరేష్‌చంద్రదేవ్ చేరారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో కురుపాం నియోజకవర్గ సమావేశం జరిగింది. ఇందులో భాగంగా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమోంలో మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు ఆధ్వర్యంలో కురుపాం యువరాజు వైరిచర్ల వీరరేశ్‌దేవ్ టీడీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కురుపాం నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాలను చెక్‌పెట్టి ఒకతాటిపై తీసుకొచ్చేందుకు రెండు గ్రూపులకు పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సమావేశం ఏర్పాటు చేశారు. శత్రుచర్ల విజయరామరాజు సమక్షంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన కురుపాం జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం, కొమరాడ, గరుగుబిల్లి, మండల కన్వీనర్లతో పాటు దత్తి లక్ష్మణరావు, డొంకాడ రామకృష్ణులతో పాటు 11 మందికి ముఖ్య నాయకులకు నియోజకవర్గం నుంచి పిలిపించి పార్టీ భవిష్యత్ కోసం అందరూ కలిసి పని చేయాలని చెప్పడం జరిగింది. పార్టీగెలుపే ముఖ్యమని సమావేశం హాజరైన అందరూ హామీ ఇచ్చారు. ఈ సందర్భంలోనే వీరేశ్ చంద్రదేవ్‌కు కండువ కప్పి చేర్చుకున్నారు.

## 185 అక్రమ మద్యం సీసాలు పట్టుకున్న ఎస్ఐ



గుర్ల, జూలై 7, ప్రభాతవార్త

మండలంలోని కెల్ల గ్రామంలో గురువారం రాత్రి అక్రమ మద్యంను ఎస్.ఐ హరిబాబు నాయుడు పట్టుకున్నారు. ఈ మేరకు మద్యంతో పట్టుబడిన బాదితుడిని అదుపులోకి తీసుకున్నారు. 185 మద్యం బాటిల్లను స్వాదీనం చేసుకుని బాదితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్.ఐ తెలిపారు. గ్రామాల్లో ఎటువంటి అక్రమ మద్యం అమ్మినా, బెల్ట్‌లు నడిపినా తనకు ఫిర్యాదు అందితే అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడిలో సిబ్బంది పాల్గొన్నారు.

## దళితుల పట్ల ప్రభాకరరెడ్డి తీరు దుర్మార్గం

నెల్లిమర్ల, జూలై 7, ప్రభాతవార్త



వైసిపి ఎన్ఆర్ఐ విభాగం అధికార ప్రతినిధి పంచ్ ప్రభాకర్ రెడ్డి దళితుల పట్ల మాట్లాడే తీరు దుర్మార్గమని ఎస్‌సి ఎస్‌టి ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి కనిగిరి శ్రీనివాసరావు, కోశాధికారి టొంపల నరసయ్య అన్నారు. వారు శుక్రవారం నెల్లిమర్లలో విలేకర్లతో మాట్లాడారు. రాజ్యాంగం పట్ల, భారతీయుల పట్ల ఆయనకున్న చులకన భావం ఆయనమాటల్లోనే స్పష్టమవుతున్నదని అన్నారు. దళితులు ఇంకా ఎక్కువగా మాట్లాడగలరని, అయితే దళితులు సంస్కారవంతులు అని వారు అన్నారు. దళితుల ఓటు బ్యాంకుతో అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం దళితులపై దాడులు, హత్యలు, హత్యాచారాలు చేయడం, చేయించడం వారి కుటిల బుద్ధికి నిదర్శనమని అన్నారు. ఆయన దళితులకు క్షమాపణలుచెప్పాలని వారు డిమాండ్ చేశారు. దళితులు కాళ్ల కడిగిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకోవాలని శ్రీనివాసరావు, నరసయ్య సూచించారు.

## చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా సీనియర్ న్యాయవాది కొండపల్లి



విజయనగరం టౌన్, జూలై 7, ప్రభాతవార్త

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా పట్టణాని చెందిన సీనియర్ న్యాయవాది కొండపల్లి ప్రకాష్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో స్టేట్ లీగల్ సరీస్ ఆథారిటీ ద్వారా ఉత్తర్వులు జారీ చేయబడి జిల్లా న్యాయమూర్తి, న్యాయ సేవా సంస్థల చైర్మన్ కల్యాణ చక్రవర్తి ద్వారా ఉత్తర్వులు తనకు అందాయని తెలిపారు. కొండపల్లి సూర్యప్రకాష్ గతంలో సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు. జిల్లా న్యాయ సేవా సంస్థలకు సంబంధించి న్యాయ సేవలలో సవరణ ద్వారా ఏర్పడిన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పదవికి సీనియర్ న్యాయవాది, పూర్వపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొండపల్లి సూర్యప్రకాష్ నియమితులు కావడం పట్ల పట్టణంలో పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## జగనన్న సురక్ష వల్ల ప్రజలకు మేలు జరుగుతుంది

దత్తిరాజేరు, జూలై 7, ప్రభాతవార్త



జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మేలుజరుగుతుందని ఎంపిపి సింహాద్రప్పల నాయుడు అన్నారు. చినకాద సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అందించిన ఉచిత సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులకు, ఫ్యామిలీ మెంబర్లు సర్టిఫికెట్లు, కులధృవీకరణ పత్రాలు, ఆదాయ సర్టిఫికేట్లు, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్లు, ఆధార్ సీడింగ్, ఓబిసి సర్టిఫికేట్లు తదితర 11 సేవలతో కూడిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నాలుగేళ్లలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, ఇంకా పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. మరోకసారి వై.ఎస్.జగన్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. అర్హత ఉన్న ఏ ఒక్క లబ్దిదారుడు సంక్షేమ పథకాల అందకుండా ఉండకూడదని ముఖ్య ఉద్దేశ్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కడుబండి రమేష్‌నాయుడు, తహశీల్దార్ గురుమూర్తి, ఈఒపిఆర్‌డి ఆర్.డి వాణిశ్రీ, ఎంపిటిసి సత్యం, సర్పంచ్ లక్ష్మంనాయుడు, ఉప సర్పంచ్ సామి రెడ్డి ఈశ్వరరావు, నాయుడు, కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.

## భూతగాదాలో కేసు నమోదు

లక్కవరపుకోట, జూలై 7, ప్రభాతవార్త

మండలంలోని గొట్లాం గ్రామ పంచాయతీలో చోటు చేసుకున్న భూతగాదాల్లో ఎల్.కోట పోలీస్‌స్టేషన్లో శుక్రవారం కేసు నమోదైంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సరిహద్దు విషయంలో గ్రామంలో జరిగిన తగదాలలో గొట్టాం గ్రామానికి చెందిన తూర్పాటి రాంబాబు, అప్పల రామకృష్ణలు తనను కొట్టి గాయపరిచారని విశాఖ జిల్లా మింది గ్రామానికి చెందిన గోకాడ లక్ష్మి ఫిర్యాదు చేశారు. ఇదే విషయంపై ఆమె అక్క సంతంపేట ఎంపిటిసి కలవలపల్లి సత్యవతిని ముందురోజు దూషించారని పేర్కొన్నారు. తనను కొట్టడమే చంపుతానని బెదిరించడంతో చేసిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ కొండబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికీ ధృవీకరణ పత్రాలు

### నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి

విజయనగరం కార్పొరేషన్, జూలై 7, ప్రభాతవార్త



అర్హులైన ప్రతీ ఒక్కరికీ ధృవీకరణ పత్రాలను అందించడమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. నగరంలోని 10,11,12, 13,14,15 సచివాలయాలకు సంబంధించి లబ్దిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమలతో ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. అవినీతి రహితంగా లంచగొండితనం లేకుండా నేరుగా ధృవపత్రాలను లబ్దిదారులకు ఉచితంగా అందించే బృహత్తర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి అమలు చేశారని ఆమె తెలిపారు. మొత్తం 11 రకాల ధృవీకరణ పత్రాలను అందించే లక్ష్యంతో జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని ఆమె పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు, సహయ కమీషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు, డిప్యూటీ మేయర్ ముచ్చు లయయాదవ్, స్థానిక కార్పొరేటర్లు రేగాన రూపాదేవి, సయ్యద్‌గౌస్, వైసిపి నాయకుడు వెంపడాపు శ్రీనివాసరావు, బొంగ భానుమూర్తి, పిలకా శ్రీనివాసరావు, చిట్టెళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి : ఎంపిడివో సత్యం

సీతంపేట, జూలై 7, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాల్లో ఈ ఎపడమిక్ సీజన్‌లో ప్రజలే వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మండల ఎంపిడివో కె సత్యం సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మూడు పిహెచ్‌సిల వైద్యాధికారులు, పంచాయతీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రధానంగా మలేరియా, డెంగ్యు జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ సిబ్బంది ఆయా పిహెచ్‌సిల పరిధిలోని గిరిజన గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో దోనుబాయి, కుసిమి, మర్రిపాడు పిహెచ్‌సిల వైద్యాధికారుల భాను, మలేరియా సబ్‌యూనిట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు పెద్దపీట : ఎమ్మెల్యే కళావతి



సీతంపేట, జూలై 7, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యకు అధికా ప్రాధాన్యతనిస్తు పెద్దపేట వేస్తున్నారని పాలకొండ ఎమ్మెల్యే వి కళావతి అన్నారు. శుక్రవారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో అమ్మఒడి నాలుగవ విడత చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కళావతితో పాటు ఐటిడిఎ పీవో ఈ కల్పనకుమారి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు విద్యాప్రమాణాల స్థాయిని పెంచేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. విద్యార్థుల కోసం అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న గోరుముద్ద వంటి పథకాలు అమలు చేస్తున్న ఘణత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదేనని అన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు చెక్కులను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ మోహనరావు, డిప్యూటి డిఇఓ లిల్లీరాణి, ఎంఇఓ ఆనందరావు, జెడ్‌పిటిసి ప్రతినిధి రాము, పాఠశాల హెచ్‌ఎం చంద్రరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

## జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష అమలుకు ప్రజలు సహకరించాలి



### కమిషనర్ శ్రీరాములునాయుడు

విజయనగరం కార్పొరేషన్, జూలై 7, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం అమలుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు కోరారు. శుక్రవారం సాయంత్రం ఆయన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా అత్యంత సులభంగా ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వత భూహక్కు పత్రాన్ని అందించే ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తుందన్నారు. జూలై నెలాఖరునాటికి మొత్తం భూ సర్వే పూర్తి కావాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ లోపభూయిష్టమైన అవంతరాల వల్ల లక్ష్యాన్ని చేరుకోలేకపోయామన్నారు. ప్రజలు కూడా ఈ విధానంపై అపోహలు వీడి అధికారులు సహకరించి భూరక్ష పథకాన్ని విజయవంతం చేయాలని కోరారు. భూమిని ప్రజల సమక్షంలోనే సర్వే చేసి ఖచ్చితమైన కొలతలు వేసి చూపిస్తామన్నారు. భూమికి విశిష్ట గుర్తింపు గల నెంబర్ కూడా ఇస్తామన్నారు. ఎటువంటి అపోహలకు తావులేకుండా భూసర్వేవల్ల కలిగే ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సీటీ ప్లానర్ పి.అమ్మాజీరావు, టౌన్ సర్వేయర్ రెడ్డి సింహాచలం పాల్గొన్నారు.

## విజయనగరంలో పదో అవుట్‌లెట్ ప్రారంభం

విజయనగరం, జూలై 7, ప్రభాతవార్త



రైలు నేపథ్య రెస్టారెంట్ ప్లాట్‌పాం 65 విజయనగరంలో తన పదవ అవుట్‌లెట్‌ను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ చీఫ్ వి.హెచ్.సురేష్, ప్లాట్‌పాం 65 వైఎస్ ప్రెసిడెంట్ వెంకటేష్, సీజీఎం శ్రీకాంత్, విజయనగరం ప్లాట్‌పాం 65 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రోజా ఏడుబిల్లి కార్యక్రమంలో పాల్గొన్నారు. విజయనగరంలోని ఆహారప్రియులు ఇప్పుడు టాయ్ ట్రైన్ ద్వారా అందిస్తున్న ఆహారపు డ్రిల్లింగ్ అనుభవాన్ని ఆస్వాదిస్తున్నారు. రెస్టారెంట్ ముందు భాగం రేల్వేస్టేషన్‌లా కనిపించేలా డిజైన్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ వినూత్నమైన రుచికరమైన వంటకాలను మన ఇంటి వద్దకు తీసుకురావడానికి ప్లాట్‌పాం 65 వెనుక ఉన్న బృందం కృషి అభినందించారు. ఈ ప్రత్యేకమైన టాయ్ ట్రైన్ నేపథ్య రెస్టారెంట్ నగరంలోని ఆహారప్రియులకు డ్రిల్లింగ్ డైనింగ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వ్యవస్థాపకుడు సద్గుణ్ పాతా మాట్లాడుతూ మాప్లాప్ రెస్టారెంటు విజయనగరం మార్కెట్‌లోకి ప్రవేశించిందని ప్రకటించడానికి చాలా సంతోషిస్తున్నామని తెలిపారు.

## ఏపీ స్టేట్ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా డా.శంకరరావు

విజయనగరం కార్పొరేషన్, జూలై 7, ప్రభాతవార్త

ఏపీస్టేట్ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా పార్వతీపురం మాజీ ఎం.పి డాక్టర్ డి.వి.జి శంకరరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎంతో ఉన్నతమైన బాధ్యత కలిగిన రాజ్యాంగ పరమైన ఈ పదవికి తనను ఎంపిక చేయడం పట్ల డాక్టర్ శంకరరావు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. రాజ్యాంగపరమైన పదవివికి ఎంపిక చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని డాక్టర్ శంకరరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితుడ్నినై రెండేళ్ల క్రితం వైఎస్సార్ సిపిలో చేరారని తెలిపారు. తనను జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారని జిల్లా పరిషత్ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర తనను విజయసాయిరెడ్డి సమక్షంలో పార్టీ సభ్యునిగా చేర్చారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి తనపై ఉంచిన ఈ బాధ్యతను స్ఫూర్తితో ఆదివాసీ సంక్షేమానికి, అభివృద్ధికి పూర్తిగా వినియోగిస్తానని ఆయన తెలిపారు. ఎస్.టి కమిషన్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ శంకరరావును జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు, డిప్యూటీ సీఎం రాజన్నదొర, వైఎస్సార్ పార్టీ నాయకులు పులిరాజు, చనమల్లు వెంకటరమణ అభినందించారు.

## ప్రమోషన్లు కల్పించడం

సీతంపేట, జూలై 7, ప్రభాతవార్త



ఐటిడిఎ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో 2018డిఎస్సీలో పిఇటీలుగా ఉద్యోగం పొందిన వారికి సీనియర్ ప్రాతిపదికన గుర్తించి పీడీలుగా ప్రమోషన్‌లు కల్పించాలని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సెక్రటరీ, అధ్యక్షులు కోరారు. శుక్రవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో డిడి శ్రీనివాసరావును కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 2018డిఎస్సీలో పిఇటీలుగా ఉద్యోగం పొంది రెండేళ్ల సర్వీస్ పూర్తయిన బిపిఇడి అర్హత కలిగిన వారికి తక్షణమే ఎస్ఏ(పిఇ)లుగా పదోన్నతుల ద్వారా నియమించాలని కోరారు. ఈ అవకాశాన్ని తమకు కల్పించాలని విజ్ఞప్తి చేసారు. డిడిని కలిసిన వారిలో వ్యాయమ ఉపాధ్యాయ సెక్రటరీ ఎం సాంబ మూర్తి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎంవి రమణ, ఐటిడిఎ స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకబ్ దయానందం, ఆనందకిరన్, ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రసాయనాలు వద్దు... సేంద్రీయ ఎరువులే ముద్దు

### వ్యవసాయాధికారి జక్కువ సౌజన్య



వీరఘట్టం, జూలై 7, ప్రభాతవార్త

రసాయన ఎరువులు వద్దు సేంద్రీయ ఎరువులే ముద్దని దీన్ని ప్రతి ఒక్కరైతు ఆచరించి తీరాలని మండల వ్యవసాయాధికారి జక్కువ సౌజన్య అన్నారు. శుక్రవారం మండలంలోని నీలానగరం గ్రామంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల యొక్క తెలివితేటలను తెలుసుకునేందుకు ఉచిత బ్యాలెట్ బాక్స్ టెస్ట్‌ను నిర్వహించామన్నారు. అలాగే పరుగుమందుల ప్రభావం మానవాళిపై ఎలా ఉంటుందో తెలియజేస్తూ ఎంట్రీ పాయింట్ వివరిస్తూ పురుగు మందులు పిచికారి చేస్తున్నప్పుడు రైతు తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగిందన్నారు. చీడ, పీడ మరియు పోషక యాజమాన్య పద్ధతులు తెలియజేసి వరిలో బోర్డర్ క్రాప్‌గా ఉంటూ గృహ అవసరానికి తగ్గట్టుగా దిగుబడిని ఇచ్చేలా గట్టుల మీద వేయడానికి కందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు.

## యు.పి.రాజుకు జిల్లా కలెక్టర్ అభినందనలు

రేగిడి, జూలై 7, ప్రభాతవార్త



జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా రాజాం నియోజక వర్గం నాయకులు యు.పి.రాజు ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ వారిచే రక్తదాన శిబిరం నిర్వహించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ చేతుల మీదుగా రెడ్‌క్రాస్ అవార్డుతో యు.పి.రాజును సత్కరించి అభినందించారు. యు.పి.రాజు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో రక్తఆనంతో పాటు మరెన్నో సేవా కార్యక్రమాలు మున్ముందు చేపడతానని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజాం, రేగిడి, సంతకవిటి, వంగర, జనసేన అభిమానులు, కార్యకర్తలు మాట్లాడుతూ యు.పి.రాజు చేపట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని తమ పార్టీని మరింత బలోపేతం చేస్తానని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జెసి, రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహన్, రెడ్‌క్రాస్ ప్రతినిధి పెంకి చైతన్య, రెడ్‌క్రాస్ రాజారం చైర్మన్ సాయి ప్రతాప్, జనసేన కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే... డ్రైడే తప్పక పాటించాలి : ఎంపీడిఓ జయంత్ ప్రసాద్



వీరఘట్టం, జూలై 7, ప్రభాతవార్త

ప్రతి శుక్రవారం ఆయా గ్రామాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది తప్పనిసరిగా డ్రైడేను పాటించాలని, నీటి పాత్రలు శుభ్రం చేసి పూర్తిగా ఆరబెట్టాలని ఎంపిడిఓ జి.జయంత్‌ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏఎన్‌ఎంలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాకాలం కారణంగా దోమలు ప్రబలే అవకాశం ఎక్కువగా వుంటుందని, మలేరియా, డెంగ్యూ, అతిసార వంటి వ్యాధులు సోకే ఆస్కారం ఉంటుందని అన్నారు. ఇంటా, బయట పారిశుధ్యం పాటించడం వలన దోమలు నివారణతో పాటు ఇతర అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. లార్వా మంచినీటి పాత్రల్లో ఉంటుందని, ఎక్కువరోజులు నిల్వ ఉండడం వలన వాటి పెరుగుదలకు, వ్యాప్తికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రజలు అన్ని జాగ్రత్తలు పాటించే విధంగా ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అంటు వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈసమావేశంలో పిహెచ్‌సి వైద్యాధికారి పి.ఉమామహేశ్వరి, మండల విద్యాశాఖాధికారి ఆర్.ఆనందరావు, ఎంపిడిఓ ఎఓ వై.వెంకటరమణ, ఇఓపిఆర్‌డి వి.రామచంద్రరావు, ఎఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## వంగరలో టీడీపీ బస్సుయాత్ర



వంగర, జూలై 7, ప్రభాతవార్త

మండల కేంద్రంలో శుక్రవారం చేపట్టిన టీడీపీ పార్టీ బస్సు యాత్ర నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తలపెట్టిన టీడీపీ పార్టీతోనే భవిష్యత్ గ్యారంటీ భాగంగా బస్సు యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ మంత్రి కొండ్రు మరళీమోహన్, ఎమ్మెల్సీ చిరంజీవులునాయుడు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం పూర్తిగా భ్రస్టు పట్టిందని, కనీసం పేదవాడు బతకడానికి తినడానికి కూడా ఇబ్బందులు పడే పరిస్థితి దాపురించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు బొత్స వాసుదేవరావునాయుడు, వంగర మండల పార్టీ అధ్యక్షుడు మోహన్, అరసాడ సర్పంచ్ ప్రతినిధి కృష్ణమూర్తి, రాజాం, రేగిడి, వంగర తదతర గ్రామాల పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకి రక్షణగా పాస్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలి

విజయనగరం టౌన్, జూలై 7, ప్రభాతవార్త




మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు అరికట్టడంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పి.దుర్గా భవాని విమర్శించారు. శుక్రవారం ఉదయం విజయనగరం అమర్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పి.దుర్గాభవాని, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.విమలలు ముఖ్య అతిథులుగా హాజరైన సందర్భంగా జిల్లా ప్రదాన కార్యదర్శి బుగత పావని అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దుర్గా భవాని మాట్లాడుతూ రాష్ట్ర డీజీపి ఆంధ్రప్రదేశ్‌లో నేరాల సంఖ్య తగ్గిందని ప్రెస్మీట్ పెట్టిన రోజే రాష్ట్ర నలుమూలల హాజరైన సందర్భంగా జిల్లా ప్రదాన కార్యదర్శి బుగత పావని అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో పి.దుర్గాభవాని మాట్లాడుతూ ఒకవేళ పలు నేరాలు నలుగురిలోకి వచ్చిన పట్టించుకునే స్థితిలో ప్రభుత్వాలు, పోలీసు వ్యవస్థ లేదన్నారు. ఒకవేళ నేరాల అదుపులో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు మద్ది మాణిక్యం, జిల్లా అద్యక్షురాలు బాయి రమణమ్మ, జిల్లా ప్రదాన కార్యదర్శి బుగత పావని, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్‌బీబీ, ఉంగరాల జయలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి కె.స్రవంతి జిల్లా సమితి సభ్యులు పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి సంపూర్ణ భరోసా... జగనన్న సురక్ష : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, జూలై 7, ప్రభాతవార్త



మండలంలోని కర్లెమ్మ నివగాం గ్రామ సచివాలయాల్లో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా రాష్ట్ర వ్యాప్తంగా నెలరోజుల పాటు నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమ విశిష్టతను ప్రజలకు వివరించారు. అనంతరం అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు పొందని లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించేందుకు గాను 263 మందికి పైగా అవసరమైన సర్టిఫికేట్లును సేవా చార్జీలు లేకుండా ఎమ్మెల్యే రెడ్డి శాంతి అందజేశారు. కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు ఎస్.ప్రసాదరావు, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, మండల వైకాపా ఉపాధ్యక్షులు జి.ఆనందరావు, వైకాపా నేతలు బూర్లె శ్రీనివాసరావు టి.కృష్ణమోహన్, పంకజ్‌దాస్ రాడ రాజు, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ సర్పంచ్‌లు వై.ధర్మారావు లోతుగెడ్డ భగవాన్ దాసునాయుడు సర్పంచ్ ప్రతినిధి వంబరవెల్లి సూర్యనారాయణ, ఎంపిడిఓ ఎం.పావని, తహశీల్దార్ ఎం.చక్రవర్తి, ఈఓపిఆర్‌డి కె.కృష్ణారావు, కొత్తూరు సిఐ ఆర్.వేణుగోపాల్, కర్లెమ్మ, నివగాం గ్రామ సచివాలయ సిబ్బంది, పలువురు లబ్ధిదారులు వైకాపా నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సిఐ వినోద్ బాబు



పాతపట్నం, జూలై 7, ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ వినోద్‌బాబు, ఎస్సై మహమ్మద్ యాసిన్ శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు అధికమవుతున్నాయని చదువుకున్న వాళ్లు సైతం సైబర్ నేరగాళ్ల వలలో పడుతున్నారని దీని ద్వారా బ్యాంకు ఖాతాలో డబ్బులు మాయం అవుతున్నాయని అన్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడిన బాధితులు వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు సంప్రదిస్తే 24 గంటల్లో డబ్బులు రికవరీ చేయవచ్చని అందుకు ప్రతి ఒక్కరు ఈ టోల్‌ఫ్రీ నెంబర్‌ను గుర్తు పెట్టుకోవాలని కోరారు. అలాగే ప్రజల్లో అవగాహన పెంచాలని కోరారు. రోడ్డుపైన మార్నింగ్ వాక్ వెళ్లేవారు, ఒంటరిగా వెళ్లే మహిళలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఒంటరిగా వెళ్తున్న మహిళలపై చైన్ స్నాచర్స్ నిఘా ఉంటుందని అందుకు విలువైన ఆభరణాలు వేసుకుని వెళ్లరాదని సూచించారు. మైనర్ల తల్లిదండ్రులు వాళ్ల పిల్లలకు లైసెన్స్ లేకుండా వాహనాలు ఇవ్వరాదని హెచ్చరించారు. తమ పిల్లలకు వాహనాలు కొనేముందు ఒకసారి ఆలోచించి కొనాలని ఈ మధ్య హైస్పీడ్ మోటార్ బైక్స్ యువత కొనుగోలు చేసి ర్యాష్ డ్రైవింగ్ చేసి వాహన ప్రమాదాలకు కారణం అవుతున్నారని వీళ్లు ప్రమాదానికి గురవ్వడమే కాకుండా అవతల వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. వాహన చోదకులు తప్పనిసరిగా వాహనం యొక్క ధృవపత్రాలు, లైసెన్స్, ముఖ్యంగా హెల్మెట్ ధరించాలని అన్నారు. వాహన ధృవ పత్రాలు లేకుండా అలాగే అనేక మంది ట్రిబుల్ రైడింగ్ చేస్తున్నారని అలాంటి వారికి భారీస్థాయిలో జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఇటీవల కాలంలో యువత గంజాయి, మద్యం వంటి మత్తుపదార్థాలకు బాగా అలవాటుపడ్డారని వాళ్లపై స్పెషల్ డ్రైవ్ చేసి కౌన్సిలింగ్ ఇవ్వనున్నట్లు సిఐ తెలిపారు.

## గృహనిర్భంధం చేయడం చాలా దారుణమైన చర్య

మెళియాపుట్టు, జూలై 7, ప్రభాతవార్త



గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మెళియాపుట్టి మండలంలోని గోకర్ణపురంపంచాయతీ సర్పంచ్ సేనాపతి రవికుమార్‌ను గృహనిర్భందం చేయడం చాలా దారుణమైన చర్య. సర్పంచ్ తన గ్రామ పంచాయతీ అభివృద్ధికి దూరంగా ఉందని స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నించడానికి పిలుపునిస్తే సర్పంచ్‌ని గృహ నిర్భందించడం అనేక ఇబ్బందులు పెట్టడం అనేది చాలా బాధాకరమైన విషయం. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు పాతపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గేదెల చైతన్య, సర్పంచ్ సేనాపతి రవికుమార్‌ను పరామర్శ చేశారు. సర్పంచ్ రవికుమార్‌కు జనసేన పార్టీ పూర్తి మద్ధతు ఉంటుందని జనసేన పార్టీ పాతపట్నం నియోజకవర్గం ఇన్‌చార్జ్ గేదెల చైతన్య భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్ట హరికృష్ణ, చింతల ప్రశాంత్, కిరణ్, సవర రామ్మూర్తి, భారత్, ప్రసాద్, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి : స్పెషల్ ఆఫీసర్ భవానీ శంకర్



మెళియాపుట్టి, జూలై 7, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమం పరశురాంపురం సచివాలయం పరిధిలో జరిగిందని మండల ప్రత్యేకాధికారి భవానీశంకర్ తెలిపారు. పరశురాంపురం సచివాలయంలో 200కు పైగా పూర్తి ఉచితంగా వివిధ ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో 11 రకాల సేవలను ప్రభుత్వం పూర్తి ఉచితంగా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యులు గూడ ఎండయ్య, వైస్ ఎంపీపీ ఆదినాయుడు, పరశురాంపురం సర్పంచ్ ప్రసాద్, చీపురుపల్లి సర్పంచ్ ఈశ్వరరావు, తహశీల్దార్ సరోజిని, ఎంపిడిఓ చంద్రకుమారి, మండలస్థాయి అధికారులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సురక్ష జగనన్న ధ్యేయం : ఎంపిపి కడియాల పద్మ ప్రకాష్

కవిటి, జూలై 7, ప్రభాతవార్త



అర్హులందరికీ సురక్ష ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమంటూ కవిటి మండల ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలం నెలవంక పంచాయతీ కేంద్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం స్థానిక సర్పంచ్ గౌతమి కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కడియాల పద్మ ప్రకాష్ అర్హులైన ప్రతి ఒక్కరికి ధృవపత్రాలను అందించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిపి కడియాల పద్మ ప్రకాష్‌మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న అర్హతే కొలమానంగా రాజకీయాలకు అతీతంగా పథకాలు అందిస్తున్న ఘనత మా ప్రభుత్వానిదేనంటూ ఘంటాపదంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి చిన్నారెడ్డి, ఆర్‌బికె చైర్మన్ కృష్ణారెడ్డి, పలువురు పంచాయతీకి చెందిన వైసిపి ప్రతినిధులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

8-07Pg9 :Layout 1 7/8/23 12:44 AM Page 1



# కాంగ్రెస్ 'ఉచిత' పథకాలకు రూ. 52వేల కోట్లు కేటాయింపు

## కర్ణాటక బడ్జెట్

**బెంగళూరు, జులై 7:** కర్ణాటకలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అయిదు హామీలు అతి కీలకమైనవి. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ప్రతి ఇంటికి ప్రతి నెలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, ప్రతి మహిళకూ ప్రతినెలా రూ.2వేల నగదు బదిలీ, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 10 కేజీల ఉచిత బియ్యం వంటివి ఇందులో ఉన్నాయి. ఈ పరిణామాల మధ్య సిద్ధరామయ్య ప్రభుత్వం శుక్రవారం వార్షిక బడ్జెట్‌ను ప్రతిపాదించింది.



ఆర్థిక శాఖను పర్యవేక్షిస్తోన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బడ్జెట్ ప్రతిపాదనలను సభలో ప్రవేశ పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మొదటి పూర్తిస్థాయి బడ్జెట్ ప్రతిపాదనలు ఇవి. బడ్జెట్ మొత్తం వ్యయం 3,27,747 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. ఇందులో రెవెన్యూ వ్యయం 2, 50,933 కోట్ల రూపాయలు. మూలధన వ్యయం 54, 374 కోట్ల రూపాయలు, రుణాల చెల్లింపు కింద 22,441 కోట్ల రూపాయలు, అత్యధికంగా విద్యారంగానికి రూ. 37,587 కోట్లను కేటాయించింది. మొత్తం బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయించిన వాటా 11 శాతం. మహిళా-శిశు సంక్షేమానికి రెండో ప్రాధాన్యతను ఇచ్చింది. దీనికి రూ.24, 166 కోట్లను ఈ వార్షిక బడ్జెట్‌లో ప్రతిపాదించింది. మొత్తం బడ్జెట్ కేటాయింపుల్లో మహిళా శిశు సంక్షేమానికి కేటాయించిన వాటా ఏడుశాతం. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి నాలుగు శాతం నిధులను మంజూరు చేసింది. దీని విలువ 14,950 కోట్ల రూపాయలు. ఎన్నికల్లో ఇచ్చిన అయిదు ఉచిత పథకాలను అమలు చేయడానికి ప్రత్యేకంగా రూ.52వేల కోట్లు కేటా యించింది ప్రభుత్వం. ఈ అయిదు ఉచిత పథకాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా కోటి 30 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. వ్యవసాయ రంగానికి సమాన ప్రాధాన్యతను ఇచ్చింది. గతంలో బిజెపి ప్రభుత్వం వ్యవసాయోత్పత్తుల మార్కెటింగ్ (ఎపిఎంసి) యాక్ట్‌లో చేసిన సవరణలను ఉపసంహరిస్తున్నట్లు సిద్ధరామయ్య ప్రకటించారు. శివమొగ్గ, చిక్‌మగళూరు, హాసన్, దక్షిణ కన్నడ, కొడగు, ఉత్తర కన్నడ, ఉడుపి జిల్లాల్లో వ్యవసాయోత్పత్తులను రవాణా చేయడానికి పికప్ వ్యాన్లను కొనుగోలు చేయడానికి ఏడు లక్షల రూపాయల వరకు వడ్డీలేని రుణాన్ని అందచేస్తామన్నారు.



# భయపడేవాడు మోడీయే కాదు!

## అవినీతిపై కఠిన కార్యాచరణ తప్పదు

## ఛత్తీస్‌గఢ్‌లో ప్రధాని మోడీ

**రాయ్‌పూర్,జులై 7:** ఛత్తీస్‌ఘర్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిపై రాజీలేదని ప్రధానిమోడీ అన్నారు. అవినీతిప్రభుత్వంపై చర్యలు తప్పక ఉంటాయనిహెచ్చరించారు. భయపడేవాడు మోడీయే కాదన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఛత్తీస్‌ఘర్ సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేయ బోనని చెప్పారు. ఈ ఏడాది చివరిలో ఈరాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఛత్తీస్‌ఘర్ రాజధాని రాయ్‌పూర్‌లో 7600 కోట్ల విలువైనఅభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భయపడేవాడు మోడీయే కాదని చెప్పారు. కాంగ్రెస్ ఎంత గట్టిగా ప్రయత్నించినప్పటికీ తాను ఛత్తీస్‌ఘర్ సంక్షేమానికి చర్యలు చేపట్టడంలో వెనుకాడే ప్రసక్తేలేదన్నారు. ఛత్తీస్‌ఘర్‌లో కాంగ్రెస్ పెట్టిన పెట్టుబడులకు రెట్టింపు తాము పెట్టామని చెప్పారు.పేదలకు కాంగ్రెస్ శత్రువు అని ఛత్తీస్‌ఘర్ ప్రభుత్వం మారాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆ రాష్ట్రంలో ఆ గాలి వీస్తోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఓ పంజా అంటే పరోక్షంగా హస్తం పేరు ప్రస్తావిస్తూ అడ్డుకుంటున్నదని దుయ్య బట్టారు. ఇది కాంగ్రెస్ పంజా అని ప్రజల హక్కులను లాక్కుంటున్నదని ఆరోపించారు. రాష్ట్రాన్ని దోచుకుని నాశనం చేయాలని ఈపంజా సంకల్పించిందని చెప్పారు. ఛత్తీస్‌ఘర్ ముఖ్యమంత్రి భూపేష్ భాగెల్ సమక్షంలోనే మోడీ ఈ ఆరోపణలుచేసారు. ఈ కొత్త ప్రాజెక్టులవల్ల ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ప్రజల జీవితాలు మెరుగు పడతాయని మోడీ తెలిపారు. గిరిజన ప్రాబల్య ప్రాంతాల్లో సదుపాయాలు అభివృద్ధి ప్రస్థానం కొత్తపుంతలు తొక్కుతున్న దన్నారు. రాష్ట్రంలోని అంటాగఢ్ రాయ్‌పూర్ మధ్య నడిచే కొత్త రైలును మోడీ వర్చువల్ విధానంలో జెండా ఊపి ప్రారం భించారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం లబ్దిదారులకు కార్డులు పంపిణీ చేసారు. మోడీ కార్యక్రమానికి వస్తూ బస్సు ప్రమాదానికి గురయి మరణించిన ముగ్గురికి ప్రధాని తొలుత సంతాపం ప్రకటించారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారిచికిత్సకు సహకరిస్తా మన్నారు. ముఖ్యమంత్రిభూపేష్ భాగెల్ అంతకు ముందు మోడీకి కొన్ని బహూ మతులు అందచేసారు. ప్రపంచంలోనే గీతాప్రెస్ ఒక సంస్థ కాదని నమ్మిన సిద్ధాంతాల కోసం జీవిస్తున్న ఏకైక ముద్రణాలయమని గీతాప్రెస్‌ను ముఖ్యమంత్రి అభినందించారు. లక్నోలో జరిగిన గీతాప్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న మోడీ గీతాప్రెస్ అనేది కేవలం ప్రింటింగ్‌ప్రెస్ మాత్రమే కాదని, కోట్లాది ప్రజలకు దేవాలయమని అన్నారు. ప్రెస్‌పేరులో గీత ఉందని, గీతకోసమే పనిచేస్తోందని ప్రశంసించారు. గీతాప్రెస్ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని శుక్రవారం పాల్గొన్నారు. గీతాప్రెస్ నేపాలీ భాషలో అనువదించిన శివపురాణం, మహా శివపురాణం పుస్తకాలను ఈసందర్భంగా ఆవిష్కరించారు. యుపి ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్‌కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి సారథ్యంలోని జ్యూరీ జనవరిలో 2021 సంవత్సరానికిగాను గీతాప్రెస్‌ను గాంధీ శాంతిపురస్కారాని ప్రకటించింది. ఈ బహుమతికింద కోటిరూపాయల నగదు, మెమెంటో ప్రధానం ఉంటుంది. అయితే విరాళాలు తీసుకోవడం తమ సాంప్రదాయం కాదని కోటిరూపాయల నగదుపురస్కారాన్ని తాము అంగీకరించడంలేదని గీతాప్రెస్ సున్నితంగా తిరస్కరించింది. యుపి పర్యటనలో భాగంగా ప్రధాని తన నియోజకవర్గం వారణాసిలోనూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గోరఖ్‌పూర్ రైల్వేస్టేషన్ నుంచి లక్నో, జోథ్‌పూర్ అహ్మదాబాద్ వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. 498 కోట్ల వ్యయంతో గోరఖ్‌పూర్ రైల్వేస్టేషన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసారు. వివిధ ప్రాజెక్టులను జాతికి అంకితం చేసారు.

# పాకిస్థాన్‌లో మళ్లీ భారీ వరదలు!

**ఇస్లామాబాద్, జులై7:** పాకిస్థాన్‌లో గతేడాది వచ్చిన వరదల నష్టాన్ని ఇంకా మరిచిపోకముందే ఈ యేడాది మరోసారి ఉపద్రవం ముంచుకొచ్చింది. తాజాగా రుతుపవనాల కారణంగా పాక్‌ను భారీ వరదలు ముంచెత్తాయి. దీనికి తోడు పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఇప్పటి వరకు 50 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. జూన్ 25 నుంచి రుతుపవనాల కారణంగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 50 మంది మృతితి చెందారు. మరో 87 మందిది తీవ్రంగా గాయపడ్డారు అని పాక్ జాతీయ విపత్తు నిర్వహణ విభాగం అధికారి వెల్లడించారు. ఈసారి వరదల్లో ఇప్పటి వరకు తూర్పు పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యధిక మరణాలు సంభవించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో అత్యధిక మంది కరెంట్ షాక్,భవనాలు కూలి చనిపోయారు.



వాయవ్య పాకిస్థాన్‌లోని షాంగ్ల జిల్లాలో కొండచరియలు విరిగిపడి పలువురు మృతి చెందారు. 8 మంది చిన్నారుల మృతదేహాలను వెలికితీశారు. గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. లాహోర్ నగరంలో రికార్డు స్థాయిలో వర్షం పడింది. ఫలితంగా రోడ్లు జలాశయాలను తలపించాయి. నగరంలో 35 శాతం ఇళ్లకు విద్యుత్తు, నీటి సరఫరా నిలిచిపోయింది. రానున్న రోజుల్లో మరింత భారీగా వర్షపాతం నమోదవుతుందని, పంజాబ్‌లోని లోతట్టు ప్రాంతాల్లో వరదలు వస్తాయని ఆ దేశ వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను భారీ సంఖ్యలో తరలిస్తున్నారు. గతేడాది వచ్చిన వరదల్లో మూడోవంతు పాకిస్తాన్ నీటిలో కొన్ని నెలలపాటు ఉండిపోయిందది. దాదాపు 1,700 మంది ఈ వరదల్లో ప్రాణాలు కోల్పోయారు. సుమారు 28 బిలియన్ డాలర్ల ఆస్తినష్టం జరిగిందని గణాంకాలు వెల్లడించాయి. నాటి విపత్తులో దెబ్బతిన్న ప్రాంతాల పునర్‌నిర్మాణంకు 2,10 యేళ్ల సమయం పడుతుందని భావిస్తున్నారు. ఆ వరదల వల్ల దేశంలో పేదరికం 5 శాతం పెరిగిందని, దాదాపు 90 లక్షల నుంచి 1.20 కోట్ల మంది దారిద్ర్యరేఖ దిగువకు చేరారని లెక్కలు చెబుతున్నాయి. 18,20 లక్షల మంది ఉపాధి కోల్పోయారని పోస్ట్ డిజాస్టర్ నీడ్స్ అసెస్‌మెంట్ నివేదిక వెల్లడించింది.

# బ్రిజ్‌భూషణ్‌కు కోర్టు సమన్లు

**న్యూఢిల్లీ,జులై 7:** బిజెపి ఎంపి భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ సింగ్‌పై మహిళా రెజ్లర్లు పెట్టిన లైంగిక వేధింపులకేసులో కీలకపరిణామం చోటుచేసుకుంది. ఈకేసులో ఆయనకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూకోర్టు సమన్లు జారీచేసింది. విచారణ నిమిత్తం జులై 18న న్యాయస్థానం ఎదుట హాజరుకావాలని కోర్టు ఆయనను ఆదేశించింది. ఈ కేసులో నిందితుడిపై విచారణ జరిపేందుకు తగిన ఆధారాలున్నాయని న్యాయస్థానం ఈ సందర్భంగా వెల్లడించింది.



బ్రిజ్ భూషణ్‌తో పాటు సస్పెన్షన్ వేటుకు గురైన రెజ్లింగ్ సమాఖ్య అసిస్టెంట్ సెక్రటరీ వినోద్ తోమర్‌కు కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక ఆరోపణలుచేసిన రెజ్లర్లు ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈక్రమంలోనే ఆయనపై ఢిల్లీపోలీసులు కేసునమోదు చేసారు. ఆరుగురు మహిళా రెజ్లర్లతో మొదటి ఎఫ్ఐఆర్ మరో మైనర్ రెజ్లర్ తండ్రి ఫిర్యాదుతో రెండో ఎఫ్ఐఆర్ ఏప్రిల్ 28న దాఖలయింది. మైనర్‌తండ్రి పెట్టిన కేసుకు బాధితురాలి వయసుపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈ క్రమంలోనే బ్రిజ్‌భూషణ్‌పై ఛార్జిషీట్‌దాఖలుచేసిన పోలీసులు ఆనపై నమోదయిన పోక్సో కేసును తొలగించాలని కోరుతూ కోర్టులో మరో నివేదికను సమర్పించారు. ఈ పోక్సోకేసుపై ప్రస్తుతం కేసు విచారణ జరుగుతోంది. వేధింపులపై ఢిల్లీపోలీసులు రెండు ఎఫ్ఐఆర్‌లతోపాటు పది ఫిర్యాదులను నమోదుచేసారు. మహిళా రెజ్లర్లను అనుచితంగా తాకడం, వారిఛాతీపై చేయి వేయడం నడుముభాగాన్ని చేతితో తడమడం లాంటివి చేసేవారని రెజ్లర్లు ఆరోపించారు. లైంగిక ఆరోపణల నేపథ్యంలో బ్రిజ్‌భూషణ్‌ను రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షపదవి నుంచి తప్పించి సమాఖ్య వ్యవహారాలను ఆడ్‌హాక్ కమిటీ నిర్వహిస్తోంది. దీనితో సమాఖ్యకు జులై 11న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. అయితే దీనిపై గువాహతి హైకోర్టు స్టే విధించడంతో ఆ ఎన్నికలు మరోసారి నిలిచిపోయాయి.

# సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని డిఐజి ఆత్మహత్య

**కోయంబత్తూర్, జులై 7:** సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని తమిళనాడుకు చెందిన పోలీస్ ఉన్నతాధికారి ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. డిఐజి ర్యాంకుకు చెందిన ఆయన శుక్రవారం తన నివాసంలోనే ప్రాణాలు తీసుకున్నారు. ప్రాథమిక వివరాల ప్రకారం, సి.విజయ్ కుమార్ కోయంబత్తూర్ సర్కిల్‌లో డిఐజి హోదాలో పనిచేస్తున్నారు. ఆ నగరానికి చెందిన రెడ్‌ఫీల్డ్స్‌లోని క్వార్టర్స్‌లో తన కుటుంబంతో కలిసి ఆయన నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఆరు గంటల సమయంలో తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని ప్రాణాలు తీసుకున్నారని సమాచారం. తీవ్ర ఒత్తిడే ఆయన మరణానికి కారణమని తెలుస్తోంది. పోస్ట్‌మార్టం నిమిత్తం కోయంబత్తూర్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్‌కు మృతదేహాన్ని తరలించారు.

గత యేడాది చివరి నుంచి విజయ్ కుమార్ డిఐజి హోదాలో పనిచేస్తున్నారు. ఆయన 2009 బ్యాచ్‌కు చెందిన ఐపిఎస్ అధికారి. ఆయన కాంచీపురం, కడలూరు, నాగపట్టణం, తిరువూరు జిల్లాల్లో ఎస్పీగా పనిచేశారు.

# ఇకపై గస్తీకోసం పోలీస్ డ్రోన్లు

## దేశంలోనే తొలిసారిగా చెన్నైలో ప్రారంభం



**చెన్నై, జులై7:** పోలీసుల అస్త్రాల్లోకి తాజాగా అధునాతన డ్రోన్లు చేరాయి. నగరంలోని అడయార్‌లోని బెసెంట్‌నగర్ అవెన్యూలో డ్రోన్ పోలీస్ యూనిట్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఇందుకు రూ.3.6 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ తరహా ప్రయోగం దేశ పోలీసింగ్‌లోనే తొలిసారి. ఈ కేంద్రంలో తొమ్మిది అధునాతన డ్రోన్లున్నాయి. ఇవన్నీ 24 గంటలూ సేవలు అందించనున్నాయి. వాటిని ఎగరవేయడానికి, చాకచక్యంగా వినియోగించడానికి అక్కడి పోలీసులకు శిక్షణ ఇచ్చారు. డ్రోన్లు అందించే సమాచారాన్ని విశ్లేషించేందుకు ఈ కేంద్రంలో కంప్యూటర్లు, ఇతర కంట్రోల్ వ్యవస్థ సిద్ధం చేశారు. తీవ్రత ఎక్కువ ఉన్న ఘటనలు, భారీ ర్యాలీలు, ఆందోళనలు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో సేవలందించేందుకు వీలుగా ఈ యూనిట్ పనిచేస్తోంది. అన్ని సందర్భాలకు వినియోగించేవి 6 డ్రోన్లతో పాటు హెవీ లిఫ్ట్ మల్టీ రోటర్ డ్రోన్ ఒకటి, సర్వేలు నిర్వహించే లాంగ్‌రేంజ్ సర్వే వింగ్ ప్లేన్ అందుబాటులోకి వచ్చాయి. అన్ని డ్రోన్లకు కృత్రిమ మేధ సాంకేతికత జోడించారు. దీంతో డాటాను ఆటోమేటిక్‌గా పోలీసులకు పంపించే ఏర్పాట్లు ఉంటటాయి. ప్రత్యే ఉత్సవాలు, ర్యాలీలు, ఇతర ఆందోళనలు జరిగినప్పుడు అక్కడికొచ్చిన జనాలు ఎంత మందది ఉన్నారు అంచనా వేయడానికి ఈ సాంకేతికతను వాడనున్నారు. నింగిలోకి ఎగురతూనే అనుమానితుల వాహనాల నంబర్ ప్లేట్లను గుర్తించి, ఆ వివరాలను కంట్రోల్ రూమ్‌కు పంపేలా ఆటోమేటిక్ నంబర్‌ప్లేట్ రికగ్నిషన్ కెమెరాల్ని అమర్చారు.

చోరీకి గురైన వాహనాల్ని కూడా ఇవి పట్టేస్తాయి. కంట్రోల్‌రూమ్ నుంచి నిందితుల ఫొటోలల్ని సైతం ఈ డ్రోన్లకు అనుసంధానిస్తున్నారు. ఫేస్ డిటెక్షన్ సాంకేతికతతో వారిని పట్టుకునేందుకు వీలుంటుంది. నేరస్థుల్ని వెంటాడి పట్టుకోవడంలో వీటటిని వినియోగించేలా మరిన్ని ప్రయోగాలు చేస్తున్నారు. హెవీ లిఫ్ట్ డ్రోన్‌తో విపత్తుల సమయంలో బాధితుల్ని రక్షించేందుకు వీలుగా అమరికలున్నాయి. వీటటికున్న అధునాతన కెమెరాలతో బాధితుల్ని గుర్తించి అక్కడిని డ్రోన్ వెళ్లి, వారిని రక్షించేలా వీటిలో సామర్థ్యాన్ని పెంచారు. సముద్రంలో మునుగుతున్న వారి కోసం ప్రత్యేక జాకెట్లను కూడా వీటితోనే చేరవేయనున్నారు. రాత్రితి సమయాల్లో సైతం ఇవవి సేవలందించేలా ఏర్పాట్లున్నాయి.



# పెద్దవయసు సాకుగా చూపి సానుభూతి

## పవార్ మద్దతుదారులకు ఫడ్నవిస్ కౌంటర్

**ముంబయి, జులై 7:** ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ వయోభారాన్ని చూపించి ఆయన మద్దతుదారులు సానుభూతి పొందాలనిచూస్తున్నారని మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ పేర్కొన్నారు. బహుశా ఆయన వందేళ్లవరకూ జీవించే అవకాశంఉంది. ఆయన కోరుకున్నంతకాలం రాజకీయాల్లో కొనసాగవచ్చని, అయితే కొందరు ఆయన మద్దతుదారులు మాత్రం ఆయనకున్న పెద్దవయసును సాకుగా చూపించి సానుభూతి పొందాలని విఫలయత్నంచేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేతో కలిసి ఆయన మీడియాతోమాట్లాడుతూ ఎన్సీపీచీలికలపై తొలిసారి సమగ్రంగా మాట్లాడారు. మహారాష్ట్ర ఎన్సీపీలో చీలికలు రావడం, దీనితో ఆయన అన్న కొడుకు అజిత్‌పవార్ బాబాయ్‌పై తిరుగుబాటుచేసి 29 మంది ఎమ్మెల్యేనయలతోకలిసి వెళ్లి ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంలో చేరడం, ఆయనడిప్యూటి సిఎంగాను, తొమ్మిది కేబినెట్‌పదవులు కూడా దక్కించుకోగలిగారు. అలాగే ప్రఫుల్‌పటేల్‌కు కేంద్ర మంత్రి పదవిని కూడా బిజెపి హైకమాండ్ ఆశలుచూపించింది. 83 ఏళ్ల వయసులో ఇక మీరు విశ్రాంతి తీసుకోండి నాకు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యం ఉంది. ఇంకా మీకు రాజకీయాలెందుకు? అంటూ అజిత్‌పవార్ బాబాయ్‌పై చేసిన విమర్శలకు శరద్‌పవార్‌కుమార్తె ఘాటుగానే స్పందించింది.

# అనంత పద్మనాభుడి కంటే పూరీ జగన్నాథుడి వద్ద అపార సంపద


**భువనేశ్వర్, జులై7:** ఒడిశాలోని పూరీ జగన్నాథ ఆలయంలోని రత్నభాండార్ గత 45 ఏళ్లుగా చర్చ నడుస్తోన్న విషయం తెలిసిందే. గతంలో రాజులు, భక్తులు స్వామివారికి సమర్పించిన అనేక బంగారు, వజ్ర వైఢూర్యాలు, రత్నాభరణాలు ఉన్నాయని వీటి విలువ వెలకట్టలేనిదని అంచనా. చివరిసారిగా ఆలయంలోని రత్నభాండార్ 1978లో తెరిచారు. అప్పటి నుంచి ఇది మిస్టరీగానే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రత్నభాండార్ తెరిచి , ఆస్తులను లెక్కించాలని కోరుతూ జూన్ 30 ఒడిశా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు అఫిడవిట్ దాఖలు చేయాలని జగన్నాథ ఆలయ యంత్రాంగానికి జులై 5న నోటీసులు జారీ చేసింది. దీనిపై జగన్నాథ్ ఆలయ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ రంజన్ కుమార్‌దాస్ మాట్లాడుతూ హైకోర్టు నోటిసుపై స్పందన తెలియజేస్తామని అన్నారు. ఇదిలా ఉండగా జగన్నాథ ఆలయ చట్టం 1955 ప్రకారం రత్నభాండార్‌ను ప్రతి మూడేళ్లకు ఒకసారి తెరిచి సంపద లెక్కించాలి. కానీ అలా జరగడంలేదు. 1926,1978లో ఒకసారి ఖజానాను తెరిచి స్వామివారి సంపదను పరిశీలించారు. అప్పటి నుంచి గత 45 ఏళ్లుగా రత్నభాండార్ తలుపులు తెరుచుకోలేదు. కానీ అయిదేళ్ల కిందట 2018లో ఒడిశా ప్రభుత్వం రత్న భాండార్‌ను తెరవడానికి ప్రయత్నించిందది. కానసీ రత్న భాండార్ తాళాలు మూయం కావడంతో అవి ఫలించలేదు. ఈ అంశంపై మే నెలలోనే సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలన్నీ బయట పెట్టాలని డూప్లికేట్ తాళాలతో గదిని తెరవాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కాగా, జగన్నాథ ఆలయ రత్నభాండార్‌లోని 7 గదుల్లో స్వామికి సంబంధించిన విలువైన ఆభరణాలు, వజ్రవైఢూర్యాలు ఎన్నో ఉన్నాయి. శతాబ్దాలుగా అనేక మంది రాజులు, భక్తులు స్వామివారికి భక్తితో సమర్పించిన కానుకలను ఒక్కసారి లెక్కించి, తిరిగి భద్రపరచాలని 1984లో అప్పటి దేవాలయ అధికారులు భావించారు. ఇందులో భాగంగా మొదటి మూడు గదులను తెరచి సంపదను లెక్కించి, తర్వాత నాలుగో గది దగ్గరకు వచ్చేసరికా అక్కడ నుంచి సర్పాలు బుసలుకొడుతున్న శబ్దాలు వినిపించాయి. దీంతో మిగతా గదులను తెరవకుండా లెక్కింపు అసంపూర్ణంగా నిలిచిపోయింది. అయితే రత్నభండార్‌ను తెరవడంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ గదులను తెరిస్తే అరిష్టమంటూ వాదిస్తున్నారు. నాగబంధం ఉందనే కారణంతోనే 2011లో అనంతపద్మనాబుడి ఆలయం ఆరో గదిని తెరవలేదు. పద్మనాభస్వామి ఆలయం మాదిరిగా అపార సంపదలు ఇక్కడ కూడా వెలుగుచూసినా ఆశ్చర్యపడనక్కర్లేదని కొందరు అంటున్నారు.

**45 యేళ్లుగా వీడని మిస్టరీ**



# కేరళలో అరుదైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్ భయం

## సోకితే ప్రాణాంతకమే!



**తిరువనంతపురం, జులై7:** కేరళలో అరుదైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్ భయాందోళనకు గురిచేస్తోంది. ఈ వ్యాధి కారణంగా రాష్ట్రంలో ఓ 15 ఏళ్ల బాలుడు మృతిచెందాడు. దీంతో అప్రమత్తమైన ఆరోగ్య యంత్రాంగం కలుషిత నీటిలో స్నానాలు చేయద్దంటూ ప్రజలను హెచ్చరించింది. అలప్పుళ జిల్లా పనవల్లికి చెందిన 15 ఏళ్ల బాలుడు ప్రైమరి అమీబిక్ మెనింజోఎన్‌సైఫలిటిస్ అనే అరుదైన వ్యాధితో ఇటీవల మృతి చెందాడు. ఈ వ్యాధి కారణంగా గతంలో కేరళలో అయిదు మరణాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్రఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు. 2016లో అలప్పుళలో ఒకరు ఈ వ్యాధితో మృతిచెందగా 2019లో మలప్పురంలో ఒకటి. 2020లో కోజికోడ్, మలప్పురంలో రెండు, 2022లో త్రిశూల్‌లో ఒక మరణం నమోదైనట్లు తెలిపారు. ఇప్పటివరకు ఈ వ్యాధి సోకినవారంతా ప్రాణాలు కోల్పోయారని, మరణాల రేటు 100 శాతంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. కలుషిత నీటిలో స్వేచ్ఛగా సంచరించే అమీబా కారణంగా ఈ వ్యాధి సోకుతుంది. మెదడుకు ఇన్ఫెక్షన్ సోకుతుంది. అమెరికాకు చెందిన సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపిన వివరాల ప్రకారం ఈ జివి ముక్కు ద్వారా లోనికి ప్రవేశించి మెదడు వద్దకు చేరుకుంటుంది. దానిని ఆహారంగా భావించి అక్కడి కీలక ప్రాంతాలపై దాడి చేస్తుంది. తద్వారా నాడీ వ్యవస్థా దెబ్బతింటుంది. దాంతో పిఎఎమ్ సమస్య తలెత్తుతుంది. తీవ్రమైన భరించలేని తలనొప్పి ఈ ఇన్ఫెక్షన్ మొదటి లక్షణం. అనంతరం మానసిక సంతులత దెబ్బతినడం, భ్రాంతికి గురవడం తదితర అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. గతంలో దక్షిణాఫ్రికాలోనూ ఈ ఇన్ఫెక్షన్ వెలుగుచూసింది. అయితే ఇది అంటువ్యాధి కాదని వైద్యులు చెప్పడం కాస్త ఊరట కలిగించే విషయం. దీనికి ప్రభావంతమైన ఔషధం అందుబాటులో లేదు. ఇప్పటికే ఉన్న కొన్ని రకాల ఔషధాల సమ్మేళనాలతో వైద్యం చేస్తారని సిడిసి వివరించింది. ఈ నేపథ్యంలో వ్యాధి తీవ్రత దృష్ట్యా రాష్ట్ర వైద్యారోగ్యశాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. కలుషిత నీటిలో స్నానాలు చేయవద్దని హెచ్చరించారు.

# దెయ్యం చెప్పిందని భార్యను హత్యచేసి మెదడు తినేసిన శాడిస్టు భర్త

**మెక్సికోసిటీ, జులై 7:** దెయ్యం చెప్పిందని మూఢనమ్మకంతో తనభార్యను ముక్కలుగా హత్యచేయడంతో పాటు ఆమె మెదడును బయటికి తీసి తినేసిన కిరాతక భర్త ఉదంతాన్ని మెక్సికో పోలీసులు గుర్తించి అరెస్టుచేసారు. ఇదంతా ఒక మాజీ ప్రేయసి ప్రియుడిమధ్య జరిగిన వివాదానికి కారణంగాజరిగినట్లు పోలీసులు గుర్తించారు. భార్య శరీరాన్ని ముక్కలుచేయడంతోపాటు ఆమె మెదడును తొలగించి ఆర్తిగా భోజనంచేసినట్లు తినేశాడు. నిందితుడు డ్రగ్స్, మద్యపానానికి అలవాటు పడటంతో ఈ ఘాతుకానికి తెగబడినట్లుచెపుతున్నారు. ముక్కలుగాచేసి బాధితురాలి మృతదేహం భాగాలుపడేసిన ప్రాంతాలను గుర్తించిన పోలీసులు వాటిని వెలికితీసి నిందితుడిని ప్రశ్నిస్తే దెయ్యం చెప్పిందని భార్యను హత్యచేసి మెదడును తినేసానని స్వయంగా ఒప్పుకోవడం నిందితుడి మానసిక స్థితికి పరాకాష్ట అని చెప్పాలి. మెక్సికో నగరంలోని ప్యూబ్లా నగరంలో నివసించే 32 ఏళ్ల అల్వారోను నిందితుడిగా తేల్చినపోలీసులు విచారణలో నిందితుడు నేరం అంగీకరించినట్లు తెలిపాడు. 38 ఏళ్ల మరియా మైంట్ సెరాట్ అని మాస్ మోంటియెల్‌కు పెళ్లియి ఏడాదికూడా కాలేదని కుటుంబసభ్యులు వెల్లడించారు. అయితే మారియాకు అప్పటికే పెళ్లయి ఐదుగురు పిల్లలు న్నట్లు తెలిపారు. 23 ఏళ్లనుంచి 12ఏళ్లమధ్యవయసు పిల్లలు న్నట్లు వెల్లడించారు. అల్వారో మళ్లీ వివాహంచేసున్నట్లు తెలిపారు. హత్యచేసిన సమయంలో అల్వారో డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. శాంటా మ్యుర్టే అనే దెయ్యం ఆదేశాలమేరకు తనభార్య మరియాను హత్య చేసానన్నాడు. హత్యతర్వాత ఆమె శరీరాన్ని ముక్కఉచేసి అనంతరం మరియా మెదడును తీసి తిన్నట్లు చెప్పాడు. ఆతర్వాత శరీరభాగాలను సంచుల్లోనింపి తన ఇంటి వెనుక ఉన్న అటవీప్రాంతంలోని లోయలో పడేసినట్లు పోలీసులకు వివరించాడు. అయితే భార్యనుచంపిన విషయాన్ని ఆమె కుమార్తెల్లో ఒకరికిఫోన్‌చేసి చెప్పానని మరియా తల్లి మరియా లీసియా మోనిటెల్ సెర్రాన్ వెల్లడించారు. మరియాను చంపి ప్లాస్టిక్‌సంచుల్లోనింపి ఉంచానని, వచ్చి తీసుకెళ్లాలని తనకు చెప్పాడని ఆమె పోలీసులకు తెలిపింది. కిరాతకంగా సుత్తి కొడవలిలోహత్యచేసాడని మరియా తల్లి ఆరోపించారు. మరియా సంతానంలో ఇద్దరుచిన్నపిల్లలు మాత్రమే తమతో ఉంటారని, మిగిలినవారు వేరుగా ఉంటా రన్నాడు. కుమార్తెలు స్నానంచేస్తుండగా చాటుగా చూసే వాడని, అసభ్యంగా ప్రవర్తించేవాడని తెలిపారు. తన కుమార్తెకు ఇవన్నీ తెలిసి అల్వారోను దూరంపెట్టిందన్నారు. అల్వారో ఒక బిల్డర్ అని ఆతడు మద్యం డ్రగ్స్‌కు బానిసయి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలిపారు. అల్వారో దెయ్యానికి సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాల్లో పెట్టేవాడని పోలీసులు గుర్తించారు.

# పోర్న్‌సైట్‌లపై త్రిపుర అసెంబ్లీలో రగడ


**అగర్తల,జులై 7:** మానవ హారాలు తోపులాటలు, బల్లలమీదకు ఎక్కడం వంటిచేష్టలు నినాదాలతో శుక్రవారం త్రిపుర అసెంబ్లీ దద్దరిల్లింది. విపక్షనేతలు వ్యవహరించిన తీరుతో రసాభాసగా మారిపోయింది. సభా కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. దాంతో స్పీకర్ ఒకరోజుపాటు ఐదుగురుసభ్యులను సస్పెండ్‌చేసారు. గతంలో సభలో బిజెపి ఎమ్మెల్యే ఒకరు అశ్లీల దృశ్యాలుచూస్తూ పట్టుబడిన ఘటనే తాజాపరిస్థితిక ఆమూలం అయింది. ఈ ఏడాదిమార్చిలో బిజెపి ఎమ్మెల్యే జాదవ్‌లాల్‌నాథ్ అసెంబ్లీలో అశ్లీల దృశ్యాలుచూస్తూ అడ్డంగా దొరికిపోయారు. రాష్ట్ర బడ్జెట్‌గురించి చర్చిస్తుంటే ఆయన మాత్రం అభనయంతర విడియోలు వీక్షించారు. ఆయన వెనక కూర్చున్న వ్యక్తి ఒకరు ఈ తీరును చిత్రీకరించారు. దాంతో ఆయన వ్యవహారం వైరల్ అవడమే కాకుండా తీవ్ర విమర్శలకు దారితీసింది. తాజాగా బడ్జెట్ సెషన్ ప్రారంభం కాగానే కాంగ్రెస్, త్రిపామోథాపార్టీకి చెందిన ఎమ్మెల్యేలు జాదవ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. మరికొంతమంది సభను గంగాజలం చల్లి శుద్ధిచేసేప్రయత్నంచేసారు. అలాగే ఆ విడియోలపై చర్చించాలంటూ ప్రతిపక్షనేత అనిమేష్ దేబ్‌వర్మ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టగా స్పీకర్ దానిని తిరస్కరించారు. ఇవన్నీ కలిసి సభలో తీవ్ర నిరసనలకు కారణం అయ్యాయి. దాంతో విపక్ష ఎమ్మెల్యేలు వెల్‌లోకి దూసుకురావడం మానవ హారాలుగా ఏర్పడటం బల్లలపైల నడవడం వంటి చర్యలకు పాల్పడ్డారు. ఈ క్రమంలోనే స్పీకర్ ఐదుగురు ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు వేసారు. ఈ చర్యను నిరసిస్తూ జాదవ్‌పై చర్యలు తీసుకోవాలంటూ ప్రతిపక్ష పార్టీ సభ్యులంతా సభననుంచి వాకౌట్‌చేసారు. కొద్దిగంటల తర్వాత ఐదుగురుసభ్యులపై తీసుకున్న క్రమశిక్షణా చర్యలను స్పీకర్ ఎత్తివేసారు. ఇదిలా ఉంటే తనపై వచ్చిన ఆరోపణలకు జాదవ్ గతంలో వివరణ ఇచ్చారు. సభలో ఉండగా మొదట తనకు ఫోన్‌కాల్ వచ్చిందని ఆ తర్వాత దానంతట అదే పోర్న్‌సైట్ ఓపెన్ అయిందన్నారు. ఆ దృశ్యాలను గుర్తించిన వెంటనే ఆ సైట్‌నుమూసివేసానని యాదవ్ చెప్పుకొచ్చారు.



# పరువునష్టం కేసులో రాహుల్‌కు చుక్కెదురు

## స్టే పిటిషన్‌ను కొట్టివేసిన గుజరాత్ హైకోర్టు

**గాంధీనగర్, జులై 7:** మోడీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎదురుదెబ్బ తగిలింది. తనకు విధించిన రెండేళ్ల శిక్షను నిలిపివేయాలంటూ వేసిన స్టే పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు కొట్టేసింది. ఈ కేసులో సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును ఉన్నత న్యాయస్థాయం సమర్థించింది. రాహుల్ ఇప్పటికే దేశవ్యాప్తంగా 10 కేసులను ఎదుర్కొంటున్నారు. ఇక ఈ కేసులో ఆయనకు కిందికోర్టు శిక్ష విధించడం సరైనదే. న్యాయపరమైనదే. ఈ శిక్షను నిలిపివేసేందుకు ఎలాంటి కారణాలు కనిపించట్లేదు. అందుకే పిటిషనర్ అభ్యర్థనను కొట్టివేస్తున్నాం అని జస్టిస్ హేమంత్ ప్రచక్ తీర్పు వెలువరించారు. జైలు శిక్షపై స్టే ఇవ్వకపోవడంతో రాహుల్‌పై అనర్హత వేటు కొనసాగుతుంది. వచ్చే యేడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గుజరాత్ హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బే. అయితే ఈకేసులో రాహుల్ ఇప్పుడే జైలుకు వెళ్లే అవకాశం లేన్నట్లు తెలుస్తోంది. శిక్ష అమలును హోల్డ్ చేస్తూ గతంలో న్యాయస్థానం ఆయనకు కాస్త ఊరటనిచ్చింది. కాగా గుజరాత్ హైకోర్టు తీర్పుపై రాహుల్ గాంధీ సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. దొంగలందరికీ మోడీ అనే ఇంటిపేరే ఎందుకు ఉంటుందో? అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే.



## జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోండి



ఇచ్ఛాపురం, జూలై 7, ప్రభాతవార్త

జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య అన్నారు. 16, 17 వార్డుల సచివాలయం పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ నెల 14న సురక్ష కార్యక్రమం ఉంటున్న నేపథ్యంలో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ టెంక లక్ష్మి, కమిషనర్ ఎన్.రమేష్, ప్రచార సిబ్బంది, వాలంటీర్లు, ఆర్‌పిలు పాల్గొన్నారు. మున్సి పాలిటీ పరిధిలో 7, 8 వార్డుల జగనన్న సురక్ష కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, కమిషనర్ ఎన్.రమేష్, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, కౌన్సిలర్లు మధుమూర్తి, బచ్చు జగన్ కోఆప్షన్ సభ్యులు సాలిన ఢిల్లీ, మాజీ కౌన్సిలర్ నీలాపు ఢిల్లీ, తదితరులు పాల్గొన్నారు.

## అంధురాలి మృతదేహానికి కౌన్సిలర్ సేవలు



ఇచ్ఛాపురం, జూలై 7, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 23వ వార్డు రేకుల కాలనీలో సుమిత్ర అనే మహిళ ఇంటిలో అంధురాలు నివసిస్తుంది. అనారోగ్యంతో మృతి చెందింది. కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్ తన సొంత ఖర్చులతో దహన సంస్కారాలు నిర్వహించారు.

## ఘనంగా బీజేపీ నేత ఎన్ఇఆర్ జన్మదిన వేడుకలు



రణస్థలం, జూలై 7, ప్రభాతవార్త

బీజేపీ నేత, ఎచ్చెర్ల ఇన్‌చార్జ్ నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) జన్మదిన వేడుకలు తన స్వగ్రామమైన బంటుపల్లి పంచాయతీలోని నడుకుదిటిపాలెం గ్రామంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో ఈవేడుకల్లో పాల్గొని ఎన్ఇఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యుల, ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ సిబ్బంది, విద్యార్థులు ఎన్ఇఆర్‌తో కేకును కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

## రణస్థలం తహశీల్దార్ కార్యాలయానికి కంప్యూటర్ పరికరాల వితరణ



రణస్థలం, జూలై 7, ప్రభాతవార్త

రణస్థలం తహసీల్దార్ కార్యాలయానికి శ్రేయాస్ పరిశ్రమ యాజమాన్యం సుమారు రూ.10లక్షలు విలువైన కంప్యూటర్లు, కార్యాలయానికి అవసరమైన ఫర్నీచర్, వర్క్‌స్టేషన్లు, ఇన్వర్టర్, ఆర్ఓ వాటర్ సిస్టమ్ పరికరాలను శుక్రవారం అందజేసిందని తహసీల్దార్ ఎమ్ కిరణ్‌కుమార్ తెలిపారు. సామాజిక కార్పోరేట్ బాధ్యతలో భాగంగా తహసీల్దార్ కార్యాలయానికి శ్రేయాస్ పరిశ్రమ యాజమాన్య ప్రతినిధి గోపాలకృష్ణారెడ్డి పరికరాలను అందజేశారు. ఈకార్యక్రమంలో అరబిందో ఫార్మా ప్రతినిధి కె కమలాకర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయం అభివృద్ధికి రూ.10వేలు వితరణ చేసిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నేతాజీ



పలాస, జూలై 7, ప్రభాతవార్త

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 10వ వార్డు కొత్తపారసంబలో వెలసియున్న ముత్యాల పోలమ్మ పురాతన గ్రామదేవత ఆలయం అభివృద్ధికి పలాస ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నేతాజీ రూ.10వేలు అందించారు. శుక్రవారం ఆలయం నిర్మాణ పనులను పరిశీలన అనంతరం ఆలయం అభివృద్ధికి తన వంతు 10వేలు వితరణ అందించానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు సస్యశ్యామలంగా వుండాలి అంటే పురాతన గ్రామదేవత ఆలయాలు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. మిత్రుడు వార్డు కౌన్సిలర్ ప్రతినిధి సర్వాన రవి గ్రామంలో అమ్మవారం ఆలయం పనులను డబ్బులు లేక అసంపూర్తిగాఉండి పోయిందని సహకారం అందించామని తెలిపారు. ఆలయ నిర్మాణ పనులకు దాతలు తమ వంతు సహకారం అందించి ఆలయం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయం అభివృద్ధి కమిటీ సభ్యులు,30వ వార్డు గృహసారథి ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



పలాస, జూలై 7, ప్రభాతవార్త

హైదరాబాద్ నుంచి ఒడిశాలో గల కోణార్క్ సందర్శనకు వెళ్లి తిరిగి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో శ్రీకాకుళం జిల్లా పలాస మండలం రామకృష్ణాపురం గ్రామ సమీప జాతీయ రహదారిపై ఉదయాన్నే కారు కల్వర్టును ఢీకొట్టి గౌరుశెట్టి రజిత (59) అనే వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందగా కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతదేహాన్ని హైవే అంబులెన్స్ సిబ్బంది పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వా సుపత్రికి తరలించగా క్షతగాత్రులకు చికిత్స అందించారు. డ్రైవర్ నిద్రమత్తు వలనే ప్రమాదం చోటు చేసుకున్నట్లు చెబుతున్న కాశీబుగ్గ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన చేస్తాం



పలాస, జూలై 7, ప్రభాతవార్త

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 10వ వార్డు కొత్తపారసంబ గ్రామంలో దశాబ్దాలుగా నెలకొన్న సమస్యలు పరిష్కరించకుంటే మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలపున్నామని అందుకు వార్డు కౌన్సిలర్‌గా సహకారం అందించాలని పలువురు వార్డు కన్వీనర్ ఎస్.రవిని కోరారు. శుక్రవారం గ్రామంలో పర్యటించిన అతనికి గ్రామంలో పాఠశాల నుంచి ముత్యాలు పోలమ్మ ఆలయం వరకు రమదారి ఏర్పాటు చేయాలని దళిత వీధికి వెళ్లే కాలువపై ప్లేట్లు వేయకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నామని, విద్యుత్ పోల్స్, పెద్దవీధిలో రమదారుల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లినా పరిష్కారం లభించలేదని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ రవి మాట్లాడుతూ గ్రామంలో అనేక ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలు మంత్రి అప్పలరాజు, చైర్మన్ గిరిబాబు సహకారంతో పరిష్కరించుకోగలిగామన్నారు. ఇటీవల వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వార్డు అభివృద్ధికి 10లక్షలు కేటాయించారనిఆ నిధులతో గ్రామంలో ఉన్న పాఠశాల నుంచి ముత్యాలు పోలమ్మ గుడి వరకు సిసి రహదారి ఏర్పాటు చేయనున్నామని వివరించారు. కార్యక్రమంలో పలాస ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నేతాజీ, వాలంటీర్ పురుషోత్తం, గృహసారథి ప్రసాద్, గ్రామస్తులు, కామేష్, భాస్కర్, ఆశీర్వాదం, కామేష్, షన్ముఖరావు, రామారావు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యా సంస్థ స్థల పరిశీలనతో జెడ్పీ చైర్‌పర్సన్



సోంపేట, జూలై 7, ప్రభాతవార్త

మండలం బారువ మేజర్‌పంచాయతీలో సాంకేతిక విద్యా సంస్థ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఉత్తర్వులు మేరకు బారువ డిగ్రీ కళాశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన కళాశాల భవనంను జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ పరిశీలించారు. సాంకేతిక విద్యాసంస్థ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తూ కళాశాల నిర్మాణం కోసం మండలస్థాయి అధికారులతో చర్చించి సంబంధిత నివేదికను ప్రభుత్వంనకు పంపుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్‌తో పాటు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటిసి తడక యశోద, ఆర్‌జెడి జె.సత్యన్నారాయణమూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్లు సర్వలింగేశ్వరరావు, కరుణాకర్ జోష్‌తో పాటుగా పలువురు అధికారులు, సర్పంచ్ రజిని, భువనేశ్వర్ పాణిగ్రాహి, ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజల హక్కు : రాష్ట్ర మంత్రి డా.సీదిరి



పలాస, జూలై 7, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలకు ఆర్థిక, సామాజిక అసమానతలు లేకుండా చేయడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్య శాఖమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలం బొడ్డపాడు సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో పీడిత ప్రజల హక్కుల కోసం ఎన్నో దశాబ్దాలుగా పోరాటాలు జరిగాయని అన్నారు. కాని నేడు జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రజల హక్కుగా పొందాల్సిన ప్రతి ఒక్కటి ప్రజలకు చేరువయ్యేలా చేశారని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ సంక్షేమం పొందడం వారి హక్కు వాటిని ప్రభుత్వాల దగ్గర ప్రజలు యాచించకూడదని జగనన్న అనుకున్నారు కాబట్టే మీ ఇంటి ముందుకు సంక్షేమ పథకాలు వచ్చేలా చేశారని తెలిపారు. ఇంకా ప్రభుత్వ పథకాలు ఎవరికైనా అందకపోతే వాటిని సరి చేసి పథకాలు అందించాలనేది జగనన్న ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరితో పాటు పలాస మండల ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, పలాస మండల ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, స్థానిక సర్పంచ్ తామాడ మదన్, పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు, ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్, మండల అభివృద్ధి అధికారి ఎన్.రమేష్‌నాయుడు, తహశీల్దార్ ఎల్.మధుసూదనరావుతో పాటు పలువురు నాయకులు, ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్నతోనే పేదల ఆర్థికాభివృద్ధి : తిలక్



నందిగాం, జూలై 7, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే పేదల ఆర్థికాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. శుక్రవారం కొత్తఅగ్రహారం గ్రామంలో సర్పంచ్ కింతల శేషగిరి అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తిలక్ పాల్గొని మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాతే అన్ని వర్గాల సంక్షేమంతో పాటు నిరుపేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. తెలుగుదేశం హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులు, కార్యకర్తలు ప్రజల సొమ్మును దోచుకున్నారని ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ పథకాలన్నీ మహిళల పేరిట పేద ప్రజలకు నేరుగా అందజేసి పేదలకు అండగా నిలవడం జరుగుతుందని అన్నారు. నందిగాం ఎంపీపీ నడుపూఐరు శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి ధ్యేయమని, గ్రామాల్లో ఉన్న కొద్దిపాటి సమస్యలు పరిష్కరించాలన్న లక్ష్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు ధృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ భాగ్యలక్ష్మి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావుయాదవ్, సర్పంచ్‌లు కూన శాంతారావు, బొమ్మాళి గున్నయ్య, మడపాల సంజీవరావు, కవిటి ఎర్రన్న, వ్యవసాయశాఖ అధికారి శ్రీకాంత్‌వర్మ, పలువురు మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి



ఆముదాలవలస, జూలై 7, ప్రభాతవార్త

సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక అక్షరాస్యత సిఎఫ్ఎల్ కోఆర్డినేటర్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్నూ) అన్నారు. సరుబుజ్జిలి మండలంలోని పెద్దవెంకటాపురం గ్రామంలో ఆర్‌బిఐ పథకంలో భాగంగా యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సంస్థ కార్యక్రమంలో భాగంగా ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఫలానా బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామంటూ ఎవరైనా ఫోన్ చేసి అకౌంట్ వివరాలు అడిగితే సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోను అటువంటి వారికి ఇవ్వవద్దని సూచించారు. అలాగే ఎటిఎంలో అపరిచితులకు డబ్బులు విత్‌డ్రా చేయమని కార్డును ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ పని ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలనాయుడు, వార్డు వలంటీర్ రత్నకుమారి పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ప్రజలకు రక్ష



ఆముదలవలస, జూలై 7, ప్రభాతవార్త

జగనన్న సురక్ష వలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి అన్నారు. మండలంలో దూసి గ్రామ సచివాలయంలో శుక్రవారం జగనన్న సురక్షకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ధృవీకరణపత్రం కావాలన్నా క్షణాల్లో గ్రామ సచివాలయాల ద్వారా అందించే కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రభుత్వం ద్వారా 11 రకాల సేవలను ఉచితంగా అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలను ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జెడ్పీటిసి బెండి గోవిందరావు, సర్పంచ్ చిగురుపల్లి దశరధ, మండల ప్రత్యేకాధికారి కాళేశ్వరరావు, ఎంపిడిఓ ఎస్.వాసుదేవరావు, తహశీల్దార్ గణపతి పంచాయతీ కార్యదర్శి ఎం.ప్రసన్నలక్ష్మి, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## గ్లో సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందజేత



మందస, జూలై 7, ప్రభాతవార్త

మండలం సొండిపూడి గ్రామానికి చెందిన విభిన్న ప్రతిభావంతుడైన మల్లారెడ్డి భాస్కరరావు అస్తమాతో బాధపడుతున్న విషయం తెలుసుకుని గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ (గ్లో) ద్వారా రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతు శిరీష ద్వారా అందజేశారు. ఇప్పటికే అంబులెన్స్ ద్వారా నియోజకవర్గంలో అందజేస్తున్న విషయం తెల్సిందే. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, కోనారి సింహాద్రి, కొవ్వూరు సురేష్, నారాయణ, టంకాల రవిశంకర్ పాల్గొన్నారు.

## ప్రస్తుత పరిస్థితుల్లో భూసారం పెంచాల్సిన బాధ్యత ప్రతి రైతుకు ఉంది



కొత్తూరు, జూలై 7, ప్రభాతవార్త


మండలం కర్లమ్మ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ శిక్షకులు సవర సూర్య నారాయణ ఆధ్వర్యంలో 200 లీటర్ల ద్రవ జీవామృతం తయారు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్రవ జీవామృతం వలన ఉపయోగాలు గూర్చి రైతులకు వివరించారు. భూమిలో అధిక రసాయనిక ఎరువులు వాడటం వలన భూమిలో పోషకాలు సూక్ష్మజీవులు నశించిపోయాయని మళ్లీ భూమిలో సూక్ష్మ జీవులు పోషకాలు వృద్ధి చెందాలంటే తప్పనిసరిగా భూమికి ద్రవ జీవామృతం అందించడం వలన సూక్ష్మ జీవులు మళ్లీ వృద్ధి చెందుతాయని అందుకే రైతు ప్రస్తుత కాలంలో వ్యవసాయం చేసే ప్రతి రైతు పంట కాలంలో సుమారుగా నాలు నుంచి ఐదుసార్లు 200 లీటర్ల చొప్పున ఒక ఎకరా భూమికి అందించడం వలన భూమిలో సూక్ష్మజీవులు మళ్లీ వృద్ధి చెంది పూర్వస్థితికి వస్తుందని దీని వలన అధిక దిగుబడులు పెరుగుతాయని రైతులకు అవగాహన కల్పిస్తూ తయారీ విధానంను తెలిపారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ, ఐసి ఆర్కో పి.కోటేశ్వరి, చిన్నమ్మి, మహిళా రైతులు పాల్గొన్నారు.

## ఆర్‌హెచ్‌పురంలో డిఎల్‌పిఓ విచారణ




సంతబొమ్మాళి, జూలై 7, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం ఆర్‌హెచ్‌పురం పంచాయతీలో నిధులు దుర్వినియోగంపై గురువారం టెక్కలి డిఎల్‌పిఓ ఐవిరమణమూర్తి విచారణ జరిపారు. సర్పంచ్ ఎన్ని మన్మధరావు నిధులు దుర్వినియోగం చేశారని, ప్రభుత్వ స్థలంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరిపారని అదే గ్రామానికి చెందిన లోళ్ల శ్రీనివాసరావు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ విచారణ చేపట్టారు. గతంలో కూడా ఈ పంచాయతీలో డిఎల్‌పిఓ విచారణ జరిపినప్పటికి నిధులు వినియోగంకు సంబంధించిన రికార్డులు అప్పట్లో కార్య దర్శి అందించలేకపోయారు. ఈ మేరకు మళ్లీ విచారణ చేశారు. ముం దుగా గ్రామ సచివాలయంలో సర్పంచ్ ఫిర్యాదుదారుడు శ్రీనివాసరావు, అప్పటి కార్యదర్శులు శ్రీలత, సింహా చలం, విఆర్వో సర్వేయర్‌ల నుంచి ఫిర్యాదులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్పంచ్, ఫిర్యాదుదారుడు అందించిన వివరాలు మేరకు క్షేత్రస్థాయిలో వెళ్లి స్వయంగా పరిశీలన చేశారు. సిమెంట్ రోడ్డుపై గ్రావెల్ రోడ్డు, కాలువలు లేని చోట మురికి కాలువలు పరిశుభ్రత చేసినట్టు నిధులు డ్రా చేసినట్టు తదితర విషయాలు పరిశీలించి గ్రామస్తులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్రమ గ్రావెల్ తవ్వకాలపై వచ్చిన ఫిర్యాదుపై కూడా ఆ స్థలానికి డియల్‌పిఓ వెళ్లి స్వయంగా పరిశీలించారు. ఈ విచారణలో భాగంగా శ్రీనివాసరావు వంశధార కాలువపై ఇంటి నిర్మాణం జరిపాడని సర్పంచ్ చేసిన ఆరోపణపై డిఎల్‌పిఓ స్వయంగా పరిశీలించారు. ఈ పంచాయతీలో జరిగిన పనులు, నిధులు వినియోగం సంబంధించిన రికార్డులు మరోమారు పరిశీలించి నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి అందిస్తామని డిఎల్‌పిఓ తెలిపారు. విచారణలో ఈఓపిఆర్‌డి శశిభూషణరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి పేద విద్యార్థిని ఆదోకోవాలని అమ్మఒడి



కంచిలి, జూలై 7, ప్రభాతవార్త

ప్రతి పేద విద్యార్థికి ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమ్మ ఒడి అందిస్తున్నారని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీపీఎస్ పాఠశాల లో జగనన్న అమ్మఒడి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అమ్మఒడి కార్యక్రమం ఎంతో మంచి కార్యక్రమని ప్రతి పేద విద్యార్థికి జగనన్న అంది స్తున్న డబ్బులు అన్ని రకాలుగా ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు పాల్గొన్నారు.

**నర్తుకు సన్మానం....**

ఎమ్మెల్సీ అభ్యర్థికి ఎన్నికైన నర్తు రామారావుకు ఎంపిపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బంది, ప్రజాప్రతినిదులు దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

శ్రీకాకుళం వార్త 25



## అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష : జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి



సంతబొమ్మాళి, జూలై 7, ప్రభాతవార్త

అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష ప్రభుత్వం నిర్వహిస్తుందని జెడ్పీటిసి పాల వసంతరెడ్డి అన్నారు. మండలంలో భావనపాడు, మర్రిపాడు గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాట్లాడుతూ అర్హత ఉన్నా ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న వారిని గుర్తించి సంక్షేమపథకాలను అందించేందుకు జగనన్న ఎంతో ఉపయోగపడుతున్నారు. అలాగే ఎటువంటి ఫీజులు వసూలు చేయకుండానే ప్రజలకు కావల్సిన సర్టిఫికేట్లు అందిస్తున్నామన్నారు. ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా ఇంటింటిని జల్లెడ పట్టి అవసరాలను గుర్తించి వాటిని తీర్చడం జగనన్న లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రజా ప్రతినిదులు, అధికారులు ధృవపత్రాలు అందించారు. సర్పంచ్‌లు బుద్దా మోహన్‌రెడ్డి, అట్టాడ కల్పన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్),ఫిషరీస్ డిడి పివి శ్రీనివాసరావు, ఎంపిడిఓ ప్రేమలీల, తహశీల్దార్ చలమయ్య, ఎంపీటీసీలు,సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో నాన్ కమ్యూనికేబుల్ (సాంక్రమణేతర) వ్యాధుల పెరుగుదల

సరుబుజ్జిలి, జూలై 7, ప్రభాతవార్త

భారతదేశంలో మధుమేహం, రక్తపోటు, ఉబకాయం మరియు డైస్లిపిడెమియా వంటి నాన్-కమ్యూనికేబుల్ వ్యాధుల (ఎన్‌సీడీలు) భారం అధికంగా ఉందని ఆహార రంగ నిపుణులు వెల్లడించారు. 31 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని పట్టణ ప్రాంతాల్లో 20 ఏళ్ల పైబడిన 33,537 మంది గ్రామీణ ప్రాంతాల్లో 79,506 మంది నుంచి చేసిన జనాబా ఆధారిత సర్వేలో ఈ అంశాలు కనుగొన్నారన్నారు. అన్ని జీవక్రియ ఎన్‌సిడిలు పట్టణ ప్రాంతాల్లో సర్వసాధారణమైనప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో గతంలో నివేదించిన దాని కంటే ఎక్కువస్థాయిలో ఉన్నాయని కూడా ఈ అధ్యయనం వెల్లడిస్తుందన్నారు.

## అర్హులకు మరింత లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష



కోటబొమ్మాళి, జూలై 7, ప్రభాతవార్త

అర్హులకు మరింత లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష కార్యక్రమని టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. శుక్రవారం మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయాల ద్వారా సమస్యలు పరిష్కారమవుతున్నప్పటికి పేద, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు, వివిధ రకాల ధృవపత్రాలు అందని వారికి మరింత మంచిని చేయాలనే లక్ష్యంతో సమస్యలు చెప్పుకోలేని వారు ఇంకా ఉన్నారని గ్రహించి ప్రజలకు మరింత చేరువ చేయాలనే ధ్యేయంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గురువెల్లి కేశవరావు, ఎంపీటీసీ ప్రతినిధి బగాది దివాకర్, ఎంపీటీసీ పూజారి సత్యం, చిట్టివలస సర ్పంచ్ సంపతిరావువెంకటరమణమూర్తి, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, తహశీల్దార్ జామి ఈశ్వరమ్మ, కార్యదర్శి బి.నరేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకున్న బోయిన



కోటబొమ్మాళి, జూలై 7, ప్రభాతవార్త

మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును కోటబొమ్మాళి టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు బోయిన రమేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. మండల మరియు నియోజకవర్గం విషయాలను వివరించారు.

## ప్రమాదానికి గురైన యువకునికి రూ.10వేలు ఆర్థిక సాయం



కోటబొమ్మాళి, జూలై 7, ప్రభాతవార్త

కోటబొమ్మాళికి చెందిన ఆర్.వేణు కొన్ని రోజుల క్రితం పనికి వెళ్లేటప్పుడు ప్రమాదానికి గురై కాలు చేయి కాలర్‌బోన్, నరాలు తెగడం వలన కాళ్ల చేతులు కదలిక కోల్పోయాడని విషయం తెలుసుకున్న సంతబొమ్మాళి మండలం బడే కుప్పన్నపేట కార్యస్థానంగాపని చేస్తున్న స్పందన పౌండేషన్ సభ్యులు పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఆరోగ్యశ్రీ కింద అర్హత గల ఆపరేషన్ అయినా రెండవ ఆపరేషన్ మందుల ఖర్చులకు డబ్బులు లేకపోవడంతో తక్షణ సహాయం కింద ఆ మొత్తాన్ని వారు అందజేశారు. భవిష్యత్తులు ఆపరేషన్‌కు సహాయ పడతామని ధైర్యం నిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షన్ముఖరావు, గోపాలకృష్ణ, సిమ్మన్న పల్గుణరెడ్డి, శివారెడ్డి, రాజు, ప్రజలు ఉన్నారు.

## లంచమిస్తేనే బిల్లులు

### జగనన్న సురక్ష సమావేశంలో అధికారులను నిలదీసిన జలంత్రకోట మహిళలు



కంచిలి, జూలై 7, ప్రభాతవార్త

కంచిలి మండలం జలంత్రకోట పంచాయతీలో హౌసింగ్ బిల్లులు కావాలంటే ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు లంచం ఇవ్వడం తప్పదని జగనన్న సురక్ష కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు అధికారులను నిలదీశారు. స్థానిక సచివాలయంలో పని చేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ వసంత్ ఒక్కో బిల్లుకు 5వేలు చొప్పున లంచాలు ఇవ్వాల్సిందేనని చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఇంజనీర్ అసిస్టెంట్ చేస్తున్న అక్రమాలపై నిలదీశారు. తమ పంచాయతీ పరిధిలో ఏ ఇంటికి బిల్లు చేయాలన్నా బిల్లు వచ్చిన తర్వాత తీసుకోవాలన్నా ఇంజనీర్ అసిస్టెంట్‌కు లంచం ఇవ్వనిదే పని కావడం లేదని స్థానిక వైకాపా నాయకులతోపాటు మహిళలు అధికారులకు చెప్పారు. అనంతరం జగన్‌సురక్ష కార్యక్రమంలోఎంపీపీ దేవదాసురెడ్డి మాట్లాడుతూ తమ దృష్టికి ఇంత వరకు రాలేదని విచారణ జరిపి తగుచర్యలు తీసుకుంటామని చెప్పడంతో గొడవ సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైస్ ఎంపీపీ ప్రతినిధి పిసి పండా, మాజీ సర్పంచ్ రమేష్ గౌడ పాల్గొన్నారు.

## కార్మికుల కష్టసుఖాలను గూర్చి ఆలోచించి కేవలం 12 రోజులు బంద్

పలాస, జూలై 7, ప్రభాతవార్త



కార్మికుల కష్టసుఖాలను గూర్చి ఆలోచించి కేవలం 12 రోజుల బంద్‌కు మాత్రమే మేము అంగీకారం తెలిపామని దీనిని చిలువులు, పలువులుగా అల్లి నెల రోజుల బంద్ అంటూ చేస్తున్న దుష్ప్రచారం సరైంది కాదని పలాస క్యాజ్యూ లేబర్ యూనియన్ కార్యదర్శి బొమ్మిడి తాతయ్య ఖండించారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశం నిర్వహించారు. పలాసలో జీడి పరిశ్రమలు బంద్ జరుగుతున్న నేపథ్యంలో పలాస క్యాషూ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్, పలాస క్యాషూ లేబర్ యూనియన్ కలిసి చేసుకున్న ఒప్పందం ఏమిటో తెలుపుటకు పలాస క్యాషూ లేబర్ యూనియన్ శుక్రవారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. కార్యదర్శి బొమ్మాళి తాతయ్య,గౌరవ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తిలు మాట్లాడుతూ కార్మికుల కష్టసుఖాలను గూర్చి ఆలోచించాల్సిన అవసరం యజమాన్యానికి ఉందని, ఇరు యూనియన్ల ఒప్పందం ప్రకారం జూలై 19వ తేదీ క్యాషూ ఫ్యాక్టరీలు తెరుచుకోవాలని లేనిపక్షంలో భవిష్యత్తు ప్రణాళిక ఆలోచిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు దోనెరు భీమారావు, కార్యవర్గ సభ్యులు, సంఘ నేతలు, సభ్యులు పాల్గొన్నారు.

08-07Pg10exHMNWJQEK:Layout 1 7/8/23 12:37 AM Page 1



# వన్డేప్రపంచకప్‌లో ఎక్కడైనా ఆడేందుకు మేం సిద్ధమే!



## పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్

**కరాచి:** భారత్ వేదికగాజరిగే వన్డేప్రపంచకప్‌లో ఎక్కడైనా ఆడేందుకు సిద్ధమేనని పాకిస్థాన్‌క్రికెట్‌జట్టు కెప్టెన్ బాబర్ ఆజమ్ వెల్లడించాడు. అక్టోబరు ఐదునుంచి వరల్డ్‌కప్‌ప్రారంభం కానుంది. భారత్‌లోని కొన్ని మైదానాల్లోఆడేందుకు పాకిస్థాన్ తొలుత అంగీకరించలేదని, వేదికలను మార్చాలని డిమాండ్‌చేసినట్లు వార్తలొచ్చాయి ఈక్రమంలో పాక్ కెప్టెన్‌ప్రకటనతో ఆ విషయంలో స్పష్టత వచ్చేసింది. భారత్ వేదికగా ఇరుదేశాలు తలపడనున్న క్రమంలో అభిమానుల్లో మరింత ఆసక్తి నెలకొంది. మెగా టోర్నీలో పాల్గొనేందుకు అనుమతించాలని ఇప్పటికే పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు తమ దేశప్రధానికి లేఖరాసింది. మేంప్రపంచకప్ ఆడేందుకు వెళుతున్నాం. అంతేకాని కేవలం భారత్‌తోనే ఆడేందుకు కాదు. కేవలం ఒక్కమ్యాచ్‌మీద, ఒక్క టీమ్‌పై దృష్టిపెట్టం. మేంకాకుండామరో తొమ్మిది జట్లు ఆడుతున్నాయి. వారందరితో ఆడి విజయం సాధిస్తేనే ఫైనల్‌కు చేరుకునేందుకు అవకాశం ఉంది. ప్రొఫెషనల్స్‌గా ఆడేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం. ఎక్కడ మ్యాచ్‌లు జరిగినా వెళతామని, అక్కడ ఆడతామని, ప్రతిదేశంలో మా సత్తా ఏంటోచూపిస్తామని బాబర్ అన్నాడు. శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్ ఆడేందుకు ఎదురుచూస్తున్నామని కొద్దిరోజుల విరామం తర్వాతమైదానంలో దిగబోతున్నందుకు ఉత్సాహంగా ఉందని, ఇప్పటినుంచే ప్రపంచకప్ టోర్నీకి సన్నాహాలుప్రారంభిస్తామని శ్రీలంకతో సిరీస్ అనంతరం ఆసియాకప్ ఆడాల్సి ఉందని, లంకతో మ్యాచ్‌లు ఆడటం వల్లమినీ టోర్నీలో అనుభవం అక్కరకొస్తుందని బాబర్ అన్నాడు. భారత్‌పాకిస్థాన్‌లమధ్య అక్టోబరు 15న అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడ ఈస్టేడియం వేదికగా మ్యాచ్ జరుగుతుంది.



# చైనా ఆసియా క్రీడలకు మహిళా, పురుష క్రికెట్ టీమ్‌లు

**న్యూఢిల్లీ,జులై 7:** చైనాలోని హాంగ్జౌ వేదికగా సెప్టెంబరు అక్టోబరుమధ్య జరిగే ఆసియా క్రీడలకు భారత పురుష,మహిళా జట్లను పంపించేందుకు బిసిసిఐ ఉన్నత మండలి ఆమోదించింది. ఇదే సమయంలో ప్రపంచకప్ సన్నాహాల్లో ఉండటంతో శిఖర్‌ధావన్ నాయకత్వంలో రెండో జట్టును పంపించేందుకు ఛాన్స్ ఉంది. త్వరలో జట్టును ప్రకటిస్తారని సమాచారం. ఇందులోయువ ప్లేయర్లతో పాటు ఐపిఎల్‌లో రాణించినవారికి ప్రాధాన్యం ఉంటుంది. ఆసియా క్రీడల్లో పురుషుల క్రికెట్‌మ్యాచ్‌లు సెప్టెంబరు 28నుంచి ప్రారంభం అవుతాయి. మహిళల మ్యాచ్‌లు సెప్టెంబరు 19నుంచి మొదలవుతాయి. చివరిసారిగా 2014లో ఆసియా క్రీడల్లో క్రికెట్ జరిగింది. అయితే అప్పుడు భారత్‌తన జట్టును పంపించలేదు. ఇపుడు చైనా వేదికగా జరిగే క్రీడలకు కేంద్రప్రభుత్వం నుంచి అనుమతితీసుకుని పంపించాలనిబిసిసిఐ నిర్ణయించింది. ఐపిఎల్‌లో ప్రవేశపెట్టిన ఇంపాక్ట్‌రూల్‌ను దేశవాళీ క్రికెట్‌లోనూ అమలులోకి తీసుకురావాలని బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్ నిర్ణయించింది.

అక్టోబరు 16నుంచి ప్రారంభం అయ్యే సయ్యద్‌ముస్తాక్‌ట్రోఫీలో ఈరూల్ అందుబాటులోకి తీసుకువస్తోంది. గత సీజన్‌లోనూ ఇంపాక్ట్‌రూల్ ఉన్నప్పటికీ కేవలం 14వ ఓవర్‌ముగింపు తర్వాతనే ఇంపాక్ట్‌ప్లేయర్‌ను తీసుకునే అవకాశం ఉండేది. ఇపుడు ఐపిల్ మాదిరిగానే టాస్ సమయంలోనే ప్రత్యామ్నాయ ఆటగాళ్లపేర్లనుసమోదుచేయాలి.



## బంగ్లాప్రధాని జోక్యంతో రిటైర్మెంట్ వెనక్కి

**ఢాకా:** బంగ్లాదేశ్ స్టార్‌క్రికెటర్ తమీమ్ ఇక్బాల్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇచ్చి అందరికీ షాక్ ఇచ్చాడు. అయితే ఒక్కరోజు వ్యవధిలోనే తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కితీసుకున్నాడు. బంగ్లాదేశ్‌ప్రధానమంత్రి షేక్ హసీనా జోక్యం చేసుకోవడంతో తననిర్ణయాని ఉపసంహరించుకున్నట్లు తమీమ్ వెల్లడించాడు. ముందురోజు రిటైర్మెంట్ ప్రకటించిన తమీమ్ ఇక్బాల్ మరుసటి రోజు సాయంత్రం బంగ్లాదేశ్‌ప్రధాని షేక్ హసీనా నుమర్యాదపూర్వకంగా కలిసాడు. ఈ నేపథ్యంలో పధాని తనను రిటైర్మెట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరిందంటూ తమీమ్ ఇక్బాల్ వెల్లడించాడు. ముఖ్యమైన వన్డే వరల్డ్‌కప్ ముందు ఇలాంటి నిర్ణయం వద్దని, వరల్డ్‌కప్‌వరకైనా క్రికెట్ ఆడితే బాగుంటుందని ప్రధాని తనను కోరినట్లు తమీమ్ పేర్కొన్నాడు. రిటైర్మెంట్ పరంగా ఎవరు చెప్పినా వినేవాడిని కాదని, అయితేప్రధాని షేక్ హసీనా మాటలతో రిటైర్మెంట్‌నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపాడు.

## మిస్టర్‌కూల్ ధోనీకి బర్త్‌డే విషెస్

**ముంబయి:** క్రికెట్‌లో పరిచయం అక్కర్లేని మిస్టర్‌కూల్ మహేంద్రసింగ్ ధోనీ 42వ ఏట ప్రవేశించాడు. పుట్టిన రోజు సందర్భంగా కూల్‌ధోనీకి ప్రపంచ వ్యాప్తంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. దిగువమధ్యతరగతి కుటుంబంలో జన్మించి టీమిండియానుప్రపంచ క్రికెట్‌లో మేటిజట్టుగా నిలిపిన కెప్టెన్. స్వదేశం అయినా విదేశాల్లో అయినా జట్టును గెలిపించడం ఏకైక లక్షనయంగా కొనసాగాడు. ఆలోచనలతో గ్రౌండ్‌లో అద్భుతాలు చేయడం ఆతనికి అలవాటు. పరుగులు ఇచ్చినా బౌలర్లను వెన్నుతట్టి ప్రోత్సహిస్తాడు. 1981 జులై ఏడున జన్మించిన ధోనీ నేడు 42వ ఏట ప్రవేశించాడు. రాంచిలో జన్మించిన ధోనీ దేశవాళీ క్రికెట్‌లో సత్తాచాటి టీమిండియాకు ఎంపికయ్యాడు. గంగూలీ సారథ్యంలో 2004 బంగ్లాదేశ్‌తో జరిగినమ్యాచ్‌ద్వారా టీమిండియా జెర్సీతో ప్రవేశించాడు. ఆమ్యాచ్‌లో రనౌట్ అయిన మహీ 2005 పాకిస్థాన్‌తో జరిగినమ్యాచ్‌తో రంగంలో చెలరేగాడు. జులపాల జుట్టుతోకనిపించిన మహీ విశాఖ వేదికగా జరిగినమ ఆమ్యాచ్‌లో 123 బంతుల్లో 148 పరుగులుచేసాడు. అదే ఏడాది శ్రీలంకతోజరిగిన వన్డేలో 145 బంతుల్లో 183 పరుగులుచేసి అత్యధిక పరుగులుచేసిన భారత వికెట్‌కీపర్ బ్యాటర్గఆ నిలిచాడు. అప్పటినుంచి ధోనీ వెనుదిరిగిచూడలేదు. 2007 వన్డే వరల్డ్ కప్‌లో టీమిండియా వెనుదిరిగింది. 2007లో దక్షిణాఫ్రికాలో జరిగిన తొలి టి20 ప్రపంచకప్‌కు సచిన్‌సూచనతో బోర్డు ధోనీకి కెప్టెన్సీ అప్పగించింది. సచిన్, ద్రావిడ్, గంగూలీ వంటి వారులేకుండానే ధోనీ కప్ సాధించాడు. తర్వాత 2011 ఐసిసి వన్డే వరల్డ్ కప్, 2013లో ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీని ధోనీ కెప్టెన్సీలోనే భారత్ సాధించింది. టి20 ప్రపంచకప్‌ను తొలిసారిగా పాకిస్థాన్‌పై గెలిచి సత్తాచూపించింది. 2011 వరల్డ్‌కప్ అంటే శ్రీలంకపై ధోనీ కొట్టిన విన్నింగ్‌సాటే గుర్తుకు వస్తుంది. 2014లో టెస్టులకు వీడ్కోలుపలికాడు. 2017లో వన్డే, టి20 కెప్టెన్సీ బాధ్యతలనుంచి తప్పుకున్నాడు. రెండుమూడేళ్లపాటు నయాకెప్టెన్ కోహ్లీకి అండగా ఉంటూ జట్టులో కొనసాగాడు.





## ఐర్లాండ్ సిరీస్‌కోసం రింకూ, గైక్వాడ్‌లు!

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో టి20 సిరీస్‌కోసం 15 మంది సభ్యులతో జట్టునుప్రకటించిన బిసిసిఐ ఈ జట్టులోఐపిఎల్‌లో అదరగొట్టిన రింకూసింగ్, జితేశ్‌శర్మ వంటివారికి చోటు దక్కలేదు. వీరి స్థానంలో తిలక్‌వర్మ, యశస్విజైస్వాల్ వంటి వారికి ఛాన్స్ వచ్చింది. కొందరికే ఈ సిరీస్‌లో ఛాన్స్ ఇచ్చామని, రింకూసింగ్ తదితరులను ఐర్లాండ్‌తో టి20 సిరీస్‌లో ఎంపికచేస్తామని బిసిసిఐ అధికారి ఒకరు తెలిపారు. ఐర్లాండ్ సిరీస్‌లో సిఎస్కె ఓపెనర్ రుతురాజ్‌గైక్వాడ్‌కు కూడా ఛాన్స్ వస్తుందని ఆయనఅన్నారు. గైక్వాడ్ ఐపిఎల్‌లో 16 మ్యాచ్‌ల్లో 590 పరుగులతో రాణించాడు. రింకూసింగ్ అయితే 14 మ్యాచ్‌ల్లో 474 పరుగులుచేసాడు. అందరికీ ఐర్లాండ్ సిరీస్‌లో ఛాన్స్‌ఇవ్వాలని అజిత్‌అగార్కర్ నాయకత్వంలోని సెలక్షన్‌కమిటీ భావిస్తోంది. రింకూనే కాకుండా ఐపిఎల్‌లో రాణించిన మిగిలిన ప్లేయర్లను కూడా ఐర్లాండ్‌కు పంపించాలని నిర్ణయించారు.


## ఆసీస్ ఆటగాళ్లపై ఇంగ్లండ్ ఫ్యాన్స్ ఆగ్రహావేశాలు



**లీడ్స్,(బ్రిటన్):** యాషెస్ సిరీస్‌లోనిమూడో టెస్టు మ్యాచ్ రసవత్తరంగా సాగుతోంది. లీడ్స్‌లోని హెడింగ్లే మైదానంలో ఇంగ్లండ్ ఆస్ట్రేలియా జట్ల మధ్య మూడో టెస్టు జరుగుతున్నది. తొలిరోజు ఆట సందర్భంగా ఇంగ్లండ్ అభిమానులు వ్యవహరించిన తీరు సోషల్‌మీడియాలో విమర్శలకు దారితీసింది. జానీ బెయిర్‌స్టో సొంతమైదానం కావడంతో ఆసీస్ ఆటగాడు అలెక్స్ కేరీని ఉద్దేశించి ఇంగ్లండ్ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తంచేస్తూ నినాదాలు చేసారు. రెండో టెస్టుమ్యాచ్‌లో బెయిర్‌స్టోను కేరీ స్టంపౌట్‌చేసిన విధానంపై పెద్ద ఎత్తున చర్చజరిగిన సంగతితెలిసిందే. దీనితో బెయిర్‌స్టో హోంగ్రౌండ్‌లో అలెక్స్ కేరీపై ఇంగ్లండ్ ఫ్యాన్స్ రెచ్చిపోయింది. అయితే ఆసీస్ అభిమానులుకూడా ధీటుగానే స్పందించినట్లుతెలుస్తోంది. ఇక ఆటవిషయానికొస్తే మూడో టెస్టు తొలిరోజు ఆటముగిసే సమయానికి ఇంగ్లండ్ 68/3 స్కోరుతో ఉంది. క్రీజ్‌లో జోరూట్ 19 పరుగులు, జానీ బెయిర్‌స్టో ఒకే ఒక్కపరుగు చేసి కొనసాగుతున్నారు. అంతకుముందు ఆసీస్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌట్ అయింది. మిచెల్‌మార్ష్ 118 శతకంతో చెలరేగిపోయాడు. రెండో టెస్టు చివరిరోజు తొలిసెషన్‌లో ఇంగ్లండ్ 193/5గా ఉన్న సమయంలోగ్రీన్ బౌన్సర్‌ను తప్పించుకునేందుకు బెయిర్‌స్టో కిందకు వంగాడు. బంతి వికెట్‌కీపర్‌కేరీ చేతుల్లోకి వెళ్లింది ఇంతలో ఓవర్‌పూర్తయిందన్న ఉద్దేశ్యంతో బెయిర్‌స్టో క్రీజు దాటాడు. వెంటనే వికెట్‌కీపర్ అలెక్స్ కేరి బంతిని కిందనుంచి విసిరి స్టంప్స్‌పడగొట్టాడు. బంతి డెడ్‌కాలేదని భావించిన థర్డ్ అంపైర్ బెయిర్‌స్టోను స్టంపౌట్‌గా ప్రకటించాడు. ఇదికాస్తా తీవ్ర దుమారం రేపింది. దీనితో ఆసీస్‌క్రీడా స్ఫూర్తిప్రదర్శించలేదని ఇంగ్లండ్ ప్యాన్స్ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. తాము ఐసిసి నిబంధనల ప్రకారమే ఔట్‌చేసినట్లు ఆసీస్ ఆటగాళ్ల అభిమానులు కౌంటర్ ఇచ్చారు.

# టిసిఎస్ మెగా బిజినెస్ ప్లాన్

**ముంబై, జులై 7:** టెక్ రంగంలో వస్తున్న విపరీతమైన మార్పులు టెక్ కంపెనీలను భారీ మార్పుల వైపు నడిపిస్తోంది. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పెద్ద ప్లాన్‌తో ముందుకొచ్చింది. ఇందులో భాగంగా దాదాపు 25వేల మంది ఇంజినీర్లను సిద్ధం చేస్తోంది. తమ టెక్కీలను జెనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్‌పై శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నట్లు కంపెనీ ప్రకటనలో తెలిపింది. మైక్రోసాఫ్ట్ క్లౌడ్‌లో తన కొత్త జెనరేటివ్ ఏఐ ఎంటర్‌ప్రైజ్ అడాప్షన్ ఆఫర్‌ను కూడా టిసిఎస్ ప్రారంభించనుంది. ఇది కస్టబర్లకు ఏఐ విషయంలో 'జంప్‌స్టార్ట్' చేయడంలో సహాయపడనుంది. టిసిఎస్ అజురే మెషిన్ లెర్నింగ్ అండ్ అనలిటిక్స్‌లలో మైక్రోసాఫ్ట్ నుంచి స్పెషలైజేషన్‌లను పొందినట్లు వెల్లడించింది. దీనికి తోడు టిసిఎస్ క్లయింట్‌లకు సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌ను వేగవంతం చేయడంలో, ప్రోగ్రామర్ ప్రొడక్టివిటీని పెంచడంలో సహాయం చేస్తుంది. కొత్త సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడానికి టిసిఎస్ తన స్వంత ఉత్పత్తులను, ప్లాట్‌ఫారమ్‌లను మెరుగుపరుస్తోంది. 50వేల కంటే ఎక్కువ మైక్రోసాఫ్ట్-సర్టిఫైడ్ అసోసియేట్‌లతో టిసిఎస్ మైక్రోసాఫ్ట్ బిజినెస్ యూనిట్ వందలాది గ్లోబల్ కస్టమర్‌ల కోంస 1000 కంటే ఎక్కువ విజయవంతమైన అజూర్ ఎంగేజ్‌మెంట్‌లను పూర్తిచేసింది. కంపెనీ వేస్తున్న అడుగులు రానున్న కాలంలో కంపెనీ వ్యాపార పనితీరును మెరుగుపరచగలవని నిపుణులు భావిస్తున్నారు. కొత్త టెక్నాలజీలో ముందుగా అడుగు పెట్టడం ద్వారా అవకాశాలను లివరేజ్ చేసుకునే ప్రయత్నంలో కంపెనీ ఉంది.



## 12 కోట్లు దాటిన డీమ్యాట్ ఖాతాలు

**ముంబై, జులై 7:** దేశంలో డీమ్యాట్ ఖాతాల సంఖ్య జూన్‌లో మొదటిసారిగా 12 కోట్ల మార్కును అధిగమించింది. గత నెలలో కొత్తగా పెరగడం, అకౌంట్ తెరిచే ప్రక్రియ సులభతరం కావడం, ప్రజల్లో పొదుపు ధోరణి పెరగడం వంటి అంశాలు డీమ్యాట్ ఖాతాల పెరుగుదలకు దోహదం చేశాయి. బెంచ్ మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు వరుసగా నాలుగో నెలలోనూ లాభపడడంతో పాటు కొత్త రికార్డు గరిష్టాలను తాకడంతో పెట్టుబడి దారులకు 23.6 లక్షల కొత్త డీమ్యాట్ అకౌంట్లు తెరిచినట్లు పరిశ్రమ భారత ఈక్విటీలు ఆకర్షణీయంగా మారాయి. అంతేకాకుండా కొంత విరామం తర్వాత అర డజను స్టార్టప్‌లు ఐపిఓలను ప్రాంరభించాయి. ఈ ఐపిఓల కోసమే కొందరు ఇన్వెస్టర్లు కొత్త ట్రేడింగ్, డీమ్యాట్ ఖాతాలు తెరిచినట్లు బ్రోకరేజ్ సంస్థలు వెల్లడించాయి. ఈక్విటీ నగదు విభాగంలో కూడా ట్రేడింగ్ టర్నోవర్ గత నెల 14నెలల గరిష్టానికి చేరింది. బిఎస్ఇ, ఎన్ఎస్ఇలు నగదు విభాగంలో వర్గాలు తెలిపాయి. ఇది 2022, మే నెల తర్వాత అత్యధికంగా నమోదయ్యాయి. ఈక్విటీ మార్కెట్ల నుంచి రాబడి సగటున రోజుకు రూ.67,491 కోట్ల టర్నోవర్ కలిగి ఉంది. ఇది 2022 ఏప్రిల్ తర్వాత అత్యధికం కావడం విశేషం. ఈ యేడాది మార్చి కనిష్టం తర్వాత నిఫ్టీ గణనీయంగా పుంజుకోవడం, సందప సృష్టికి సంబంధించి కొత్త పెట్టుబడి దారులు మార్కెట్లోకి రావడంవల్ల డీమ్యాట్ ఖాతాలు పెరిగేందుకు కారణమని కూడా నిపుణులు వెల్లడించారు.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై జులై 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. గత కొన్ని రోజులుగా వరుస లాభాల్లో దూసుకెళుతూ సరికొత్త గరిష్టాలను నమోదు చేసిన సూచీలు,



వారంతంలో నష్టాలు చవిచూశాయి. ఫెడ్ ముమ్ముందు వడ్డీరేట్లను పెంచుతుందన్న సంకేతాలతో అంతర్జాతీయ మార్కెట్లు నష్టపోవడంతో పాటు గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు క్షీణించాయి. ఉదయం 65,559 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ చివరికి సెన్సెక్స్ 505.19 పాయింట్లు నష్టపోయి 65,280.45 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 165.50 పాయింట్లు క్షీణించి 19,331.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.74 వద్ద నిలిచింది. టాటా మోటార్స్, టైటాన్, మహీంద్రా అండ్‌మహీంద్రా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టిసిఎస్, వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఆటో, పిఎస్‌యూ బ్యాంకు షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు క్షీణించాయి. ప్రముఖ డ్రోన్ తయారీ కంపెనీ ఐడియా ఫోర్జ్ లిస్టింగ్‌లో అదరగొట్టింది. ఆరంభంలోనే 94శాతం ప్రీమియంతో లిస్ట్ అయింది. ఇష్యూ ధర రూ.672 కాగా, మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఇలో 93.30 శాతం లాభంతో 1298.95 రూపాయల వద్ద ముగిసింది. బిఎస్ఇలో 92.71 శాతం లాభంతో 1295 రూపాయల వద్ద నిలిచింది.

# మెటాపై మస్క్ లీగల్ యాక్షన్ !

**వాషింగ్టన్, జులై 7:** అచ్చుగుద్దినట్లు ట్విట్టర్ కాపీలాగా థ్రెడ్స్ తయారు చేయడం కొంత వివాదాలకు కారణంగా మారుతోంది. ఈ క్రమంలో మస్క్ యాజమాన్యంలోని ట్విట్టర్ మార్క్ జుకర్ బర్గ్ సంస్థ మెటాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చూస్తున్నట్లు వెల్లడైంది. ఈ విషయంలో వార్తా ప్లాట్‌ఫారమ్ సెమాఫోర్ మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్‌కు ట్విట్టర్ న్యాయవాది అలెక్స్ స్పిరో పంపిన లేఖను పొందటంతో విషయం వెలుగులోకి వచ్చింది. మార్క్ జుకర్‌బర్గ్ సంస్థ మెటా, థ్రెడ్ యాప్ అభివృద్ధి చేయడానికి ట్విట్టర్ బిజినెస్ సీక్రెట్స్. మేథో సంపత్తిని ఉపయోగించిందని న్యాయవాది పంపిన లేఖలో రాసి ఉంది. ఇందుకోసం మెటా భారీ సంఖ్యలో మాజీ ట్విట్టర్ ఉద్యోగులను నియమించుకుందని తెలిపారు. 'కాపీక్యాట్' యాప్‌ను అభివృద్ధి చేయడానికి ఈ ఉద్యోగులను మెటా వినియోగించుకుందని, ఇది చట్టాలను ఉల్లంఘించమేనని ట్విట్టర్ ఆరోపించింది. ఈ క్రమంలో సివిల్, ఇంజంక్టివ్ రిలీఫ్ చర్యలకు దిగుతామని బెదిరిస్తోంది. మెటా వెంటనే ట్విట్టర్



వ్యాపార రహస్యాలు, గోప్యతకు సంబం ధించిన సమాచారాన్ని ఉపయోగించడం మానుకోవలసిందని డిమాండ్ చేసింది. దీనిపై మెటా తరపున గట్టి రిప్లై వచ్చింది. ఈ వ్యవహారంపై మెటా నుంచి కమ్యూనికేషన్స్ డైరెక్టర్ ఆండీ స్టోన్ థ్రెడ్స్‌లో పోస్ట్ ద్వారా బదులిచ్చారు. అసలు ట్విట్టర్ వాదనలో నిజం లేదని, థ్రెడ్స్ అభివృద్ధి చేసిన టీమ్‌లోని ఇంజినీర్‌లు ఎవరూ ఇంతకుముందు ట్విట్టర్ కోసం పని చేయలేదని స్పష్టం చేస్తూ ట్విట్టర్ వాదనను ఖండించారు. థ్రెడ్స్ ప్రారంభించిన 24 గంటల్లోనే 30 మిలియన్లకుపైగా వినియోగదారులను పొందింది. చట్టపరమైన చర్యలకు సంబంధించిన ఒక వార్తకు ఎలాన్‌మస్క్ ట్విట్టర్ వేదికగా బదులిచ్చారు. పోటీ మంచిదేనని అయితే మోసం చేయడం సరికాదంటూ బదులిచ్చారు. ఈ స్పందన రెండు కంపెనీల మధ్య కొనసాగుతున్న పోటీకి ఆజ్యం పోస్తుంది.


# వాణిజ్యం

# రెండు బ్యాంకుల లైసెన్స్ రద్దు

**న్యూఢిల్లీ, జులై 7:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల మహారాష్ట్ర, కర్ణాటక బ్యాంకుల బ్యాంకింగ్ లైసెన్సులను రద్దు చేసినట్లు అధికారికంగా ప్రకటించింది. బ్యాంకుల లైసెన్స్‌క్యాన్సిల్ చేయడానికి గల కారణం ఏంటనేది తెలుసుకుందాం. నివేదికల ప్రకారం, మహారాష్ట్ర బుల్దానా కేంద్రంగా ఉన్న మల్కాపూర్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న 'శుశ్రుతి సౌహార్ద సహకార బ్యాంకు' లైసెన్సులకు ఆర్‌బిఐ రద్దు చేసింది. గత బుధవారం రోజు బ్యాంకింగ్ లావాదేవీలు జరగకుండా సీజ్ చేసింది. రెండు బ్యాంకుల వద్ద ప్రస్తుతం సరైన మూలధనం లేదని, భవిష్యత్తులో లాభాలు కూడా వచ్చే సూచనలు లేవని లైసెన్స్ క్యాన్సిల్ చేయడం జరిగింది. అంతేకాకుండా డిపాజిట్లకు కూడా పూర్తిగా డబ్బు చెల్లించే స్థితిలో లేనట్లు ఆర్‌బిఐ నిర్ధారించింది. లైసెన్స్ క్యాన్సిల్ అయినప్పటికీ డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (డిఐసిజిసి) కింద రూ.5 వరకు డిపాజిట్ ఇన్సూరెన్స్ అమౌంట్ క్లైమ్ చేసుకోవడానికి అవకాశం ఉంది. డిఐసిజిసి ప్రకారం మల్కాపూర్ సహకార బ్యాంకు 97.60 శాతం మంది డిపాజిటర్లు తిరిగి వారి అమౌంట్ పొందటానికి అర్హులని తెలుస్తోంది. అదే సమయంలో కర్ణాటక శుశ్రుతి సౌహార్ద సహకార బ్యాంకులో 91.92శాతం మంది డిపాజిటర్లు అర్హులుగా తెలుస్తోంది. డిపాజిటర్లు దీనిని తప్పకుండా గమనించాలి.

## లక్ష యూనికార్న్‌లు..20 లక్షల స్టార్టప్‌లు సాధ్యమే: కేంద్రమంత్రి ధీమా

**న్యూఢిల్లీ, జులై 7:** నవకల్పనలు, ఎంట్రప్రెన్యూర్‌షిప్, ఎలక్ట్రానిక్స్ తయారీ, డిజిటల్ రంగంలో భారత్ సాధించిన విజయాలు గోరంతేనని, దేశం ముందు కొండంత అవకాశాలు ఉన్నాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ చెప్పారు. భవిష్యత్తులో ఒక లక్ష యూనికార్న్‌లు అంటే ఒక బిలియన్ డాలర్ల వేల్యుయేషన్ గల స్టార్టప్‌లు, సుమారు 10-20 లక్షల స్టార్టప్‌ల స్థాయికి ఎదిగే సత్తా భారత్‌కు ఉందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.



పటిష్టమైన డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల ఏర్పాటు ద్వారా టెక్నాలజీతో ప్రజలకు, సమాజానికి, దేశానికి, టెక్నాలజీతో ఎలా ప్రయోజనాలు చేకూర్చవచ్చనేది ప్రపంచానికి భారత్ చాటి చెప్పిందని మంత్రి చెప్పారు. పాలనలో, ఆర్థిక వ్యవస్థలోనూ, ప్రభుత్వంలోనూ డిజిటలైజేషన్ మరింత వేగం పుంజుకోనుందని ఆయన తెలిపారు. అంతర్జాతీయంగా టెక్నాలజీ, డిజిటల్ రంగంలో భారత్ అంగలు వేయడం ఇప్పుడే ప్రారంభమవుతుందని, ఎదిగేందుకు అపార అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ ఐటి మంత్రిగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మంత్రి ఈ విషయాలు వివరించారు.

## ఐడియా ఫోర్జ్ లిస్టింగ్ అదుర్స్

**న్యూఢిల్లీ, జులై 7:** డ్రోన్లతయారీ కంపెనీ ఐడియా ఫోర్జ్ టెక్నాలజీ స్టాక్ మార్కెట్ లిస్టింగ్‌లో అదరగొట్టింది. ఐపిఒల్లో షేర్లు కొనుగోలు చేసిన వారికి డబుల్ లాభాలను తెచ్చిపెట్టింది. స్టాక్ మార్కెట్లో తొలిరోజే 94శాతం ప్రీమియంతో ఈ షేర్లు లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.672గా నిర్ణయించగా, బిఎస్ఇలో 94.21 శాతం ప్రీమియంతో రూ.1,305 వద్ద, ఎన్ఎస్ఇలో 93.45 శాతం ప్రీమియంతో రూ.1,300 వద్ద ఈ స్టాక్ నమోదైంది. ఐడియా ఫోర్జ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ జూన్ 26వ తేదీన ప్రారంభమైంది. జున్ 30న ముగిసింది. రూ.567.23 కోట్లు మార్కెట్ల నుంచి సమీకరించే లక్ష్యంతో ఐపిఒకు రాగా, అనూహ్య స్పందన లభించింది. ఒక్కో షేరుకు ధరల శ్రేణిని రూ.638-672గా నిర్ణయించగా, ఇన్వెస్టర్ల నుంచి ఏకంగా 106.05 రెట్ల స్పందన లభించింది. దీనిని బట్టి 50-75 శాతం ప్రీమియంతో లిస్టింగ్ రావొచ్చని విశ్లేషకులు ముందుగానే అంచనా వేశారు. వీరి అంచనాలను మించి ఐడియా ఫోర్జ్ రాణించి 94శాతం ప్రీమియంతో లిస్ట్ అయింది. ఐపిఒలో ఈ షేర్లు దక్కించుకున్న వారికి కాసుల వర్షం కురిపించింది. ఒక్కో లాట్‌కు 22 షేర్లు చొప్పున కేటాయించారు. అంటే సుమారు 15వేల రూపాయలు పెట్టి ఈ షేర్లను దక్కించుకున్న వారికి దాదాపు రెట్టింపు లాభం వచ్చినట్లయింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.